# మూవింగ్ ఫార్వర్డ్



మానసిక వికలాంగ పిల్లల తల్లిదండ్రుల
సమాచార మార్గదర్శిని


**రచయితలు**

రీటా పెషావరియా

డి.కె. మెనన్

రాహుల్ గంగులె

సుమిత్ రాయ్

రాజమ్ పి.ఆర్.ఎన్. పిళ్ళై

ఆషా గుప్త

ఆర్.కె.హారా



జాతీయ మానసిక వికలాంగుల సంస్థ

(సామాజిక న్యాయ మరియు అధికారిత మంత్రాలయము, భారత ప్రభుత్వము)

(ఐ యస్ ఒ 9001 : 2008 సంస్థ)

మనోవికాస్‌నగర్, సికింద్రాబాద్-500 009. ఆంధ్రప్రదేశ్, ఇండియా

దూరవాణి : 040-27751741 ఫ్యాక్స్ : 040-27750198

ఇ-మేల్ : library@nimhindia.org వెబ్‌సైట్ : www.nimhindia.gov.in

©జాతీయ మానసిక వికలాంగుల సంస్థ
సికిందరాబాదు. 1996
కవర్ పేజితో సహ అన్నిహక్కులు రిజర్వుచేయబడ్డాయి.
ISBN 81-86594-01-9
పునః ముద్రణ 2011

బొమ్మలు:
ఎన్. కరుణాకర్

ముఖచిత్రం డిజైన్:
పుస్తకరచయితలు

తెలుగు అనువాదం
మనోజాబాయి
రవిచంద్రరాజు

ముద్రణ :
శ్రీ రమణా ప్రాసెస్ ప్రైవేట్ లిమిటెడ్,
సికింద్రాబాద్ - 500 003. ఫోన్ : 040-27811750

# స్ట్రెంగ్తనింగ్ ఫామిలీస్
## ప్రాజెక్టు టీమ్

| | | |
|---|---|---|
| డా. రీటా పెషావరియా | : | ప్రిన్సిపల్ ఇన్‌వెస్టిగేటర్ |
| డా. డి.కె. మెనన్ | : | కన్‌సల్టెంట్ |
| డా. రాజమ్ పి.ఆర్.ఎస్.పిళ్ళై | : | కో.ఇన్‌వెస్టిగేటర్ |
| మిసెస్. ఆషాగుప్తా | : | కో. ఇన్‌వెస్టిగేటర్ |
| మిస్టర్ రాయ్ | : | కో. ఇన్‌వెస్టిగేటర్ |
| మిస్టర్ రాహుల్ గంగూలీ | : | రీసర్చ్ ఆఫీసర్ |
| మిస్టర్ వినోద్ కుమార్ | : | రీసర్చ్ అసిస్టెంట్ (21-11-93 నుండి 30-5-94 వరకు) |
| మిస్టర్ రాధేశ్యామ్ గిరి | : | రీసర్చ్ అసిస్టెంట్ (23-11-93 నుండి 10-1-94 వరకు) |
| మిస్ లామత్ అయూబ్ | : | రీసర్చ్ అసిస్టెంట్ (21-1-94 నుండి 31-3-94 వరకు) |

# విషయ సూచిక


| | పేజి |
|---|---|
| ముందు మాట | i-iv |
| ఉపోద్ఘాతం | v-vii |
| అభినందనలు | viii-ix |
| **అధ్యాయాలు** | |
| 1. సాధారణ సమాచారం | 1-20 |
| 2. కుటుంబం మీద చూపే ప్రభావం | 21-34 |
| 3. శీఘ్ర చికిత్స | 35-46 |
| 4. స్కూలింగ్ | 47-62 |
| 5. ప్రవర్తనా సమస్యలు | 63-76 |
| 6. కమ్యూనికేషన్ | 77-92 |
| 7. రోజువారి కార్యక్రమాలు | 93-108 |
| 8. విద్యాబుద్ధులు | 109-122 |
| 9. తీరిక సమయం | 123-134 |
| 10. జీవనోపాధి | 135-156 |
| 11. లైంగికత్వం | 157-168 |
| 12. పెళ్ళి | 169-178 |
| 13. తల్లిదండ్రుల సహకారం | 179-190 |
| 14. సమాజం సహకారం | 191-200 |
| 15. వసతి గృహం | 201-212 |
| 16. ఆర్థిక ప్రణాళిక | 213-220 |
| 17. న్యాయచట్ట సూత్రాలు | 221-228 |
| 18. సంరక్షకత్వం | 229-236 |
| 19. రాయితీలు, ఇతర సదుపాయాలు | 237-250 |

అనుబంధాలు


1. సెలక్టెడ్ రీడింగ్ లిస్ట్ 251-256
2. ఎన్ ఐ ఎమ్ హెచ్ ప్రచురణలు 257-258
3. రిజిస్టర్డ్ పేరంట్ అసోసియేషన్స్ 259-262
4. ఒకేషనల్ రిహాబిలిటేషన్ సెంటర్స్ 263-264
5. రచయితల గురించి మరియు అనువాదకుల గురించి 265-271
6. ఫీడ్ బాక్ ఫారమ్ (పాఠకుల అభిప్రాయాలు) A-G

# ముందుమాట

మనం చెపుతున్న ప్రజాస్వామిక సమాజంలో ప్రజలు నిష్పక్షపాతంగా, అందరు సమానంగా, స్వేచ్ఛగా ఉండాలంటే ఆ ప్రజాస్వామ్య విలువలు, సిద్ధాంతాలకుతోడు, మానవతావిలువలు, హేతుబద్ధంగా, విచక్షణతో ఆలోచించడం అవసరం ఉంటుంది.

బుద్ధిమాంద్య రంగంలో మనం చేసే సేవలో నాణ్యత కనిపించాలంటే దానికి సంబంధించిన పరిణాంశం, ఆ రంగంలో జరుగుచున్న కృషి పరిశోధనా ఫలితాలు, క్రొత్త ఆలోచనలు, వ్యూహాలు తెలిసికొని ఉండాలి. ముఖ్యంగా పరిశోధనా ఫలితాలు, ఈ ప్రత్యేక రంగంలో పనిచేస్తున్న వారి అనుభవాలు, విశ్వరీతులు, వైద్యంలో సంఘంలో వస్తున్న మార్పులు, జనాలను చైతన్యపరచడం, ఆ కుటుంబ సభ్యులు పట్టించుకొనేలా చేయడం అవసరం. బుద్ధిమాంద్యులపట్ల ఇతర వికలాంగులకన్న శ్రద్ధ. పట్టింపు తక్కువగా ఉంటుంది. దీనికి కారణం సమాజంలో పెరిగిన సాంకేతిక పరిజ్ఞానము పనితనంలో వారు బాగా వెనుకబడి ఉండడం. వీరిలో పరిమిత, సాంకేతిక పరిణతి ఉన్నా, సామాజికంగా మిగతా వారిలాగా లేకున్నా సమాజంలో వీరి స్థానం వీరికి ఉంటుంది. సర్వమానవ సమానత్వం కోసం వీరికి కూడా సమాన అవకాశాలు కల్పించాల్సి ఉంటుంది. విద్యావంతులు కావడానికి, వైద్యసేవలు, సౌకర్యాలు పొందడానికి, కుటుంబ జీవితం గడపడానికి, సంఘ కార్యక్రమాలలో పాల్గొన్నవారికి అందరిలాగే అవకాశం కల్పించాల్సి ఉంటుంది.

ఒక్కొక్కరికి వారికి అవసరమైన విద్యను అందించడానికి మన విద్యా విధానాలను కార్యక్రమాలను సవరించి, ఒక్కొక్కరిలో ఉన్న నైపుణ్యాలను పూర్తిగా వెలికితీసే విధంగా మార్చు కోవాలి. బుద్ధిమాంద్యులలో నేర్చుకొనే తీరు తక్కువగా ఉంటుంది. దీన్ని మనస్తత్వశాస్త్రం చెప్తున్నట్లు వీరిలో ఉన్న నేర్చుకొనేతత్వాన్ని పూర్తిగా వినియోగించాలి. వారిలో ఉన్న మేధస్సు, నేర్చుకొనే విధానం, నేర్చుకోవడంలో వేగము, నేర్చుకోడానికి ఉన్న వాతావరణం, ఇట్లాంటి అంశాలపై పిల్లలు నేర్చుకోవడం అన్నది ఆధారపడి ఉంటుంది. వీటన్నిటిని నేర్చుకోవడానికి కావలసిన వనరులను తక్షణం మెరుగుపర్చాల్సిన అవసరం ఉంటుంది. ఈ విషయంలో ఇటీవల చెప్పలేనన్ని మార్పులే వచ్చాయి. సమాజపరంగా, ఆర్థికంగా, వైద్యపరిజ్ఞానం ఈ సమస్యను ఎదుర్కొవడానికి అనేక పరిష్కారమార్గాలని చూపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికి, సామాన్య ప్రజల విషయమై మరింతగా పట్టించుకోనేలా

బుద్ధిమాంద్యతకు సంబంధించిన రంగంలో సామాజిక, వైద్య, ఆర్థిక విషయాలలో చెప్పుకోతగ్గ అభివృద్ధి సాధించింది. అయినాకూడ బుద్ధిమాంద్యులైన వ్యక్తుల యొక్క అవసరాలను గుర్తించడంలోను, అర్థం చేసుకోవడంలోను సంఘం కఠిన వైఖరిని వీడలేదు. దీని వలన యింకా ఎన్నో సమస్యల మీద మనం పని చేయాల్సి ఉంటుంది. సాధారణంగా బుద్ధిమాంద్యత గల వ్యక్తుల తల్లిదండ్రులు వారి పిల్లవాడి అవసరాలకు సంబంధించిన సమస్యలను అర్థం చేసుకొనుటలో ఎన్నో అనుమానాలతోను, యితర విషయాలతో ఆందోళన పడుతుంటారు. వారి పిల్లవాడు తిరిగి మామూలు మనిషి ఔతాడో ఒకవేళ కాకపోతే తక్కువగా వారి మీద భారంవేసి జీవించడానికి ఏంచేయాలి? వారిని ఎవరు చూసుకొంటారు? మరియు మా తర్వాత మా బిడ్డకు ఏమౌతుంది? వారు పనిచేయగలరా? వారికసలు పెళ్లౌతుందా? పనులలో వారు దోపిడికి గురౌతారా మొదలగు ఎన్నో చింతలతో బాధపడుతుంటారు.

పైన వివరించిన ఎన్నో విషయాలకు పరిష్కార మార్గాలు కనుగొనాలి. ఎందుకంటే ఇవి తల్లిదండ్రులను తీవ్రమైన ఒత్తిడికి లోనుచేసే పనులు. యింకా వారి పిల్లల జీవితాలతో తక్కువగా ఆధారపడేందుకు తల్లిదండ్రులు చేసే కృషి కూడ ఉండదు.

ఈయితే ఈనాడు బుద్ధిమాంద్యత గల పిల్లల శిక్షణలో నాణ్యత, సమర్థత ఎక్కువ అవడానికి తల్లిదండ్రులు అత్యంత శక్తివంతమైన పాత్రలను మెల్లమెల్లగా తీసుకొంటున్నారు. వారు చేసే ఈ కృషి బదులుగా వారి చింతను అర్థం చేసుకొని తగినట్లుగా సహాయం చేయాలి. నిపుణులు నాకన్నీ తెలుసు వంటి వైఖరిని మార్చుకొని తల్లిదండ్రులు చేసే కృషిలో భాగం పంచుకొని ఈ రంగం అభివృద్ధికి పాటుపడాలి. 'జ్ఞానమే శక్తి', ఈ విషయం మనం పూర్తిగా అర్థం చేసుకొని తల్లిదండ్రులకు వీలైనంత సమాచారాన్ని ఇచ్చి వారి పిల్లల జీవితాలపై వారికి అధికారమివ్వాలి. పునరావాసంలో ఎన్నో అదిగమించాల్సిన అడ్డంకులున్నాయి. అవి అజ్ఞానం, అపోహలు మరియు ఉదాశీనత. వీటి నుండి తల్లిదండ్రులు బైటపడి చైతన్యంతో వారి పిల్లల జీవితాలు బాధ్యతాయుతమైన అధికారాన్ని వారు పొందడం మన లక్ష్యమవ్వాలి. పూర్తిగా సమాచారం లేనినాడు తల్లిదండ్రులు వారి పిల్లలకు మిగతా విషయాలకన్న అపాయకరం. ఈనాటి తల్లిదండ్రులు రోజు రోజుకు ఎక్కువయ్యే సమస్యలు ఎంత పని జరిగినా కూడ అసంపూర్తిగా మిగిలిపోతూనే ఉన్నాయి. తల్లిదండ్రుల్ని చైతన్య పరచడానికి, ఉపయోగపర్చడానికి చదువుకొన్న వారికి, నిరక్షరాస్యులకు, సుదూర గ్రామీణ

ప్రాంతాలలోని వారికి, గిరిజన ప్రాంతాలలో నివసించే వారికి, మరియు పట్టణ వాసులకు పనికి వచ్చే చైతన్య పరికరాళ్లను తయారుచేయాల్సిన అవసరం ఉంది. వేరే వేరే ప్రాంతాలలో నివసించే తల్లిదండ్రుల అనుమానాలు, చింతలు ఒకటైనా బయల్పడే విధానాలు వేరేగా ఉంటాయి. వాటికి తగ్గట్టుగా పరిష్కారాలు సూచించి తల్లిదండ్రులను పూర్తిగా చైతన్యపరచాలి.

ఐక్యరాజ్య సమితి 1982-92 వరకు వికలాంగుల దశాబ్దంగా ప్రకటించినప్పటి నుండి ప్రపంచం నలువైపుల వికలాంగుల సమస్యలను పరిష్కరించే మార్గంలో ప్రయోజనాలపై సమాజంలో చైతన్యం రావడానికి దోహదపడింది. భారతదేశంలో కొంత అలస్యమైనా ఠాకూర్ హరిప్రసాద్ మానసిక వికలాంగుల పరిశోధన మరియు పునరావాస కేంద్రం బుద్ధిమాంద్యుల కొరకై జాతీయ విధానాన్ని రూపొందించడం కొరకు జాతీయ సెమినార్‌ని ఫిబ్రవరి 2-5, 1987 సం॥న ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ఒక చారిత్రాత్మక ఘటన, అంటే ఈ సెమినార్‌లో బుద్ధిమాంద్యుల యొక్క తల్లిదండ్రులు నిపుణులు, ప్రభుత్వేతర సంస్థలు, సైంటిస్టులు, విధానాన్ని రూపొందించే ప్లానింగ్ కమీషన్ మరియు సంక్షేమమంత్రి, మంత్రిత్వ శాఖ నుండి ప్రతినిధులు, మరియు ఇతర శాఖల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రతినిధులు కూడ పాల్గొన్నారు.

జాతీయ విధాన రిపోర్టును నేను యితర కమిటీ సభ్యునితో పాటు 14.1.1988 న అప్పటి ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీకి సమర్పించడం బుద్ధిమాంత్యతగల వ్యక్తుల జీవితాలలో ఒక చారిత్రాత్మిక ఘటన, ఈ రిపోర్టు సమర్పించిన కొద్ది రోజుల్లోనే ప్రధాన మంత్రి జస్టిస్ బెహ్రుల్ ఇస్లామ్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ డాక్యుమెంట్ సమగ్ర పరిశీలనకు, విధానాలకై సలహాలకు, వికలాంగులకే ప్రత్యేకంగా 8వ పంచవర్ష ప్రణాళికలో ఒక వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేయడం, వికలాంగుల సమస్యల పరిష్కారానికై అన్ని శాఖల నుండి ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు చేయడంవంటివి జరిగాయి,తద్వారా మెడికల్ కౌన్సిల్ దారిలో రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కూడ శాసనబద్ధమవటానికి వీలైంది. వికలాంగుల చదువును క్రమబద్ధం చేయడం, అందరికి విద్యనందించడం, మానవ వనరుల అభివృద్ధికి పాటుపడడం వంటివి ఈ కౌన్సిల్ యొక్క బాధ్యతగా ఉండడం సంతోషదాయకము. అంతేకాకుండా బుద్ధిమాంద్యుల సంరక్షణకు ఒక జాతీయ ట్రస్టును ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు మరియు వికలాంగుల కొరకై సమగ్రమైన పార్లమెంటరీ

అక్కు కూడ కోరుకున్న విధంగానే సాగుతుంది. ఈ విషయాలన్నీ కూడ భారతీయ వికలాంగుల చరిత్రలో ఒక ముఖ్య ఘటనగా మిగిలిపోతుంది. వికలాంగుల సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవడం వలన గత పది సంవత్సరాలుగా ఎన్నో సంక్షేమ విధానాలను ఏర్పాటు చేసి ఆచరణలోకి తీసుకొని వచ్చాము. ఇప్పుడు మనకున్న చట్టాలను పనిచేసే విధంగా మరియు వికలాంగుల జీవితాలకి ఉపయోగపడే పనులకొరకై మన కృషిని గురిపెట్టాల్సి వస్తుంది.

బుద్ధి మాంద్యత అనేది ఒక దేశానికి, లేక ప్రజలకు సంబంధించిన విషయమే కాదు. ఇది సర్వమానవాళికి సంబంధించిన విషయము. అందువలన సంస్థల మధ్య, దేశాల మధ్య, విద్య వైద్య మరియు సంక్షేమ కార్యక్రమాలలో సహకారము అవసరమని నేను అనుకుంటాను.

బుద్ధిమాంద్యత గల వ్యక్తులను తోటి మానవులు పూర్తి సామరస్యంతో అర్థం చేసుకొని సహాయ సహకారాలు అందించే సమాజం కోసం మేము ఆశతో ఎదురుచూస్తున్నాము.

ఈ పుస్తకము మూవింగ్ ఫార్ వర్డ్ రచయిత్రులు డాక్టర్ రీటా పెషా వారియా మరియు అమె సహోద్యోగులు సరైన చొరవ తీసుకొని బుద్ధిమాంద్యులైన పిల్లల తల్లిదండ్రుల కోసం సమాచార మార్గదర్శినిని తయారు చేయడం నాకు చాలా సంతోషంగా ఉన్నది. ఈ పుస్తకము తల్లిదండ్రుల అవసరాలకు పరిష్కారాలు చెప్తూ, అపోహలను, మిధ్యలను తొలగిస్తూ సమాచారలందివ్వడం ద్వారా అజ్ఞానాన్ని తొలగించడానికి దారి చూపుతుందని నేను అనుకుంటాను.

రచయిత (త్రు) లు ఏ ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని తీసుకొచ్చారో ఆ లక్ష్యం తీరాలని కోరుతూ వారికి నా అభినందనలను తెల్పుతున్నాను. ఈ పుస్తకం తల్లిదండ్రులు మరియు నిపుణుల మధ్య పునరావాస కార్యక్రమాలలో వారధిగా నిలబడి భాతృస్వామ్యాన్ని పెంచుతుందని నేను ఆశిస్తున్నాను.

డాక్టర్ ఠాకూర్ వి. హరిప్రసాద్

# ఉపోద్ఘాతం

"చికిత్సకోసం రకరకాల స్థలాలకి తల్లిదండ్రులు తిరుగుతుంటారు" "తల్లిదండ్రులు అతిగా బెంగను, వాత్సల్యాన్ని చూపిస్తారు'. "వారికి నయం అవడానికి మందులు కావాలి, గుడికి వెళ్లడం వల్ల ఉపయోగముంటుంది" పిల్లవాడ్ని ఎక్కడైన పడేయటానికి సిద్ధపడతారు. వంటి ఎన్నోరకాలయిన మాటలు భాధాకరంగా వినిపిస్తాయి.

తల్లిదండ్రులకు వారిప్రమేయం లేకుండానే మానసిక వికలాంగుడైన బిడ్డ పుట్టాడని వారికి అర్థం చేసుకొని ఒక అవగాహన తొలగడానికి మనం ప్రొఫెషనల్స్‌గా ఎంత తక్కువ మనం నేర్చుకొన్న నైపుణ్యాన్ని తల్లిదండ్రులకు ఉపయోగిస్తారని తెలుస్తుంది.

సికిందరాబాదు, భోపాలు, తిరువనంతపురము, మరియు డిల్లీలోని 140 మంది మానసిక వికలాంగులున్న కుటుంబాల్లోని తల్లిదండ్రులను, తోడబుట్టినవాళ్లను, అవ్వతాతలను ఇంటర్వ్యూ చేసాక, ఆ సమాచారాన్ని తులనాత్మకంగా పరిశీలించాక తల్లిదండ్రుల అత్యవసరాలలో ముఖ్యమైనది. బిడ్డకు సంబంధించిన సరియైన సమాచారమని అది కూడా సరియైన సమయంలో సరియైన రూపంలో దొరకడం అంటే సరియైన సమాచారాన్ని వీలయినంత ముందుగా, అనుగుణమైన సమయంలో వారిస్థితిని అర్థం చేసుకొని సున్నితంగా తెలియచెప్పడము.

తల్లిదండ్రులు ఈ విషయంపై ముందుగా నిపుణులలో ఎవర్ని కలుస్తారు. అంటే డాక్టర్‌ని, సైకాలజిస్ట్‌ని, టీచర్ లేక సోషల్ వర్కర్‌ని అనేది అత్యంత ముఖ్యమైనది. తల్లిదండ్రులకు ఈ విషయంపై తెలియచెప్పే విధానాన్ని బట్టి మానసిక వికలాంగుడైన బిడ్డ అవసరాలను అనుగుణంగా వాని వైఖరి ఆధారినడి వుంటుంది. ముఖ్యంగా ఆరోగ్యవంతుడైన బిడ్డ పుట్టలేదన్న లోపం నుంచి బయట పడడానికి కూడా ఈ దశ ఎంతో దోహదపడుతుంది.

ప్రొఫెషనల్స్‌తో ఒకసారి సత్‌సంబంధాలు ఏర్పడ్డాక తల్లిదండ్రులకు ఎన్నో ప్రశ్నలు, అనుమానాలు ఉంటాయి. వీటన్నింటిని తీర్చవలసిన బాధ్యత ఎంతైనా నిపుణులపై ఉంది.

ప్రతి బిడ్డ యొక్క అవసరాలు ఇంకొక బిడ్డకన్నా ప్రత్యేకముగా ఉంటాయి. అలాగే కుటుంబాలకి కూడా. అయితే మానసిక వికలాంగులున్న కుటుంబాలలో బిడ్డ జీవితములోని దశలతో సంబందించిన సాధారణమైన అనుమానాలు ఒకేలాగుండే సంధర్భాలుంటాయి. ఇటువంటి అనుమానాలను, ప్రశ్నలను ఒక ప్రశ్నావళిలో పొందుపరచాము. గత 10 సం॥లుగా గ్రూపులుగా మానసిక వికలాంగుల తల్లిదండ్రులకు ఎన్నో శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడంవల్ల ఎన్నో ప్రశ్నలను వారినుంచి రాబట్టడానికి అవకాశము ఏర్పడింది. ఇది కాకుండా ఈపుస్తకంలో రచయితలు వారి విశేష అనుభవాలనుంచి తల్లిదండ్రులు వెలువరించిన ఎన్నో ప్రశ్నలను కూడా పొందుపరచాము. దీని తర్వాత ఈ ప్రశ్నలన్నిటిని కలిపి కుటుంబాల మీద ప్రభావము, శీఘ్రచికిత్స, స్కూల్, విధ్యాబుద్ధులు, రోజువారి కార్యక్రమాలు, కమ్యూనికేషన్, ప్రవర్తనా, ఉపాధి, తీరికవేళలు, లైంగికత్వం, పెళ్లి, తల్లిదండ్రుల సహకారం, సంఘసహకారం, ఆర్థిక ప్రణాళిక, న్యాయ సాంఘీక సంరక్షణ, హాస్టల్, ప్రభుత్వ ఉపయోగాలు మరియు రాయితీలు వంటి భాగాలు క్రింద ఇవ్వబడ్డాయి.

ఆ ప్రశ్నలన్నిటికి, మనదేశ పరిస్థితులు మనసులో పెట్టుకొని తదనుగుణంగా జవాబులివ్వబడ్డాయి. కొన్ని విషయాల్లో మన దేశ పరిస్థితులు వెనుకబడి ఉండడం మూలానా జవాబులివ్వడం చాలా కష్టమైనది. ముఖ్యంగా సమీకృత,విధ్యాబోధన, ఉపాధి అవకాశాలు మరియు మానసిక వికలాంగులను న్యాయ, సాంఘిక సంరక్షణ వంటి విషయాలు. అయినా కూడా మేము ఎంత దూరము ప్రయాణించాం. ఈ పుస్తకం ఇంగ్లీషులో రాయబడినా హిందీలో అనువదించాము. ఈ పుస్తకం లో వారి భాష వీలయినంత వరకు సులభతరమైన భాష. అయితే కొన్ని సాంకేతిక పదాలు తల్లిదండ్రులు అలవాటుపడితే ప్రొఫెషనల్స్‌తో సంభాషించడం సులభమవుతుందన్న దృష్టితో వాటిని అలాగే ఉపయోగించాము.

తల్లిదండ్రులు ఉపయోగం కొరకు, వారు చదవదగిన పుస్తకాల లిస్టును, మానసిక వికలాంగుల సంక్షేమము కోసం పనిచేస్తే తల్లిదండ్రుల సంఘాల చిరునామాలను, మరియు వృత్తి శిక్షణా పునరావాస కేంధ్రాల లిస్టులు చేర్చాము.

పూర్తి సమాచారం వున్న తల్లిదండ్రులు తెలివైన మంచి నిర్ణయాలతో వారి బిడ్డకు మరియు వారి కుటుంబానికి సహాయము చేసుకోగలరని మేము ధృడంగా నమ్ముతాము. ఈ లక్ష్యం కొరకు ఈ పుస్తకం రాయబడింది. వారిపిల్లల అవసరాలకు అనుగుణంగా ఈ సమాచారం తోడ్పడుతుందని, లేకపోయినా ముందుకు సాగడానికి ఈ పుస్తకం సహకారం ఇస్తుందని మేము ఆశిస్తున్నాము. ఈ పుస్తకం గురించి మీ హృదయ పూర్వకమైన అభిప్రాయాలను చివర ఇచ్చినటువంటి ప్రశ్నావళిని ప్రయోగించి మాకు పంపించవల్సిందిగా ప్రార్థన. వేరే ప్రశ్నలు అదనంగా వుండి వాటికి మేము జవాబివ్వాలని అనుకొన్నా తరువాయి ముద్రణలో వస్తాయని విన్నవించుకొంటున్నాను.

డా. రీటా పెషావరియా,
ముఖ్య పరిశోధకులు.

# అభినందనలు

పిల్లల మరియు కుటుంబ సభ్యుల సమస్యలను అర్థం చేసుకోవటానికి సహాయము చేసిన మానసిక వికలాంగులైన పిల్లల తల్లిదండ్రులు మరియు కుటుంబాలకు నమ్రత మరియు కృతజ్ఞతలతో కూడిన అభినందనలు. వారు మాపై నమ్మకం ఉంచి మాతో పంచుకోకుంటే ఈ పుస్తకం దేనిమీద కేంద్రీకరించాలో తెలిసేదికాదు. జాతీయ మానసిక వికలాంగుల సంస్థ మొట్టమొదటసారిగా ప్రభుత్వేతర సంస్థలతో కలిసి బహుళార్థక ప్రాజెక్టులకు ఆర్థిక సహాయము అందచేయడం. ఈ పుస్తకంతో మొదలయింది.

మానసిక వికలాంగులైన పిల్లల కుటుంబాలు ధృడపరిచే ఉద్దేశ్యంతో ఇటువంటి పరిశోధనా ప్రాజెక్టును మొదలుపెట్టినందుకు మరియు తన నైపుణ్యంతో కూడిన సలహాలను, ప్రాజెక్టు చివరి వరకు సహకారం, ప్రోత్సాహము అందించినందుకు డా.డి.కె. మెనన్ డైరక్టరు, ఎన్.ఐ.ఎమ్.హెచ్. కి నాప్రశంసతో కూడిన కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

డా.పి.ఆర్.ఎస్. పిళ్ళె, డైరక్టరు, బాలవికాస్ ఇన్‌స్టిట్యూట్, తిరువనంతపురం, శ్రీమతి ఆషాగుప్త, డైరెక్టర్ నవజ్యోతి సెంటర్, ఢిల్లీ, మరియు డా॥ సుమిత్‌రాయ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, దిగ్దర్శికా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిహబిలిటేషన్ అండ్ రీసర్చ్, భోపాల్ వారు కలిసి పని చేయడం ఎంతో ఉపయోగపడే అనుభవం.

శ్రీ రాహుల్ గంగులే, రీసర్చ్ ఆఫీసర్‌ని ప్రత్యేకంగా పేర్కొనాలి. ఇతను ప్రాజెక్టులో ఎంతో ఉపయోగపడ్డారు. నా స్టూడెంట్ నుంచి అతను ఉద్యోగిగా పెరగడం చూస్తుంటే ఎంతో మంచి భావం కలుగుతుంది. ఈయన పూర్తిగా ప్రాజెక్టుతో కలిసి కృషిచేసినందుకు ప్రత్యేకమైన గుర్తింపు ఇవ్వాలి.

పామెన్‌కాప్ (పేరెంట్ అసోసియేషన్ ఫార్ ది వెల్ఫేర్ ఆఫ్ మెంటల్లీ హండికాప్డ్ పర్సన్స్) సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నాము. ముఖ్యంగా ఈ పుస్తకాన్ని సమీక్షించి ఎన్నో ఉపయోగపడే వాఖ్యలిచ్చి ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు.

ఈపుస్తకాన్ని తెలుగులోకి అనువాదం చేసిన శ్రీమతి మనోజాబాయికి మరియు శ్రీ రవిచంద్రరాజుకి నా కృతజ్ఞతలు.

ఒక చిత్రకారుడికి తన భావాల్ని వెలిబుచ్చడం పెద్ద కష్టం కాకపోవచ్చు. కాని వేరొకరి భావాల్ని చిత్రాలుగా వేయడం చాలా పెద్ద విషయం. ఈ విషయాన్ని కళాత్మకంగా సాధించినవారు శ్రీ కరుణాకర్, ఈయన చిత్రాలు ఇతర ఆర్టు వర్క్ ఎంతో ఆకట్టుకొనేట్టు ఉన్నాయి.

శ్రీ పి. శంకర్ కుమార్, స్టెనోగ్రాఫర్, ఎన్.ఐ.ఎమ్.హెచ్. ఈ పుస్తక డ్రాఫ్టను టైప్ చేయడంలో ఎంతో సహకారం అందించారు. ఆయనకు మా కృతజ్ఞతలు.

శ్రీ ఎల్. గోవిందరావు, డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) ఎన్.ఐ.ఎమ్.హెచ్. మరియు వారి అంకిత భావంతో పనిచేసే అడ్మినిస్ట్రేషన్ మరియు అకౌంట్స్ విభాగంలోని ఇతర ఉద్యోగస్థులకు ప్రాజెక్టు టీమ్ కృతజ్ఞతలు తెలుపుతుంది.

డా. రీటా పెషావరియా,
ముఖ్య పరిశోధకులు.

# 1

# సాధారణ సమాచారం

తల్లిదండ్రులు వారి బిడ్డ మానసిక వికలాంగత గలవాడని తెలియగానే పూర్తిగా ఆయోమయానికి గురిఅవుతారు. అసలు ఈ మానసిక వికలాంగత అంటే ఏమిటి? ఎందుకు యిలా జరిగింది? దీనికి నివారణ ఉందా? భవిష్యత్‌లో ఏమౌతుంది? అంటే మామూలు స్థితిని పొందగలడా? లేదా? ఈలాంటి విషయాలు వారికి అర్థం కావు. ఈ మానసిక వికలాంగతతోపాటు ఆ బిడ్డకు మూర్ఛ, ఇంద్రియ సంబంధమైన సమస్యలు, ఆటిసమ్ మొదలగు లక్షణాలు కలిగి ఉంటే పరిస్థితిని అర్థం చేసుకోడానికి తల్లిదండ్రులకు కష్టమౌతుంది. అలాంటి పరిస్థితిలో తల్లిదండ్రులకు తప్పనిసరిగా ఆ బిడ్డ పరిస్థితికి సంబంధించిన ఖచ్చితమైన పరిజ్ఞానాన్ని తెలుసుకొవలసిన అవసరం ఏర్పడుతుంది. అప్పుడా తల్లి దండ్రులకు కావలసినది బిడ్డ స్థితికి సంబంధించిన నిజాయితీతో కూడిన సరియైన సమాధానం.

తల్లిదండ్రుల ప్రతిక్రియలు, వారి సర్దుబాట్లు, వైఖరులు మరియు వారి బిడ్డ శిక్షణ విషయంలో తోడ్పడడం లాంటి విషయాలు అన్ని వారు ఆ సమాచారాన్ని ప్రతిభావంతంగాను, సున్నితంగాను అర్థం చేసుకోగలిగే విధం పైన ఆధారపడి ఉంటుంది.

ఈ అధ్యాయంలో తమ బిడ్డల స్థితికి గల కారణాలు, ఏ విధంగా మేనేజ్ చేయాలనే విషయాలకు సంబంధించిన ప్రశ్నలు జవాబుల రూపములో పొందు పరచబడ్డాయి.


అయ్యో దేవుడా!
సీత మళ్ళీ మూర్ఛపోయింది
నోటిలో స్పూన్ పెట్టు
చెప్పు వాసన చూపించు
మొహాన నీళ్ళు చల్లు
సీతకు మూర్ఛ వ్యాధి ఉంది. వెంటనే వైద్యుని సంప్రదించు
డాక్టర్ దగ్గరకు ఎందుకు తీసికెళ్ళవు?
నీవు నాతో డాక్టర్ దగ్గరకు వస్తున్నావా?
నేను పనికి వెళ్ళాలనినీకు తెలుసు
మీరిద్దరూ కలిసివెళ్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను.
మందులతో మూర్ఛను నయం చేయవచ్చు. వైద్యుని అనుమతి లేకుండా మందును ఆపడంగాని, మార్చడంగాని చేయవద్దు.
DOCTOR

*1. బిడ్డ మానసిక వికలాంగత గలవాడని మనకు తెలిసే ప్రత్యేకమైన లక్షణాలు ఏమైనా ఉన్నాయా?*

మానసిక వికలాంగత గల పిల్లలు అందరూ ఒకే విధంగా ఉండరు. మానసిక వికలాంగత లక్షణము, దాని తీవ్రత మరియు ఆ పరిస్థితి నెదుర్కొనుటలో అవసరమైన ఆ బిడ్డ నేర్పు, ఇవి అన్ని కూడ పరిశీలకుని ఆలోచనలను ప్రభావితం చేస్తాయి. అయితే కొన్ని లక్షణాలు చిన్న వయస్సులోనే బిడ్డ ఎదుగుదల లోపాలను వెంటనే గమనించడానికి ఉపయోగపడ్తాయి. (డబల్ యు హెచ్ ఓ 1989)

- ఆ వ్యక్తి మిగితా వారిలా కొత్త పనులను నేర్చుకోలేడు.
- బిడ్డ కూర్చోవడంలోను, చేతులను ఉపయోగించడంలోను, ఒకచోటు నుండి మరొక చోటుకు కదలడంలోను కష్టపడతాడు.
- చుట్టు ప్రక్కల జరిగే విషయాలకు, ప్రక్కవాళ్ళు చెప్పేమాటకు వెంటనే ప్రతిస్పందించలేరు.
- చూడడం, వినడం, తాకడం, వాసన చూడడం లాంటివి ఆ వ్యక్తి, చేసే పనులు. ఇవి ఆ వ్యక్తికే కాకచుట్టు ప్రక్కల వారికి కూడా అర్ధం కాని రీతిలో ఉంటాయి.
- వ్యక్తి అవసరాలను, భావాలను ఇతరులకు అర్ధమయ్యే విధంగా వ్యక్తపరచలేడు.
- సరైన విధంగా ఆలోచించలేడు. ఉదా: మనుషులకు, వస్తువులకు మధ్య గల వ్యత్యాసాన్ని గమనించలేడు. ఇక్కడ, అక్కడ, ఇప్పుడు - తర్వాత, ఎక్కువ-తక్కువల మధ్యగల తేడాలను గమనించలేడు. ఆ వ్యక్తికి ఎక్కడ, ఎప్పుడు, ఏమిటి? ఎంత మరియు ఎందుకులాంటి పదాలకు అర్థాలు తెలియవు.
- ఆ వ్యక్తి చెప్పిన విషయాన్నిగాని, జరిగిన విషయంగాని కొంతసేపటి వరకు మాత్రమే గుర్తుంచుకోగలడు. లేదా అసలు గుర్తుంచుకోలేక పోవచ్చు.

- ఒక పనిమీద గాని, వ్యక్తి మీదగాని ఆసక్తిని ఎక్కువ కాలం చూపించలేడు.
- తమ భావాలను అదుపులో ఉంచుకోవడంలో కష్టానికి లోనౌతాడు.
- నిర్ణయాలను సులభంగా తీసుకోలేరు. ఏమి చెయ్యాలో, ఏం చెప్పాలో, ఏ బట్టలను వేసుకోవాలో లాంటి నిర్ణయాలను తీసుకోలేరు.

*2 ఒక బిడ్డ మానసిక వికలాంగత గలవాడని ఖచ్చితంగా నిర్ణయానికి రావడానికి ఎంత త్వరగా సాధ్యమౌతుంది?*

ఇది ఆ బిడ్డకు గల మానసిక వికలాంగత యొక్క తీవ్రత మరియు లక్షణాలపై ఆధారపడి ఉంటుంది.

- జన్యు సంబంధమైన కొన్ని లోపాలను పుట్టుకకు ముందే గుర్తించవచ్చు. అలాగుర్తించ గలిగిన కొన్ని విధానాలు: ఆమ్నియో సెంటిసిస్, ఫీటో స్కోపీ, క్రోనిక్ విల్లస్ పాంప్లింగ్, సోనోగ్రఫీ మరియు రక్త నిర్ధారక పరీక్షలు.
- డౌన్ సిన్‌డ్రోమ్, మైక్రో సిఫెలీ, (వారికి తల చిన్నగా ఉంటుంది) లాంటి కొన్ని రకాలు కాన్పు సమయంలో గుర్తించవచ్చు.
- పుట్టుక తర్వాత పెరుగుదల మరియు అభివృద్ధి క్రమంలో ఆలస్యము, నాడీ లోపాల వలన కలిగే మార్పులు వంటి గుర్తుల ద్వారా సంవత్సరము లోపు మానసిక వికలాంగతను గుర్తింపవచ్చును.
- అభివృద్ధి క్రమాలలో ఆలస్యం సంభవించే కొంతమంది విషయాలలో మానసిక పరిణితిని పరిక్షించడం అనేది రోగ నిర్ధారణలో ముఖ్యం. ఇది 3 నుండి 5 సంవత్సరముల వయస్సున్న వాళ్ళను పరిశీలించి అర్థం చేసుకోవాలి.

*3. మన దేశంలో మానసిక వికలాంగతకు గురి అయిన వారు ఎంత మంది ఉన్నారు?*

మన దేశంలో నూటికి ఇద్దరు మానసిక వికలాంగతకు గురిఅయిన వాళ్ళే. దాదాపు 168 లక్షల మంది మానసిక వికలాంగతకు చెందిన వాళ్ళు మనదేశంలో ఉన్నారు. ఈ మానసిక వికలాంగత ప్రజలను అన్ని విధాలుగా ప్రభావితం చేస్తుంది.

*4. మానసిక వికలాంగులైన పిల్లలందరికీ ఒకే రకమైన సమస్యలు ఉంటాయా?*

మానసిక వికలాంగత గల పిల్లలందరూ ఒకే విధంగా ఉండరు. మానసిక వికలాంగత యొక్క తీవ్రతను, సమస్యను ఎదుర్కోగలిగే సామర్థ్యాన్ని బట్టి ఒక్కోవ్యక్తికి ఒక్కొక్క విధంగా సమస్యలుంటాయి. అయితే మానసిక వికలాంగతకు గురి అయిన పిల్లలకు కొన్ని విషయాలలో సాధారణ సమస్యలుంటాయి.

- (అవయావాల సమన్వయం)
- మరుగుదొడ్డికి పోవడం, స్నానం చేయడంలాంటి దైనందిన కార్యక్రమాలు,
- చదువుట, వ్రాయుట,
- భావాన్ని వ్యక్తపరచడం,
- అలవాట్లు, ప్రవర్తన మరియు
- నలుగురితో కలవడం.

కొంతమంది మానసిక వికలాంగులైన పిల్లలకు కంటిచూపులో లోపం, వినలేక పోవడంలాంటి ఇంద్రియ లోపాలతోపాటు మూర్ఛలాంటి ఇతర సమస్యలు కూడ కలిగి ఉంటారు.

*5. మానసిక వికలాంగతతో మెదడు పెరుగుదలకు ఏమైన సంబంధాలు*

**ఉన్నాయా?**

మెదడు శరీరంలోని అన్ని భాగాలను నియంత్రిస్తుంది. మెదడులో ప్రతిభాగము వ్యక్తి చర్యలను ప్రభావితం చేస్తుంది. మెదడు మనకు తెలియకుండా గుండె, మూత్రపిండాల కదలికలను నియంత్రించడమే కాక నడవడం, పరుగెత్తడం, ఆలోచించడం, గుర్తుంచుకోవడం లాంటి సంకల్పిత చర్యలను కూడ పురికొల్పుతుంది. కాబట్టి మెదడులోని ఏదైనా ఓ భాగంలో పరిపూర్ణమయిన పెరుగుదల లేకపోతే ఆ వాతావరణానికి తట్టుకోవడం కష్టమై సమస్యలకు దారితీస్తుంది. ఆ సమస్యలలో ఒకటి ఈ మానసిక వికలాంగత.

***6. మెదడుకు కలిగిన గాయాన్ని నయం చేయగల మందులు ఏమైనా ఉన్నాయా?***

మానసిక వికలాంగత అనేది మార్పులేని ఒకస్థితి. మెదడుకు తగిలిన గాయం శాశ్వతమైనది. మనకు తెలిసిన సాంకేతిక పరిజ్ఞానముతోను, మందులతోను దెబ్బతిన్న మెదడును బాగుచేయలేము.

***7. దగ్గర బంధువుల మధ్య వివాహాల వల్ల వారికి మానసిక వికలాంగత గల పిల్లలు పుట్టే అవకాశాలు ఎంత వరకు ఉన్నాయి?***

మన దేశంలోని ఆసుపత్రుల నుండి అందిన సమాచారం ప్రకారం 60 శాతం పిల్లలు జన్యు సంబంధమైన కారణాల వల్లను, రక్త సంబంధీకుల మధ్య వివాహాల వల్లను పుట్టినవారు.

ఉదా: కు అక్క, మామ, అన్న - చెల్లెళ్ళ పిల్లలు (బావా, మరదలు) సహజంగా ఈ అన్న చెల్లెళ్ళ పిల్లల మధ్య వివాహాలు జన్యు సంబంధమైన లోపాలతో బిడ్డలు పుట్టడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒకవేళ వీరికి మానసిక వికలాంగతకు గురైన బిడ్డ ఉంటే రెండో బిడ్డ కోసం ప్రయత్నించేముందు జన్యు సంబంధిత వైద్యుని సంప్రదించడం అవసరం.

*8. పుట్టేబిడ్డ ఆరోగ్యంగా ఉన్నా లేక మానసిక వికలాంగతతో పుట్టినా అది జన్మనిచ్చిన తల్లి వయస్సుగాని, తండ్రి వయస్సుగాని లేక యిద్దరి వయస్సుల మీదగాని ఆధారపడి ఉంటుందంటారు. ఇది నిజమేనా?*

ఆరోగ్యమైన బిడ్డను ప్రసవించుటకు తల్లి వయస్సు చాల ముఖ్యం. 35 సంవత్సరములు దాటిన తల్లులు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. అవి:

- క్రోమోజోముల అపసవ్యతలు,
- అసంపూర్ణమైన పెరుగుదల,
- ప్రసవ సమయంలోని యిబ్బందులు, మరియు
- బిడ్డకు పుట్టుకతోనే అసాధారణమైన జన్యులోపాలు.

అసంపూర్ణమైన ఉత్పాదక వ్యవస్థ కల యింకా పూర్తిగా ఎదగని 15 సంవత్సరములలోపు వయస్సు ఉండే తల్లులకు ఆరోగ్యం లేని పిల్లలు పుట్టే అవకాశాలు ఉంటాయి. 20 సంవత్సరముల లోపల వయస్సు ఉండి ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు, 35 సంవత్సరముల వయస్సులో మొదటి బిడ్డకు జన్మనిచ్చిన తల్లులకు మానసిక వికలాంగత గల బిడ్డలు పుట్టే అవకాశం 5 శాతం ఎక్కువగా ఉంటుంది. తల్లి వయస్సు పెరిగేకొద్ది జన్యు సంబంధమైన లోపాలు పెరిగే అవకాశాలు ఉన్నవి.

ఉదా: 20 సంవత్సరాల తల్లులకు ప్రతి 2,000 (రెండువేల) జననాలకు ఒక డౌన్ పిన్‌డ్రోమ్ లోపము ఉన్న బిడ్డ పుట్టగా, 45 సంవత్సరాలున్న తల్లులకు ప్రతి 50 జననాలకు ఒక డౌన్ సిన్‌డ్రోమ్ లోపము ఉన్న బిడ్డ కలుగుతుంది.

తండ్రి వయస్సుకు సంబంధించినంత వరకు 50 సంవత్సరముల వయస్సు పైబడిన తండ్రులకు పుట్టిన బిడ్డలలో మానసిక వికలాంగత గల బిడ్డ పుట్టే అవకాశము ఎక్కువగా ఉంది.

***9. బిడ్డ పుట్టుకకు ముందు మానసిక వికలాంగత ఏ కారణముల వలన వస్తుంది?***

కొన్ని ముఖ్యమైన కారణాలు:-

- క్రోమోజోముల అపసవ్యత,
- జన్యులోపాలు,
- తల్లి గర్భధారణ సమయంలోని మొదటి మూడు నెలల కాలములో సంభవించిన అంటువ్యాధుల ప్రభావం వలన,
- సాధారణంగా గర్భస్థ శిశువు మెదడును గాయపరచే అంటువ్యాధులు ఏవనగా
- రూబెల్లా,
- హెర్పస్,
- సిఫిలిస్,
- సి యం పి,
- టోక్సోప్లాస్ మోసిస్.
- చక్కెరవ్యాధి, రక్తపోటు, హైపో థెరాయిడిసమ్, హైపర్ థెరాయిడిసమ్ లాంటి తల్లి వైపునుండి వచ్చే వ్యాధులు.
- పోషకాహార లోపం.
- గర్భాధారణ జరిగిన తర్వాత ప్రథమమాసములందు ఎక్స్‌రే పరీక్షల ప్రభావం మరియు ప్రమాదకరమైన మందులు తీసుకోవడం వలన.
- పిండము తల్లి యొక్క రక్తముతో కలవకపోవడం (ఆర్ హెచ్ ఫాక్టర్)
- ఆల్కాహాల్, మాదకద్రవ్యాలు, పొగతాగడం వంటి అలవాట్లు తల్లికుండడం.

అవి:-

| పేరు | వివరాలు | నిర్ధారణ | భద్రత |
|---|---|---|---|
| 1. అమ్నియోసెంటిసిస్ | లోకల్ అనస్తీషియా యిచ్చి ఉమ్మ నీటిని బైటికి తీసి అల్ట్రా సోనోగ్రఫీ ద్వారా పరిక్షించడం పరీక్షకు సరైన సమయం 12-16 వారాల గర్భధారణ సమయం. | • శిశువు యొక్క లింగ నిర్ధారణ ట్రైసోమిక్ (క్రోమోజోములు సరిగా ఉండకుండా ఉండడం)బిడ్డ • రసాయనిక ప్రక్రియలో లోపాలు • ఎక్స్ క్రోమోజోముకు సంబంధించినరోగాలు అవకాశాలు | • గర్భ విచ్ఛిత్తి • 1-1.5 శాతం హాని • 2వ సారి ఈ పరిక్ష జరిపితే 9 శాతం అబార్షన్ అయ్యే |
| 2. అల్ట్రా సోనోగ్రఫీ | అల్ట్రాసోనోగ్రఫీ పరికరంవల్ల వెలువడే తరంగాల ద్వారా పరిక్షించడం. పరీక్షకు సరైన సమయం 8-15 వారాల గర్భధారణ సమయం. | • అనన్‌సెఫెలీ ( మెదడు లేక పోవడం) • మైక్రోసెఫెలీ (చిన్న తలతోపుట్టుట • పుట్టుకతోనే గుండె లోపాలు • అవయవాలు అభివృద్ధిలేక పోవడం | |
| 3. కోరియన్ విల్లస్ సాంప్లింగ్ | కోరియోనిక్ టిష్యూను రంధ్రమున్న పరికరము ద్వారా తీసి పరిక్షించడం పరీక్షకు సరైన సమయం 8-10 వారాల గర్భధారణ సమయం. | • వెన్నెముక రెండుగా విడిపోయి ఉండడం • ట్రైసోమిక్ బిడ్డ • ఎక్స్ క్రోమోజోములకు సంబంధించిన రోగాలు | 10/1000 (1000 మందిలో 10 మందికి గర్భస్రావాలకు అవకాశం) |
| 4. ఫీటోస్కోపీ | ఫీటోస్కోప్‌ను ఉమ్మ నీరున్న పిండంలో జొప్పించి తద్వారా పరిక్షించడం పరీక్షకు సరైన సమయం 18-12 వారాల గర్భధారణ సమయం. | • కాళ్ళు, చేతులు, మొహం, వెన్నెముక వికృత నిర్మాణము కలిగి ఉండుట | 5 నుండి 10 శాతం అబార్షన్ కలిగే అవకాశం |
| 5. పిండం నుండి రక్తం తీసి పరిక్షించడం | బొడ్డుపేగు నుండి రక్తము తీసి పరిక్షించడం పరీక్షకు సరైన సమయం 18 వారాల సమయం. | • థలాసేమియా (జన్యురక్తసంబంధ వ్యాధి • సికిల్‌సెల్ (ఎర్రరక్త కణాల లోపం) రోగము | 10 శాతం అబార్షన్ జరిగేందుకు ప్రేరేపిస్తుంది. |

***10. గర్భంతో ఉన్న సమయంలో బిడ్డ పరిస్థితిని, లోపాలను పరిక్షించ గలిగే అవకాశం ఉందా?***

గర్భంతో ఉన్నపుడు బిడ్డ పరిస్థితిని తెలుసుకొనుటకు వివిధ రకాలైన మార్గాలున్నవి.

***11. గర్భాధారణ సమయంలో తల్లి నిరాశ, నిస్పృహ, మానసిక వేదనకు గురైతే***

**ఆ పరిస్థితుల వల్ల ఆమె మానసిక వికలాంగత గల బిడ్డకు జన్మనిచ్చే అవకాశాలు ఉన్నాయా?**

నిరాశ, నిస్పృహ, మానసిక వేదన ప్రత్యక్షంగా బిడ్డ మానసిక వికలాంగతతో పుట్టే స్థితికి దారి తీయవు. అయితే పరోక్షంగా ప్రభావితం చేస్తాయి.

ఉదా: గర్భవతిగా ఉన్న స్త్రీ దిగులుగా ఉంటే ఆహారం తీసుకొనేదానికి ఆసక్తి చూపదు. చివరకు అది బిడ్డ పెరుగుదల మీద ఆ ప్రభావము చూపుతుంది.

***12. గర్భవతిగా ఉన్న సమయంలో ఏ బాధ లేనపుడు ప్రసవ సమయంలో బిడ్డ మానసిక వికలాంగతకు లోనయ్యే అవకాశం ఉందా?***

మానసిక వికలాంగత ఈ క్రింది విధంగా కలిగే అవకాశాలు కూడ ఉన్నాయి.

- పూర్తి నెలలు నిండకుండా పుట్టినపుడు,
- ఎక్కువ సేపున్న హైపోక్సియా,
- మరీ తక్కువ బరువుతో పుట్టడం,
- అప్పుడే పుట్టిన బిడ్డకు తలకు గాయం తగలడం,
- కాన్పు ఆలస్యం కావడం,
- బొడ్డు పేగు పిండంతలచుట్టూ ఎక్కువగా చుట్టుకోవడం,
- పిండం అపసవ్యస్థితిలో ఉండడం,
- వివిధ కారణాల వలన పుట్టిన బిడ్డకు పచ్చకామెర్లు కలగడం.

***13. మాములుగా పుట్టిన బిడ్డకు తర్వాత మానసిక వికలాంగత ఏర్పడే అవకాశం ఉందా?***

మెదడుకు తగిలిన గాయం వలన మానసిక వికలాంగత గల లక్షణాలు బిడ్డ

పుట్టిన తర్వాత 18 సంవత్సరాల వయస్సు వరకు ఎప్పుడైన సంభవించే అవకాశాలు ఉన్నాయి.

- బిడ్డ పుట్టిన సమయం నుంచి 2 సంవత్సరాల వరకు కల పోషకాహార లోపం వలన.
- బ్రెయిన్ ఫీవర్ లేక మెనింజైటిస్ లాంటి అంటువ్యాధుల వల్ల.
- అప్పుడప్పుడు వచ్చే మూర్ఛల వల్ల.
- అక్సిడెంట్ల వలన, క్రింద పడినప్పుడు మెదడుకు కలిగిన గాయాల వలన.
- ఊపిరి సలపకుండా ఉండడం, పొగ లోపలికి పోయినందున, లేక నీటిలో మునిగిపోయినపుడు.
- తెలియక తీసుకొన్న విషాహారము వలన.

*14. పిల్లల కేసే టీకాల వల్ల మానసిక వికలాంగత ఏర్పడే అవకాశం ఉందా?*

ట్రిపుల్ వాక్సిన్ లోగల పెర్ట్యూసిస్ అనబడే పదార్థం మెదడుకు సంబంధించిన జబ్బులు ఎన్సిఫాలోపతీ (మెదడు వాపు వ్యాధి) రావడానికి దారి తీస్తుంది. కానీ యిలా జరగడానికి చాలా తక్కువ అవకాశాలున్నవి. తల్లి దండ్రులు టీకాలను ఇవ్వకుండా ఆపకూడదు. ఎందుకంటే అవి బిడ్డలను ప్రాణాంతకమైన జబ్బుల నుండి రక్షిస్తాయి.

*15. మానసిక వికలాంగతను తెలివితేటలు తక్కువగా ఉండటం అని అనుకొంటే మనిషి తెలివితేటలను పెంచే మందులు ఏమైనా ఉన్నాయా?*

మనిషి తెలివి తేటలను పెంచగలిగేందుకు శాస్త్రీయ పరిశీలనకు లోబడి ఆమోదింపబడిన మందులు ఇంతవరకు లేవు. అవి నిజంగానే ఉండి ఉంటే ప్రపంచంలో ఇప్పుడు ఉన్నట్లు మానసిక వికలాంగత గల వారు ఉండేవారు కాదు. అలాగే మనిషియొక్క తెలివితేటలు పెంచే మందులే వుంటే అమోఘమైన

తెలివితేటలతో ఉండే ప్రజలతోనిండి ఇప్పుడు మనముండే ప్రపంచం వేరుగా ఉండేది..

*16. జీడిపప్పు, పాలు స్వచ్ఛమైన నెయ్యి, పెరుగుతో కూడిన ప్రత్యేకమైన భోజనం పిల్లల తెలివి తేటలను పెంచుతుందా?*

ప్రోటీన్స్ కార్బోహైడ్రేట్స్, కొవ్వుపదార్థాలు, ఖనిజ లవణాలు, విటమిన్స్ సమపాళ్ళలో కలిపిన పోషక వంతమైన ఆహారాన్ని బిడ్డకు మొదటి రెండు సంవత్సరముల వరకు ఖచ్చితంగా అందచేయాల్సిన అవసరం ఉంది. ఇది బిడ్డ శారీరక శక్తికి, మానసిక ప్రగతికి దోహదపడ్తుంది. అయితే నెయ్యి, పాలు, పెరుగు బాదంపప్పు, మొదలైన వాటికి మాత్రమే ఎక్కువ ప్రాముఖ్యతనిస్తే అది బిడ్డకు అపాయకరంగా మారే అవకాశం ఉంది.

*17. మానసిక వికలాంగత నుండి పూర్తిగా స్వస్థత పొంది మాములు స్థితికి రాగలరా?*

మానసిక వికలాంగత అనేది పూర్తిగా నయంగాని స్థితి. ఒకసారి గాని మెదడుకు గాయం తగిలితే యిక అది మామూలు స్థితికి రాక శాశ్వతంగా ఉండిపోతుంది. అయితే కొన్ని పరిస్థితులలో నివారణ సాధ్యమౌతుంది. ఉదా: ఫినైల్ కెటోనూరియా (పి కె యు) వలన మానసిక వికలాంగత సంభవించినట్లైతే ఫినైలలనైన్ తక్కువ ఉండే ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. థైరాయిడ్ లోపం వలన మానసిక వికలాంగతకలిగినట్లైన వైద్యం చేయించడం ద్వారా బాగుచేయవచ్చు. హైడ్రాసిఫాలస్ విషయంలో షంట్‌ను ఉపయోగించడం ద్వారా మెదడుకు వత్తిడిని తగ్గించి జాగ్రత్త పడవచ్చు.

*18. మానసిక వికలాంగతకు నివారణ లేకపోతే మానసిక వికలాంగత ఉన్న బిడ్డను ఏం చేయాలి?*

వైకల్యం వలన కలిగే యిబ్బందులను, దానికి ఇమిడిపోయేందుకు అవసరమైన

నైపుణ్యాన్ని నేర్చుకొనే అవకాశాలను కలిగించినపుడు బిడ్డ వీలైనంత త్వరలో నేర్చుకోగలడు. ప్రొఫెషనల్స్ తల్లి దండ్రులతో కలిసి మానసిక వికలాంగులైన పిల్లలకు వారికవసరమైన స్వంత పనులను వారే చేసుకొనడం లాంటివి అలవాటు చేయడానికి ప్రయత్నిస్తారు. కాబట్టి తల్లిదండ్రులు తప్పనిసరిగా ఆ పనులలో నిష్ణాతులైన ప్రొఫెషనల్స్ సహాయం తీసుకోవాలి.

### *19. మానసిక వికలాంగతగల వ్యక్తులు ఎంతకాలం జీవిస్తారు?*

మానసిక వికలాంగులు జీవించేకాలము వ్యక్తుల యొక్క వివిధ మానసిక వికలాంగత లక్షణాలను, వాటి తీవ్రతను బట్టి మారుతూ ఉంటుంది. ఒకవేళ బాధపెట్టే లక్షణాలు కల వైద్య రంగానికి సంబధించిన మానసిక వికలాంగతకు లోనైన పిల్లలు ఎక్కువ కాలం జీవించరు. అయితే వైద్య రంగాల పురోభివృద్ధి వలన మానసిక వికలాంగత గలవారి జీవిత కాల పరిమితి సాధారణ వ్యక్తుల జీవిత కాలం లాగానే పెరుగుతుంది.

### *20. మానసిక వికలాంగత గలవారు పిచ్చివాళ్ళా?*

మానసిక వికలాంగత కలవారు పిచ్చివాళ్ళు కాదు. మానసిక వికలాంగత అనేది వైకల్యానికి దారి తీసే ఒక స్థితి మాత్రమే. కాని పిచ్చితనం అనేది మానసికమైన జబ్బు. మానసిక వికలాంగత గల పిల్లలు నేర్చుకోవడంలోను, అభివృద్ధి పొందడంలోను ఆలస్యంగా ఉంటారు. వారు మానసికంగా పిల్లలు గానే ఉంటారు. వారి వయస్సుకు తగినట్లు ఎదగరు.

ఉదా: ఒక 7 సంవత్సరముల మానసిక వికలాంగుడైన బిడ్డ యొక్క మాటలు, ప్రవర్తన 3 సంవత్సరముల వయస్సుగల మామూలు బిడ్డలా ఉంటాయి. ఆ విధంగా పరిణతి చెండానికి నాలుగు సంవత్సరాలు ఆలస్యమౌతాడు. వేరొకవైపు పిచ్చివాళ్ళలో అసలు అభివృద్ధి, పరిణితి అనేవి ఉండవు. ఎప్పుడూ దీర్ఘాలోచనలతో ఉన్నట్లు, అంతా పోగొట్టుకున్నట్లు, నిస్పృహ, నిరాశలతో, నిద్రలోపంతో ఎక్కడో చూస్తున్నట్లు, ఏమిటో వింటున్నట్లు, యిలా అర్థం కాని తికమక భావాలను

వ్యక్తపరుస్తుంటాడు. అయితే కొంతమంది మానసిక వికలాంగతగల పిల్లలు మానసిక జబ్బులతో బాధపడుతుంటారు. అలాంటి వారికి సైకియాట్రిక్ వైద్యాన్ని అందేటట్టు చూడాలి.

*21. ఒక బధిరుడైన బిడ్డ మరియు మానసిక వికలాంగుడైన బిడ్డ ఇద్దరూ మాటలాడడంలో కష్టపడ్డారు. అంటే బధిరత్వం, మానసిక వికలాంగత రెండూ ఒకటేనా?*

బధిరుడు, మానసిక వికలాంగత గల బిడ్డలిద్దరూ మాట్లాడడంలో కష్టపడవల్సివచ్చినా ఈ రెండు స్థితులూ ఒకటి కాదు. బధిరుడైన బిడ్డ ఒక సంభాషణలో అంటే వినడంలో మాత్రమే కష్టపడతాడు గాని, మానసిక వైకల్యానికి లోనైన బిడ్డ చూడడం, వినడం, మాట్లాడడం, పదిమందితో కలిసిపోవడం మొదలైన అన్ని రకాల కార్యకలాపాలలోను కష్టపడవలసి వస్తుంది.

*22. మానసిక వికలాంగత గల బిడ్డకు మానసిక వికలాంగతతోపాటు, అంగవైకల్యం, అంధత్వం, బధిరత్వం లాంటి సమస్యలు కూడ కలిసి ఉండే అవకాశాలు ఉన్నాయా?*

మానసిక వికలాంగత గల బిడ్డ మానసిక వైకల్యంతోపాటు అంధత్వం, బధిరత్వం లాంటివి కూడ కలిగి ఉండే అవకాశాలు ఉన్నవి. మెదడుకు తగిలిన గాయంయొక్క తీవ్రతను బట్టి మానసిక వికలాంగతతోపాటు యిలాటివన్నీ కూడ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

*23. సెరిబ్రల్ పాల్సీ అంటే ఏమిటి?*

సెరిబ్రల్ పాల్సీ అంటేబిడ్డ పుట్టిన మొదటి మూడు నెలల లోగా మెదడుకు తగిలిన గాయం వలన ఏర్పడిన నరాల బలహీనత మరియు నరాల మధ్య సమన్వయలోపం కారణంగా ఏర్పడే అచేతన స్థితి. సెరిబ్రల్ అంటే మెదడు పాల్సీ అంటే శరీర నిర్మాణములో క్రమంలేని కదలికలు.




మానసిక వికలాంగతగల పిల్లలకు యితర వైకల్యాలు కూడ వుండవచ్చు

సెరిబ్రల్ పాల్సీ వలన ఎన్నో రకాలైనటువంటి వికలాంగతలు కలుగుతాయి. సెరిబ్రల్ పాల్సీలో చాలా సాధారణంగా కనిపించే రకాలు.

- స్పాస్టిక్ (సెరిబ్రల్ పాల్సీ ఉన్నవారిలో 50 శాతానికి పైగా ఈ రకానికి చెందినవారు ఉన్నారు). మెదడులోని 'సెరిబ్రమ్' అనే భాగానికి తగిలిన గాయంవల్ల ఏర్పడిన వశంలో ఉండని అదుపు దప్పిన నాడీ భాగాల వలన ఈ పరిస్థితి సంభవిస్తుంది.
- కొరియో ఎతిటాయ్డ్ : దీనిలో తమకు తెలీయకుండానే శరీరభాగాల కదలికలు సంభవిస్తాయి. ఈ స్థితిలో తమ కదలికల శరీరాన్ని నియంత్రించడం (అదుపులో వుంచడం) కష్టమౌతుంది. ఇది బేల్ గాంగ్లియా అనే భాగానికి దెబ్బతగలడం ద్వారా సంభవిస్తుంది. మిక్స్డ్ (మిశ్రమం): పేరులాగానే ఇది స్పాస్టిక్, కోరియో ఎతిటాయిడ్ రెండింటి లక్షణాలను కలిగి ఉంటుంది.

ఉదా:- ఈ లక్షణాలు కలిగి ఉన్న బిడ్డ చేతులు జడత్వ స్వభావాన్ని కలిగి ఉండి కాళ్ళు స్పాస్టిక్ స్వభావాన్ని కలిగి ఉంటాడు. కొన్ని సార్లు అకస్మాతుగా జడత్వాన్ని సంతరించుకొంటాడు. మరికొన్నిసార్లు విపరీతంగా కదిలి పోవడంలాంటి లక్షణాలు కలిగి ఉంటాడు.

*24. సెరిబ్రల్ పాల్సీతో ఉన్న బిడ్డకు మానసిక వైకల్యం కూడ ఉంటుందా?*

సెరిబ్రల్ పాల్సీకి కారణమైన మెదడుకు తగిలిన గాయం మానసిక వికలాంగతను కలిగించడమే గాక మూర్చలు, అంధత్వం, బధిరత్వంలాంటి ఇతర లోపాలు కలిగి ఉండటానికి కారణమౌతుంది. మెదడుకు తగిలిన గాయం తీవ్రంగా ఉంటే మానసిక వికలాంగతకి గురి అవటానికి ఎక్కువ అవకాశం ఉంది. అయితే ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం ఒకటి ఉంది. సెరిబ్రల్ పాల్సీ కలిగి ఉన్నవారంతా మానసిక వికలాంగత కలిగి ఉండరు.సెరిబ్రల్ పాల్సీ కలిగి ఉన్న చాలా మంది పిల్లలకు అందరిలాగే తెలివితేటలు ఉంటాయి. మెదడుకు తగిలిన గాయం మరీ తీవ్రమైనదైతేనే మానసిక వైకల్యం సంభవించే అవకాశం ఉంది.

**25. సెరిబ్రల్ పాల్సీ కలిగి ఉన్న మానసిక వికలాంగత గల బిడ్డ కు ప్రత్యేకమైన శిక్షణ అవసరమా?**

సెరిబ్రల్ పాల్సీ కల మానసిక వికలాంగత గల బిడ్డకు రెండు రకాలైన యిబ్బందులు వుంటాయి. అలాంటి పిల్లలకు దైనందిన కార్యక్రమాలు, కమ్యూనికేషన్, భాష, ఇతరులతో కలవడం, పనిచేసే విద్యాలయాలలోను, యితర మానసిక వికలాంగులైన పిల్లలతో మెలగడంలాంటి విషయాలలో శిక్షణను యిప్పించాలి. వీటితోపాటు ఫిజియోథెరపి, ఆక్యుపేషనల్ థెరపిలాంటి సంబంధిత రంగాలలో నిష్ణాతులైన వారి సేవలను బిడ్డ యొక్క శరీర కదలికల సమన్వయానికి, శరీరాకృతికి అవసరమైన సహకారానికి ఉపయోగించాలి.

**26. డౌన్ సిండ్రోమ్ అంటే ఏమిటి?**

క్రోమోజోముల అపసవ్యక్రమము వలన డౌన్‌సిండ్రోమ్ ఏర్పడుతుంది. ఇది 21వ జత క్రోమోజోములలో ఇంకో క్రోమోజోమ్ జతకావడం వలన ఏర్పడుతుంది. ఇలాంటి స్థితి ప్రతి ఎనిమిది వందల (800) మందిలో ఒకరికి మాత్రమే ఏర్పడుతుంది. అయితే తల్లి వయస్సు ఎక్కువైన వాళ్ళకి ఈ నిష్పత్తి పెరుగుతుంది. (45 సంవత్సరాల వయస్సుండే తల్లులకు ప్రతి 50 మందికి ఒకరు) దీనికి గురికాబడిన బిడ్డకు వాలిపోయిన కళ్ళు చప్పిడి ముక్కు, పెద్దదైన నాలుక మొదలగునవి ఉంటాయి.

**27. ఆటిసమ్ అంటే ఏమిటి?**

పదివేల మందిలో ఒకరికి మాత్రమే వచ్చే వ్యాధి ఆటిసమ్. ఆటిసమ్ బిడ్డ ఆలోచన, భాష, ప్రవర్తన మొదలగు విషయాల మీద ప్రభావం చూపుతుంది. స్త్రీల కంటే పురుషులకు 2 నుండి 4 సార్లు (రెండు నుండి నాలుగుసార్లు) ఆటిసమ్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఆటిస్టిక్ పిల్లలు ఈ క్రింది లక్షణాలను కలిగి ఉంటారు.

- భాషాలోపము : భాష ఆలస్యంగా వస్తుంది కాని సరిగారాదు.
- వింతగా చేతులు త్రిప్పడంలాంటి కొత్త ప్రవర్తన దీన్నే మాటి మాటికీ చేయడం.
- సంఘానికి దూరంగా ఉండడం : నలుగురితో కలవడానికి యిష్టపడరు. కలుసుకోలేరు.దేనికి చలించరు. ఎవరినీ పొగడరు, విమర్శించరు.
- కొందరు పిల్లలు మంచి నేర్పరి తనాన్ని కలిగి ఉంటారు.

*28. మానసిక వికలాంగత గల పిల్లలు ఆటిస్టిక్ లక్షణాలను కలిగి ఉంటారా?*

సంఘంలో కలవని మూఢమైన స్వభావం, మరియు ఆలస్యంగాను లేక అసలు సరిగా రాని భాషలాంటి ఆటిస్టిక్ లక్షణాలు కొంతమంది మానసిక వికలాంగత గల పిల్లల్లో కూడ కనిపిస్తాయి. స్వభావంలో మార్పు అనేది పూర్తిగా సంఘంలో యిమడని మనస్తత్వం నుండి కొంతవరకు తగ్గించడం సాధ్యమౌతుంది. కొన్ని తీవ్రంగా ఉన్న కేసులలో సంఘంలో ఇమడటానికి సరిపోని సిన్‌డ్రోమ్‌గా పరిగణించబడ్తాయి.

*29. ఎపిలెప్సి / మూర్ఛ అంటే ఏమిటి?*

మూర్ఛ అనేది జబ్బు కాదు. మెదడులో ఎక్కువ మోతాదులో విద్యుత్ ప్రవేశము, అది శరీరమంతా ప్రసరించినందువల్ల ఈ మూర్ఛ సంభవిస్తుంది.. శరీరము, కాళ్ళు, చేతులు కొట్టుకోవడం రెండు నుండి మూడు నిమిషాల వరకు ఈ స్థితిలో ఉండటం జరుగుతుంది. ఈ పరిస్థితిలో ఇరవై నిమిషాల నుండి ముప్పది నిమిషాల వరకు ఆ వ్యక్తి అపస్మారక స్థితిలో ఉంటారు. ఈ పరిస్థితిని గ్రాండ్‌మల్ అంటారు. ఈ మూర్ఛ సమయంలో జరిగిన ఏ విషయము కూడా ఆ తర్వాత అతినికి గుర్తుండదు. ఆ మనిషి నడుస్తున్నపుడు గాని పని చేస్తున్నపుడుగాని, వాహనాన్ని నడుపుతున్నపుడుగాని అలాంటి పరిస్థితి సంభవించినపుడు ఆ వ్యక్తి క్రిందపడిపోతాడు. క్రిందపడేటపుడు చేస్తున్న పనిని బట్టి పడిన ప్రదేశాన్ని బట్టి

పడినపుడు అతనికి గాయాలు తగిలే అవకాశం ఉంది. పెటిట్‌మల్ అనేది మరొక రకమైన ఎపిలప్సీ. ఈ స్థితికి గురైన వ్యక్తి అపస్మారక స్థితిలోనే కాసేపు ఉండక ఇరువది సెకన్ల లోపలనే మామూలు స్థితికి వచ్చేస్తాడు. ఈ పెటిట్‌మల్ స్థితి నుండి బయటకు రాగానే తిరిగి మామూలు పనులలో నిమగ్నమౌతాడు.

*30. మానసిక వికలాంగులైన ప్రతి ఒక్కరికీ ఫిట్స్ (మూర్ఛ) వస్తుందా?*

మానసిక వికలాంగులలో పదిశాతము ఫిట్స్ లక్షణాలను కలిగి ఉన్నవారే మానసిక వైకల్యం యొక్క తీవ్రత ఎక్కువైన కొద్దీ ఎపిలప్సీ లక్షణాలు ఎక్కువ అవుతాయి. వంకరలు పోవు లక్షణాలు పుట్టినపుడే మొదలై తర్వాత అభివృద్ధి చెందుతాయి. వెంటనే జాగ్రత్తలు తీసుకోకపోతే మానసిక వికలాంగ పిల్లలకు హాని కలిగే అవకాశాలు ఉన్నాయి. అవి:-

- మాటిమాటికి వచ్చే మూర్ఛలు మెదడుకు మరింత గాయాన్ని కలిగించే మానసిక వికలాంగతను పెంచే అవకాశం ఉంది.
- ఫలితంగా నేర్చుకోడానికి అవసరమైన జ్ఞాపకశక్తిని దెబ్బతీసే అవకాశం ఉంది.

*31. మూర్ఛలు నియంత్రించవచ్చా?*

మూర్ఛలను నియంత్రించడానికి తప్పనిసరిగా వైద్యాన్ని తీసుకోవాలి. ప్రత్యేకమైన భోజనము శస్త్రచికిత్సలాంటి వైద్యపద్ధతులను విచారించాలి. సాధారణంగా ఉపయోగించే కొన్ని మందులు ఈ క్రింద యివ్వబడ్డాయి:-

- ఫినైషన్ సోడియం / ఎప్టాయిన్
- ఫినో బార్బి టాల్
- ప్రిమిడోన్
- కార్బోమాజపైన్ (టెగ్రెటాల్)

- సోడియం వాల్‌ప్రొయేట్ (వాల్ పారిన్)
- క్లోనా జపమ్.

తల్లి దండ్రులు మూర్ఛ నియంత్రణకోసం వైద్యుల సలహాను తీసుకోవాలి. వైద్యుల సలహా మేరకు తగినంత మోతాదులో మందులను క్రమం తప్పకుండా పుచ్చుకోవలెను. మూడు నుండి నాలుగు సంవత్సరాల కాలం వరకు ఈ వైద్యాన్ని తీసుకోవాలి. ఈ లోపల మూర్ఛలు ఆగిపోయినా వైద్యాన్ని మానకూడదు.

***32. మూర్ఛ ఉన్న బిడ్డకు చాలా కాలం మందులను వాడిన తరువాత కూడ ఫిట్స్ వస్తూనే ఉండేదానికి కారణమేమిటి?***

మందులు వాడినప్పటికి ఫిట్స్ రావాడానికి గల కొన్ని కారణాలు ఈ క్రింద యివ్వబడ్డాయి.

- మందులు కూడ బాగుచేయలేనంత, మానసిక వికలాంగతకు దారి తీసినటువంటి మెదడుకు కలిగిన గాయం యొక్క తీవ్రత వలన,
- మందులను తక్కువ మోతాదులో ఉపయోగించడం వలన,

***33. ఎక్కువ కాలం మందులను ఉపయోగించడం వలన బిడ్డకు హానికలిగే ప్రమాదం ఉందా?***

మానసిక వికలాంగతతో బాధపడే పిల్లలు ఎక్కువ కాలం మందులు ఉపయోగించడం వలన యితర ప్రభావాలకు లోనౌతారు. సాధారణంగా కనిపించే కొన్ని యితర ప్రభావాలు ఏమనగా సోమరితనం, ఆయాసం, చర్మవ్యాధులు, గుండెజబ్బు మొదలైనవి.

కాని యివన్నీ మళ్ళీ మామూలు స్థితికి వచ్చే ఆవకాశం ఉంది. అయితే క్రమం తప్పకుండా వాడే మందులవల్ల మూర్ఛను పోగోట్టుకోవాలంటే మాత్రం వాడక తప్పదు.

# 2

# కుటుంబం మీద చూపించే ప్రభావం

మానసిక వికలాంగత గల బిడ్డని కలిగి ఉండడం ద్వారా ఆ కుటుంబం చాలా వత్తిడిని ఎదుర్కోవలసి వస్తుంది. జీవితాంతం ఎదురయ్యే యిబ్బందికరమైన పరిస్థితులను ఆ కుటుంబ సభ్యులు ఎదుర్కొంటూ జీవితాన్ని సాగించాల్సి ఉంటుంది. అటు కుటుంబ అవసరాల్ని, ఇటు మానసిక వికలాంగత గల బిడ్డ యొక్క అవసరాల్ని తీర్చడం అనేది తల్లిదండ్రులకు కొన్నిసార్లు కష్టమౌతూ ఉంటుంది. తల్లిదండ్రులు, అన్నతమ్ములు, అక్కచెల్లెలు, తాతఅవ్వలు, ఇలా అందరూ మానసిక వికలాంగత గల బిడ్డ ఆ కుటుంబములో ఉన్నందువలన ఎదో విధంగా ఇబ్బందిపడుతుంటారు. సాధారణంగా కుటుంబం మానసిక వికలాంగత గల బిడ్డను కలిగి ఉండటం వలన ఏలాంటి ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది? ఆ పరిస్థితులను ఎదుర్కొనుటకు అవసరమైనదేమిటి? అత్యవసరమైన సమయాలలో ఎవరిని సంప్రదించాలి. ఈ విషయాలకు సంబంధించిన ప్రశ్నల గురించియు, యింకా కొందరు తల్లిదండ్రులు అడిగే ఇతర ప్రశ్నలు, మానసిక వైకల్యం గల పిల్లలు తోబుట్టువుల వల్ల ఎలా ప్రభావితమౌతుంటారు. అనే ప్రశ్నలకు సమాధానాలు కూడ ఈ భాగంలో యివ్వబడ్డాయి.


నేను వంట పూర్తి చేసే వరకు బాబును కాస్త చూసుకోవచ్చుగదా. వీడు ఇల్లంతా చిందర వందర చేస్తున్నాడు.
అది నీ కర్తవ్యం నీవే బాబును చూసుకో. నేను ప్రపంచ సాకర్ మాచ్ చూడాలి.
ఆదిత్యా, తమ్ముడ్ని కొంచెం సేపు చూస్తుండు విజయ్ నన్ను వంట చెయ్యనివ్వడం లేదు.
అమ్మా! నాస్నేహితుడు నాపుస్తకాన్ని యింకా ఇవ్వలేదు. నేను వాళ్ళింటికి వెళ్తున్నాను.
ఈ బిడ్డను యిచ్చి దేవుడెందుకు నాకు శాపం పెట్టాడు. ఎవ్వరూ నాకు సహాయం చేయ్యడం లేదు. విసుగైపోతుంది.

*34. మానసిక వికలాంగత గల బిడ్డ పుట్టుక కుటుంబ సభ్యులందరి మీద భరించలేని వత్తిడిని కలిగిస్తుంది. అటువంటి పిల్లలున్న ప్రతి కుటుంబం అలాంటి అనుభవాలకు గురౌతారా?*

సాధారణంగా ఏలాంటి బిడ్డ పుట్టుకైనా, మామూలుగా గాని వైకల్యంతో పుట్టినా కుటుంబ సభ్యుల్లో ఒక రకమైన వత్తిడిని కలిగిస్తుంది. అయితే మానసిక వికలాంగత గల బిడ్డ పుట్టుక సహజంగానే మరింత వత్తిడికి గురిచేస్తుంది. ఎందుకంటే బిడ్డపై చూపాల్సిన మరింత శ్రద్ధ, జాగ్రత్తలు, ఆర్థిక కారణాలు కాక బిడ్డ సరిగా లేదే అనే బాధ, ఆలోచనలు ఇవన్నీ కలిసి ఆ కుటుంబ సభ్యులకు మరింత వత్తిడిని కలుగ జేస్తాయి.

*35. మానసిక వికలాంగత గల బిడ్డ ఏ విధంగా కుటుంబాన్ని ప్రభావితం చేస్తాడు?*

ప్రపంచంలోని ప్రతి బిడ్డ ప్రత్యేకంగా ఉంటాడు. అలాగే ప్రతి కుటుంబానికి కాలానుగుణంగా వచ్చే ఒడిదుడుకులను ఎదుర్కొనడానికి తనదైన శక్తి, బలహీనతలు రెండూ ఉంటాయి.

ఎక్కువ మంది తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బిడ్డ భవిష్యత్‌ను తలచుకొంటూ దిగులుపడుతూంటారు. ఆ కుటుంబానికి, సంఘానికి గల సంబంధాలు దెబ్బతింటాయి. సంఘానికి దూరంగా ఉండేదానికి ప్రయత్నిస్తారు. విశ్రాంతి సమయాలను, సంతోష సమయాలను సంఘంతో పంచుకోలేకపోతారు. కొన్ని కుటుంబాలు తోటి కుటుంబసభ్యుల నుండి, స్నేహితులు, బంధువుల నుండి నిరాదరణను ఎదుర్కొనవలసి వస్తుంది. ఆ విధంగా వారి మధ్య సంబంధాలు దెబ్బతిని వారి తోడ్పాటును, ఆదరాభిమానాల్ని కోల్పోతారు. కొందరు సాధారణంగా తల్లులు వారి బిడ్డల కోసం ఉద్యోగాలను వదులు కొన్నందువలన ఆర్థిక యిబ్బందులకు గురికావాల్సి వస్తుంది. తండ్రులు యిలాంటి పిల్లలకు

సహాయాన్నందించే సేవా సంస్థల పరిధిలో తమ జీవనోపాధిని వెతుక్కోవడం లేదా అక్కడకు బదిలీ చేయించుకోవడం జరుగుతుంది. కాని యిలాంటి సమస్యలు అన్ని కుటుంబాలకు ఒకలాగే ఉండవు. ఆ బిడ్డకు లభించే ఆర్థిక, శారీరక, మానసిక భావోద్రేకాలతోడ్పాటుల మీదను, బిడ్డ మానసిక వైకల్యము యొక్క తీవ్రతను, వయస్సును, ప్రవర్తన లాంటి విషయాలను బట్టి ఆ కుటుంబానికి సమస్యలు ఉంటాయి.

*36. మానసిక వికలాంగత గల బిడ్డను కలిగియున్నందు వలన ఆ కుటుంబానికి ఏమైన ఉపయోగాలున్నాయా?*

మానసిక వికలాంగత గల బిడ్డ పుట్టుకకు ముందు భార్యాభర్తల మధ్య మంచి వైవాహిక సంబంధాలు కలిగిఉంటే అవి బిడ్డ పుట్టిన తర్వాత బిడ్డ విషయాలు చర్చించుకోవడం, శ్రద్ధగా పనులను పంచుకోవడంలో ఇద్దరి మధ్య పరస్పర అవగాహనతో వారి బంధం మరింత పటిష్టం అయ్యే అవకాశం ఉంది. తల్లిదండ్రులు కొందరు మానవతా భావాలను అలవరచుకొని సహనంతో వ్యవహరిస్తారు. ఆ కుటుంబంలోని అక్క చెల్లెళ్ళు, అన్నదమ్ములు మానవతా దృక్పధాన్ని అలవర్చుకొని దయార్థహృదయంతో మెలగడం, సేవాపూరితమైన వృత్తులను ఎన్నుకొనేదానికి ముందుకు వస్తారు.

*37. తమకు మానసిక వికలాంగత గల బిడ్డ పుట్టాడని తెలియగానే ఆ తల్లి దండ్రులు ఎలాంటి భావాలకు లోనవుతారు?*

తమకు మానసిక వికలాంగత గల బిడ్డ పుట్టాడని, ఆ పరిస్థితి నుండి తిరిగి మామూలు మనిషి కాలేడని తెలియగానే అప్పటివరకు బిడ్డపై పెంచుకున్న ఆశలు కూలిపోయినట్లు భావిస్తారు. అలాంటి పరిస్థితి ఎవరికైనా సహజమే. కొంతమంది విభ్రాంతికి, అపనమ్మకానికి గురౌతారు. కొందరు ఆ పరిస్థితిని ఒప్పుకోక త్వరలోనే అంతా సర్దుకుంటుందనే నమ్మకంతో వుంటారు. కొంతమంది కోపం

తెచ్చుకొని ఆ పరిస్థితికి తామే కారణమని కొన్నిసార్లు యితరులను తిట్టుకుంటారు. మరి కొందరు ఈ విషయాన్ని తీవ్రంగా తీసుకొని జీవితం మీద ఆసక్తిని చంపుకుంటారు. కాని ఈ భావాలిన్నీ తాత్కాలికమే. అందరికి యిలాంటి పరిస్థితులు ఎదురౌతాయని కాదు కానీ, పైన చెప్పినవన్నీ అలాంటి పరిస్థితి వచ్చినపుడు మామూలుగా కలిగే భావాలు, కొందరు త్వరగానూ, మరి కొందరు ఆలస్యంగాను అలాంటి నిస్పృహల నుంచి బయటపడి ఆ బిడ్డకు కావలసిన శిక్షణను యిచ్చేందుకు మొదలుపెట్తారు.

*38. తల్లిదండ్రులు యిటువంటి పరిస్థితి నుంచి ఉత్పన్నమయ్యే భావోద్వేగాల నుండి వాళ్ళకై వాళ్ళు బైటపడగలరా?*

కొంత మంది తల్లిదండ్రులు సమస్యలను అర్థం చేసుకొని పరిస్థితులకు అనుగుణంగా నడుచుకొంటారు. కాబట్టి వారికి ప్రొఫెషనల్స్ సహాయము కొంతవరకే అవసరమౌతుంది. కొందరు తల్లిదండ్రులు తమ బిడ్డ మనోవైకల్యంతో పుట్టాడని తెలియగానే కలిగే విభ్రాంతి, కోపం, బాధ, దిగులు, అపనమ్మకం మొదలైన మానసికాందోళనల నుండి బైటపడటానికి తప్పనిసరిగా ప్రొఫెషనల్స్ సహాయము పొందాల్సి ఉంటుంది.

*39. ఈ మానసిక ఆందోళనల నుండి బైటపడలేకపోతే ఏలాంటి సమస్యలు ఎదురౌతాయి?*

తల్లిదండ్రులు వారికి కలిగిన ఆందోళనల నుండి ఎంత త్వరగా బైటకు వస్తే అంత మంచిది. ఎందుకంటే ఆ భావోద్వేగాల నుండి బైటకు రాలేకపోతే కుటుంబంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండదు. తల్లిదండ్రులు హానికలించే శారీరక, మానసిక రోగాలకు గురౌతారు. ఈ పరిస్థితి వలన సరైన సమయంలో బిడ్డకు అవసరమైన శిక్షణ యివ్వడం ఆలస్యమౌతుంది. తద్వారా తల్లిదండ్రుల, శిక్షకుల మధ్య ఉండాల్సిన సహాయ సహకారాలను దెబ్బ తీస్తుంది.

*40. తల్లిదండ్రులు మానసిక ఆందోళనల నుండి బైటపడటానికి ఎవరు సరైన సహాయాన్నందించగలరు?*

ప్రొఫెషనల్స్ అంటే శిక్షణ పొందిన సలహాదార్లు, సైకాలజిస్టులు, సోషల్‌వర్కర్లు, తల్లిదండ్రుల మానసిక ఆందోళనల నుండి బైటపడేందుకు సహకరిస్తారు. డాక్టర్లు, టీచర్లు కూడ తగిన శిక్షణపొంది ఉండినట్లైతే వారి నుండి కూడ తగిన సహాయాన్ని పొందవచ్చును. తమ బాధల్ని ఆలోచనలను పంచుకోగలిగి, తమ విషయాలను సహనంతో వినగలిగే దగ్గర వ్యక్తుల సహాయం చాల ఉపయోగపడుతుంది. జీవిత భాగస్వామి, బంధువులు, స్నేహితులు, మానసిక వికలాంగత గలిగిన బిడ్డలున్న తల్లిదండ్రులు మొదలైన వారు ఈ కోవకు చెందినవారు.

*41. మానసిక వికలాంగత గల బిడ్డ తల్లి మీద ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాడు?*

కొందరు తల్లులు మిగిలిన వారికంటే మెరుగ్గా మానసిక వికలాంగులైన తమ పిల్లలతో కలిసిపోతారు. అయితే పిల్లలను పెంచే బాధ్యత తల్లులకే ఎక్కువగా ఉండడం ే ఆ ఒత్తిడి కూడ తల్లికే ఎక్కువగా ఉంటుంది. సాధారణ కుటుంబాల లాగానే ఇక్కడ కూడ తండ్రులు ఎక్కువ పట్టించుకోరు. అందుకే తల్లులు అటు ఇంటి బాధ్యతలు ఇటు మానసిక వైకల్యం ఉన్న బిడ్డపోషణా భారంతోను సతమతమౌతుంటారు. ఒకవేళ తల్లి ఉద్యోగం చేస్తుంటే యింకా ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తుంది. మానసిక వికలాంగత గల బిడ్డ తండ్రులకంటే తల్లులకే ఎక్కువ వత్తిడి ఉంటుంది. వత్తిడివల్ల కలిగే పార్శ్వపు తలనొప్పి, కీళ్ళనొప్పులు, రక్తపోటు, ఆదుర్దా, మానసిక క్షోభలాంటి రుగ్మతలు మానసిక వికలాంగత గల బిడ్డల తల్లులకు ఎక్కువగా వచ్చే అవకాశముంది.

*42. మానసిక వికలాంగత గల బిడ్డ ప్రభావం తండ్రి మీద ఏ విధంగా ఉంటుంది?*

మానసిక వికలాంగత గల బిడ్డ పరిస్థితులు అర్థం చేసుకొనుటకు తండ్రులకు సహజంగా ఎక్కువ కాలం పడుతుంది. బహుశ ఇది వారు పిల్లలతో గడిపే

కాలము తక్కువ కావడం వలన కావచ్చు. వృత్తిపరంగా ప్రొఫెషనల్స్‌తో తరచు కలవలేకపోవడం వలన వారి సమస్యలకు పరిష్కారాలు కూడ దొరకడం కష్టము. కొన్నిసార్లు మిగతా అందరితో పంచుకోకుండా తమ బాధల్ని మనస్సులోనే దాచుకొని తమ మానసిక వికలాంగత గల బిడ్డ గురించి ఆలోచించే పురుషులు ఆరోగ్యకరమైన మార్గాన్ని ఎన్నుకోలేరు. తల్లి పడే బాధకన్నా తక్కువైనప్పటికీ తండ్రులు కూడా వైవాహిక జీవితంలో సమస్యలను వ్యక్తిత్వ లోపాలను తెచ్చుకుంటారు. ఉద్యోగ విషయాల్లో సరిగ్గా నిమగ్నం కాలేక యజమానులతోను, సహ ఉద్యోగులతోను, సంబంధాలు దెబ్బతినేట్లు చేసుకుంటారు.

*43. మానసిక వికలాంగత గల పిల్లల తల్లిదండ్రులు వైవాహిక సమస్యలను ఎదుర్కొంటారా?*

మానసిక వికలాంగత గల బిడ్డల తల్లిదండ్రులు వైవాహిక సమస్యలను కలిగి ఉండే అవకాశాలున్నాయి. బిడ్డ యొక్క బాగోగులను చూచుకొనే విషయం మీద తల్లిదండ్రులకు తగాదాలు మొదలౌతాయి. అలాంటి బిడ్డ పుట్టినందుకు ఒకరినొకరు నిందించుకొంటూ బిడ్డయొక్క వైద్యం గురించి తగాదాపడుతుంటారు. మళ్ళీ కూడ యిలాంటి బిడ్డ పుడతాడేమోననే భయంలాంటి అనుమానాలు, ఎప్పుడూ దొరకని ఏకాంతం, మొదలైనటు వంటి కారణాల వలన వైవాహిక సుఖం మీద నిరాసక్తత ఏర్పరచుకొంటారు.

*44. మానసిక వికలాంగత గల బిడ్డ తోబుట్టువుల మీద ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాడు?*

మానసిక వికలాంగత గల బిడ్డ యొక్క తోడపుట్టిన వాళ్ళు ఆడపిల్లలైతే ఆ బిడ్డను చూచుకోవాల్సిన బాధ్యత వారి మీదపడ్తుంది. వారికి ఆడుకొనేందుకుగాని, చదువుకొనేందుకుగాని సమయం దొరకదు. స్నేహితుల ఎదుట ఆ బిడ్డచేసే పనులు వారిని కలవరపెడ్తాయి. తల్లిదండ్రులు తమ మానసిక వికలాంగత గల

బిడ్డ వలన కలిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు వీరిపై ఎక్కువ భారాన్ని మోపుతారు. తల్లిదండ్రులు మానసిక వికలాంగత గల బిడ్డ సమక్షంలో ఎక్కువ సమయాన్ని గడపడంతో వీరు నిరాదరణకు గురై ఆ బిడ్డ మీద అసూయను పెంపొందించుకొంటారు. తమ తోబుట్టువు అందరిలా లేడని అతని భవిష్యత్తు గురించి బాధపడుతూ ఉంటారు. తమ మానసిక వికలాంగత గల తోబుట్టువును అర్థం చేసుకొని ఆదరించగలిగే జీవన సహచరి కోసం వెదుకుతారు. వారికి మానసిక వైకల్యం గల బిడ్డ పుడతాడేమోనని భయపడుతుంటారు.

*45. కుటుంబంలో మానసిక వికలాంగత గల బిడ్డ వుండటం వలన అవ్వతాతలు ఎలాంటి ప్రభావాలకు లోనవుతారు?*

మానసిక వికలాంగత గల బిడ్డ వలన తాత అవ్వలతో సహా కుటుంబ సభ్యులందరూ బాధపడుతుంటారు. అలాగే వారు కూడ వారి మధ్యగల అనుబంధాలను బట్టి ఆ బిడ్డ భవిష్యత్తు కోసం ఆరాటపడ్తారు. ఆ బిడ్డను పెంచుతున్న తమ పిల్లలు (కుమారుడు, కూతురు) బిడ్డవలన ఎదుర్కొంటున్న సమస్యలను చూసి విచారపడుతుంటారు. అవసరమైనపుడు వారికి కావలసిన ఆర్థిక, మానసిక సహాయాలను, ఓదార్పులను అందించి తద్వారా బిడ్డ బాధ్యతలను పంచుకొంటారు. కొన్ని పరిస్థితులలో ఆ బిడ్డ సంరక్షణా వ్యవహారాలలో పడి తమ పిల్లలు తమను పట్టించుకోవడం లేదని, ఆదరించడం లేదని భావించడం కూడ జరుగుతుంది.

*46. మానసిక వికలాంగత గల బిడ్డతో కలిసిపోవడానికి, కుటుంబానికి ఏయే విషయాలు ఉపయోగపడ్తయి?*

భార్యాభర్తలు/తల్లిదండ్రుల, తాతఅవ్వల సహాయ సహకారాలు మానసిక వికలాంగత గల బిడ్డ పెంపకానికి ఉపయోగకరంగా ఉంటాయి. వీటికి తోడు మానసిక వికలాంగత గల బిడ్డ తండ్రివైపు తాత, అవ్వలచే అంగీకరింపబడడం, వీరి ఆర్థిక సహకారము సరైన సమయాలలో దొరికే ప్రొఫెషనల్స్ సలహాలు, సహాకారాలు



తలిదండ్రులు పాల్గొనడం సహాయం చేస్తుంది

కూడా అవసరము. వీటన్నిటికీ మించి దేవుడిపై విశ్వాసం తల్లిదండ్రులకు కావలసిన మానసిక ధైర్యాన్ని కలుగచేస్తుంది.

*47. మానసిక వికలాంగత గల బిడ్డ ఉండడం వలన కలిగే సమస్యల పరిష్కార మార్గంలో వచ్చే అడ్డంకులేమైన ఉన్నాయా?*

మానసిక వికలాంగత గల బిడ్డ కూడ తమ కుటుంబములో ఒక భాగమని ఒప్పుకోని వాళ్లలో ముఖ్యంగా తండ్రి తరపు అవ్వతాతలు, ఇతర బంధువులు ఉంటారు. దాంతోపాటు ప్రవర్తనా లోపాలున్న బిడ్డను చూసుకోవడం కూడ పెద్ద సమస్యగానే ఉంటుంది. ప్రొఫెషనల్సు తప్పు సలహాలివ్వడము, లేక సహాయము ఆలస్యముగా యివ్వడము. ఈ విషయాన్నంతటినీ నిర్లక్ష్యధోరణితో చూడడం కూడ తల్లిదండ్రులకు కష్టతరంగానూ, నిరుత్సాహకరంగానూ ఉంటుంది. కుటుంబసభ్యుల అనారోగ్యం, శిక్షణావసతులు లేకపోవడం, కుటుంబం లోపల మరియు వెలుపల సహాయం దొరకకపోవడం కూడ యితర అడ్డంకులుగా ఉన్నాయి.

*48. మానసిక వికలాంగత గల బిడ్డను పెంచడానికి తండ్రి అదనపు బాధ్యతలను భరించాల్సిన అవసరం ఉందా?*

మానసిక వికలాంగత గల బిడ్డ కుటుంబంలో ఉన్నందువలన ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు తల్లిదండ్రులు యిద్దరూ ప్రముఖ పాత్రను నిర్వహిస్తారు. బిడ్డ బాధ్యతల్లోను, ఇంటి విషయాలలోను, భార్యకు సహకరించే భర్త పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొన డానికి, భార్యకు మానసిక ధైర్యాన్ని కలుగజేసి కుటుంబానికి స్ఫూర్తినిస్తాడు. బిడ్డకోసం ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో అవసరమైనపుడల్లా పాల్గొంటూ నిపుణులైన వారిలో పరిచయాన్ని పెంచుకోవాలి. డబ్బు సంపాదనే ముఖ్యం అని అనుకోకుండా అప్పుడప్పుడు భార్యతో కలిసి బిడ్డ భాద్యతలను పంచుకొంటూ ఉండాలి.

*49. మానసిక వికలాంగత గల బిడ్డ జీవితంలో తోబుట్టువులు ఏ విధమైన పాత్రను నిర్వహిస్తారు?*

తోడబుట్టిన వారి మధ్యగల సంబంధాలు తల్లిదండ్రుల మరియు పిల్లల మధ్య సంబంధాలకన్నా దృఢంగాను, ఎక్కువరోజులుంటాయి. ప్రతికుటుంబములో ఈ విషయం సహజమే పుట్టుకతో వచ్చిన తోడబుట్టిన వారి సంబంధాలు, సమాజంలోని అవసరాలకు, పరిస్థితులకు అనుగుణంగా స్థిరపడుతూ ఉపయోగపడుతూ ఉంటాయి. అభివృద్ధి చెందిన దేశాలలో కనిపించే సాంఘిక భద్రతకు తోడ్పాటునందించే పద్ధతులు మన భారతదేశంలో కనిపించవు. కాబట్టి పుట్టుకతో వచ్చే సంబంధాలను బలంగా స్థిరపరచుకోవాలి. మానసిక వికలాంగత గల బిడ్డలకు వారి భవిష్యత్తులో సంరక్షణా భారాన్ని వహించే వాళ్ళుగా తోబుట్టువులనే పరిగణించబడతారు. వీరు మానసిక వికలాంగత గల పిల్లల అవసరాలనుబాగా గుర్తించగలరు. తల్లిదండ్రులు మానసిక వికలాంగత గల బిడ్డ పరిస్థితిని చెప్పి వాళ్ళతో ఆటపాటలందు పాల్గొనేదానికి ఉత్సాహపరుస్తూ ఒకరినొకరు అభిమానంగా చూసుకొనేలా వాళ్ల మధ్య అనుబంధాల్ని పెంచడానికి ప్రయత్నించవచ్చు.

*50. తోబుట్టువులు మానసిక వికలాంగత గల తమ సోదరుని సంరక్షణలో వారి సమయాన్ని గడుపుతుంటే వారి చదువులకు, భవిష్యత్తుకు భంగం కలుగదా?*

పుట్టిన ప్రతి మనిషి జీవితంలో ఎదురయ్యే వివిధ పరిస్థితులను ఎదుర్కొనడం నేర్చుకోవాల్సి వస్తుంది. అలాగే మానసిక వికలాంగత గల వారి తోబుట్టువులు కూడ అన్ని పరిస్థితులతోను సర్దుబాట్లు చేసుకోవాల్సి వస్తుంది. ఆ పరిస్థితులను తోబుట్టువులను నెగ్గుకు రావడానికి తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమైనది. మానసిక వైకల్యం గల బిడ్డను వారికి దూరంగా ఉంచడం ఉపయోగకరం కాదు. వీలున్నంతవరకు వారి అవసరాలకు తగ్గట్టుగా వున్న సమయాన్ని ఉపయోగించుకోగలిగే నైపుణ్యాన్ని పిల్లలకు నేర్పించాలి. ఇది తోబుట్టువులకు

వారి భవిష్యత్తుకు ఉపయోగపడే చదువులోను ఇటు మానసిక వైకల్యం గల సోదరుడు బాగుపడడంలోను ఉపయోగపడుతుంది.

*51. మానసిక వికలాంగత గల బిడ్డ ఉన్న యింట్లో అవ్వ, తాతలు ఉండటంవల్ల ఆ కుటుంబానికి మంచి జరుగుతుందా? హాని జరుగుతుందా?*

అవ్వతాతలనే వారు కుటుంబానికి ఉపయోగకరంగా ఉంటే లాభదాయకంగా ఉంటుంది. లేక సమస్యలను కలుగచేస్తుంటే హానికరంగా పరిగణిస్తారు. అవ్వ, తాతలు కుటుంబానికి సహజ సిద్ధమైన ఆధారాన్ని కల్పిస్తారు. కుటుంబ బాధ్యతలను పంచుకొంటూ, పిల్లల బాగోగులను చూచుకొంటూ, తమకు చేతనైన ఆర్థిక సహకారాన్ని అందచేస్తూ తమ పిల్లలకు (కుమారుడికి/ కూతురుకు) అవసరమైన మానసిక స్థైర్యాన్ని కలుగచేస్తూ, యిలా అన్ని విధాలు సహాయంగా ఉండగలరు. అలాకాక పిల్లల ఆలనా పాలనా చూచుకోకుండా పిల్లలను విమర్శిస్తూ, తప్పులెన్నుతూ, అశ్రద్ధతో వ్యవహరిస్తూ, వారి అవసరాలను కూడ తమ పిల్లలపై రుద్దుతూ మరింత బాధ్యతలను పెంచడమేకాక తద్వారా మరిన్ని ఆర్థిక సమస్యలకు గురిచేస్తూ, అప్పటికే స్థలాభారం ఉన్న యింట్లో మరింత కష్టాన్ని కలుగచేస్తుంటే వీరిని ఆటంకాలుగా పరిగణిస్తారు.

*52. సహజంగా మనం మిగతా పిల్లలకంటే మానసిక వికలాంగత గల పిల్లలతో ఎక్కువ సమయాన్ని గడుపుతుంటాము. ఇది వారిలో దుష్ప్రభావాన్ని చూపుతుందా?*

మానసిక వికలాంగత గలబిడ్డ యొక్క ప్రత్యేకావసరాలను బట్టి మిగతా పిల్లల కంటే ఎక్కువ శ్రద్ధాసక్తులను చూపుతారు. అయితే మామూలు బిడ్డైనా, మానసిక వికలాంగతగల బిడ్డైనా అందరినీ తల్లిదండ్రులు అర్థంచేసుకొని అందరి అవసరాలు తీర్చాల్సిన అవసరం ఉంది. ఈ అవసరాలు తీర్చకపోతే నిరాదరణకు గురైనట్లు భావిస్తారు. కొన్నిసార్లు మానసిక వికలాంగత గల బిడ్డకు మిగతా తోబుట్టువులకు మద్యగల సంబంధాలను ప్రభావితం చేస్తాయి. అలాగే తల్లిదండ్రుల మీదమిగతా

పిల్లలకు వ్యతిరేక భావాలు కలిగే అవకాశాలు ఉన్నాయి. కనుక ఎంతకాలం మానసిక వికలాంగత గల బిడ్డతో, మిగతా పిల్లలతో గడిపామన్నది ముఖ్యం కాదు కాని ఎంతగా పిల్లలతో కాలాన్ని వాత్సల్యపూరితమైన వాతావరణంలో గడిపామన్నదే ముఖ్యం.

*53. మానసిక వికలాంగత గల బిడ్డ వలన కలిగే కుటుంబ సమస్యలను పరిష్కరించుటకు ఆ విషయాలలో సహాయము చేయుటకు ప్రొఫెషనల్స్ ఎవరైనా ఉన్నారా?*

కుటుంబ సమస్యలు ఎక్కువైనప్పుడు వాటిని పరిష్కరించుకొనుటకు ప్రొఫెషనల్స్ సహాయాన్ని తీసుకోవడం చాలా మంచిది. క్లినికల్ సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులు, శిక్షణ పొందిన సలహాదార్లు మరియు సమాజసేవకులు మొదలైన వారంతా తల్లిదండ్రుల సమస్యలను తీర్చగల ప్రొఫెషనల్స్. వారు మామూలుగా మానసిక వైద్యాలయాల్లోను, మామూలు ఆసుపత్రులందును ఉంటారు. యింకా పిల్లల గైడెన్సు క్లినిక్‌లలో వివాహ మరియు కుటుంబ సహాయ కేంద్రాలు, సంస్థలు, మానసిక వికలాంగత గల వ్యక్తుల యొక్క ప్రత్యేక పాఠశాలలయందును వీరుంటారు.

## NOTES

# 3

# శీఘ్ర చికిత్స

మన దేశంలో మంచి మార్పులు కన్పిస్తున్నప్పటికీ చాలా మంది తల్లిదండ్రులు మానసిక వికలాంగులైన వారి పిల్లలకు అవసరమైన సేవలను అందించడంలో ఆలస్యం చేస్తున్నారు. సరైన మార్గదర్శకత్వం లేకపోవడం, అందుబాటులో లేని సేవలు, కుటుంబ సభ్యుల అయిష్టత, తమ బిడ్డ పెరిగే కొద్దీ అన్నీ సర్దుకుంటాయనే తప్పు అభిప్రాయంలాంటి అనేక విషయాలు ఆలస్యం చేయడానికి కారణమౌతున్నాయి. ఈ భాగంలో శీఘ్రచికిత్స అంటే ఏమిటి? యిది ఎవరికి అవసరము, అభివృద్ధి ఆలస్యంగా కన్పిస్తున్న బిడ్డకు ఎంత త్వరగా శీఘ్రచికిత్స ప్రారంభించాలి. ఏలాంటి సేవలను ఎవరు ఎక్కడ ఇస్తారు? ఇలాంటి అనేకమైన తల్లిదండ్రుల సందేహాలకు సంబంధించిన విషయాలను చర్చించబడ్డాయి.


సోనంకి 1 సం॥ము నిండింది.యింకా కూర్చోలేక పోతుంది. డాక్టరు దగ్గరకెళ్ళి సంప్రదించాలి.
నీకెపుడూ వైద్యుడి దగ్గరకు వెళ్ళాలనే ఉంటుంది. అంతా సర్దుకుంటుందని నేను చెప్తూనే ఉన్నాగదా!
అమ్మా డాక్టర్‌ని సంప్రదించడంలో తప్పు లేదు కదా. ఏం చేప్తారో ఒకసారి చూద్దాం.
మీ బిడ్డ కూర్చోగలడు. నడవడం నేర్చుకోగలడు కూడా. అయితే శిశ్రుచికిత్స ద్వారా యిది వీలవుతుంది.

*54. బిడ్డ ఆరోగ్యంగా పెరగడం లేదని తల్లిదండ్రులకు ఎలా తెలుస్తుంది?*

పెరుగుదల, అభివృద్ధి అనేవి పిల్లలందరికి క్రమపద్ధతిలో జరిగే ఒక ప్రక్రియ కాబట్టి వూహించవచ్చు. షుమారు 3 నెలల కాలంలో మెడను నిలబెట్టగలగడం, 6 నెలల కాలంలో కూర్చోగలగడమూ, 11 నెలల కాలంలో నిలబడగలగడం, ఒక సంవత్సరము నిండే సమయానికి నడవడం, మాట్లాడడంలాంటివి పెరుగుదలలో సంభవించే మార్పులు, మనుషుల్లో మార్పులు ఉన్నట్లు అందరిలో పెరుగుదల ఒకేలా ఉండదు. చిన్న వయస్సులో కొంతమంది మామూలుకంటే ధృడంగాను మరి కొందరిలో పెరుగుదల చాలా ఆలస్యంగాను కనిపిస్తుంది. ఒక బిడ్డ పెరుగుదల ఆ వయస్సులోనే ఉన్న మిగతా బిడ్డల పెరుగుదలలో కంటే తక్కువగా ఉన్నట్లైతే ఆ బిడ్డ పెరుగుదలలో లోపాలు ఉన్నట్లు భావించాలి.

*55. బిడ్డ పెరుగుదలలో లోపాలు ఉన్నట్లు గమనిస్తే తల్లిదండ్రులు ఏమిచేయాలి?*

ఒక బిడ్డ పెరుగుదల తోటి వయస్సు పిల్లల పెరుగుదల కంటే తక్కువగా ఉన్నపుడు వీలైనంత త్వరగా చిన్న పిల్లల వైద్యుడిని సంప్రదించాలి. వీరు వైద్యకళాశాలల్లోను, పెద్ద వైద్యాలయాల్లోను ఉంటారు. క్రమపద్ధతిలో జరిగే వైద్య పరీక్షలు పెరుగుదల లోపాలకు గల కారణాలను తెలియ చేయడమే కాక ఏ విధమైన సహాయాన్ని బిడ్డ సంరక్షణకు తీసుకోవాలో, ఏ వైద్యాన్ని వాడాలో తెలియచేస్తారు.

*56. శీఘ్రచికిత్స సేవల క్రింద ఏమేమి వస్తాయి?*

ఐదు సంవత్సరాల లోపుగల మానసిక వికలాంగ పిల్లలకు ఇంద్రియనాడులకు సంబంధించిన శిక్షణను, మరియు పసిపిల్లల అభివృద్ధికై ప్రేరణ కల్పించే కార్యక్రమాలు ఈ శీఘ్రచికిత్స పద్ధతుల క్రింద ఉంటాయి. పిల్లలకు మానసిక పరిణితి లేని లోపాలవల్ల పిల్లలకు లభించని కొత్త కొత్త విషయాలను నేర్చుకొనే

నైపుణ్యాన్ని అలవరచుకోడానికి అవసరమైన శిక్షణను యిస్తారు. సెరిబ్రల్ పాల్సీ వంటి యితర సమస్యలు కలిగి ఉన్న మానసిక వికలాంగ పిల్లలకు శారీరకమైన మార్పుల కోసం శారీరక శిక్షణను ఉపయోగిస్తారు.

**57. ఈ శీఘ్రచికిత్స వల్ల ఉపయోగముంటుందా?**

పెరుగుదలలో లోపాలుంటే మానసిక వైకల్యం గల బిడ్డయొక్క మానసిక శారీరక శక్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ శీఘ్రచికిత్స తప్పనిసరిగా అవసరము. ఇది బిడ్డకే కాక కుటుంబానికి మొత్తం మరియు సమాజానికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది.

బిడ్డకు కలిగే ఉపయోగాలు:

- భవిష్యత్‌లో నేర్చుకొనడానికి ఉపయోగపడే నేర్పరితనాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.
- ఇతర వైకల్యాలు రానీకుండా తగ్గిస్తుంది.
- మొదటి నుండి కుటుంబంలో కలిసి జీవించడానికి అవకాశాన్ని కల్గిస్తుంది.
- సాధ్యమైనంత శక్తి యుక్తులను కల్పిస్తుంది.

తల్లిదండ్రులకు కలిగే ఉపయోగాలు:

- పిల్లలను చైతన్య పరిచేందుకు అవసరమైన నేర్పును, నేర్చుకోనేందుకు తగిన అవకాశాలను కలిగిస్తుంది.
- ప్రథమంలో తీసుకొన్న సలహాల వలన తల్లిదండ్రులు పిల్లలను బాగా అర్థం చేసుకొని అంగీకరించగలరు.
- మొదట్లోనే తీసుకొన్న సలహాల వలన కుటుంబంలో కలతలు తగ్గి కుటుంబ సభ్యుల మధ్య మంచి సంబంధాలను ఏర్పరచుకోగలరు.



త్వరగా గుర్తించడం, శీఘ్రచికిత్స చేయించడము ఎంతో మేలు చేస్తుంది

తోబుట్టువులకు కలిగే ఉపయోగాలు:

- మానసిక వికలాంగుడైన బిడ్డ ఆరోగ్యంగా పెరగడానికి కుటుంబం చేసే కృషితోబాటు నైతిక బాధ్యత ఉందని భావించి సంతోషంతో తమవంతు బాధ్యతను నెరవేర్చేందుకు ప్రయత్నిస్తారు.
- భవిష్యత్‌లో సంరక్షకుడి పాత్రను పోషించుటకు సిద్ధపడతారు.

అయితే ప్రారంభంలోనే తీసుకున్న జాగ్రత్తల వలన వైకల్యాన్ని పూర్తిగా రూపు మాపలేము. కాని పిల్లలకున్న శక్తిని తెలుసుకొనేందుకు అవకాశాన్నిచ్చి మానసిక వికలాంగత గల బిడ్డ వున్న పరిస్థితిని ధైర్యంతో ఎదుర్కొనడానికి అవసరమైన తోడ్పాటును కుటుంబ సభ్యులకు ఇచ్చే అవకాశాన్ని కల్పిస్తుంది.

***58. మానసిక వికలాంగత గల బిడ్డ పెరుగుదల లోపం కలవాడని తెలిసిన తర్వాత ఎంత త్వరగా శీఘ్రచికిత్సని ఆశ్రయించాలి?***

బిడ్డ పెరుగుదలలో లోపం కలిగి ఉన్నాడని తెలిసిన వెంటనే సరైన సమయంలో తీసుకొన్న వైద్యం మరియు శీఘ్రచికిత్స వలన బిడ్డ పరిస్థితిని మెరుగుపరచుటకు వీలు అవుతుంది. మెదడు ఎదుగుదల సమయంలో అవసరాలకు తగ్గట్టుగా మార్పులకోసం త్వరగా చికిత్స మొదలు పెట్టడం ముఖ్యం.

***59. బిడ్డ శీఘ్రచికిత్స సేవలను ఎంతకాలం పొందాలి?***

సాధారణంగా 3 నుండి 5 సంవత్సరాల వరకు అంటే బిడ్డ పాఠశాలలో చేరునంత వరకు శీఘ్రచికిత్స సేవలను పొందాలి. ఈ శీఘ్రచికిత్స విధానము ప్రారంభములో 5 సంవత్సరముల కాలములో ఎదురయ్యే ఇబ్బందులను ఎదుర్కొనడానికి ఉద్దేశించబడినది.

### *60. శీఘ్రచికిత్స సేవలను యివ్వగలిగే నిపుణులు ఎవరు?*

మానసిక వికలాంగత యొక్క ప్రభావం బిడ్డ యొక్క అభివృద్ధికి సంబంధించిన ప్రతి విషయంలోను ఉంటుంది. ఆ విధంగా శీఘ్రచికిత్స ప్రయత్నాలు సరిగ్గా ఉండాలంటే బిడ్డ యొక్క శారీరక, ఇంద్రియ పనితనాల మీద భాష మరియు కలుపుగోలుతనం మొదలైన వాటి మీద దృష్టి నిలపాలి. పై విషయాలన్నిటిలో పరిణితి అనేది ఒకదానికి ఒకటి సంభందించినది.

ఒక విషయంలో పరిణితి మరొక దానికి ఉపయోగకరమవుతుంది. అందుకే శీఘ్రచికిత్స పద్ధతి బిడ్డ అవసరానికి ఉపయోగకరంగా ఉండాలి. అన్ని రంగాలకి సంబంధించిన వివిధమైన సేవలను శీఘ్రచికిత్స అందించగలదు. ప్రతిభావంతమైన శీఘ్రచికిత్స, పెడియాట్రిషన్ (చిన్నపిల్లల వైద్యులు) ఫిజియోథెరపిస్ట్, స్పెషల్ ఎడ్యుకేటర్స్, సైకాలజిస్ట్, ఆక్యుపేషనల్ థెరపిస్ట్, సోషల్‌వర్కర్స్, స్పీచ్‌పెథాలజిస్ట్ వంటి సంభందిత రంగాలలో ఆరితేరిన నిపుణులతో కూడి ఉంటుంది. పైన చెప్పిన నిపుణులందరి సహాయ సహకారాలు పెరుగుదల, పరిణితి సంభవించిన పిల్లలకు వారి తల్లిండ్రులకు అవసరమౌతుంది.

### *61. బిడ్డ అభివృద్ధి లోపాలను మందులు మాత్రమే నయంచేయగలవా?*

పెరుగుదల లోపముతో ఉండే బిడ్డలను నయంచేసి మామూలుగా పెరిగే దానికి ఏ మందులూ లేవు. అయితే వీటికి సంభందించిన మూర్ఛలవంటి కొన్ని పరిస్థితులను మాత్రం మందులతో నయం చేయవచ్చు. మరికొన్ని అవయవలోపాలను శస్త్రచికిత్స ద్వారా నయం చేయవచ్చు.

### *62. మానసిక వైకల్యం గల బిడ్డ వలన కలిగే కుటుంబసమస్యల పరిష్కారాలకు ఎవరిని సంప్రదించాలి?*

ప్రత్యేకమైన అవసరాలున్న మానసిక వికలాంగత గల బిడ్డను పెంచడంలో

తల్లిదండ్రులు ఎదుర్కొనే సమస్యలను ఇరుగు పొరుగు కుటుంబాల వారు, స్నేహితులు పూర్తిగా అర్థం చేసుకోలేరు. ఇతరులు అన్ని రకాలైన సలహాలను తల్లిండ్రులకు యిస్తుంటారు. తమ కుటుంబంలో ఉండే మానసిక వికలాంగత గల బిడ్డ వలన కలిగే సమస్యల పరిష్కారం కొరకు తల్లిదండ్రులు సంబంధిత రంగాలలో శిక్షణ తీసుకొన్న క్లినికల్ సైకలాజిస్ట్ లేక సమాజ సేవకుల వంటి నిష్ణాతులను సంప్రదించాలి. తల్లిదండ్రులు మతపరంగా కూడా తమ సమస్యలను వెలిబుచ్చుకొనే అవకాశం ఉంది. కాని సంబంధిత రంగాలలో పరిపూర్ణమైన శిక్షణపొందిన విజ్ఞులందించే సలహాలు, వారు తెలియచేసే విషయాలు మాత్రమే తల్లిదండ్రులకు అనుసరణీయమైనది.

***63. శీఘ్రచికిత్స అవకాశాలు దొరుకుచోట్లు, శీఘ్రచికిత్స సేవలు ఎక్కడ లభిస్తాయి?***

ఏవనగా:

- సాధారణ వైద్యాలయాల్లోను, మానసిక రోగ చికిత్సాలయాల్లోను,
- పీడియాట్రిక్ సెంటర్లలోని చిన్న పిల్లల కేంద్రాలలోను,
- మానసిక వికలాంగత గల వారి పునరావాసం కోసం పనిచేసే సంస్థలలోని శీఘ్రచికిత్స కేంద్రాలలోను లభిస్తాయి.

దేశాలలోని వివిధ ప్రాంతాలలో లభించే శీఘ్రచికిత్స కేంద్రాలలో సమాచారము సికింద్రాబాద్ ఎన్ ఐ ఎమ్ హెచ్ చే ముద్రింపబడిన సంస్థల సమాచార గ్రంథం (డైరెక్టరీ ఆఫ్ ఇన్సిట్యూషన్స్) లో లభిస్తుంది. ఈ డైరీ మానసిక వికలాంగత గల వారి కోసం పనిచేసే సంస్థలలో దొరుకుతుంది.

***64. శీఘ్రచికిత్స జరిగే విధానము దేశమంతా ఒకే విధంగా ఉంటుందా?***

శీఘ్ర చికిత్స ముఖ్యమైన ఉద్ధేశము వీలైనంత పురోగతిని బిడ్డలో కల్పించడమే.

అయితే మానసిక వికలాంగత గల ఇద్దరు బిడ్డలు ఒకేలా ఉండరు. కాబట్టి శీఘ్రచికిత్స విధానం కూడ బిడ్డయొక్క ప్రత్యేకమైన అవసరాలకు అనుగుణంగా ఉంటుంది. ఇందుకు అవసరమైన శిక్షణను, తల్లిదండ్రులకు సలహాలను, శిక్షణను ఇచ్చుటలోను, స్పీచ్‌థెరపీ, వైద్యం మరియు పోషకాహార సంబంధమైన సేవలను అందించడం మొదలైన వివిధ రకాల సేవలతో కూడి ఉంటుంది.

*65. కుటుంబ నివాస పరిధిలో శీఘ్రచికిత్స సేవలు లభ్యం కానపుడు ఆ కుటుంబం ఏమి చేస్తుంది?*

ఎన్ ఐ ఎమ్ హెచ్, సికింద్రాబాద్‌లో కుటుంబ వసతి కార్యక్రమాలు లభిస్తాయి. ఇక్కడ కుటుంబం బిడ్డతో కలిసి నివసించి ఆ కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు. ఆ బిడ్డకు, కుటుంబానికి గల అవసరమును బట్టి ఆ కార్యక్రమాల వ్యవధి ఒక వారం నుండి మూడు వారాల వరకు కొనసాగుతాయి. అవసరాలను బట్టి తర్వాత కార్యక్రమాలు నిర్వహించబడ్తయి. మిగిలిన వసతి గృహ కార్యక్రమాలు, కొరకు ఎన్ ఐ ఎమ్ హెచ్ ప్రచురించిన సంస్థల సమాచార గ్రంథములో లభ్యమౌతుంది. ఈగ్రంథము ఎన్ ఐ ఎమ్ హెచ్ సికింద్రాబాద్‌లోను, మానసిక వికలాంగ పిల్లలకోసం పనిచేసే ఇతర సంస్థలలోను లభిస్తుంది.

*66. బిడ్డ యొక్క పురోభివృద్ధికి తల్లిదండ్రులు ఏ విధంగా తోడ్పడ గలరు?*

శీఘ్రచికిత్సలో తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమైనది. తల్లిదండ్రులు వారి బిడ్డలకు వైద్యులుగా, సహ వైద్యులుగా, గురువులుగాను, ఇలా వివిధ రకాలైన పాత్రలలో వారి పురోభివృద్ధికై సహకరిస్తారు. వారి భవిష్యత్తులో ఉపయోగపడే నైపుణ్యాన్ని పెంపొందించుకొనుటకు అవసరమైన అవకాశాలు, ప్రోత్సాహం, రక్షణ మొదలైనవన్నీ తల్లిదండ్రుల సంరక్షణలో లభిస్తాయి.

*67. తల్లితో పాటు తండ్రి కూడ శీఘ్రచికిత్స కార్యక్రమంలో నిమగ్నం కావలసిన*

*అవసరం ఉందా?*

మానసిక వికలాంగత గల బిడ్డ యొక్క పరిస్థితిని గమనించి, అర్థం చేసుకొని ఆ పరిస్థితిలో సర్దుకు పోవల్సిన మొదటి రోజుల్లో తండ్రియొక్క తోడ్పాటు కుటుంబానికి చాలా అవసరము. ఆ బిడ్డను పెంచే విషయంలో తరచూ ఎదురయ్యే బాధాకరమైన సంఘటనలను ఎదుర్కోవడానికి ఒకరికొకరి తోడ్పాటు తప్పనిసరి అవుతుంది. మానసిక వికలాంగుడైన బిడ్డ గల కుటుంబంలో ప్రతి ఒక్కడు బిడ్డవలన కలిగే అదనపు బాధ్యతల భారాన్ని మిగతా కుటుంబ సభ్యులతోపాటు తండ్రి కూడా పాలుపంచుకోవాలి. తల్లిదండ్రులిద్దరూ మానసిక వికలాంగుడైన బిడ్డ పరిస్థితిని అర్థం చేసుకొని వీలైనంత త్వరలోనే వారి భావోద్వేగాల నుండి తేరుకొని ఆ బిడ్డకు అవసరమైన వాత్సల్యపూరితమైన సంరక్షణను ఇవ్వాలి. తల్లిదండ్రులిద్దరూ శీఘ్రచికిత్స కార్యక్రమాలలో పాల్గొన్నపుడు మంచి ఫలితాన్ని పొందగలమని మనం తెలుపుకోగలం. అందుకే తండ్రి శీఘ్రచికిత్స కార్యక్రమంలో పాల్గొనాల్సిన అవసరం ఎంతో ఉంది.

***68. ఇతర కుటుంబ సభ్యులు మానసిక వికలాంగుడైన బిడ్డ పునరావాస కార్యక్రమాలలో సహాయపడగలరా?***

మానసిక వికలాంగుడైన బిడ్డ యొక్క జననం సహజంగా కుటుంబంలో బాధను కలుగజేస్తుంది. ఆ బాధ తీవ్రత నుండి తేరుకొని దానివలన ఏర్పడే కుటుంబంలోని మార్పులను ధైర్యంగా ఎదుర్కొనగలగడం ఆ బిడ్డకు గల మానసిక వికలాంగత యొక్క తీవ్రత, వనరులు, సదుపాయాలు మరియు ఆ కుటుంబ సభ్యులయొక్క తోడ్పాటు మీద ఆధారపడి ఉంటుంది. కుటుంబ సభ్యులయొక్క తోడ్పాటు అంటే కుటుంబ సభ్యుల నుండి వాళ్లకి అందే ఆర్థిక, శారీరక వాత్సల్యాభిమానాలతో తోడ్పాటు నివ్వడం, ఈ పరిస్థితి వలన ఏర్పడే సమస్యలను ఎదుర్కొనుటకు తోబుట్టువులు, అవ్వ తాతలు ముఖ్యమైన పాత్ర వహిస్తారు. సంబంధిత నిపుణులు,

శిక్షణ పొందిన తల్లిదండ్రుల పర్యవేక్షణలో జరుగుతున్న శీఘ్రచికిత్స కార్యక్రమాలలో తాము కూడ పాల్గొనడం వలన ఆ బిడ్డయొక్క పురోగతికి పాటుబడతారు.

*69. తల్లిదండ్రులు బిడ్డ యొక్క శిక్షణలో ఎక్కువ కాలం గడిపితే మంచి ఫలితాన్నిస్తాయనడం నిజమేనా?*

బిడ్డ పరిస్థితి యొక్క అవసరాన్ని బట్టి శిక్షణాకాలము వివిధ రకాలుగా అవసరమౌతుంది. తల్లిదండ్రులకు, పిల్లలకు మధ్యగల సంబంధాలను పెంచే దైనందిన కార్యక్రమాల రూపంలోనే శిక్షణా కార్యక్రమాలను రూపొందించవచ్చును. తల్లిదండ్రులు ఎంత ఎక్కువ కాలం బిడ్డతో గడిపారన్న విషయంకన్నా మంచి ఫలితాల నిచ్చే కార్యక్రమాలలో ఎంతకాలము గడిపారన్నది ముఖ్యము.

*70. శీఘ్రచికిత్స సేవలను తీసుకొనే తల్లిదండ్రులు ఆ సేవలను ఆపుచేసి బిడ్డను ప్రీ స్కూల్ లేక నర్సరీలకు పంపవలెనా అనే విషయాన్ని తల్లిదండ్రులు ఎలా నిర్ణయించాలి?*

సాధారణంగా మూడు సంవత్సరముల వరకు లభించే శీఘ్రచికిత్స సేవలను ఐదు సంవత్సరాల వరకు కొనసాగించవచ్చు. ఆ తర్వాత ముందు చదువు కొరకు ప్రీ స్కూలులో చేర్పించవచ్చు. ఈ విషయంలో కావల్సిన సలహాల కొరకు ప్రత్యేక శిక్షకుడిని మరియు సైకాలజిస్టును కలిసి సలహాలను పొందవచ్చును.

*71. శీఘ్రచికిత్స తర్వాత ఏమౌతుంది?*

భారతదేశంలో శీఘ్రచికిత్స సేవలు ఐదు సంవత్సరాల వరకు కొనసాగుతుంది. బిడ్డకు ఐదు సంవత్సరాలు రాగానే బిడ్డయొక్క మానసిక వికలాంగత తీవ్రతను అందుబాటులో ఉన్న సదుపాయాలను, వనరులను బట్టి మామూలు పాఠశాలకుగాని, ప్రత్యేక పాఠశాలకు గాని పంపే విషయాన్ని గురించి ఆలోచించాలి. ఒకవేళ

బిడ్డ యొక్క మానసిక వికలాంగత తీవ్రంగా ఉండి ఏ బడిలోను చేర్చుకొనేందుకు అవకాశము లేకపోతే ఆ బిడ్డ యొక్క శిక్షణా కార్యక్రమాన్ని యింట్లోనే నిర్వహించే అవకాశాలను పరిశీలించాలి. ఎలాంటి సేవలను అందచేయాలో అని నిర్ణయించేపుడు తల్లిదండ్రులు ప్రత్యేక శిక్షకుడిని గాని, క్లినికల్ సైకాలిజిస్టు లాంటి నిపుణుల సహాయం పొందగలరు. కాని ఎక్కువగా మానసిక వికలాంగుడైన బిడ్డ ఉన్న కుటుంబం నివసించే పరిసరాలలో అందుబాటులో ఉన్న సేవలను బట్టి ఆధారపడి ఉంటుంది.

# 4

# స్కూలింగ్

ఉచిత మరియు నిర్భంద ప్రాథమిక విద్యపై ప్రభుత్వం యొక్క గట్టి వైఖరి పెరుగుతున్న నగర ప్రాంతాలతోపాటు ప్రజల హక్కుల విషయంలో కలుగుతున్న చైతన్యం వలన, చదువుకొన్నందు వలన కలిగే ఉపయోగం, అవగాహనల వలన ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని అశిస్తారు. ఈ నేపథ్యంలో మానసిక వికలాంగత గల బిడ్డ తల్లితండ్రులు, మిగిలిన వారు పిల్లలు తమ విద్యావకాశాలను పెంచుకొంటూ పోతుంటే వాళ్లతో పోటీపడలేక, చదువులో ముందుకు సాగలేక పోయే మానసిక వికలాంగబిడ్డ యొక్క భవిష్యత్తును తలచుకొని క్రుంగిపోతుంటారు. వారి మానసిక వికలాంగత గల బిడ్డకి స్కూల్లో ప్రవేశం కోసం సమస్యలు ఎదురవుతాయి. మామూలు స్కూలుకు పంపాలో లేక మానసిక వికలాంగ పిల్లల ప్రత్యేక పాఠశాలకు పంపించాలో సరిగ్గా నిర్ణయించుకోలేరు. మాములు స్కూలులో ప్రవేశం పొందినచో కొంతమంది బుద్ధి మాంద్యత కలిగిన పిల్లలు వారి సమస్యల పరిష్కార మార్గాలను చూపి సరియైన సలహాల కోసం వెదుకుతుంటారు. మానసిక వికలాంగ బిడ్డ చదువు సంధ్యలను గురించి తల్లిదండ్రులు తరచుగా అడిగే కొన్ని ప్రశ్నలకు సమాధానాలను ఈ భాగంలో యివ్వబడ్డాయి.


ఎప్పటికైనా రమేష్ స్కూల్ కెళ్ళగలడని నేను అనుకోలేదు. నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది.
మీరు రమేష్‌ని ప్రత్యేక పాఠశాలలో చేర్పించాలని అనుకున్నారు గదా ఏమైంది?
ఓ...ఓ... ఆ మానసిక వికలాంగుల స్కూల్లోనా, రమేష్ పరిస్థితి మరీ పాడవుతుంది.
కాని రాధ వాళ్ళమ్మాయి ఆ స్కూల్లోచేరిన తర్వాత చాలా అభివృద్ధి కన్పిస్తుంది. మీరు కూడ వెళ్లి ప్రిన్సిపాల్‌ని ఎందుకని కలవరు?
SPECIAL SCHOOL
ప్రత్యేక పాఠశాల
మిసెస్ రావ్.
మీ అనుమానాల్ని, భయాల్ని, అర్థం చేసుకున్నాను. ఇక్కడ బిడ్డ పరిస్థితిని, అవసరాలను బట్టి విద్యాబుద్ధులను నేర్పిస్తారు.
SPL SCHOO BU

*72. మానసిక వికలాంగత గల బిడ్డను ఏ వయస్సులో స్కూల్లో చేర్పించాలి?*

మానసిక వికలాంగత గల బిడ్డను 5 సంవత్సరముల నుండి 6 సంవత్సరముల వయస్సులో స్కూల్లో చేర్పించాలి. అయితే మామూలు స్కూలులో చేర్పించేముందు తల్లిదండ్రులు శీఘ్రచికిత్స సేవలను, ప్రీస్కూలు సేవలను పొందేలా చేయడం అవసరం.

*73. ప్రత్యేక స్కూలునందు ప్రవేశం ఏవిధంగా లభిస్తుంది?*

భారతదేశంలోని ప్రత్యేక బడులు ప్రవేశానికి సంబంధించిన నిబంధనలు కొన్ని ఉన్నాయి. సాధారణంగా అందరూ అనుసరించే కొన్ని నిబంధనలు:-

- మానసిక వికలాంగత ధృవీకరణ పత్రం,
- 5 - 18 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు, మలమూత్రములకు సంబంధించిన తన పనులను తాను చేసుకోగలిగి ఉండాలి.
- బిడ్డ తిరగ గలిగి ఉండాలి.
- బిడ్డకు మానసిక వికలాంగత అనుబంధ సమస్యలు

ఉదా: మూర్ఛ, ప్రవర్తనా సమస్యలు, కలిగి ఉండకూడదు. అయితే కొన్ని ప్రత్యేక పాఠశాలలందు కొన్ని కారణాల వలన ప్రవేశం లభించిన మానసిక వికలాంగత గల పిల్లల కొరకు హోమ్ బేస్‌డ్ ట్రైనింగ్ ప్రోగ్రాంలను (యింట్లోనే శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం) నిర్వహిస్తారు. అలాంటి కార్యక్రమాలలో పిల్లలకు యింట్లో ఏవిధంగా శిక్షణ యివ్వాలి అనే విషయంలో తల్లిదండ్రులకు శిక్షణ యిస్తారు. ఈ బిడ్డకిచ్చే తల్లిదండ్రుల శిక్షణ బిడ్డ ప్రత్యేక స్కూలులో ప్రవేశం పొందేంత వరకు కొనసాగుతుంది.

*74. ప్రవర్తనా సమస్యలు ఉన్న మానసిక వికలాంగత గల బిడ్డ ప్రత్యేకపాఠశాల ప్రవేశానికి అనర్హు డా?*

ప్రవర్తనా సమస్యలు ఉన్న మానసిక వికలాంగత గల బిడ్డలను మానేజ్ చేయడానికి

టీచర్లకు కొన్ని ప్రత్యేకమైన మెలకువలు, నైపుణ్యతలు అవసరము. కాబట్టి స్పెషల్ స్కూల్స్ అందుబాటులో ఉన్న సదుపాయాలనుబట్టి ప్రవర్తనా సమస్యలు ఉన్న మానసిక వికలాంగత గల బిడ్డకు ప్రవేశం లబించడం లేదా లభించకపోవటం జరుగుతుంది.

*75. ప్రత్యేక పాఠశాలలు ప్రవేశానికి తెలివితేటలను పరీక్షించటము అవసరమా?*

మానసిక వికలాంగత నిర్వచనం ప్రకారం మానసిక పరిణితి స్థితిని తెలుసుకోవటం మానసిక వికలాంగతను నిర్ధారించటానికి అవసరమౌతుంది. ఇది ప్రత్యేక పాఠశాలలో మానసిక వికలాంగత కలిగిన పిల్లలను మాత్రమే చేర్చుకోవటానికి దోహదపడుతుంది. కాబట్టి తెలివితేటలను పరిశీలించడం అనేది ముఖ్యమైన అంశం.

మానసిక వికలాంగత, నిర్ధారణకు, తరగతులుగా విభజించి బోధించటానికి, స్కాలర్‌షిప్‌లను లభింపజేసే దానికి, కేంద్రం మరియు రాష్ట్ర సదుపాయాలను పొందగలడానికి ఈ తెలివితేటలు పరీక్షలు బాగా ఉపయోగపడుతాయి. అయితే బోధనా కార్యక్రమాలకు బిడ్డయొక్క అర్థం చేసుకోగలిగి నడచుకోగల తత్వం, భాషా పరిజ్ఞానం, పాఠశాల అనుభవాలు, ఆచారవ్యవహారాలు, స్థిరమైన ఉద్దేశాలు ఉండేవాతావరణం ఇలాంటివన్నీ తోడ్పడుతాయి.

*76. మానసిక వికలాంగత గల బిడ్డలను విద్యావంతులను చేయడానికి గల అవకాశాలు ఏమున్నాయి?*

మానసిక వికలాంగత గల బిడ్డలకు విద్య మరియు శిక్షణకు సంబంధించి మూడు ముఖ్యమైన అవకాశాలు ఉన్నాయి.

- మానసిక వికలాంగులకు మాత్రమే ఉద్దేశింపబడిన స్పెషల్ స్కూలు.
- మానసిక వికలాంగ బిడ్డలకు మామూలు పిల్లలతో సమానంగా శిక్షణనందించే స్కూలు.

- శిక్షణ పొందిన తల్లిదండ్రులు ఇంట్లోనే తమ మానసిక వికలాంగత గల పిల్లలకు నిర్వహించే శిక్షణా కార్యక్రమాలు.

### *77. స్పెషల్ స్కూలు (ప్రత్యేక పాఠశాల) అంటే ఏమిటి?*

పగటి సమయాలలో వికలాంగులకు అవసరమైన శిక్షణను, సేవలను అందించే సంస్థలను స్పెషల్ స్కూళ్ళని అంటారు. సహజంగా యివి అంధులు, బధిరులు, మూగ, మానసిక వికలాంగులకు మరియు అంగవికలులకు ఉద్దేశింపబడినవి. వారికి అవసరమైన ప్రత్యేకమైన శిక్షణా సేవలను అందించడమే ఈ స్పెషల్ స్కూళ్ళ యొక్క ముఖ్యోద్దేశము.

కొన్ని స్పెషల్ స్కూళ్ళు నివాసవసతులను కల్పిస్తాయి. కొన్ని కల్పించవు. ఈ నివాస వసతులను అందించే స్కూళ్ళను స్పెషల్ రెసిడెన్షియల్ స్కూల్సు అని అంటారు. నివాసవసతులను అందించని స్కూళ్ళను స్పెషల్ డే స్కూళ్ళని అంటారు.

### *78. ఇంటిగ్రేషన్ (సంఘటిత) అంటే ఏమిటి? ఇంటిగ్రేటెడ్ స్కూలింగ్ (సంఘటిత విద్యా విధానం) అంటే ఏమిటి?*

మానసిక వికలాంగత గల పిల్లల శిక్షణను మామూలు పిల్లల విద్యా కార్యక్రమాలతోపాటు కొనసాగిస్తూ మానసిక వికలాంగత గల వారి ప్రత్యేక అవసరాలను ప్రత్యేక శిక్షకుల సదుపాయాలతో తీర్చేవిధానాన్ని సంఘటిత విద్యా విధానం అంటారు.

- మానసిక వికలాంగులకు ఉద్దేశించిన సంఘటిత విద్యావిధానం రెండు రకాలుగా ఉంటాయి.
- మానసిక వికలాంగత గల బిడ్డ తరగతి గదిలో మామూలు విద్యార్థి ప్రక్కనే కూర్చుంటాడు. అయితే ఆ బిడ్డ అవసరానుసారం ప్రత్యేకమైన వ్యక్తిగత శిక్షణను ప్రత్యేక శిక్షకుడి ద్వారా పొందుతాడు.

- మానసిక వికలాంగతగల బిడ్డ తరగతి గదిలోని మామూలు విద్యార్థులతో కలిసి విద్యనభ్యసించడం కొనసాగుతుంది. అంతేగాని ఎప్పుడూ ప్రత్యేక శిక్షణ కోసం బైటికి తీసుకురావడం జరగదు. అయితే ఒక ప్రత్యేక శిక్షకుడు తరగతి గదిలో ఉపాధ్యాయుడికి, మానసిక వికలాంగుల ప్రత్యేక అవసరాలను తీర్చడంలో సహాయపడతాడు.

*79. మనదేశంలో (భారతదేశంలో) ఈ సంఘటిత విద్యాలయాలు ఉన్నాయి?*

ఈ సంఘటిత సేవలను అందించే విద్యాలయాలు మనదేశంలో ఉన్నాయి. అయితే సంఖ్య మాత్రం చాలాతక్కువ. విద్యాలయాల సమాచారంకోసం ఈ క్రింది వారి నుండి పొందవచ్చును. ఇన్‌ఫర్‌మేషన్ అండ్ డాక్యుమెంటేషన్ ఆఫీసర్, ఎన్ ఐ ఎమ్ హెచ్, సికింద్రాబాదు. లేక జాయింట్ సెక్రటరీ (సూలు ఎడ్యుకేషన్) డిపార్టుమెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్, మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్, శాస్త్రీ భవన్, న్యూఢిల్లీ. లేక ఎన్.సి.ఐ.ఇ.ఆర్.టి. న్యూఢిల్లీ.

*80. స్పెషల్ స్కూలుకు పంపడం వల్ల కలిగే లాభాలేమిటి?*

మానసిక వికలాంగత గల ప్రతి బిడ్డకు వారి వారి సమస్యల నిర్ధారణ మరియు ప్రత్యేక శిక్షణ అవసరము. మానసిక వికలాంగత గల బిడ్డలకు స్పెషల్ స్కూలు సాధారణంగా ఈ క్రింది అవకాశాలను కల్పిస్తుంది.

- తక్కువ సంఖ్య గల తరగతులు, (6 నుండి 8 మంది),
- ప్రత్యేక శిక్షకులు,
- వ్యక్తిగతమైన శిక్షణ,
- ప్రత్యేకమైన పరికరాలతో శిక్షణ,
- వత్తిడి, పోటీలేని వాతావరణము,

- వృత్తి పనులకు, సంఘ జీవితానికి అవసరమైన శిక్షణ,
- సహన పూరిత, సామరస్య వాతావరణము,
- ప్రతిబిడ్డకు ప్రత్యేక అవసరాలననుసరించి శ్రద్ధతో కూడిన శిక్షణా సహకారాలు,
- మానసిక వికలాంగత గల బిడ్డ సమర్థతను అవగాహనలోకి తీసుకొని చదువులో ఫలితాలను ఆశించడం,
- నిర్మాణాత్మకంగా నిర్వహించబడే స్పెషల్ స్కూలు కార్యకలాపాలు.

*81. మానసిక వికలాంగత గల బిడ్డను తల్లిదండ్రులు ఏ స్కూలుకు పంపాలో, ఏ విధంగా నిర్ణయించుకోవాలి?*

ప్రతివ్యక్తి అవసరాలు, వాతావరణం ప్రత్యేకంగా ఉంటుంది. ఏ స్కూలుకు పంపాలనేది సైకాలాజిస్టు మరియు స్పెషల్ టీచర్ యొక్క సలహాలపై ఆధారపడి ఉంటుంది. అయితే అలాంటి నిర్ణయాలు తీసుకొనేపుడు ఈ క్రింది విషయాలను మనస్సులో ఉంచుకోవాలి.

- బిడ్డకు గల వికలాంగత యొక్క తీవ్రతను, స్వభావమును,
- బిడ్డ విద్యావసరాలను తీర్చగల, పరిసరాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు,
- తోటి సమాజంలో బిడ్డకు అందుబాటులో ఉన్న సంరక్షణా సదుపాయాలు,
- బిడ్డను తమతో ఒకరిగా కలుపుకోగలిగే సమాజ సభ్యులు,
- కుటుంబ జీవిత విధానం మీద, కుటుంబ సభ్యుల సంబంధాల మీద ఉండే బిడ్డ సంరక్షణా ప్రభావం.

*83. మానసిక వికలాంగుల పిల్లలందరికి ఒకే విధమైన శిక్షణను యిస్తారా?*

మానసిక వికలాంగ పిల్లలకు వారి వ్యక్తిగతమైన అవసరాలు ఒకే విధంగా ఉండవు.

కాబట్టి ఒకే విధమైన శిక్షణను పొందలేరు. వారి వ్యక్తిగత అవసరాలకు తగినట్లుగా శిక్షణా కార్యక్రమాలు ఉన్నట్లైతే మంచి ఫలితాలనిస్తాయి. వ్యక్తిగత శిక్షణా కార్యక్రమాలను (ఇండివిడ్యులైజ్డ్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్ ఐ.ఇ.పి.) ప్రతి బిడ్డకు ఏర్పాటు చేస్తారు. బిడ్డకు ఏం తెలుసు, ఏమి తెలియదు అనే విషయాలను పరిశీలించిన పిదప ఆ ప్రకారముగా శిక్షణా కార్యక్రమాలను నిర్ణయిస్తారు. సాధారణంగా ఈ శిక్షణాకార్యక్రమాలను నిర్ణయించే విషయంలో తల్లిదండ్రులు, స్కూలు టీచర్స్, సైకాలజిస్టులు, స్పీచ్ థెరపిస్టులు, ఆక్యుపేషనల్ థెరపిస్టులు అవసరమైన సమయాలలో సంబంధిత బిడ్డపై అందరూ భాగం పంచుకొంటారు.

### *84. మానసిక వికలాంగత గల పిల్లలందరికీ ఒకే విధమైన బోధనా పద్ధతులు ఉంటాయా?*

మానసిక వికలాంగ పిల్లల శిక్షణకుపయోగించే బోధనా పద్ధతులు మనస్తత్వశాస్త్రములోని ప్రవర్తనను అధ్యయనం చేసే భాగాన్నుంచి తీసుకోబడ్డది. ఈ విధానము నేర్చుకోవాల్సిన విషయాల్ని చిన్న చిన్న దశలుగా విభజించి సులభమైన పద్ధతిలో గమ్యాన్ని చేరుకోగల మార్గాన్ని చూపిస్తుంది. బోధనా పద్ధతులు మానసిక వికలాంగుల పిల్లలందరికి ఒకే విధంగా ఉండవు. మానసిక వికలాంగత తీవ్రంగా ఉన్న పిల్లలకు ప్రత్యేక పద్ధతిలో సులభంగా అలవరచుకోగల బోధనా విధానాన్ని అనుసరిస్తారు.

### *85. స్పెషల్ స్కూల్సు దేశమంతా ఒకరకమైన పాఠ్యాంశాలను కలిగి ఉంటాయా?*

ఇతరుల మీద ఆధారపడకుండా స్వశక్తి మీద నిలబడ్డానికి అవసరమైన నేర్పును మానసిక వికలాంగత గల పిల్లలకు కలుగచేయడమే ఈ శిక్షణయొక్క ముఖ్య ఉద్దేశము. మానసిక వికలాంగత గల పిల్లలకు దేశంలోని సమాజాలలో వివిధ రకాలైన అవసరాలను బట్టి, దేశమంతా ఒకే రకమైన పాఠ్యాంశాలను అమలుపరచడం సాధ్యం కాదు. శరీరభాగాల పనితనం, స్వరక్షణ సామాజిక, ప్రసారపరిజ్ఞానాలు మొదలైనవి అందరికి ఒకేలా ఉండాల్సినప్పటికీ అవసరానుకూలంగా కొన్ని మార్పులు తీసుకోవాల్సిన అవసరముంది.

*86. ఒక మానసిక వికలాంగత గల బిడ్డపై తన మాతృభాషలో కాక యితర భాషలలో బోధించబడితే అది ఏవిధమైన ప్రభావం చూపిస్తుంది?*

కమ్యూనికేషన్, భాషా శిక్షణ బిడ్డ మాతృభాషలో వీలైనంతవరకు జరగాల్సిన అవసరముంది. కాని మన సమాజం విభిన్న భాషా సమాజం అంటే మనలో ఎక్కువ మంది ఒక భాషకంటే ఎక్కువ భాషలను ఉపయోగిస్తారు. ఒక మానసిక వికలాంగత గల బిడ్డకు ఒకటి కంటే ఎక్కువ భాషలను అలవాటు చేస్తే అతనికి అన్ని భాషలతోను ప్రవేశం లభిస్తుంది. అయితే మానసిక వికలాంగత గల బిడ్డ ఒకటి కంటే ఎక్కువ నేర్చుకోవడంలోఒడుదుడుకులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇది కొన్నిసార్లు విద్యాభ్యానంలో వెనుకబడి పోయి తద్వారా ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి మదనపడడంలాంటి వాటికి దారితీస్తుంది. బిడ్డ శిక్షణ, బోధనా కార్యక్రమాలలో సాధ్యమైనంత వరకు బిడ్డయొక్క మాతృభాషను ఉపయోగించడానికి అవసరమైన సహాయ సహకారాలు తల్లిదండ్రులకు, శిక్షకులకు మధ్య ఉండేలా చూసుకోవడం మంచిది. కొందరు అనుకొనే విధాన్ని బట్టి కొన్ని పరిశోధనల ఫలితాల ప్రకారం మంచి అవకాశాలు, సహాయ సహకారాలు ఉన్న వాతావరణంలో కొంతమంది మానసిక వికలాంగ పిల్లలు వారి స్కూలు పాఠ్యాంశాలలో 2వ భాషగా ఉన్న భాషను కూడా తీసుకొన్నట్లు తెలుస్తుంది.

*87. మానసిక వికలాంగత గల పిల్లలు ఎంతవరకు చదువుకోవచ్చును?*

ఎక్కువమంది మానసిక వికలాంగత గల పిల్లలు ప్రాథమిక శిక్షణ నుండి లాభం పొందుతారు. క్రమపద్ధతిలో ఉన్న శిక్షణా కార్యక్రమంలో ఒక మానసిక విద్యార్థి చదవడంలోను, లెక్కలు వేయడంలోను, 5 లేక 6వ స్థానాన్ని పొందగలడు. మానసిక వికలాంగ పిల్లలు అదే వయస్సులో ఉన్న మామూలు విద్యార్థితో సమానంగా నేర్చుకోలేక పోవడం వలన ప్రాథమిక పాఠ్యాంశాల్ని బోధించే సాధారణ బోధనా పద్ధతులు ఈ పిల్లలకు ఉపయోగపడగలవు. మానసిక వికలాంగత తీవ్రంగా కలిగి ఉన్న పిల్లలకు చదవడం, వ్రాయడం, లెక్కలు వేయడంలాంటి చదువుకు

సంబంధించిన మెళకువలు ముఖ్యంకాదు. ఈ పిల్లలకు జీవించడానికి అవసరమైన పనులను నేర్పించడం ముఖ్యం.

*88. ప్రత్యేక పాఠశాలలో అందరూ మానసిక వికలాంగులే ఉంటారు. ఆ వాతావరణం మానసిక వికలాంగుడైన బిడ్డ మీద ఏమైన దుష్ప్రభావం చూపుతుందా?*

స్పెషల్ స్కూల్సువలన చాలా లాభాలుంటాయి. అలాగే కొన్ని ఇబ్బందులు కూడ ఉన్నాయి. తన తోటి మామూలు పిల్లలకు దూరంగా ఉంచడం అనేది ముఖ్యంగా వ్యతిరేక భావాన్ని కల్గిస్తుంది. ఈవిషయంలో పిల్లల వయస్సుకు తగ్గ ప్రవర్తనా ధోరణిని, అలవాట్లను గమనించి అనుసరించగలిగే అవకాశాన్ని కోల్పోతారు. సాధారణ ప్రపంచ వాతావరణానికి దూరంగా ఉంటూ దాన్ని అనుసరించి బ్రతకడం, నేర్చుకోవడం, యింకా ముఖ్యమైన ప్రతికూల పరిస్థితి మధ్య పిల్లల చెడు అలవాట్లను మానిపించలేకపోతే ఆ చెడు అలవాట్లు మరింత ఎక్కువైపోతాయి. మానసిక వికలాంగ పిల్లలను, ఇంటిలోను, సమాజంలోను ఉన్న మామూలు వ్యక్తులతోటి సంబంధాలను పెంచే అవకాశాలను కలిగించడం ద్వారా పైన చెప్పిన ప్రతికూల ప్రభావాలను తగ్గించవచ్చు.

***89. మానసిక వికలాంగుడైన బిడ్డ త్వరగా నేర్చుకోవడానికి ఏమేమి తోడ్పడతాయి?***

మానసిక వికలాంగత గల బిడ్డ త్వరగా నేర్చుకోగలిగేది ఎప్పుడైతే:

- బిడ్డ శక్తి సామర్థ్యాల కనుగుణంగా నిర్ణయించిన బోధనా లక్ష్యాలున్నపుడు,
- బిడ్డ వర్తమాన భవిష్యతు అవసరాలకనుగుణంగా నిర్ణయింపబడిన బోధనా లక్ష్యాలున్నపుడు,
- యిల్లు, సమాజంలాంటి సహజమైన వాతావరణంలో తాము నేర్చుకొన్న వాటిని ప్రదర్శించగలిగే అవకాశాలు ఉన్నపుడు,
- ఒక క్రమపద్ధతిలో బోధనా పద్ధతులున్నపుడు,
- ఎక్కువ మంది కుటుంబసభ్యుల నిష్ణాతులైన వారితోడ్పాటు వున్నపుడు.

*90. మానసిక వికలాంగుడైన బిడ్డ స్కూలుకు వెళ్ళేముందు తప్పని సరిగా స్పెషల్ స్కూల్‌కు వెళ్ళాల్సిన అవసరముందా?*

మానసిక వికలాంగుడైన బిడ్డ సాధారణ స్కూలుకు వెళ్ళేముందు స్పెషల్ స్కూలుకు వెళ్ళాల్సిన అవసరము లేదు. అయితే బిడ్డ ప్రత్యేక అవసరాలను, అందుబాటులో వున్న సదుపాయాలను బట్టి బిడ్డను మామూలు స్కూలులో చేర్పించేముందు స్పెషల్ స్కూల్లో ఉంచే విషయం మీద నిర్ణయం తీసుకోవచ్చు.

*91. మానసిక వికలాంగత గల బిడ్డ ఎప్పుడూ ఒకే క్లాసులోనే ఉంటాడా?*

పిల్లలను తరగతులుగా విభజించే విషయంలో ప్రత్యేకమైన పాఠశాలలు, మామూలు పాఠశాలలు అనుసరించే పద్ధతికాక ప్రత్యేకమైన పద్ధతిని అనుసరిస్తారు. స్పెషల్ స్కూల్స్‌లో విభజన అనేది మానసిక స్థాయిని, గ్రహింపుశక్తిని, పిల్లల వయస్సును బట్టి జరుగుతుంది. ప్రీనర్సరీ, నర్సరీ, ప్రాథమిక, ప్రీ ఒకేషనల్, ఒకేషనల్ క్లాసులు లేక ప్రీప్రైమరీ, ప్రైమరీ, సెకండరీ - ఈ మాదిరిగా విభజన జరుగుతుంది.

ప్రతిక్లాసు మోటారు (అవయవాల పనితనం), ప్రసార, సామాజిక, స్వయంసేవలాంటి నైపుణ్యతలను కలిగి ఉండి వాటిలో ప్రావీణ్యం సాధించిన పిల్లలకు తర్వాత క్లాసుకు పంపబడ్తారు. సాధారణంగా ఒక క్లాసు నుండి తర్వాత క్లాసుకు పంపబడేదానికి 80 శాతము ప్రావీణ్యతను సంబంధిత భాగంలో సాధించాల్సి ఉంటుంది.

*92. ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల విలువ ఎంతకాలం తర్వాత అంచనా వేస్తారు?*

బిడ్డకు ప్రత్యేక బోధనా కార్యక్రమాలు, బహుకాల లక్ష్యాలు తక్కువ కాలపరిమితి గల లక్ష్యాలను ప్రతి 3 నెలలకోసారి, బహుకాల లక్ష్యాలను సంవత్సరానికోకసారి అంచనా వేస్తుంటారు. అలా మూల్యాంకణము చేసేటపుడు ప్రత్యేక ఉపాధ్యాయుడే కాక, తల్లిదండ్రులు, స్పీచ్ థెరపిస్ట్, సైకాలాజిస్ట్ డాక్టర్, అక్యుపేషనల్ థెరపిస్ట్

సోషల్‌వర్కర్‌లాంటి ఇతర నిష్ణాతుల సహకారం అవసరమైనపుడు బిడ్డను కూడ పరిగణలోనికి తీసుకోవాల్సి ఉంటుంది.

***93. ప్రత్యేక ఉపాధ్యాయుడు తల్లిదండ్రులకు ఏవిధంగా సహాయపడగలడు?***

ప్రత్యేక ఉపాధ్యాయుడు తల్లిదండ్రులకు వివిధ రీతుల్లో సహాయపడగలడు.

- తల్లిదండ్రులు వారి ప్రత్యేక బిడ్డను అర్థం చేసుకోగలగడంలో సహాయంపడగలరు.
- తల్లిదండ్రులు వారి బిడ్డకు మధ్యగల సంబంధాలను మెరుగుపరచడానికి స్పెషల్ టీచర్స్ దోహదం చేయగలరు. ఆ సంబంధాలు ఆ బిడ్డ శిక్షణకు తోడ్పడతాయి.
- స్పెషల్ టీచర్స్ పిల్లలకు ఏ విధంగా శిక్షణను యివ్వాలో ఏలాంటి శిక్షణ నివ్వాలో మొదట్లో తల్లిదండ్రులకు శిక్షణనిస్తారు.
- ప్రత్యేక ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పాత్రలను పెంచి, సంబంధించిన కార్యక్రమాలను ఇంటివద్ద నిర్వహించుటకు అవసరమైన సహాయాన్ని అందించ గలరు.
- ప్రత్యేక ఉపాధ్యాయులు స్కూలు కార్యక్రమాలకు తోడుగా ఆటలకు ఉపయోగకరమైన ఆట వస్తువులను, పుస్తకాలను, రికార్డులను, మిగిలిన విద్యావసర పరికరాలకు సంబంధించిన సలహాలివ్వగలరు.
- కుటుంబ అవసరాలను సులభంగా అర్థంచేసుకొని అవసరమైన సహాయాన్నందిచే సేవలను గురించి తెలియచేస్తారు.

***94. మానసిక వికలాంగుడైన బిడ్డలను విజ్ఞానవంతులుగా చేయుటలో వారి తల్లిదండ్రుల పాత్ర ఏవిధంగా ఉంటుంది?***

తమ మానసిక వికలాంగ పిల్లల జీవితాలను వారి వ్యక్తిత్వాలను తీర్చిదిద్దడంలో

తల్లిదండ్రులు చాలా ముఖ్యపాత్ర వహిస్తారు. తల్లిదండ్రుల నుండి లభించే సంరక్షణ, పోషణ, తల్లిదండ్రులకు పిల్లలకు మద్య నున్న సంబంధాలు, పిల్లల విజ్ఞాన సముపార్జనకు తోడ్పడే ముఖ్యమైన అంశాలు, పిల్లల శిక్షణా కార్యక్రమాల గురించి నిర్ణయించడం, సమకూర్చడం, అమలుపరచడంలాంటి అన్ని విషయాలలో తల్లిదండ్రులు మంచి పాత్రను వహిస్తారు. తల్లిదండ్రులు వారి బిడ్డకు, కుటుంబానికి బలమైన సంరక్షకులుగా ఉపయోగపడ్తారు.

***95. తల్లిదండ్రులు ఎంత తరచుగా ఉపాధ్యాయులను కలుస్తూ ఉండాలి?***

తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసే విషయంలో, ప్రతి పాఠశాలకు స్వంత మార్గదర్శక సూత్రాలుంటాయి. అయితే బిడ్డ యొక్క పురోభివృద్ధిని గమనించడానికి నెలకు ఒక్కసారైనా తల్లిదండ్రులు వ్యక్తిగతంగా ఉపాధ్యాయులను కలవడం మంచిది. దానికి తోడుగా రోజుకాకపోయినా వారానికి ఒక్కసారైనా బిడ్డయొక్క స్కూల్ డైరీ ద్వారా తల్లిదండ్రులు తమ ఆలోచనలను తెలియచేయాలి.

***96. బిడ్డ యింట్లో చేయగలిగే కొన్ని పనులు పాఠశాలలో చేయలేకపోవడము, పాఠశాలలో చేయగలిగే పనులను ఇంట్లో చేయలేకపోవడము జరుగుతుంది. ఇలా జరగడానికి గల కారణమేమిటి?***

మానసిక వికలాంగత గల బిడ్డ తాను నేర్చుకొన్న పనిని అన్ని సమయాల్లోను, అన్ని పరిసరాలలోను ప్రదర్శించగలగే నేర్పును నేర్చుకోలేకపోవడము సర్వసామాన్యమైనదిగా అర్థం చేసుకోలేకపోవడము అనేదే సమస్య. అందుకే ప్రత్యేక ఉపాధ్యాయుడిని సంప్రదించి తగిన శిక్షణా కార్యక్రమాల్ని రూపొందించాలి.

***97. ప్రవర్తనా సమస్యలు ఉన్నందువలన ఒక మానసిక వికలాంగత గల బిడ్డను ప్రత్యేక పాఠశాల నుండి తీసివేస్తారా?***

కొన్ని ప్రత్యేక పాఠశాలలు తీవ్రమైన ప్రవర్తనా సమస్యలు ఉన్న బిడ్డను సమస్యలు




సమమైన పెరుగుదలకు, తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల మధ్య సత్సంభందం చాల అవసరము

తీరినంతవరకు తమ స్కూల్లో ఉంచుకొనుటకు యిష్టపడరు. అలాంటి పరిస్థితి ఎదురైనపుడు తల్లిదండ్రులు సైకాలజిస్ట్ లేక సైకియాట్రిస్ట్‌లను సంప్రదించాల్సి ఉంటుంది.

***98. మానసిక వికలాంగత గల బిడ్డ ఎంతకాలము ప్రత్యేక పాఠశాలలకు వెళ్ళాల్సి ఉంటుంది?***

మానసిక వికలాంగత గల బిడ్డ 18 సంవత్సరములు వచ్చినంత వరకు ప్రత్యేక పాఠశాలకు వెళ్ళాల్సి ఉంటుంది. ఆ తర్వాత పెద్దవారికి వృత్తి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించే సెంటర్‌లో చేరాల్సి ఉంటుంది.

## NOTES

# 5

# ప్రవర్తనా సమస్యలు

50 నుండి 60 శాతం మంది మానసిక వికలాంగులైన వ్యక్తుల ప్రవర్తనలలో సమస్యలుంటాయి. తల్లిదండ్రులు ఇతర కుటుంబ సభ్యులు, ఈ సమస్యల వలన తీవ్రమైన వత్తిడికి గురై ఈ లోపాలను సరిదిద్దడంలో ఎంతో కష్టాన్ని అనుభవిస్తుంటారు. కొన్ని సార్లు శ్రేయోభిలాషులు యిచ్చే సలహాలతో పిల్లలతో కఠినంగా వ్యవహరించాలని లేక చెడు ప్రవర్తనను చూసి చూడనట్లుగా ఉండాలని చెప్పే ఈ లాంటి తప్పుడు సలహాలు తీవ్రమైన పరిణామాలకు దారితీస్తాయి. ప్రవర్తనా సమస్యలు ఉండడం వలన మానసిక వికలాంగులైన పిల్లలను బడులలో చేర్చుకోకుండా పోవడము, తల్లి దండ్రులకు ఎన్నో కలవరపెట్టే పరిస్థితులకు దారి తీయడంలాంటివి జరుగు తుంటాయి. మానసిక వికలాంగులైన వ్యక్తులకు ఈ ప్రవర్తనా సమస్యలు ఎక్కువవడం వలన ఉపాధి లభించడము కూడా కష్టం కావచ్చు. ఒక వేళ లభించినా పని స్థలాలలో సర్దుకోలేక ఉపాధిని కోల్పోవడంకూడా జరుగుతుంది. యింకా ఎన్నో రకాల కారణాల వలన సమస్యాపూర్వక ప్రవర్తనను మార్చడం అతి ముఖ్యమైన విషయంగా ఎంతోమంది తల్లిదండ్రులు అనుకుంటారు.

ఈ అధ్యాయం ద్వారా ప్రవర్తనా సమస్యలు ఎందుకు వస్తాయి? ఎటువంటి ప్రవర్తనను సమస్య అనగలము. ఈ సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలి వంటి ప్రశ్నలకు జవాబులున్నాయి.


రమేష్ కిందికి దిగు. తిండి దొంగిలిస్తున్నావు కాబట్టి ఈరోజు నీకు ఐస్‌క్రీమ్ లేదు.
వాడు చిన్నవాడు, దాంతో పాటు మానసికంగా ఎదగలేదు. వాణ్నెందుకు శిక్షిస్తావు?
ఏది మంచో చెడో నేర్పించకపోతే యింకెప్పుడు నేర్చుకొంటాడు?
మరి దానికి ఐస్‌క్రీమ్‌కి సంభందం ఏమిటి?
బాబు ఎప్పుడైనా బాగా చేసినపుడు వాడిని దగ్గరకు తీసుకొని మెచ్చుకోవడం లేదా అలాగే తప్పుచేసినపుడు ఆ తప్పును తెలియచేయాలి.
అయినా యింకా చిన్న పిల్లాడుకదా?
యిప్పుడు మంచి ప్రవర్తనను మనం నేర్పించక పోతే రేపు వాడిని అందరూ తిండి దొంగ అని అంటారు. అప్పుడు మనకు సమస్య అవుతుంది. అలా జరగడం నీకిష్టమేనా?
నీవు చెప్పింది నిజమేననుకుంటాను

***99.* మానసిక వికలాంగులైన వ్యక్తులను మామూలు వారితో పోల్చి చూస్తే వారి ప్రవర్తనా సమస్యలు ఎక్కువా? సమానమా? లేక తక్కువగా ఉంటాయా;**

మానసిక వికలాంగత గల వారికి మామూలు వ్యక్తుల ప్రవర్తనా సమస్యల కన్నా 4 నుండి 5 రెట్లు అధికంగా ఉంటాయి.

***100.* మానసిక వికలాంగత కలవారికి ప్రవర్తనా సమస్యలు ఎక్కువగా ఉండటానికి కారణాలేమై ఉంటాయి?**

మానసిక వికలాంగత కలవారికి ప్రవర్తనా సమస్యలు ఈ క్రింది కారణాల వలన ఎక్కువగా ఉంటాయి.

- వేరు వేరు పరిస్థితులతో మెలగడానికి కష్టమౌతుంది.
- ఆలోచనా శక్తి తక్కువుంటుంది.
- సంఘంలో ఉండటానికి కావలసిన నైపుణ్యం.
- సంభాషణా చాతుర్యము లేకపోవడము మరియు అన్నిటికి మించి
- ఈ పరిస్థితులలో చుట్టు ప్రక్కల వారు వీరితో సరిగ్గా మెలగలేక పోవడము.

***101.* మానసిక వికలాంగత కల వారికి ఉన్న వివిధమైన ప్రవర్తనా సమస్యలేమిటి?**

మానసిక వికలాంగత కలవారికి రకరకాలైన ప్రవర్తనా సమస్యలుంటాయి:

- పోట్లాటకు మొదలుపెట్టడం మరియు విధ్వంసక చర్యలకు పాల్పడడం.
- తిరగబడడం, అవిధేయతతో మెలగడం.
- స్వభావంలో మొండిగా ఉండడం. ఉదా: ఏడవడం, అనుకున్నది సాధించిన దాకా మొండిగా ఉండడం లాంటివి.

- తలను గోడకేసి కొట్టుకోవడం, కొరుక్కోవడం లాంటి శరీరాన్ని గాయపర్చుకోవడం.
- ఇంటి నుండి పారిపోవడం.
- శరీరాన్ని మాటి మాటికి కదల్చడం, తిప్పడం ఇంకా పదే పదే అదేపని చేయడం
- ఇతరుల శరీరంలో ఎక్కడ పడితే అక్కడ తాకడం, బహిర్గతంగా హస్త ప్రయోగం చేసుకోవడం లాంటి లైంగిక సమస్యలు.
- ఇవే కాక ఇతర అనేకమైనటువంటి ప్రవర్తనా సమస్యలు బుద్ధి మాంద్యత గలవారికి ఉన్నందువలన వారి తల్లిదండ్రులకు ఎంతో సమస్యగా పరిణమించవచ్చు.

*102. మానసిక వికలాంగులైన వ్యక్తులు మామూలుగా అవిధేయులై ఉంటారా?*

మానసిక వికలాంగత గల పిల్లల తల్లిదండ్రులు చేసే ఎన్నో ఫిర్యాదులలో అతి ముఖ్యమైనది వారి పిల్లలు మొండిగా ఉండడం లేక అవిధేయతతో ఉండడం.

ఉదా: చెప్పిన పని చేయకపోవడం లేక దానికి వ్యతిరేకంగా చేయడం, చేసే దానికి ఎంతో సమయాన్ని తీసుకోవడం లాంటివి, అయితే ఎంతో మంది మానసిక వికలాంగత గల వ్యక్తులు చెప్పిన మాటలు వినడం, విధేయతతో మెలగడం మనము వింటూ ఉంటాము.

***103. ఒక్కొక్కసారి పెద్ద వారు మరియు శ్రేయోభిలాషులు ఈ క్రింది సలహా యిస్తుంటారు. పిల్లవాడి ప్రవర్తన బాగా లేక పోయినా చిన్న వాడు కాబట్టి పెరిగే కొద్ది సమస్య తగ్గుతుందని అందువలన బాధపడనవసరం లేదని అంటారు. ఇది ఎంతవరకు నిజం?***

మానసిక వికలాంగత గల పిల్లలు నేర్చుకోవడానికి, మానడానికి ఎక్కువ సమయం తీసుకుంటారు. వారు ప్రవర్తనా సమస్యలను మార్చుకోవడం అంత సులభం కాదు.

చేసేపని తప్పని ప్రవర్తనను మానుకొనేదాకా తెలుసుకోలేరు. మానసిక వికలాంగులైన వ్యక్తులలో ప్రవర్తనా సమస్యలను చుట్టు ప్రక్కల పరిస్థితులను మార్చడం వలన కాని లేదా ప్రవర్తనలను మార్చడానికి గాని కొన్ని ప్రత్యేకమైన విధానాలను ఉపయోగించడం వలన గాని ఈ సమస్యలను తీర్చవచ్చు. మానసిక వికలాంగులైన పిల్లలలో ఈ ప్రవర్తనా సమస్యలను ఎంత త్వరగా మాన్ప గలిగితే అంత మంచిది. లేకపోతే చుట్టు ప్రక్కల వారు ఈ సమస్యలను అంతసులభంగా తీసుకోలేరు.

*104. మానసిక వికలాంగులైన పిల్లల ప్రవర్తనా సమస్యలను ఎంత త్వరగా తీర్చాలి?*

మానసిక వికలాంగులైన పిల్లల్లోప్రవర్తనా లోపాలను సరిదిద్దడానికి ఒక వయస్సని లేదు. ప్రవర్తనా సమస్యలను గుర్తించినప్పటినుండి వీటిని మాన్పించాలి.

*105. మానసిక వికలాంగులైన పిల్లల ప్రవర్తనా సమస్యలను గుర్తించడానికి తల్లిదండ్రులకేమైన సూచనలు ఉన్నాయా?*

ఒక ప్రవర్తనను సమస్యగా చూడడమనేది ఆ పరిస్థితికి సంబంధించినది. కొంత మంది తల్లిదండ్రులు వారి పిల్లల ఎన్నో ప్రవర్తనా లోపాలను చూసి చూడనట్లు ఉంటారు. నిజంగా చెప్పాలంటే ఈ ప్రవర్తనను మాన్పగలం కాబట్టి అలా చేయడం మంచిది కాదు. తల్లిదండ్రులకు వారి పిల్లల సమస్యాపూర్వక ప్రవర్తనలను గుర్తించి ఆ ప్రవర్తనలను మాన్పడానికి తీసుకొనే నిర్ణయంలో ఈ క్రింది సూచనలు ఉపయోగపడవచ్చు.

- ప్రవర్తనా సమస్యలు ఎక్కువ సార్లు ఉన్నపుడు,
- ఎక్కువ సేపు చూపించినపుడు,
- చాలా కష్టమైందిగా తోచినపుడు,

- పిల్లవాడు నేర్చుకొనేదానికి అడ్డంగా ఉన్నపుడు,
- సామాజికంగా ఒప్పుకోరానిదైనపుడు,
- బిడ్డకు హాని కలిగినపుడు,
- చుట్టు ప్రక్కల వారిని ఎక్కువ అల్లరి పెట్టడం. పైన చెప్పిన వాటిలో ఏ ఒక్కటి బిడ్డ ప్రవర్తనలో ఉన్నా కూడా ఆ ప్రవర్తనను మార్చాల్సిన అవసరం వుంది.

*106. మానసిక వికలాంగత గల మా బిడ్డను వారి అవసరాలు తీర్చి సంతోషంగా పెట్టాలి అని కొందరు సలహాలిస్తారు? ఈ విధంగా చేయడం మంచిదా?*

తల్లిదండ్రులు వారి పిల్లల్ని సంతోషంగా ఉంచాలన్న కోరిక గొప్పగా ఉన్నప్పటికి, న్యాయోచితంకాని కోరికలన్నిటినీ తీర్చడం మంచిది కాకపోవచ్చు. బిడ్డను క్రమపద్ధతిలో పెంచవల్సిన బాధ్యత తల్లిదండ్రులకు చాలా ఎక్కువగా ఉంది. దానివలన వారి జీవితాలను సామాజికంగా ఒప్పుకోగల విధానాన్ని అలవరచుకోడానికి వీలవుతుంది. న్యాయోచితంకాని కోరికలన్నీ తీర్చడం వల్ల మామూలుగా ప్రవర్తనా సమస్యలకు దారీతీస్తుంది. ఇటువంటి ప్రవర్తనా సమస్యలను మార్చడం చాలా అవసరము.

*107. మానసిక వికలాంగులైన వ్యక్తుల ప్రవర్తనా సమస్యలకు చికిత్సలు చేయడానికి ఏమైనా మందులు వాడవలెనా?*

ప్రవర్తనా సమస్యలకు ఒక వేళ కారణాలు శారీరమైనపుడు లేక అంతర్గతమైనపుడు మందులు ఉపయోగపడవచ్చు. మందుల వలన మత్తుగా తూగడం, ప్రతి చర్య తక్కువ ఉండడం వంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. శారీరకంగా కూడా కొన్ని మార్పులు రావచ్చు. మందులను వాడే ముందు ఎంత వరకు ఆ మందులు మంచి అలవాట్లు, ప్రవర్తనలకు దారి తీస్తుందన్న విషయం తెలుసుకోవాలి. ప్రవర్తనా లోపాలు మరీ క్లిష్టమైనవి కానపుడు మందులతోకాకుండా మిగితా విధానాలతో

అమలు పర్చడం చాలా అవసరం. ఒక్కోసారి కష్టమైన ప్రవర్తనా సమస్యలను మార్చడానికి మందులు మరియు ప్రవర్తనను సరిదిద్దేందుకు ఉపయోగించే విధానాలను వాడ్తారు. అయితే మెల్లమెల్లగా మందులను తగ్గించి ప్రవర్తనలను సరిదిద్దే కార్యములను పూర్తిగా అమలుపరుస్తారు.

***108. తల్లిదండ్రులిద్దరూ క్రమశిక్షణ పేరుతో బిడ్డను కట్టుదిట్టం చెయ్యడం వలన బిడ్డ చెడిపోతాడని, అలాకాకుండా ఒకరు గట్టిగా మరొకరు తేలిగ్గా బిడ్డతో ఉండడం వలన సమానంగా ఉంటుందని కొందరు చెప్తారు - ఇది నిజమేనా?***

తల్లిదండ్రులు వారి పిల్లల మంచి ప్రవర్తనను, క్రమ శిక్షణను కోరుకుంటే యిద్దరూ సమాన బాధ్యతను స్వీకరించాల్సి ఉంటుంది. తల్లిదండ్రులు పిల్లలకు మార్గదర్శకంగా ఉండాలి. తల్లిదండ్రులు వారి బిడ్డతో మరీ తేలిగ్గానూ ఉండాల్సిన అవసరము లేదు, - అయితే వారి పిల్లలతో ఉండేటపుడు సందర్భానుసారంగా ప్రవర్తించాలి.

**109. బుద్ధిమాంధ్యత ఉన్న బిడ్డ యవ్వన దశకు చేరుకొనేప్పటికి ఎక్కువ లైంగిక సమస్యలుంటాయనడం నిజమేనా?**

బుద్ధిమాంధ్యత గలవారికి మామూలు వ్యక్తుల వలెనే శారీరక మార్పులు సంభవిస్తాయి. అందువలన బుద్ధిమాంధ్యత కలవారు కూడా యవ్వన దశకు సంబంధించిన శారీరక మరియు హార్మోన్ల మార్పుకు గురౌతారు. బుద్ధిమాంద్యత గల వ్యక్తులు ఈ దశలో జరిగే మార్పులకు అనుగుణంగా ఉండలేకపోవడం, ఎలా ఉండాలో తెలియక పోవడం వలన ఎక్కువ సమస్యలకు దారితీస్తుంది. అందువలన ప్రత్యేక శిక్షకులు, సైకాలిజిస్టులు మరియు కౌన్సిలర్‌లు వీరిని యవ్వన దశకు వచ్చేటప్పటికి ఆ సమయములో వారి అవసరాలను తీర్చుకొనేందుకు శిక్షణ యివ్వడంలోను సహాయమందించడం ఈ సమస్యలకు పరిష్కారమౌతుంది.

*110. మన పాత సామెత "కర్రను వాడక పోతే బిడ్డ చెడిపోతాడు - అనేది ఎంతవరకు బుద్ధిమాంద్యత గల వ్యక్తులకు వర్తిస్తుంది?*

పిల్లలను తిట్టడం, కొట్టడం వలన వారి ప్రవర్తనను మార్చలేము. అంతేకాకుండా వాటివలన బిడ్డ ఎంతో కోపానికి, అశాభంగానికి, విసుగుకు లోనవుతాడు. మరియు తన మీద తనకు నమ్మకం పోవడం, గురి తగ్గడం వంటి వ్యక్తిత్వలోపాలకు కూడా దారితీయవచ్చు. ఈ విధానాల వలన వారికి కూడా మానసికంగా చేయరానిది చేశావన్న భావన మరియు యితర సమస్యలకు లోనవవచ్చు. ఈ విధానాల కన్నా ఎన్నో ఆరోగ్యవంతమూ, అనుగుణమైన విధానాలు బిడ్డను క్రమశిక్షణగా పెంచడానికి దోహదపరుస్తాయి. వీటినే ప్రవర్తనా మార్పు విధానాలని అంటారు.

111. ప్రవర్తనా మార్పు విధానం అంటే ఏమిటి?

బిహేవియర్ మోడిఫికేషన్ విధానమువలన అవసరమైన మంచి ప్రవర్తనలను పెంపొందించడానికి మరియు అనుగుణంగా లేని ప్రవర్తనను తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఈ పద్ధతులు ప్రవర్తనా శాస్త్రములోని నేర్చుకోవడం అనే విధానం నుండి తీసుకోబడ్డాయి. ప్రతి యొక్క ప్రవర్తన మంచిదైనా, చెడ్డదైనా నేర్చుకొన్నవి అన్న విషయం మీద ఆధారపడి ఉండడం వలన ఈ అలవాట్లను మాన్పడం కూడా వీలౌతుంది. అంతేకాకుండా ప్రతి వ్యక్తి ప్రత్యేకమని అలాగే అతని ప్రవర్తన కూడా వేరని ఈ పద్ధతి నమ్ముతుంది. ఈ పద్ధతి ఉపయోగించడం ద్వారా ఒక ప్రవర్తనను చూసేపుడు ఏ పరిస్థితులలో ప్రవర్తన వెలువడింది అని చూస్తారు. పరిసరాల కారణాలు, బిడ్డతో చుట్టుప్రక్కలవారి ప్రవర్తన, బిడ్డ గుణాలు మొదలైనవన్నీ శాస్త్రీయంగా ఒక క్రమంలోఅర్థం చేసుకోవడం అనేది "ఫంక్షనల్ అనాలిసిస్" లేక "ఎకో-బిహెవియరల్ అనాలిసిస్" ద్వారా తెలుసుకోవడానికి ప్రయత్నిస్తారు. తద్వారా





మానసిక వికలాంగతగల పిల్లల ప్రవర్తనా సమస్యలను సరిచేయవచ్చు

గుర్తించబడిన మంచి లేక చెడు ప్రవర్తనను పెంపొందించడానికి లేక మాన్పడానికి కొన్ని శాస్త్రీయ విధానాల్ని రూపొందిస్తారు.

***112. మానసిక వికలాంగులైన వ్యక్తులందరితోను ఈ బిహేవియర్ మోడిఫికేషన్‌ను ఉపయోగించవచ్చా?***

బుద్ధిమాంద్యులైన వ్యక్తులయొక్క వయస్సు, లింగ విచక్షణ వికలాంగతయొక్క స్థితికి సంబంధం లేకుండా ఈ విధానాన్ని ఉపయోగించవచ్చు. యింట్లోనూ, స్కూళ్లోను, పనిలోగాని ఎక్కడైనా కూడా ఈ విధానం పనికి వస్తుంది. ఒక వ్యక్తిలో గాని, గుంపులోగాని బుద్ధి మాంద్యత గల వ్యక్తులతో ఈ విధానాన్ని ఉపయోగించవచ్చు.

***113. బిహేవియర్ మోడిఫికేషన్ విధానాలను తల్లిదండ్రులకు శిక్షణ నివ్వవచ్చా?***

ఈ శిక్షణా కార్యక్రమాలు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగకరంగా ఉండి వారి పిల్లల చెడు ప్రవర్తనను వారే మాన్పించడానికి వీలవుతుంది. ఈ శిక్షణా కార్యక్రమాలు క్రమంతప్పకుండా జాతీయ మానసిక కేంద్రం, సికింద్రాబాద్‌లో వ్యక్తిగతంగానూ మరియు గుంపుల్లోను శిక్షణను యిస్తున్నారు. మానసిక వికలాంగత గల వ్యక్తుల కొరకు గల యితర కేంద్రాలు లేక బిహేవియర్ మోడిఫికేషన్ విధానాల్లో శిక్షణను పొందిన నిపుణులను కూడా సంప్రదించవచ్చును.

***114. మానసిక వికలాంగత గల బిడ్డకు కొన్ని వస్తువులు లంచంగా యిచ్చి నేర్పించవలెనా? తనే స్వంతంగా అర్థం చేసుకొని నేర్చుకోలేడా?***

మానసిక వికలాంగత గల వ్యక్తులకు నేర్చుకొనే శక్తితక్కువగా ఉంటుంది. మామూలు వ్యక్తులు ఉన్న పరిస్థితులను అర్థంచేసుకొని అవసరాలకు తగ్గట్లుగా తినడాన్ని, మలమూత్రావసరాలను స్నానం చేయడంలోను, బట్టలు వేసుకోవడం మొదలైన విషయాలు చాలా సాధారణంగా నేర్చుకుంటారు. అయితే మానసిక వికలాంగత గల

వ్యక్తులు ఈ ప్రపంచంలో ఉండటానికి అవసరమైన విషయాలను ప్రవర్తనలను నేర్చుకోవడం వలన వచ్చే ఫలితాలను అర్థంచేసుకోవడం కష్టం. అందువలన వారికి ఈ ప్రవర్తనలను నేర్పించడానికి కొన్ని బహుమానాల్నివ్వడం అవసరం. బహుమానాల ద్వారా నేర్చుకోవడంలో ఎంతోసంతోషంగానూ, తృప్తికరంగాను ఉంటుంది. ఒకసారి ఆ ప్రవర్తన నేర్చుకొంటూనే మానా్రు. బహుమతులివ్వడం లంచంయివ్వడం కాదు - లంచాలివ్వడం కొన్ని వ్యక్తిగత అవసరాలు తీర్చుకోవడం కోసం యిస్తారు. కాని యిక్కడ మానసిక వికలాంగులైన వ్యక్తులు త్వరగా నేర్చుకోడానికి బహుమానాలిస్తారు.

***115. మానసిక వికలాంగులైన వ్యక్తులు ఎటువంటి వస్తువులు, బహుమానాలుగా యిష్టపడతారు?***

వివిధరకాలైన వస్తువులను మానసిక వికలాంగులైన వారు వేరు వేరుగా యిష్టపడ్తారు. ఒకే వస్తువును ఇద్దరు యిష్టపడ్డం అనేది సాధారణంగా జరుగదు. వస్తువులు, వ్యక్తిని బట్టి వాటిలో తినే వస్తువులు మారుతూ ఉంటాయి. పానీయాలు, డబ్బులు, టీచర్లు ఉపయోగించే గోడకు తగిలించిన చార్టుల్లో స్టార్‌లు, పాయింట్లు లేక తల్లిదండ్రులిచ్చే నోట్‌పుస్తకాలు, టి.వి. చూడ్డం, షికారు కెళ్ళడం, సైకిల్ త్రొక్కడం, క్రికెట్ ఆడడం, ఇతర ఆటలు, మ్యూజిక్ వినడం, క్రొత్త బట్టలు, మెచ్చుకోవడం, ముద్దులాడ్డం, బిడ్డను లీడర్‌గా చెయ్యేడం మొదలైనవి. ప్రతి పిల్లవాడు ప్రత్యేకం కనుక అతని అవసరాలకు తగినట్లుగా బహుమానాలను గుర్తించాల్సి ఉంటుంది. ఒక బిడ్డ ఒక వస్తువును యిష్టపడడం లేక యిష్ట పడకుండా ఉండడం ఆ వస్తువులను గుర్తించడంలోను, బహుమానాల్ని ఏ విధంగా, ఏ సమయంలో యివ్వాలి? అలాంటి విషయాలు తల్లిదండ్రులు నేర్చుకోవలసి ఉంటుంది.

***116. మానసిక వికలాంగుడైన బిడ్డను ఎన్నడూ శిక్షించకూడదా?***

ప్రవర్తన మార్పులో శిక్షించడానికి వేరే అర్థం ఉంది. ఈ పద్ధతిలో బిడ్డ ఏదైనా చెడు ప్రవర్తనని చూపించినపుడు బిడ్డ యిష్టపడిందాన్ని తీసెయ్యడం లేక చెడు ప్రవర్తనను

చూపించినపుడు బిడ్డ యిష్టపడనిదాన్ని బిడ్డ కివ్వడం,వేరే వేరే పిల్లలకు యిష్టాలు, అయిష్టాలు మార్తాయి. కనుక వాటిని గుర్తించడం ముఖ్యం. తిట్టడం, కొట్టడం వంటివి ప్రోత్సహించకూడదు. శిక్షించడం అనేది మానసిక వికలాంగత గల పిల్లలో బిడ్డ ప్రవర్తనా సమస్యను సరిదిద్దేటప్పుడు చాలా జాగ్రత్తగానూ, అది ఏమీ పనిచేయనపుడు మాత్రమే వాడాలి. అయినప్పటికి ప్రవర్తనను సరిదిద్దే కార్యక్రమములో శిక్షణ ఒక భాగం మాత్రమే. పరిస్థితులను మార్చడం, మంచి అలవాట్లను పెంపొందించడం మొదలైనవి ఇతర విధానాలు బిడ్డ యొక్క ప్రత్యేక అవసరాలను బట్టి బిడ్డ ప్రవర్తనకు కారణమైన పరిసరాలను అర్ధంచేసుకొని ఏ విధానాన్ని వాడాలో నిర్ణయించాలి. నిర్ణయించే క్రమంలో తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యం.

***117. బిడ్డ తల్లిదండ్రులకు అవిధేయుడిగా ఉండి మిగతా వారి మాటలు వింటూ ఉంటే పిల్లవాడిని తల్లిదండ్రులకు దూరంగా ఏదైనా నివాస గృహంలోపెట్టడం మంచిదేనా?***

ఇక్కడ మనం గ్రహించాల్సింది బిడ్డ తల్లిదండ్రులతో తప్ప మిగితా అందరితో బాగుంటే తల్లి తండ్రులు బిడ్డను సంభాళించే విధంలో సమస్య ఉండదని అర్ధం - అందువలన తల్లిదండ్రులకు దూరంగా నివాస గృహంలో ఉంచడం సమస్యకు పరిష్కారం కాదు, అబ్బాయి తిరిగి తల్లిదండ్రులతో గడపాల్సివస్తుంది. అప్పుడు సమస్య తిరిగి మొదలౌతుంది. తల్లిదండ్రులు అబ్బాయి అవసరాలకు తగ్గట్లుగా మారడాన్ని యిష్టపడితే బుద్ధి మాంద్యత గల బిడ్డతో అవిధేయతను మాన్పించడము కష్టమేమీకాదు.

***118. బిడ్డ యొక్క ప్రవర్తనా సమస్యలను సరిదిద్దటానికి సంబంధించిన చికిత్సా కార్యక్రమములో తల్లిదండ్రుల్లో ఒక్కరు మాత్రం పాల్గొని మిగితా కుటుంబ సభ్యులంతా పాల్గొనకుండా ఉంటే బిడ్డప్రవర్తన మీద ఏలాంటి ప్రభావం చూపుతుంది?***

బిడ్డ ప్రవర్తనను సరిచేయడానికి అమలు పరిచే కార్యక్రమములలో కుటుంబ

సభ్యులంతా నిలకడగా పాల్గొంటే పూర్తి ఫలితాల్నిస్తుంది. ఒక వేళ **తల్లిదండ్రులలో** ఒకరు మాత్రమే పాల్గొంటే బిడ్డ ఆ ఒక్కరితో మాత్రమే తన ప్రవర్తనను అనుకూలంగా ఉండి మిగతా వారితో వ్యతిరేకంగా ప్రవర్తించవచ్చు.

***119. ప్రవర్తనా సమస్యల్ని సరిదిద్దటానికి ఏ నిపుణులను సంప్రదించాలి?***

ఉన్న సదుపాయాల్ని బట్టి క్లినికల్ సైకాలజిస్ట్‌లను, ఎడ్యుకేషనల్ సైకాలజిస్టులను, ప్రత్యేక శిక్షకుని లేక సైకియాట్రిస్ట్‌ని సంప్రదించి సలహాలు పొందవచ్చు. నిపుణులైన వారు బుద్ధిమాంద్యత ప్రవర్తనను సరిదిద్దడంలో శిక్షణను పొంది ఉండాలి.

## NOTES

# 6

# కమ్యూనికేషన్

బిడ్డను గూర్చిన అనేక బాధలలో బిడ్డ మాట్లాడ లేక పోవడం ఒకటి. అర్థవంతంగా మాట్లాడడం అనేది విషయాలను అర్థం చేసుకో గలిగిన అవగాహనకి సంబంధించినది - తిరిగి అవగాహన బిడ్డ యొక్క తెలివి తేటలు, మానసిక పెరుగుదల మీద ఆధారపడి యున్నది. తల్లి దండ్రులు ఒక సాధారణ బిడ్డలాగా తమ బిడ్డ ఎందుకని అర్థం అయ్యేటట్లు మాట్లడ లేక పోతున్నాడో అనే విషయంలో గల అనేక కారణాలను ఊహించుకొనుటకు మొదలు పెడ్తారు - నాలుక మెలిక పడడం లాంటి లోపాలు లేదా మాట్లాడేందుకు నోటి ఆకృతి వీలుగా కల్పించబడిన రీతిలో ఏదో లోపము ఉండవచ్చనే కారణము మొదటగా వారు ఊహించి ప్రొఫెషనల్స్ సహాయము అవసరమని భావిస్తారు. తల్లిదండ్రులు తమ బిడ్డ మాట్లాడగలడా? ఎప్పుడు మాట్లాడగలడు? ఏ కారణము చేత మాట్లాడలేక పోతున్నాడు? మాట్లాడేందుకు ఏవిధమైన శిక్షణ యివ్వాలి? ఏం చేయాలి? మొదలైన అనేక సాధారణమైన ప్రశ్నలకు జవాబులు చూస్తుంటారు.

ఈ అధ్యాయంలో పై ప్రశ్నలలో కొన్నింటికి సమాధానాలు పొందు పరచబడ్డాయి.



నా బిడ్డ ఎప్పటికైనా మాట్లాడ గలడా? ılk?
నిర్ధారణా రిపోర్టు ప్రకారము మీ బిడ్డకు ఎక్కువ బుద్ధి మాంద్యత ఉంది. అందువలన మీ బాబు మీ లాగా నా లాగా గాని మాట్లాడలేడు.
ఏదైనా అవనరమైతే ఏవిధంగా అడుగుతాడు?
స్పీచ్ థెరపిస్ట్
మాటల వలె కాక ప్రత్యేక్షంగా బిడ్డ తనలోవి భావాన్ని తెలియచేయటానికి కొన్ని వంజ్ఞలు అభినయాలు లేదా బోర్డుల మీద వ్రాసి ఉన్న దాన్ని చూపడం మొదలగునవి నేర్పుతాము.
స్పీచ్ థెరపిస్ట్
అది బిడ్డ మాట్లాడుటకు ఉపయోగపడుతుందా?
శిక్షణ వల్ల పాప తన ముఖ్యావసరాలను వ్యక్తం చేయగలుగుతుంది.

### *120. కమ్యూనికేషన్ అంటే ఏమిటి?*

కమ్యూనికేషన్ అనేది ఒక పద్ధతి. దీని ద్వారా ఇద్దరు లేక అంత కన్నా ఎక్కువ మంది తమకు తెలిసిన విషయాల్ని, తమ అవసరాల్ని, మనసులో అనుకున్న విషయాల్ని లేదా కోరికల్ని ఒకరితో ఒకరు పంచుకోవడం. ఈ విషయాల్ని మాట్లాడడం లేదా చదవడం, వ్రాయడం, అభినయం ద్వారా యితరులకు పంచబడుతుంది.

### *121. బుద్ధిమాంద్యత గల వ్యక్తికి కమ్యూనికేషన్ నైపుణ్యంలో శిక్షణ యివ్వవలసిన అవసరమేమున్నది?*

కమ్యూనికేషన్ యితరులకు ఎంత అవసరమో మానసిక వికలాంగులైన వారికి అంతే ముఖ్యం. మానసిక వికలాంగత గలవారికి గల సమస్యలలో ఒకటేమిటంటే వారికి మాటలు ఆలస్యంగా రావడం, ఒకదానికొకటి సంబంధం లేకుండా మాట్లాడడం, వైకల్యం ఎక్కువగా ఉన్న స్థితిని బట్టి అసలు తన భావాన్ని వ్యక్తపరచే శక్తి కూడ లేని వాడవుతాడు. మానసిక వైకల్యం ఉన్నవారు వారి శారీరక అవసరాలను తెలియచేయుటకు సమాజంలోని వారితో కలిసి ఉండుటకు, చుట్టుప్రక్కల వారిని అర్థం చేసుకొని కలుపుకొనుటకు కమ్యూనికేషన్ శిక్షణ చాలా అవుసరము.

### *122. అతి సాధారణమైన కమ్యూనికేషన్ విధానాలు ఏవి?*

ప్రజలు తమ భావాలను స్పర్శ ద్వారాను, మరియు వాసన చూచుట, వినుట, చూచుట మొదలగు అనేక విధములుగా వ్యక్తపరుస్తుంటారు. సాధారణంగా కమ్యూనికేషన్ను విధాలుగా చెప్పబడుతున్న మరికొన్ని ఉదాహరణలు ఈ క్రింద యివ్వబడ్డాయి.

- వినుట: మాట్లాడుట, మోర్స్ సంకేతము, టెలిఫోన్, అలారములు మొ॥
- చూచుట: చదువుట, వ్రాయుట, అభినయము, ముఖ భంగిమలు, టెలివిజన్ నృత్యం మొ॥

- స్పర్శ మరియు వాసనచూచుట : ముద్దుపెట్టుకొనుట గాఢాలింగనము చేయుట, గులాబి వాసన చూచుట - గుద్దడం మొ॥

### *123. సంభాషణ, భాష మరియు కమ్యూనికేషన్ అంటే అర్థం ఒకటేనా?*

ఈ పదాలు పరస్పరం మార్చుకొని వాడినప్పటికి సంభాషణ, భాష మరియు కమ్యూనికేషన్ ఒకే అర్థాన్నివ్వదు. కమ్యూనికేషన్ అనేది ఒక పద్ధతి. దీని ద్వారా ఇద్దరు లేక ఎక్కువమంది తమకు తెలిసిన విషయాల్ని, తమ అవసరాల్ని, ఊహలను లేదా కోరికలను ఒకరితో ఒకరు పంచుకోవడం. భాష అంటే ఒకే విషయాన్ని పదాల ద్వారాను, గుర్తుల ద్వారాను వివరించు పద్ధతి దాని ద్వారా ప్రత్యేకమైన వర్గంలోని ప్రజలు ఒకదానిపై ఒకటి మాట్లాడడం అంటే తరచుగా ఉత్పత్తి అయ్యేటటువంటి భాష యొక్క శబ్దాలను ఉపయోగించడం లేదా వ్యక్తం చేయడం.

ఉదా: ఇద్దరు వ్యక్తులు హిందీలో మాట్లాడుకుంటున్నట్లైతే వారి భావాల్ని, విషయాల్ని ఒకరికొకరు వ్యక్తం చేసుకొనుటకు గాను వారు హిందీ భాషలో మాట్లాడుకుంటారు. వారిద్దరూ మాట్లాడుతూ ఉన్నప్పటికి భావాన్ని వ్యక్తపరిచేది మాత్రం మాటల ద్వారానే.

### *124. మానసిక వికలాంగత ఉన్నవారు మామూలు వ్యక్తులవలెనే తమ భావాల్ని వ్యక్తపరచడం చేస్తారా?*

మానసిక వికలాంగతున్నవారు మామూలు వ్యక్తులవలెనే తమ భావాల్ని వ్యక్తపరచడం అతి సాధారణమైన పద్ధతి. మనో వైకల్యంగల వ్యక్తులు వారి వికలత్వం వలన మాటలలో తమ భావాల్ని వ్యక్తం చేయడానికి చాలా కష్టపడతారు. ఏమైనప్పటికీ ఈ మధ్యకాలంలో మనో వైకల్యం గలవారు సంజ్ఞల ద్వారా మాట్లాడడంలో చాలా ప్రావీణ్యం పొందుతున్నారు. మాట్లాడుతూ చేసే సంజ్ఞలను బిడ్డ చూస్తూ మాట్లాడే పదాలను అర్థం చేసుకోగలడు. ఈ పద్ధతులకు ఒక హద్దు అంటూ ఉన్నప్పటికీ

భావాన్ని వ్యక్తం చేయలేక పోవడం వలన కలిగిన బాధలను కొంత మట్టుకు తగ్గించగలడు. మానసిక వైకల్యం గలవారు తమ భావాలను మరికొన్ని విధాల ద్వారా కూడా తెల్పుతారు. అవేమంటే అవయవాల సహాయంతో మాట్లాడడం - అభినయం, వ్రాసి ఉన్న పదాలను, ఫోటోలను చూపుట ద్వారా మొదలైనవి.

***125. మానసిక వికలాంగత గల ప్రతి ఒక్కరికి భావాలను వ్యక్తపరచడంలో సమస్యలుంటాయా?***

మానసిక వికలాంగత గల చాలా మంది పిల్లలు మాట్లాడడానికి కష్టపడుతుంటారు. మాట్లాడడంలో గలసమస్యలు, శారీరకంగా గాని, సాంఘికంగాను, భావోద్రేకంగాను, నాగరికత మొదలైన వాటి నుండి గాని ఉద్భవిస్తాయి.

మానసిక వికలాంగత గల 80 శాతం మందికి మాట్లాడడంలో సమస్యలుంటాయి. మాట్లాడడంలో సమస్యలస్థాయి ఏ విధంగా ఉంటుందంటే -

- మాట్లాడుటకు అసలు శక్తి లేకపోవడం,
- సాధారణమైన పదాలు పలకడంలో కష్టపడడం, ఫలితంగా తప్పుగా మచ్చుతెచ్చే విధంగా మాటలు పలకడం,
- ఇతరుల మాటలను అర్థం చేసుకోవడంలో సమస్యలు,
- పదాలను కలపడంలో కష్టపడడం.

మనోవైకల్యం గల 40 శాతం మందికి పైగా అసలు మాట్లాడలేని వారు, సంజ్ఞలు చేస్తారు. తోడుగా 40 శాతం మంది మానసిక వైకల్యం గల వారికి వినికిడిలో సమస్యలుంటాయని తెలుసుకోవచ్చు. తల్లిదండ్రులు వారి బిడ్డకు గల ఈ కమ్యూనికేషన్ సమస్యలకై స్పీచ్ థెరపిస్టు / ఇయన్‌టి స్పెషలిస్టులను సంప్రదించి సలహాలను తీసుకొనవలెను.

***126. కమ్యూనికేషన్‌లో సమస్యలున్న పిల్లలందరికి మానసిక వికలాంగత ఉన్నట్లేనా?***

కమ్యూనికేషన్‌లో సమస్యలున్న పిల్లలందరికి మానసిక వైకల్యం ఉండదు. కమ్యూనికేషన్‌లో సమస్యలు అనేకరకములైన కారణాల వలన వస్తాయి. అవి ఏమంటే వినికిడిలో సమస్య, చలనము లేదా మనో వికారము సమస్య వలన కలుగుతాయి. అన్ని విషయాలలో సహజమైన పెరుగుదల, మనో వికాసము లేని పిల్లలకు మిగతా పిల్లలకన్న మానసిక వికలాంగత కలగడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

***127. బిడ్డ వినికిడి సమస్య వలనో లేక మానసిక వికలాంగత వల్లనో మాట్లాడడానికి నేర్చుకోలేదని తల్లిదండ్రులు ఎట్లా తెలుసుకోగలరు?***

కారణము ఏదైనప్పటికి మాట్లాడడంలోను, మరియు సాధారణ మాటలు పొందుపరచడంలోను వినికిడి లోపం అడ్డము వస్తుంది. బిడ్డ ప్రవర్తనలో బేధాలున్నపుడు వినికిడిలో సమస్య కాని, మానసిక వైకల్యం వలన గాని బిడ్డ మాట్లాడడం నేర్చుకోలేదనే సంగతిని సూచిస్తుంది. ఒక శిశువు బధిరత్వంతో జన్మించినా లేక పుట్టిన తొలి ఘడియలలో వినికిడి లోపము గలిగినా కొన్ని సూచనలు సమస్యను మొదట సంకేతంగా చూపుతాయి. ఏవిధంగా అంటే వెనక నుండి చప్పట్లు తట్టినపుడు తలను శబ్దం వచ్చినవైపుకు తిప్పడానికి శక్తి లేకపోవడం, బిడ్డ తొలిదినాలలోని ప్రవర్తన మరియు వినికిడి లోపంవల్ల బిడ్డ అభివృద్ధిలో అన్ని విషయాలలో సహజమైన పెరుగుదల, మనోవికాసము లేకుండా ఉన్న పిల్లలకు మిగితా పిల్లలకన్నా మానసిక వికలాంగులు అవడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వినికిడిలోపము వలన బిడ్డ 6 నుండి 8 నెలలు వచ్చిన తర్వాత వచ్చీరాని మాటలు మాట్లాడడము మానేస్తుంది. ఏది ఏమైన ఒక వ్యక్తి స్వాభావికంగా మనో వైకల్యం కలిగి ఉన్నాడని అనుకొనేది ఎప్పుడంటే అతని అభివృద్ధిలో జాప్యం కలిగినపుడు మరియు అతనిలో నేర్చుకొనే శక్తి తగ్గినపుడు, తొలినాటి సమాచారం

ప్రకారం మానసిక వైకల్యం గల పిల్లల్లో ఈ క్రింది విషయాలలో వయస్సుకు తగినట్లు కాక పెరుగుదల ఆలస్యంగా జరిగినట్లు కనిపిస్తుంది. అవి ఏమంటే మెడనిలబెట్టడం బోర్లపడడం, కూర్చోవడం, నిలబడడం, దోగాడడం, కాలకృత్యాలు తీర్చుకొవడంలో నేర్పరితనం, పాలుతాగే విధానంలో చురుకుతనం లేక పోవడం మొదలైనవి.

***128. నా బిడ్డ సరిగా వినలేకపోతున్నాడు. బిడ్డ యింతవరకు మాట్లాడలేక పోవడానికి యిది కూడ ఒక కారణమా?***

భాషను నేర్చుకొనుటకు, మాట్లాడుటకు కావలసినంత వినికిడి అవసరము. మానసిక వికలాంగత గల వ్యక్తి పదాలు సరిగా వినలేకపోయినట్లయితే మాట్లాడడం నేర్చుకొనుటకు అతనికి / ఆమెకు చాలా కష్టమౌతుంది. దీనివలన మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులు ఇతరులు కూడ పదే పదే నిరాశా భావాలకు లోను కావలసి వస్తుంది.

ఏమైన్పటికి 40 శాతం మంది మానసిక వికలాంగత గల వారికి వినికిడి సమస్య ఉంది. ప్రధానంగా గుర్తుంచుకోవల్సిందేమంటే మాట్లాడేందుకు కావలసిన శక్తి సామర్థ్యము, యింకా మరికొన్ని విషయాలపై ఆధారపడి ఉంటుంది. అవి అవసరమైనంత చలనశక్తి, ఇంద్రియనిగ్రహము కలిసి నడువగలిగినంత నైపుణ్యం మరియు చురుకుతనం కలిగించు తగిన పరిసర ప్రదేశాలు మొదలైనవి.

***129. తల్లిదండ్రులు మానసిక వికలాంగత గల తమ బిడ్డలో కమ్యూనికేషన్ సమస్యలున్నట్లు తెలియచేసే గుర్తులను ఎంత త్వరలో కనుక్కోగలరు?***

తల్లిదండ్రులు తమ బిడ్డలో కమ్యూనికేషన్ సమస్యలున్నట్లు కనిపించే గుర్తులను ప్రారంభదశలోనే అంటే శిశువు పుట్టిన 3 వారముల లోపుగానే బిడ్డయొక్క శారీరక, నాడీమండల స్థితిని మరియు అభివృద్ధి చెందే విషయంలో జరిగే జాప్యాన్ని బట్టి కనుక్కోగలరు, దీనికితోడు బిడ్డ సెరిబ్రల్‌పాల్సీ, క్లెఫ్ట్ పేలేట్‌లాటి అంగవైకల్యం సమస్యలతో పుట్టిన బిడ్డలలో పుట్టినపుడే కమ్యూనికేషన్ సమస్యలను కనుగొనడం

వీలవుతుంది. భౌతిక పరీక్షలో తెలిపిన శారీరక / నాడీమండల స్థితి భాషా ప్రవీణతను, మాట్లాడలేక పోవడాన్ని బాగా తెలియచేస్తుంది.

పిల్లల యొక్క ప్రతి స్పందనా విధానము, మాట్లాడే సమయంలో ఎదుర్కొనే సమస్యలను తెలియచేస్తుంది. అపస్వరాలు సాధారణంగా ఆలస్యాన్ని నాడీమండల అపసవ్యమైన అభివృద్ధిని తెలియచేస్తుంది. యింకా మింగడం (గుటకేయడం), నమలడం లేక పీల్చడం లాంటి అవకతవక కదలికలు మాట్లాడడంలోని సమస్యలను తెల్పుతుంది. నోట్లోని భాగాలు వయస్సుకి తగ్గట్టుగా పరిణితి చెందకపోతే ముందు ముందు మాట్లాడడం కష్టమౌతుంది. ఒకసారి తల్లిదండ్రులు కమ్యూనికేషన్ ఏదైన లోపమున్నదని అనుమాన మొచ్చిన వెంటనే తగిన సలహా కొరకు స్పీచ్ థెరఫిస్ట్ / ఇ.ఎన్.టి. స్పెషలిస్ట్ దగ్గరకు తీసుకెళ్లాల్సిన అవసరముంది.

***130. మాటలు రావాడానికి మంచి శరీర నిర్మాణముండాల్సిన అవసరముందా? సాధారణంగా మానసిక వైకల్యం కలిగివున్న వ్యక్తులు అలా ఉంటారా?***

మాటలు రావడం అనేది ఒక క్లిష్టమైన పద్ధతి, మాటలు నాలుక, దవడలు, పెదవులు మొదలైన బాషకు ఉపయోగపడే అవయావాలచేత, మెదడు సహాయముతో భాష ఏర్పడుతుంది. కనుక భాషకు ఉపయోగపడే మంచి శరీర నిర్మాణము ఉండాల్సిన అవసరము ఎంతైనా ఉంది. మానసిక వికలాంగత గల పిల్లలలో ఈ అవయవాలు దెబ్బతినేందుకు చాల అవకాశముంది. వైకల్యము యొక్క తీవ్రతను, స్వభావాన్ని బట్టి మెదడుకు తగిలిన గాయం యొక్క పరిమితి ఆధారపడి ఉంటుంది.

***131. మానసిక వికలాంగత గల పిల్లలతో మాట్లాడేటప్పుడు వారి తల్లిదండ్రులు ఎలాంటి తప్పులు చేస్తారు?***

ఈ విషయాన్ని శ్రద్ధతో గమనించి తెలియచేసిందేమంటే కొందరు తల్లిదండ్రులు తమ మానసిక వికలాంగుడైన బిడ్డతో జాగ్రత్తపడ్తున్నామనే ఉద్దేశముతోను, వారికి అర్థముకాదనే అభిప్రాయముతోను తక్కువ మాట్లాడ్తారు. వారి మాటలలో కొత్త

దనమనేది లేకుండా ఒకేరీతిగా విసుగు పుట్టించే విధమైన మాటలు ఉదా: రా, తీసుకో, యివ్వు, తిను మొదలైన విధంగా ఉంటాయి. దీనికి తోడుగా తల్లిదండ్రులు వారు కోరిన విధంగా కరక్టు పదాలతో తమ బిడ్డ మాట్లాడాలని పంతంపడ్తారు. అది తల్లిదండ్రులకు, బిడ్డకు కూడ మంచి ఫలితాన్నివ్వదు.

*132. తమ బిడ్డ యొక్క మాటలు, భాష అభివృద్ధి పరచే విషయంలో తల్లిదండ్రుల పాత్ర ఏమిటి?*

బిడ్డకు మాటలు నేర్పే శిక్షణలో తల్లిదండ్రులు పాల్గొనడం చాలా ముఖ్యం. ఎందుకంటే యితర పెద్దవాళ్లు, పిల్లలకన్నా బిడ్డపుట్టిన తర్వాత మొదటి తొలి సంవత్సరాలలో తల్లిదండ్రులు బిడ్డతో ఎక్కువ సమయాన్ని గడుపుతారు. బిడ్డలు మొదట మాటలు, ఆటలను తల్లిదండ్రుల ద్వారానే నేర్చుకొంటారు. దానితో ఒకరితో ఒకరు మాట్లాడడంలోని సంతోషాన్ని అనుభవిస్తారు. ఏమేమి మాటల సముదాయాన్ని తల్లిదండ్రులు వాడతారో మరియు బిడ్డ మాట్లాడినపుడు, వారి మాటలకు ప్రత్యుత్తరమిచ్చినపుడు - బిడ్డను పొగడడం, సరిదిద్దడం, నేర్చుకొనుటకు సహాయపడడం, ఉపదేశించడం - యివన్నీ అనుభవాలై బిడ్డయొక్క భాషాభివృద్ధికి మంచి శక్తినిస్తాయి.

*133. మానసిక వైకల్యం గల వ్యక్తులు కమ్యూనికేషన్ శిక్షణను ఏ వయస్సులోనైనా పొందవచ్చా?*

జీవితంలోని ప్రథమాంకములో బిడ్డ మనస్సు ప్లాస్టిక్ లా ఉంటుంది. దాన్ని ఏ విధంగానైనా మల్చుకోవచ్చు. మెత్తగా ఉండి చక్కగా లోబడుతుంది. చెప్పింది గ్రహించ గలదు. భాషను త్వరగా నేర్చుకొనేందుకు ఈ వయస్సు సహాయపడ్తుంది. బిడ్డ కమ్యూనికేషన్ సమస్యలు త్వరగా తెలుసుకొని అవసరమైన సహాయాన్ని అందివ్వకపోతే ముఖ్యమైన సమయములో నేర్చుకొనే కమ్యూనికేషన్ నైపుణ్యం పోవచ్చు. పుట్టినప్పటి నుండి 3 లేక 4 సంవత్సరముల వయస్సు వరకు భాష

నేర్చుకోవడం, మాట్లాడడంలో అభివృద్ధి చాల బాగుంటుంది. ఏమైనప్పటికి అసలు లేకుండా ఉండటం కంటే ఆలస్యంగానైనా మొదలు పెట్టడం మంచిది.

*134. మానసిక వైకల్యం కలిగిన వ్యక్తులందరు ఒకే రకమైన కమ్యూనికేషన్ శిక్షణను పొందుతారా?*

ఏ ఇద్దరు మానసిక వికలాంగ వ్యక్తులు ఒకేవిధంగా ఉండరు. కనుక బిడ్డ యొక్క సామర్థ్యమును, అవసరాలనుబట్టి శిక్షణను యివ్వడం జరుగుతుంది. సాధారణముగా మానసిక వికలాంగత ఎక్కువగా ఉన్న పిల్లలు అవసరానికి ఉండాల్సిన ప్రవర్తనలో పలురకాలైన శిక్షణను తీసుకొంటారు. అవి ఏమంటే మనవి చేయడం మరియు మరికొన్ని క్రింద యివ్వబడిన సూచనలు - మానసిక వికలాంగత తక్కువగా ఉన్న పిల్లలు భాషాపరమైన ఎదుగుదలకోసం, మాట్లాడడం కోసం, నేర్పించిన విషయాలను అనుసరించు శక్తి కోసం, శిక్షణను తీసుకుంటారు.

*135. క్లెఫ్ట్ పేలేట్ అంటే ఏమిటి?*

క్లెఫ్ట్ పేలేట్ అనేది నోటిపై పెదవి భాగంలో తెరువబడి నాసికారంధ్రంలో కలిసి ఉండును. సాధారణంగా 800 మంది పిల్లలో ఒకరు ఈ క్లెఫ్ట్ పేలేట్‌తో మాట్లాడగలరు.

*136. క్లెఫ్ట్ వేలేట్ సమస్యలతో ఉన్న వ్యక్తులు మాట్లాడలేరా?*

క్లెఫ్ట్‌వేలేట్‌తో పుట్టిన పిల్లలు భావాలను వ్యక్తపరచే కార్యక్రమములలో ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. బిడ్డ మాట్లాడడంలో ఆలస్యం కావచ్చు. లేదా అసహజమైన పద్ధతులతో భాషను వాడవచ్చు. పరిశోధకులు సూచించేదేమంటే క్లెఫ్ట్‌పేలేట్‌తో ఉండే పిల్లలు మామూలు పిల్లల కంటే చిన్నవిగాను, మరియు కఠినంగాను ఉండని పదాలు వాడ్తారు. దీనికి తోడుగా పిల్లల అసాధారణమైన శరీర అంగాలు కొన్ని శబ్దాలు సరిగ్గా ఉచ్చరించుటకు పిల్లలకు అసాధ్యామౌతుంది. బిడ్డ కొన్ని పదాలు తేలిగ్గా పలకడానికి శక్తి లేకపోతే అతడు / ఆమె వేరే తేలికైన పదాన్ని దానికి బదులుగా వాడటానికి మొదలు పెట్తారు. లేదా అలాంటి కష్టమైన పదాల్ని వదిలేస్తారు.

ఉదా: నోటి ముందు భాగంతో ఉచ్ఛరించే శబ్దాల స్థలములో (ట) వంటి వెనక భాగంతో చేయు శబ్దాలు వస్తాయి. ఇవి (క) వలె తయారువుతుంది. కనుక టోపి అను పదం కోపిగా మారుతుంది. (డ) అనేది గ్ గా మారుతుంది. డాగ్ కాస్తా గాగ్‌గా మారుతుంది. నోటి ద్వారా చేసే శబ్దాలు గాలితో కలవడం వలన కొన్ని పదాలు శబ్దాలరూపంలో మారేటపపటికి వేరేగా వినిపిస్తాయి. వాటిలో బాల్ అనే పదంలో బి అక్షరం మగా మారుతుంది. అంటే బాల్ అను పదము మాల్‌గా వినిపిస్తుంది. అలాగే (డే) లో (డి) అనే అక్షరం (న) గా మారి (నే) అని వినిపిస్తుంది.

మామూలు బిడ్డకన్నా స్వరంలోని శబ్దము వ్యత్యాసముగా ఉంటుంది. మాటలు ఎక్కువ ప్రతిధ్వనులతో కూడి ఉంటుంది. పై ప్రవర్తన కలిసిపోయి ఉన్నందువలన కలిగిన ఫలితము చాలా ఎక్కువగా బిడ్డయొక్క మాటలలో స్పష్టతను హద్దులో ఉంచుతుంది.

స్పీచ్ థెరపిస్ట్ మరియు ఇ.ఎన్.టి. డాక్టర్ క్లెఫ్ట్‌పేలేట్‌తో సమస్య ఉన్న పిల్లలను మేనేజ్ చేయడానికి తల్లిదండ్రులకు సహాయము చేస్తారు.

### *137. క్లెఫ్ట్ లిప్ అంటే ఏమిటి?*

తల్లిగర్భముతో ఉన్నపుడు 6 నుండి 12 వారములలో జరిగే అవయవ నిర్మాణ కార్యక్రమములలో అవయవాలు సరిగ్గా ఒకదానితో ఒకటి కలవకపోవడం వలనజరిగే పరిణామము వలన పొడవుగా ఉన్న పెదవి ఏర్పడుతుంది.

### *138. మానసిక వికలాంగులైన వ్యక్తులు క్లెఫ్ట్ లిప్ సమస్యల వలనే మాట్లాడలేకపోతారా?*

పెదవుల గుండా గాలిని నెట్టి వేయడం వలన కొన్ని శబ్దాలు ఉత్పత్తి అవుతాయి. క్లెఫ్ట్ లిప్ వలన స్పష్టంగా లేని మాటలున్నచో ప్లాస్టిక్ సర్జరీ చేయించి క్లెఫ్ట్ లిప్‌ను సరిచేయించడం ద్వారా తగ్గించవచ్చు. క్లెఫ్ట్‌లిప్ ఆపరేషన్ జయప్రదంగా, సరిచేయించినప్పటికీ సమస్యలు తప్పకుండా ఉంటాయి. బుద్ధిమాంద్యులైన వ్యక్తులు మాట్లాడడంలో సమస్యలు, కొన్ని యితర విషయాలపై ఆధారపడి ఉంటుంది. అవి ఏమంటే తగినంత శరీర సామర్థ్యం, అచేతనమైన ఇంద్రియ భాగాలు, మరియు



బుద్ధి మాంద్యులైన వ్యక్తులకు శిక్షణ ద్వారా మాటలు, అభినయాలు, కమ్యూనికేషన్ బోర్డుల ద్వారా శిక్షణ యివ్వవచ్చు.

తగినంత క్రమపద్ధతిలో విషయాలను సరియైన బాటలో వెలిబుచ్చటం మరియు ప్రోత్సాహకరంగా ఉండే మంచి పరిసర ప్రదేశాలు మానసిక వికలాంగులైన వారికి లోపిస్తాయి కనుక మాట్లాడడం అనేది కష్టమనిపిస్తుంది.

*139. మానసిక వికలాంగత కలిగిన నాబిడ్డ (ప) మరియు (మ) మొదలైన కొన్ని శబ్దాలుపలుకుతాడు. కాని (య) లేక (వ) శబ్దాలు వలుకలేకున్నాడు. దీనికి కారణమేమి?*

పిల్లలు మాటలను మాట్లాడడం అనేది ఒక పద్ధతిలో నేర్చుకొంటారు. ముందు సులభమైన శబ్దాలు తర్వాత క్లిష్టమైన శబ్దాలను నేర్చుకొంటారు. కొన్ని పదాలను మిగతా వాటికంటే చాలాముందుగా నేర్చుకొంటారు.

*140. భాష మరియు కమ్యూనికేషన్ శిక్షణ స్పీచ్ థెరపిస్ట్ గదిలోనే జరుగుతుందా?*

భాష మరియు కమ్యూనికేషన్ నైపుణ్య శిక్షణ ఏకాంతములో జరగదు. స్పీచ్ థెరపిస్ట్ బిడ్డ యొక్క శక్తిసామర్థ్యాలు నిర్ధారించుకొని, కొన్ని పద్ధతులను తన క్లినిక్‌లో చేసి చూపుతారు. బట్టలు వేసుకోవడం, తినడం, శుభ్రం చేసుకోవడం లాంటి దైనందిన కార్యక్రమాలను తల్లిదండ్రులు / సంరక్షకులు పిల్లలకు తెలియ చేయడానికి భావాలను వ్యక్తం చేసే పద్ధతులు చాలా అవసరము.

కనుక భాష మరియు కమ్యూనికేషన్ శిక్షణను బిడ్డ యొక్క యిష్టమైన పరిసరాలలో అంటే వారి యిల్లు, పాఠశాల మరియు ఇతర సహజమైన గాలి, వెలుతురు ఉన్న ప్రదేశాలలో తీసుకోవడం చాలా ముఖ్యము. వాస్తవంగా కార్యక్రమము పూర్తి కావడం అనేది టీచర్ లేక తల్లిదండ్రుల ద్వారా సహజమైన పరిసరాలలో స్పీచ్ థెరపిస్ట్ / పేథాలజిస్ట్‌ల యొక్క సలహాలతో చక్కగా జరపబడుతుంది.

*141. తల్లిదండ్రులు / సంరక్షకుడు ఒకరోజులో ఎంత సేపు మానసిక వికలాంగతగల బిడ్డకు కమ్యూనికేషన్ నైపుణ్య శిక్షను తీసుకుంటారు?*

బిడ్డకు కమ్యూనికేషన్ నైపుణ్య శిక్షణను యింత సేపే యివ్వాలి అనే నియమమంటూ

లేదు. ఈ విషయంలో యిచ్చే సలహా ఏమంటే భాష మరియు కమ్యూనికేషన్ శిక్షణ మానసిక వికలాంగుడైన బిడ్డ యొక్క ప్రతి దిన కార్యక్రమములలో కలిసి ఉండాలి. ఇది నైపుణ్యతను అలవరచుకొనుటకు ఎక్కువ అవకాశాన్ని కలిగిస్తుంది. ఏమైనప్పటికి భాష మరియు కమ్యూనికేషన్ శిక్షణ మనోవైకల్యం గల వ్యక్తులకు అతడు / ఆమే అవసరాలు, కోర్కెలు తెలియచేయుటకు సహాయపడ్తుంది. అయినా కూడా 40 శాతం మంది మానసిక వైకల్యంగల వ్యక్తులు మాటలలో భావాన్ని వ్యక్తం చేయడానికి ఎప్పుడూ కష్టపడుతుంటారు.

***142. మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులందరు చివరకు మాట్లాడ్డం నేర్చుకొంటారా? కానట్లైతే మరేవిధంగా మాట్లాడడం నేర్చుకోగలరు?***

మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులకు భాష మరియు కమ్యూనికేషన్ శిక్షణ అతడు / ఆమె అవసరాలు, కోర్కెలు తెలియచేయడానికి సహాయపడ్తున్నప్పటికీ, యింకా 40 శాతం మంది మానసిక వికలాంగత గలవారు మాటలలో తమ భావాన్ని వ్యక్తంచేయడానికి కష్టపడుతుంటారు. మానసిక వికలాంగత గలిగి మాట్లాడలేని వారికి యితరత్రా వారి భావాలను వ్యక్తం చేయడంలో శిక్షణను యివ్వవచ్చు.

అవయవాలతో చేసే సంజ్ఞలు, అభినయము, వ్రాసిన పదాలు మరియు ఫోటోలు మొదలైనవన్నీ దీనిలో చేర్తాయి. మాటలు లేకుండా కమ్యూనికేషన్ చేయుపద్ధతిలో రెండు ముఖ్యమైన వర్గములున్నవి. అవి:

- సంజ్ఞాపద్ధతి లాంటి భావాలను సహాయము లేకుండా కమ్యూనికేట్ చేసే పద్ధతులు.
- బొమ్మలపటాలు, ఎలక్ట్రానిక్ పరికరాలతోడ్పాటుతో కమ్యూనికేట్ చేసే పద్ధతులు.

***143. సంజ్ఞల భాష అంటే ఏమిటి? భారత దేశములోని మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులకు ఇది ఎంతవరకు ఉపయోగపడుతుంది?***

సంజ్ఞల బాష అంటే ఒక విధంగా మాటలు లేకుండా భావాన్ని వ్యక్తం చేసే పద్ధతి.

ఇందులో వ్యక్తులు విషయాన్ని వేళ్లు కదిలిస్తూచూపడం ద్వారా తమ భావాల్ని తెలియ జేస్తారు. వినికిడిలో లోపమున్న వ్యక్తులు అభివృద్ధి చెందినప్పటికీ మానసిక వికలాంగత గల వారికి సంజ్ఞల భాష కమ్యూనికేషన్‌కు ఉపయోగపడుతుంది. అది వారి ప్రతిరోజు ముఖ్యవసరాల కొరకు వారి అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి సహాయపడుతుంది. మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులకు తేలికగా ఉన్న పద్ధతులు అవసరము. సంజ్ఞల భాషలో ఉపయోగపడే అభినయము మరియు సంజ్ఞలు చాలా మంచి సంస్కృతి, ఇది ఒక చోటికి మరొక చోటుకి వేరుగా ఉంటుంది. ఇంకను సామాన్యమైన ప్రజలలో కొద్దిమంది మాత్రమే ఈ సంజ్ఞలు, అభినయాలను అర్థం చేసుకొంటారు. మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులకు శారీరక సమస్యలుకూడ ఆటంకాన్ని కలుగజేస్తాయి. కనుక సంజ్ఞల భాషను ఉపయోగించడం తగ్గింది. యింకా కమ్యూనికేషన్ బోర్డులులాంటి వేరే పద్ధతులున్నవి. అవి మానసిక వికలాంగత గల వ్యక్తులకు చాలా బాగా ఉపయోగపడ్తాయి.

*144. ఒక బిడ్డ సంజ్ఞల భాషను నేర్చుకున్నట్లైతే అతడు మాట్లాడడము ఆ పేస్తాడనే మాట నిజమా?*

మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులు సర్వసామాన్యమైన అవసరాలను అందరిలాగే తెలియచేయాల్సిన అవసరము ఉంది. విశేషమైన చలన భాగాలు, నాడీ మరియు ఇంద్రియపరమైన లోపాల వలన మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులు భాషను పెంపొందించుకొనే విషయంలో సమస్యను ఎదుర్కొంటారు. ఆ విధంగా బావాలను వ్యక్తపరచడానకి భాషతో సంబందములేని పద్ధతులను రూపొందించాల్సిన ఆవశ్యకత ఉంది. సంజ్ఞాపద్ధతి కూడ అలాటి మాటలు లేని పద్ధతి మానసిక వికలాంగులైన వ్యక్తులు చాల కొద్దిగా మాట్లాడగలిగి ఉన్నపుడు, భాషతో సంబంధములేని కమ్యూనికేషన్ పద్ధతులను రూపొందిస్తారు. ఇంద్రియ జ్ఞాననాడులు పనితీరును, భాషాపరిణితి దశలను, పరిస్థితులను, వయస్సుకు నడవడికకు గల సంబంధాలను ఇలా అన్ని విషయాలను పరిశీలించి భాషలకు సంబంధించిన కమ్యూనికేషన్ పద్ధతులను రూపొందిస్తారు. ఏది ఏమైనప్పటికి తప్పనిసరిగా జ్ఞాపకముంచు కోవలసిన విషయమేమిటంటే మాటలు లేని కమ్యూనికేషన్ పద్ధతి అందరూ ఒక్కసారిగా అవలంబించాల్సిన పద్ధతి కాదు. కమ్యూనికేషన్‌కు ఇది ఒక మార్గం మాత్రమే.

***145. తల్లిదండ్రులు తమ మానసిక వికలాంగత గల బిడ్డకు ఎంతకాలం కమ్యూనికేషన్ శిక్షణను కొనసాగించాలి?***

చాలమంది మానసిక వికలాంగులైన వారికి కమ్యూనికేషన్ శిక్షణను జీవితకాలమంతా కొనసాగుతుంది. బిడ్డ యొక్క పురోగతిని పరిశీలించుటకు అప్పుడప్పుడు స్పీచ్ థెరపిస్ట్‌ను సంప్రదించడం చాలా మంచిది. అదే సమయాలలో నిష్ణాతులైన వారి సహాయాన్ని తీసుకోవడంతోపాటు, కుటుంబ సభ్యులు బిడ్డతో గడపడం, మాట్లాడడం, బిడ్డ మాటలను వినడము, వారికి తోడ్పాటునందించడము, ఉత్సాహపరచడం లాంటి పనులను కూడ చేయాలి.

***146. మేము ఢిల్లీలో నివసిస్తాము. మేము యింట్లో తెలుగు మాట్లాడ్తాము. మా బిడ్డకు స్కూల్లో హిందీ నేర్పిస్తారు. అది బిడ్డ మీద దుష్ప్రబావాన్ని చూపుతుందా?***

కమ్యూనికేషన్ సామర్థ్యాన్ని పెంపొందించుకొనుటకు, భాషా శిక్షణకు బిడ్డతల్లియొక్క మాతృభాష మీద చాల వరకు ఆధారపడి ఉన్నప్పటికీ, మన సమాజం విభిన్నభాషలతో కూడియున్నది. అంటే మనలో ఎక్కువమంది ఒకభాష కంటే ఎక్కువ భాషలు మాట్లాడుతారు. ఒక మానసిక వికలాంగత గల బిడ్డకు వివిధ రకాలైన భాషలు ఉండే సమాజంలో పెంచడం వలన సహజంగానే వివిధ రకాలైన భాషలను నేర్చుకోవడం మనం గమనించవచ్చు. అయితే బుద్ధిమాంద్యత గల పిల్లలు ఒకటి కంటే ఎక్కువ భాషలు నేర్చుకోవాల్సి వచ్చినపుడు కొన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనివలన చదువు సరిగా ఒంటబట్టదు. తద్వారా ఆత్మగౌరవాన్ని కోల్పోవడం, మదనపడడం, నిస్పృహకు లోనవడానికి దారి తీస్తుంది.

తల్లి దండ్రులకు, స్కూల్ ఉపాధ్యాయులకు మధ్య ఆచరణసాధ్యమైన అవగాహనలద్వారా విద్యాలయాలలోను, శిక్షణలో, విద్యాబోధనలో మాతృభాషను వీలయినంతవరకు ఉపయోగించాలి. మంచి అవకాశాలు గల పరిసరాలలో కొంతమంది మానసిక వికలాంగత గల వ్యక్తులు విద్యాలయాల శిక్షణా కార్యక్రమంలో భాగంగా వున్న 2వ భాషను నేర్చుకొన గలిగారనే విషయం మనకు యధార్థసంఘటనలు, సమీక్షలు పరిశోధనాఫలితాల వలన తెలుస్తుంది.

# 7

# దిన చర్య లేక రోజువారి కార్యక్రమాలు

తల్లిదండ్రులు ముఖ్యంగా తల్లి బిడ్డను పెంచి జాగ్రత్తగా చూడడంలో వత్తిడికి లోనవుతుంది. అలాంటి వత్తిడులు మామూలు బిడ్డకైనప్పటికీ జీవితములోని మొదటి దశలో కొన్ని ముఖ్యావసరాలు తీర్చుకొనుటకు గాను తల్లిపై ఆధారపడి ఉంటుంది. అవి ఏవనగా కాలకృత్యాలు తీర్చుకొనుట, తినుట, బట్టలు వేసుకొనుట మొదలైనవి. తల్లిదండ్రులు అతి త్వరలో బిడ్డ స్వతంత్రుడై తన జాగ్రత్తలు, అవసరాలు తను తీర్చుకోగలడనే సంతోషములో యిలాంటి సమస్యలు భరిస్తారు. అయితే మానసిక వికలాంగత గల బిడ్డ యిలాకాక తల్లిదండ్రుల మీద ఆధారపడడం ఎక్కువగా ఉంటుంది. బిడ్డ ఎక్కువగా మానసిక వికలాంగతకు లోనవడమే కాకుండా శారీరక వికలాంగత కూడ కలిసి ఉన్నట్లైతే ప్రతి దినము తెల్లవారింది మొదలు రాత్రి వరకు తల్లిదండ్రులకిదో కఠిన పరీక్ష అని చెప్పవచ్చును. తల్లిదండ్రులు తమ ప్రశ్నలకు జవాబుల కొరకు చూస్తుంటారు. అవి ఏమంటే నాబిడ్డ ఎప్పటికైనా తను స్వంతంగా అన్నం తినగలడా? ఎవరైనా ఎన్నాళ్లు బిడ్డను గురించి జాగ్రత్తలు తీసుకొంటారు? కాలకృత్యాలు తీర్చుకున్నపుడు శుభ్రపరచే పనులు, తన ముఖ్యావసరాలు తానే తీర్చుకొనేందుకు శిక్షణ యిచ్చే వేరే మార్గాలేవైన ఉన్నాయా? మానసిక వికలాంగతగల స్త్రీ తన బహిష్టుసమయంలో శుభ్రంగా ఉండటానికి, తగు జాగ్రత్తలు తీసుకొనేందుకు శిక్షణపొంది ఉన్నారా? ఈ విషయాలపై వచ్చిన కొన్ని ప్రశ్నలకు సంబంధించిన జవాబులు ఈ అధ్యాయంలో వస్తాయి.


ఈ వయస్సులో కూడ రాముకు నీవింకా స్నానం చేయిస్తున్నావు. రాము చాలా పెద్దవాడయ్యాడు గదా!
రాము స్కూలు కెళ్తున్నాడనుకుంటాను. టీచర్ ఈ విషయమై నీకేం చెప్ప లేదా?
ఈ సంగతి నేను ఎప్పుడూ మాట్లాడలేదు. అంతేకాకుండా స్కూల్లో ఈ విషయాలను చెప్పరు. నేను టీచర్‌తో మాట్లాడ్తాను.
మీ భర్తగాని, మీపెద్దకుమారుడుగాని రాము స్నానం చేసేపుడు సహాయం చేయవచ్చు. వాడు పెద్దవాడవుతున్నందువల్ల ముందు ముందు ఏమైన సమస్యలకు దారి తీయవచ్చు.

*147. రోజువారి కార్యక్రమాలు అంటే ఏమిటి? మానసిక వికలాంగతగల వారికి దినచర్యలో శిక్షణనివ్వడం ఏవిధంగా పనిచేస్తుంది?*

దీన్ని స్వంత పనులు చేసుకోవడంలో నైపుణ్యం అని కూడ అంటారు. రోజువారి కార్యక్రమం (లేక ఎ. డి. ఎల్ అని మామూలుగా పిలుస్తారు) అనుభవం వలన కలిగిన నైపుణ్యం , సమాజంలో పనులు చేసుకొని బ్రతకడానికి కావల్సిన జాగ్రత్తలు కూడ దీనిక్రిందకి వస్తాయి. దినవారి కార్యక్రమాల శిక్షణలో ఈ క్రింది విషయాలను బోధించుట కూడ ఉంది.

- తినడం, కాలకృత్యాలు తీర్చుకోవడం, బట్టలు వేసుకోవడం, తీయడం మొదలైన ముఖ్యమైన పనులలో నైపుణ్యం.
- అభివృద్ధికరమైన పనులలో అంటే తల దువ్వుకోవడం, స్నానం చేయడం, బహిష్టు సమయాలలో పాటించాల్సిన శుభ్రత, పళ్లు తోముకోవడం, బట్టలు వేసుకోవడం, బజారు పనులు చేయడంలో నైపుణ్యం, ఇల్లు చూసుకోవడం, ఇంటిని జాగ్రత్తగా చూసుకొనే నేర్పు. ఆహారాన్ని తయారు చేయడం మరియు టేబుల్‌పై భోజనముచేసినపుడు చూపాల్సిన మర్యాదలు, పద్ధతులు మొదలైన విషయాలలో వెళుకువలు:

*148.రోజువారి కార్యక్రమాలన్ని వాడుకగా చేసే పనులు, మానసిక వికలాంగత గలవారు సహజంగా ఈ పనులను నేర్చుకోలేరా?*

మానసిక వికలాంగత గలవారు వారి మానసిక వైకల్యం వలన తరచుగా ఆలోచించే విధానాలు మరియు గుర్తించే నేర్పు తక్కువగా ఉంటుంది. ఈ నేర్పు కొన్ని ముఖ్యమైన రోజువారి కార్యక్రమాలు నేర్చుకొనుటకు సహాయం చేస్తుంది. అలాంటి పరిస్థితిలో ఉన్న మానసిక వికలాంగత గల వ్యక్తులకు స్వంత విషయములో వెంటనే శిక్షణ యివ్వడం చాలా ముఖ్యం.

*149. మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులందరికీ వారి ముఖ్యావసరాలను వారే చూచుకొనుటకు శిక్షణను యివ్వగలమా?*

మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులు అవసరమైనపుడు మధ్యలో సహాయాన్ని

తీసుకొంటూ కనీసం కొన్ని ముఖ్యావసరాలకు స్వయం సంరక్షణా నైపుణ్యాలను నేర్చుకోవాలి. అవి ఏమంటే తినడం, కాలకృత్యాలు తీర్చుకోవడం (టాయిలెట్), స్నానం చేయడం, బట్టలు వేసుకోవడం మొదలైనవి. ఐనప్పటికీ మానసిక వికలాంగ వ్యక్తులు వారి ముఖ్యావసరాలు వారే చూచుకోవడం అనేది వైకల్యం యొక్క తీవ్రత మీద ఆధారపడి ఉంటుంది. ఇంకా ముఖ్యమైన విషయం ఏమంటే ఏ మార్గాల గుండా వారిని ప్రోత్సాహపరుస్తామో ఆ మార్గాల ద్వారా వారు మరింత స్వతంత్రంగా ఉండేలా చూడాలి. కనుక సరియైన శిక్షణ, అవకాశాల ద్వారా పొందిన అనుభవాలలో అన్ని రకాల మానసిక వికలాంగులు వారి పనులు వారు సక్రమముగా చేసుకోగలరు. అయితే మానసిక వికలాంగత మరీ ఎక్కువగా ఉన్నవారు మరియు ఇతర సమస్యలతో బాధపడేవారు, కొన్ని విషయాలను మాత్రమే నేర్చుకొనుటకు సాధ్యమౌతుంది.

***150. మా బిడ్డకు 4 సంవత్సరముల వయస్సు, తినడం, బట్టలు వేసుకోవడం, స్నానం చేయడం మొదలైన పనులను నేర్పించడం సమయాన్ని వ్యర్థపరచటమేనని, వారి పనులను మేము చేసి పెడితే సమయాన్ని, శక్తిని మిగుల్చుకోవచ్చని మేము అనుకొంటున్నాము. మీరు ఏమి సలహా ఇస్తారు?***

మానసిక వికలాంగత గల వ్యక్తులకు వారి పనులను వారే చేసుకొనుటకు శిక్షణ ఇవ్వటము, సమయాన్ని వ్యర్థం చేసుకోవటం ఎప్పటికీ కాదు. మానసిక వికలాంగత గల వ్యక్తులందరికి వారి బుద్ధి సంబంధమైన తేడాలు లేకుండా అందరికి సమానంగా శిక్షణ నేర్పవచ్చు. బిడ్డకు స్వయం సంరక్షణా శిక్షణను ఇవ్వటము వలన తల్లిదండ్రులు క్రమం తప్పకుండా చూడాల్సిన బిడ్డ యొక్క ముఖ్యావసరాల బాధ నుండి తప్పించబడతారు. ఇంకా బిడ్డ స్వతంత్రుడవుతాడు. మరియు సమర్థతాభావాన్ని పొందుతాడు. అది అతనిలోని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింపజేస్తుంది.

***151. ఏ వయస్సు నుండి మలమూత్రాల పైన నియంత్రణ శిక్షణను నేర్పించవచ్చు?***

టాయిలెట్ శిక్షణను ఈ క్రింది విషయాలు సరిగా ఉంటే మొదలు పెట్టవచ్చు.

- మనోవైకల్యం గల బిడ్డ ప్రతిదినము కొన్ని ప్రత్యేక సమయాలలో మాత్రమే టాయిలెట్ కెళుతున్నట్లయితే,

- బిడ్డ టాయిలెట్ కెళ్లకుండా 1-2 గంటలు ఉన్నట్లయితే,
- బిడ్డకు కనీసం 2 1/2 సంవత్సరముల వయస్సు ఉన్నట్లయితే.

దీనికి సిఫారసు చేయబడినదేమంటే మంచి ఫలితాల కోసం ఎక్కువగా మానసిక వికలాంగత గల పిల్లలకు 5 సంవత్సరముల వయస్సులో శిక్షణను ప్రారంభించటము మంచిది. ఏమైనప్పటికీ స్వతంత్రంగా టాయిలెట్‌కి వెళ్ళితేనే మానసిక వికలాంగత గలవారికి పై మూడు విషయాలతో కలిస్తే మానసిక వికలాంగత యొక్క తీవ్రతకు సంబంధం లేకుండా శిక్షణను మొదలుపెట్టవచ్చును.

***152. బిడ్డ టాయిలెట్ శిక్షణను తీసుకొనుటకు సిద్ధముగా ఉన్నట్లు ఎలా తెలుసుకోగలరు?***

మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులు టాయిలెట్ శిక్షణ తీసుకొనుటకు సిద్ధముగా ఉన్నాడని తెలుసుకొనుటకు 5 నియమాలు సహాయం చేస్తాయి.

- బిడ్డ 1-2 గంటలు మల మూత్రవిసర్జన చేయకుండా ఉండగలడా?
- బట్టతేమతో పోల్చిచూస్తే బిడ్డ అనుగుణంగా తడుపుతున్నాడా?
- మూత్రాశయము మరియు ప్రేగులు పనిచేయక పోవటంవలన కలుగు భౌతిక సమస్యలు.
- 2 సంవత్సరముల వయస్సు కలిగిన మామూలు బిడ్డ అర్థం చేసుకోగలిగినట్లు మానసిక వికలాంగత గల బిడ్డ అర్థం చేసుకోగలడా?
- తల్లిదండ్రులు శిక్షణలో పాల్గొనుటకు సమయాన్ని చూసుకోవాలి.

***153. ఒక వ్యక్తి ఏ వయస్సులో టాయిలెట్ శిక్షణపొంది ఉండాలని అనుకోవచ్చు?***

మానసిక వికలాంగులైన బిడ్డలలో టాయిలెట్ నైపుణ్యాన్ని పొందడంలో వ్యత్యాసాలు ఉంటాయి. టాయిలెట్ శిక్షణ అంతా కొంతమేరకు పొందిన భౌతికమైన పరిపక్వత, శిక్షణా సమయము, మరియు బిడ్డకు ఇవ్వబడిన అనుభవాలపై ఆధారపడి ఉంటుంది.

తల్లిదండ్రులు బిడ్డ మొదటిరోజుల్లోనే టాయిలెట్ శిక్షణకు ప్రథమ స్థానము యివ్వడం చాలా ముఖ్యము, ఎట్టైన తగిన శిక్షణతో చాలమంది మానసిక వికలాంగత గల వ్యక్తులు కనీసం కొన్నైనా టాయిలెట్ మెళుకువలు నేర్చుకుంటారు. సహజంగా కొంచెం మోతాదులో మానసిక వికలాంగత కలిగి ఉండి వేరే వైకల్యం లేకుండా అంటే 7-8 సంవత్సరాలకు టాయిలెట్ శిక్షణను నేర్చుకొంటారు. మరి అత్యల్పం ఉంటే ఈ శిక్షణను 10 నుండి 11 సంవత్సరాలకు నేర్పించవచ్చు. ఏది ఏమైన మానసిక వికలాంగత తీవ్రంగా ఉన్న వ్యక్తుల జీవితకాల పర్యంతము సహాయాన్ని కోరుకుంటారు. యింకా ఏ మార్గాల ద్వారా వారు ప్రోత్సాహాన్ని పొందుతారో గమనిస్తూ వారింకా ఎక్కువ స్వతంత్రంగా ఉండటానికి శిక్షణ యివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### *154. మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులకు టాయిలెట్ శిక్షణలో ఏమేమి నేర్పించాలి?*

టాయిలెట్ శిక్షణలో మలాశయం మరియు మూత్రాశయం మీద నిగ్రహం కలిగి ఉండడం కూడా నేర్పించడం జరుగుతుంది. ఈ శిక్షణ మానసిక వికలాంగత గల వ్యక్తులు టాయిలెట్‌ను వారికి అవసరమైనపుడు ఉపయోగించుకొనేట్లు సమర్థవంతంగా తయారుచేయును. టాయిలెట్ శిక్షణ అంటే:-

- అవసరమైనపుడు టాయిలెట్ కెళ్లే సామర్థ్యము కలిగి ఉండడము,
- టాయిలెట్ అవసరానికి వెళ్లినపుడు బట్టలు విప్పటం, వేసుకోవడం,
- టాయిలెట్ ఉపయోగించుకొన్న తర్వాత శుభ్రం చేసుకొనుట,
- టాయిలెట్‌లో నీరు పోయడం,

### *155. మానసిక వికలాంగత గల వ్యక్తులు టాయిలెట్ కెళ్లకుండా నిగ్రహంగా ఉండుటను నేర్చుకోవడం ముఖ్యమా?*

తన పనులు తానే చేసుకోవడంలోని సంతోషం, తన పనులను స్వంతంగా చేసుకోగలిగినందుకు ఇతరుల నుండి వచ్చిన పొగడ్తలతో మనోవైకల్యం గల బిడ్డ

యొక్క నమ్మకం పెరిగి యింకా ఎక్కువగా చేయుటకు ప్రోత్సాహము పొందును. బిడ్డ ఎక్కువ సామర్థ్యాన్ని పొందినపుడు తన పైన, తన శక్తిపైన నమ్మకం కలుగుతుంది. మానసిక వికలాంగత గల వారు టాయిలెట్ కెళ్లడంలో నిగ్రహం చూపక అపజయాన్ని పొందితే స్కూల్లోను, మనోరంజక కార్యక్రమాల్లోను నిర్బంధాలకు దారి తీస్తుంది. టాయిలెట్ కెళ్లేవిషయంలో నిగ్రహంచూపే మానసిక వికలాంగత గల వ్యక్తులకు మధ్యంతర బోధనా సమయాన్ని కూడ తగ్గిస్తుంది. తగినంత ఆరోగ్యం లేక, రక్తబేదులు, పేగుల్లో అంటురోగం మొదలైన రోగములతో ఆరోగ్యము పాడై అకస్మాతుగా అపాయాలు సంభవించును. వీరు టాయిలెట్ కెళ్లే విషయంలో నిగ్రహంగా ఉండలేకపోవడంతో వారు సంతోషంగా ఉండరు మరియు ఇతరులతో మంచిగా ఉండలేరు.

***156. 10 సంవత్సరముల నా బిడ్డ రాత్రులు తరచుగా ప్రక్క తడుపుతుంటాడు - రాత్రులందు ప్రక్క తడపకుండా ఉండటానికి అతడు శిక్షణ పొందవచ్చా?***

మానసిక వికలాంగత గల వ్యక్తులకు టాయిలెట్ శిక్షణ పగటిపూట తీసుకున్నప్పటికి రాత్రులు ప్రక్క తడపటం జరుగుతుంది. ఈ విధంగా వీరు పక్క తడపడానికి గల కారణాలు ఇంద్రియ సంబందమైనవిగా కనిపిస్తాయి. అవి ఏమనగా అభివృద్ధి ఆలస్యంగా జరగడం లేక ఆలస్యంగా యుక్తవయస్సు రావడం, వంశపారంపర్యంగా రావడం లేక బిడ్డ వయస్సును బట్టి కూడా జరుగుతుంది. చాల అరుదుగా మానసిక వికలాంగ వ్యక్తులతో ఆరంభం నుండి మనోవైకల్యానికి సంబంధించిన కారణాలవలన యిలా జరుగతుంటాయి. ఒక వేళ బిడ్డ రోజంతా టాయిలెట్ కెళ్లకుండా ఉన్నట్లయితే రాత్రిపూట మూత్ర నిరోధానికి ఏశిక్షణ యివ్వకపోతే ఒక శిక్షణ పొందిన టీచరు మీకు సలహా యివ్వగలరు. రాత్రులు ప్రక్కతడిపే కారణాలు మనస్సుకు సంబంధించినవై ఉన్నట్లయితే ముందుముందు సలహా కొరకు సైకాలాజిస్ట్‌ను సంప్రదించాల్సిన అవసరముంది.

***157. 8 సంవత్సరాలు కలిగిన నాబిడ్డను స్వంతంగా టాయిలెట్ కెళ్ళి పనులు***

*పూర్తి చేసుకోలేదని స్పెషల్ స్కూల్లో చేర్చుకునేందుకు నిరాకరిస్తున్నారు. నేనేం చేయాలి?*

టాయిలెట్ శిక్షణను తీసుకొనని మానసిక వికలాంగ వ్యక్తులకు శిక్షణ యిచ్చేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులు అవసరము. మరియు ఆ స్పెషల్ స్కూల్ వారికి శిక్షణ పొందిన టీచర్లు తక్కువగా ఉన్నందువలన మీ బిడ్డను చేర్చుకునేందుకు నిరాకరించి ఉండవచ్చు. అయినప్పటికి ఒక ఆదర్శమైన స్పెషల్ స్కూల్‌లో ఈలాంటి పరిస్థితులను సంభాషించుటకు శాశ్వతమైన సదుపాయాలు కలిగిఉండాలి. ఏమైన స్పెషల్‌స్కూలు బిడ్డను హోమ్‌బేసెడ్ ప్రోగ్రామ్‌లో చేర్చుకోవచ్చు. అక్కడ బిడ్డకు ఇంట్లో ఏవిధంగా శిక్షణ ఇవ్వాలనేవిషయాలను తల్లిదండ్రులకు భోదిస్తారు. మీ బిడ్డను చేర్చటానికి మీకు దగ్గరలో ఏస్కూల్ లేకపోయినట్లయితే అందుకుగాను మంచి ఛాయిస్ ఏమిటంటే హోమ్‌బేసెడ్ ప్రోగ్రామ్ కొరకు చూడటమే. పిల్లలకు సలహాలిచ్చే కేంద్రం కూడా ఈ విషయంలో మీకు సహాయం చేయవచ్చు.

*158. 4 సంవత్సరముల మా పాప తినలేని కారణంగా నేను తినిపిస్తున్నాను. పాప ముందు ముందు తన సొంతంగా తినటానికి నేర్చుకుంటుందా?*

మానసిక వికలాంగతగల వ్యక్తులు చాలా మంది వారేసొంతంగా తినుటకు నేర్చుకుంటారు. ఏమైనా కొన్ని విషయాలు ఆటంకము ఉండడం వల్ల ఇలాంటి వారిలో తినటానికి నేర్చుకోవటంలో ఆలస్యం కావటము లేక మెళుకువలు పొందటం కష్టము కూడా అవుతుంది. ఈ క్రింద యివ్వబడినవి కూడా దీనికే చెందుతాయి. నాడీ మండలములోని వైకల్యం వలన చలనము లేకుండా ఉండటము.

- నోటి ఆకృతి మరియు కండరాల ఆకృతి సరిగా లేకుండా ఉండటము,
- ఆసక్తి చూపడములో సమస్యలు ఉండటము,
- అధికంగా అభ్యంతరకరమైన ప్రవర్తన ఉండటము,
- ప్రత్యేకమైన ఆహారపు అవసరాలు ఉండటము,
- ఇంద్రియ సంబంధమైన లోపము ఉండటము,

- నేర్చుకొనుటకు తగిన వాతావరణము లేకుండా ఉండటము, ఉదా॥ కావలసిన దానికంటే ఎక్కువ రక్షణ కల్పించడము,
- కలిసి ఉండని, తగినంత శిక్షణపొందని తల్లిదండ్రులు ఈ పరిస్థితులు బిడ్డ తినే విషయంలోని నైపుణ్యములో ఆలస్యాన్ని, సంపూర్తికాని అభివృద్ధికి కానీ దారితీస్తుంది. చలనము లేకుండా నాడీ మండలంలో వైకల్యంతో ఉన్న మానసిక వికలాంగులకు శిక్షణ నిచ్చుటకు తోడ్పాటు అవసరం. ఆక్యుపేషనల్ థెరపిస్టులు ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లు సొంతంగా తినుటకు ఏవిధంగా సహాయాన్ని తీసుకోవాలో తల్లిదండ్రులకు చెప్పగలరు.

***159. మానసిక వికలాంగత గల పిల్లలకు ఆహారాన్ని తినిపించే సమయాలలో తల్లిదండ్రులు సాధారణంగా ఎదుర్కొనే సమస్యలు ఏమిటి?***

శారీరక పరిస్థితులవలనను లేక నేర్చుకునేందుకు పరిసరాలు తగినట్లు లేకుండినను, మానసిక వికలాంగతగల పిల్లలకు ఆహారమును తీసుకునేటపుడు సమస్యలు వస్తాయి. బిడ్డ శారీరక పరిస్థితుల వలన తల్లిదండ్రులు ఎదుర్కొనే సమస్యలు ఏవనగా .......

- తల, మొండెం భాగాలు ఆధీనంలో లేకపోవడం,
- సరిగా కూర్చోలేకపోవడం,
- చేతులు, నోటిదగ్గరకు తెచ్చుకొనేటప్పుడు వచ్చే కష్టము,
- బిడ్డ ఈ సమస్యను అధికమించటం,

బిడ్డ ఈ సమస్యను అధికమించేందుకు సహాయం చేయాలంటే ఆక్యుపేషనల్ థెరపిస్టు దగ్గరగాని లేక ప్రత్యేక శిక్షకుని దగ్గరకాని సహాయంతీసుకోవటం చాలా అవసరం. నేర్చుకొనేందుకు పరిసరాలు తగినట్లు లేకపోవడం వలన కలిగే సమస్యలు ఏమనగా....

- తినేటపుడు ఎక్కువ సమయాన్ని గడపడం,
- తినేటపుడు అభ్యంతరకరంగా కన్పించే ప్రవర్తన,

- ఆహారాన్ని చిందరవందరగా వలకబోయడం,
- ఆకలిని తెలియచేయకుండా ఉండడం,
- తినదగినది, లేనిది బేధము లేకుండా ఉండడము,
- ఆహారాన్ని దొంగతనంగా తీయటం.

బిడ్డ సొంతంగా తినే నైపుణ్యాన్ని తినేటపుడు చూపవలసిన ప్రవర్తనలో, బిడ్డకు సహాయం చేయుటకు క్లినికల్ సైకాలాజిస్టు లేక ప్రత్యేకశిక్షణ పొందిన ఉపాధ్యాయుల సహాయంతీసుకోవలసిందిగా సలహా యివ్వటం ముఖ్యం.

***160. ఏడు సంవత్సరముల నాబిడ్డ అన్నం తినడానికి చాలా సమయం తీసుకుంటాడు - మిగతా సభ్యులకంటే ముందుగా వాడిని తినేట్టుగా చేయటం మంచిదా?***

మానసిక వికలాంగత గల బిడ్డ అన్నంతినే సమయాలలో మిగతా కుటుంబ సభ్యులతో కలిసి తినటం చాలా ముఖ్యం. భోజనము చేసే సమయాలు కుటుంబ సభ్యులందరూ కలిసే ఒక మంచి సమయం. అక్కడ వైకల్యం ఉన్న పిల్లలు సహజంగానే వేరే ఇతర ఆలోచనలు లేకుండా పెద్దవారిని, వారు భోజనం చేసే పద్ధతులను చూసి నేర్చుకుంటారు. ఇంకా తల్లిదండ్రులు, పిల్లలు, మిగతా సభ్యులు ఈ సమయాన్ని వారి వారి మంచి అలవాట్లు పంచుకోవడం - మంచి అభిప్రాయాలు నేర్చుకోవడం జరుగుతుంది. మానసిక వికలాంగతగల వ్యక్తులకు అలాంటి కుటుంబ సభ్యులందరూ కలసి చేసే భోజన సమయాల వలన గొప్పమేలు జరుగుతుంది. ఒకవేళ బిడ్డ అన్నం తినుటకు ఎక్కువసమయాన్ని తీసుకున్నట్లయితే దానికి గల కారణాలు తెలుసుకొని సరిచేయవచ్చు. లేక ప్రత్యేక శిక్షణపొందిన ఉపాధ్యాయుల వద్ద సలహా తీసుకోవటాన్ని విచారించెదరు.

***161. మానసిక వైకల్యం గల పిల్లలు దంతాలు శుభ్రం చేసుకొనేటపుడు సాధారణంగా వారి తల్లిదండ్రులు ఎదుర్కొనే సమస్యలు ఏమి?***

తల్లిదండ్రులు చెప్పిన మనో వైకల్యంగల వారి పిల్లలు పళ్లుతోముకొనేటపుడు




సరైన శిక్షణ ద్వారా మానసిక వికలాంగ వ్యక్తులకు స్వంతపనులు చేసుకొనే నైపుణ్యాన్ని నేర్పించవచ్చు

ఎదుర్కొనే సాధారణ సమస్యలు -

- ఉమ్మివేయడానికి కష్టపడడం,
- పేస్ట్‌మింగే అలవాటు,
- బ్రష్ పట్టుకొనుటకు వేళ్ళు సహకరించకపోవడం,
- బ్రష్ వెనక్కుతీసుకురాలేక పోవడం,
- మొదలు పెట్టకపోవడం లేదా పళ్లుతోముకొనుటకు యిష్టపడక పోవడం,
- బిడ్డ బ్రష్ చేసుకోవడానికి తెలిసినప్పటికి యితరులను బ్రష్‌చేయమని పంతం పట్టడం.

దంతాలు శుభ్రపరచే విధానాల్ని తెలియచేయడానికి మరియు ఆ సమయములోవచ్చే సమస్యల్ని అధిక మించడానికి క్లినికల్ సైకాలజిస్ట్ లేక ప్రత్యేక శిక్షకుల సహాయం కోరడం చాలా ముఖ్యం.

***162. మానసిక వికలాంగత గల వ్యక్తులకు నోటికి సంబంధించిన ఆరోగ్యం ఎంత ముఖ్యం?***

నోటికి సంబంధించిన ఆరోగ్యకరమైన దంతాలు, చిగుళ్ళు వాటిని కాపాడుకొనడం వైకల్యం ఉన్న వ్యక్తులకే కాక ఎవరికైనా చాలా అవసరం. వారు మంచిగా భోజనము చేయడం మాటలను అభివృద్ధిచేసుకోవడం, ఇతరులకు చక్కగా కనిపించేట్లుగా ఉండడం మరియు దుర్వాసనను పోగొట్టుకొని సమాజంలో అందరికి హితవుగా ఉండేందుకు ప్రయత్నించడం అవసరము.

***163. దంతాలకు, చిగుళ్లకు సంబంధించిన సమస్యలు మానసిక వికలాంగత గల వ్యక్తులలో ఎక్కువగా కనిపిస్తాయా?***

మానసిక వికలాంగత గల వ్యక్తులకు వారి నోటి ఆరోగ్యమునకు సంబంధించిన విషయమై తగిన జాగ్రత్తలు తీసుకొనేందుకు వారికి చిగుళ్ళ వ్యాధులు ఎక్కువగా ఉంటాయి. క్రింది వరసలో ముందుపళ్లకు ఎక్కువగా కలిగే చిగుళ్ళ వ్యాధులు

ఎక్కువ మోతాదులో ఉండటము మరియు ఆ పళ్లు చిన్నతనములోనే పోవడం పిల్లవాడు బాగా కనిపించకపోవడం వంటి సమస్యలు ఉంటాయి.

అంతేకాకుండా మానసిక వికలాంగత గల వ్యక్తులకు క్రింది కారణాల వలన చిగుళ్ల వ్యాధులు రావడానికి అవకాశాలున్నాయి.

- నోరు, నాలుక సరిగా ఆధీనములోఉండనందున ఆహారము పళ్లకు, చిగుళ్లకు అంటుకుంటుంది. నాలుకకు సాధారణంగా ఉండే కదలికల వల్ల శుభ్రంగా ఉండడానికి వీలుండదు.
- వైకల్యం మూలంగా పిల్లలకు మెత్తగా ఉండే ఆహారము పెట్టినందున, దాని ఫలితం మృధువైన బలహీనంగా ఉండే అనారోగ్యకరమైన చిగుళ్లు కలిగి ఉండడము.
- పళ్లు కొరకడము వలన ఎక్కువగా పళ్లు, అరిగిపోయి ఉండడము.
- మూర్ఛరోగానికి మందులు వాడిన ఫలితంగా వాపుతో గూడిన అనారోగ్యకరమైన చిగుళ్లు కలిగి ఉండడము.
- కొన్ని సార్లు మనోవైకల్యం ఉన్న పిల్లలకు తీపివస్తువులు ఎక్కువగా యిచ్చి వారి దంతక్షయానికి దోహదం చేస్తుంటారు.

*164. మానసిక వికలాంగులకు నోరుకు సంబంధించిన ఆరోగ్యం గురించి శిక్షణను యివ్వవచ్చా?*

సరైన శిక్షణ మానసిక వికలాంగత గల బిడ్డలకు యిచ్చినచో వారు నోటి ఆరోగ్యము గురించి తెలుసుకొనుటకు సాధ్యమౌతుంది. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికి మానసిక వికలాంగత తీవ్రంగా ఉన్న వారికి జీవిత పర్యంతము తల్లిదండ్రుల / సంరక్షకుల సహాయం తోడ్పాటు అవసరం ఉంది. ఈ విషయమై అనుసరించుటకు కొన్ని సూచనలు క్రింద యివ్వబడ్డాయి.

- ప్రతిదినము దంతాలు శుభ్రంగా తోముకోవాలి.
- భోజనానంతరము పుక్కిలించడంగాని పళ్లుతోముకోవడం కాని చేయాలి.

- బిడ్డ పళ్లకు, చిగుళ్లకు సరైన పద్ధతిని అనుసరించాలి. సహజంగా బ్రష్‌ను గుండ్రంగా పళ్లపై రుద్దడాన్ని సిఫార్సు చేస్తారు. ఎదుకంటే దీనివలన ఎనామిల్ తక్కువగా పోతుంది.
- దంతాల వలన సమస్య వచ్చినపుడు వెంటనే డెంటిస్ట్‌ను కలవాలి.

***165. మానసిక వికలాంగతగల బిడ్డకు స్నానం చేయించే సమయంలో తల్లిదండ్రులు ఎదుర్కొనే సమస్యలేమిటి?***

మానసిక వికలాంగత గల బిడ్డకు స్నానం చేయించే సమయంలో తల్లిదండ్రులు గమనించిన సాధారణ సమస్యలు ఈ విధంగా ఉంటాయి.

- ఒకే సమయంలో క్రమపద్ధతిలో ప్రారంభంనుండి స్నానం చేయ్యడం అభ్యాసం చేయ్యకుండా ఉండడం,
- చేతుల్లో సమన్వయం లేక పోవడం,
- బిడ్డను స్వంతంగా స్నానం చేసేందుకు వదలడం కంటే తల్లిదండ్రులు / సంరక్షకులు స్నానం చేయించడం మంచిది,
- సబ్బుతో శరీరమంతా రుద్దుకొని శుభ్రం చేసుకోడానికి శక్తిలేకపోవడం,
- ఎక్కువ సబ్బు, నీరు వాడడం, ఎక్కువ సేపు బాత్ రూంలోనే ఉండడం.

***166. మానసిక వికలాంగతగల వ్యక్తులు తాము స్వంతంగా స్నానం చేసుకొనేందుకు శిక్షణను యివ్వవచ్చా?***

తగిన శిక్షణ, అవకాశము, అనుభవాలు మానసిక వికలాంగత ఉన్న బిడ్డకు యిచ్చినట్లైతే స్వంతంగా స్నానం చేసే నైపుణ్యాన్ని పొందవచ్చు. మానసిక వికలాంగత గల బిడ్డకు ఈ నేర్పును తనకై తాను స్వంతంగా చేసుకోవడానికి వీలయ్యేది - -

- భోదనలను అనుసరించగలిగితే,
- నూనె, సబ్బు రుద్దుకోవడానికి, నీళ్ళుపోసుకొని శరీరాన్ని ఆర్చుకొనుటకు అనుగుణమైన సంధానం కళ్లు, చేతులకు ఉంటే.

*167. ఏ వయస్సులో మానసిక వికలాంగత గల బాలికలు యుక్తవయస్సుకు వస్తారు?*

మానసిక వికలాంగత గల బాలికలు సాధారణ బుద్ధిగల మామూలు అమ్మాయిల లాగే రావలసిన వయస్సులోనే అంటే 12 నుండి 16 సంవత్సరాల మధ్యలో యుక్తవయస్సుకు వస్తారు.

*168. మానసిక వికలాంగత గల స్త్రీలు బహిష్టు విషయంలో వారు స్వంతంగా చూచుకొనుటకు శిక్షణ పొందవచ్చా?*

మానసిక వికలాంగత గల స్త్రీలు యుక్తవయస్సు వచ్చినపుడు బహిష్టు సమయంలో ఆరోగ్యమును చూచుకొనుటకు శిక్షణను యివ్వడం చాలా ముఖ్యము వారిలోపలి బట్టలను సరిగా చూచుకొని వాడుకోవడం మొదలైన పనులు స్వంతంగా చేయడానికి సహాయంచేస్తాయి. ఎంత ఎక్కువగా మానసిక వికలాంగత గల స్త్రీలు బహిష్టు సమయాలలో చూపే ఆరోగ్య విషయంలో స్వతంత్రత పొందారనేది ఎక్కువగా వారి బుద్ధిబలము మీదను, శిక్షణకు యివ్వబడిన అవకాశాల మీదను, మరియు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సంబంధాలను కలిగి ఉన్న పరిస్థితుల మీదను ఆధారపడిఉంటుంది.

*169. మానసిక వికలాంగత గల వ్యక్తుల కిచ్చు రోజు వారి కార్యక్రమాల శిక్షణలో కుటుంభంలో ఎవరెవరు పాల్గోనాలి?*

మానసిక వికలాంగత గల బిడ్డను సంరక్షించడమనేది కుటుంబ సభ్యులకు అధికమైన భారంగా తయారౌతుంది. కుటుంబ సభ్యులందరు మానసిక వికలాంగత గలబిడ్డకిచ్చు శిక్షణ మరియు పునరావాస కార్యక్రమంలో పాల్గొంటే భారము కాస్తతగ్గుతుంది. కనుక ఈ విషయంలో సలహా యిచ్చేదేమంటే కుటుంబ సభ్యులందరూ మానసిక వికలాంగత గల వ్యక్తులకిచ్చు రోజు వారి కార్యక్రమాల శిక్షణయందు తప్పక పాల్గొనాలి. అంతేకాకుండా ఎంతవరకు వీలుంటుందో అంత ఎక్కువగా

బిడ్డకిచ్చు టాయిలెటింగ్, స్నానం, బట్టలు మార్చుకోవడం, బహిస్టు సమయంలో కుటుంబ సభ్యులలో ఒకేవర్గము వారైన వారు లేక సంరక్షకులు ఏకాంతంలో తీసుకోవాల్సిన శిక్షణలో తప్పక పాల్గొనాలి.

*170. నాకు మానసిక వికలాంగత గల 17 సంవత్సరాల కుమారుడున్నాడు - తనకు నేనే రోజూ స్నానం చేయిస్తాను నాకు చాలా కష్టమనిపిస్తుంది నేనేం చేయాలంటారు?*

ఈ విషయంలో మీకు సలహా ఏమిటంటే మీ అబ్బాయి స్నానం చేసేటపుడు సహాయపడేందుకు మీరు ఒక వ్యక్తిని నియమించండి - సరైన శిక్షణా కార్యక్రమాలలో మానసిక వికలాంగత గలవారు వారి సంరక్షణను వారేచూచుకోనుటకు నేర్చుకుంటారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మీకు, మీరు నియమించిన వ్యక్తికి, మీ బిడ్డకు స్నానం చేయడంలో మెళుకువలు నేర్పిస్తారు.

**171. నాకుమారుడి వయస్సు 40 సంవత్సరాలు - అతను యింకా తన ముఖ్యావసరాలను తీర్చుకొనుటకు శక్తి లేకుండా ఉన్నాడు - మీరు సలహా ఏమిస్తారు?**

మానసిక వికలాంగత గల వ్యక్తులు మధ్యలో అవసరమైనపుడు శిక్షణను తీసుకుంటూ కొన్ని ముఖ్యావసరాలకైన స్వయం సంరక్షణా నైపుణ్యాలను నేర్చుకోవాలి. తల్లిదండ్రులు మానసిక వికలాంగుడైన తమ బిడ్డకు శిక్షణ యివ్వడానికి బిడ్డ జీవితములోని ప్రారంభదశలోనే నిపుణులైన వారిసహాయము తీసుకోవాలి.

అందువలన అతను చక్కగా నేర్చుకొని మంచిగా నడుచుకుంటాడు. శిక్షణ పొందిన ప్రత్యేక ఉపాధ్యాయుని వద్దనుండి సహాయము తీసుకొవాలి - లేదా తల్లిదండ్రులకు యిచ్చు శిక్షణా కార్యక్రమమునకు హజరుకావాలి, ఇది మీ బిడ్డ ముఖ్యావసరాలను తీర్చుకొనుటకు అతనికి ఏ విధంగా శిక్షణను యివ్వాలనేది మీకు నేర్పించి సహాయము చేస్తుంది.

8

# విద్యా బుద్ధులు

మానసిక వికలాంగత యొక్క స్థితిని బట్టి విద్యా ప్రణాళిక నిర్ణయించబడుతుంది. చాలా విషయాలలో విద్యా బుద్ధులందు శిక్షణల యొక్క ఉద్ధేశ్యము మానసిక వికలాంగత గల పిల్లలను వారి స్వంత పనులను వారే చేసుకొనుటకు శిక్షణను యివ్వడము (బ్రతకడానికి అవసరమైన నైపుణ్యం కోసం). ఎక్కువ మంది ముఖ్య ఉద్దేశ్యము ఏమంటే డబ్బును ఉపయోగించడం, ఒక్కరే ప్రయాణం చేయడం మరియు చిన్న చిన్న వ్యాపారం చేయడం అంటే షాపింగ్ చేయడం, బ్యాంకుల్లోను పోస్టాఫీసుల్లోను పనులు చూడడం మొదలైన వాటిలో శిక్షణను యివ్వడం పెరిగే బాధ్యతకు తగ్గట్లుగా వారికి శిక్షణ యివ్వాలి. కనుక వారికి సమయం గురించి జాగ్రత్తపడడమే కాకుండా నియమిత కాలములో పనిచేయుట మరియు యితర పనులకు సంబంధించిన ప్రవర్తన కూడా తెలిసి ఉండడం చాలా అవసరము. తల్లి దండ్రులు తరచుగా ప్రశ్నలు వేస్తుంటారు. ఏమంటే వారి మానసిక వైకల్యం గల బిడ్డకు ఏలాంటి శిక్షణ యివ్వాలి? ఇంకా బిడ్డ ఏవిధమైన నైపుణ్యాలు (మెళుకువలు) పొందడం అవసరం? ఇలాంటి విద్యా బుద్ధులకు సంబంధించిన కొన్ని ప్రశ్నలు ఈ అధ్యాయంలో వస్తాయి.


రమేష్ యిప్పుడు 50 వరకు లెక్కపెడ్తాడు నీకు తెలుసా?
నేను 2 స్పూనులు తెచ్చేందుకు మరచాను రమేష్ పెరుగు, కూర వడ్డించడానికి 2 స్పూనులు తెస్తావా?
రమేష్ నేను 2 స్పూనులు తెమ్మన్నాను, 6 స్పూన్‌లు కాదు. లెక్కపెట్టలేదా?
మరుసటి రోజు
50 వరకు లెక్కపెట్టగలిగిన నా కుమారుడు 2 స్పూన్‌లు కరెక్టుగా తీసుకురాలేక పోయాడెందుకని?
కారణము 2 విభిన్న పరిస్థితులు, అంటే e
అక్షర జ్ఞానము లేకుండా వల్లే వేయడం g
మరియు అర్థం తెలుసుకొని లెక్కపెట్టడం et
ఇందులో జరిగింది. మీ బిడ్డ యింకా అర్థం తెలుసుకుంటూ లెక్కపెట్టడం నేర్చుకోవాలి.

*172. మనోవైకల్యము గల వ్యక్తులకు విద్యాబుద్ధులు ఏమి నేర్పిస్తారు?*

చాలా కాలము నుండి మానసిక వికలాంగత గల వ్యక్తులకు చదువు సంధ్యలు నేర్పించే కార్యక్రమాలు చేయాలని గట్టిగా అనుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పించే నైపుణ్యాలక్రింద చదవడం వ్రాయడం, లెక్కలు వేయడం, సమయాన్ని తెలుసుకోవడం మరియు డబ్బు వాడుకోవడం మొదలైనవి వస్తాయి. ఏ విద్యార్థులైతే విద్యాలయాలలో చదవను వ్రాయను సిద్ధంగా లేరో సాధారణంగా అట్టి విద్యార్థులకు ముందుగా అవసరమైన వాటిని నేర్పిస్తారు. ఉదా:- రంగులు, ఆకృతులు వేరుచెయ్యడం, బొమ్మలు జతపరచడం మొదలైనవి.

*173. మానసిక వికలాంగత గల వారికి ఎవరు చదువు నేర్పిస్తారు?*

ప్రత్యేక శిక్షణను పొందిన స్పెషల్ టీచర్ ప్రత్యేక శిక్షకుడు విద్యా బుద్ధులలో నిపుణతను నేర్పిస్తారు? సంస్థ అవసరాలను, వనరులను బట్టి ప్రత్యేక శిక్షకులు మరియు ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ మొదలైన వారుకూడా ఉంటారు.

*174. మానసిక వికలాంగత గల వ్యక్తులకు విద్యా బుద్ధులలో శిక్షణ ఎపుడు మొదలౌతుంది?*

మానసిక వికలాంగత గల వ్యక్తులు మామూలు వారిలాగానే వివిధ రీతులుగా అభివృద్ధి పొందుతారు అయితే కొంచెం ఆలస్యమౌతుంది. సాధారణంగా మానసిక వైకల్యం తక్కువ తీవ్రతలో ఉన్న వ్యక్తులకు విద్యాబుద్ధులలో 5 నుండి 6 సంవత్సరముల వయస్సులో బిడ్డను ప్రత్యేక బడిలో చేర్పించినపుడు శిక్షణ మొదలౌతుంది. అయినప్పటికి చాలా ముందుగా నర్సరీ స్కూల్‌లోనే వారికి శిక్షణ మొదలు పెట్టవచ్చు. అల్పం నుండి తీవ్రమైన మానసిక వికలాంగత గల పిల్లలకు బుద్ధిలోను, సాంఘిక పనుల నైపుణ్యంలోను స్పష్టంగా కన్పించులోపాలు పాఠశాలలో చేరబోయే ముందే కన్పిస్తాయి. ఈ విషయాన్ని ఋజువు చేయడానికి ఎక్కువ

బుద్ధిమాంద్యత గల 5-6 సంవత్సరాల వయస్సుగల పిల్లలు స్వంతపనులు చేసుకోవడంలో అంటే కాలకృత్యాలు తీర్చుకోవడం, తినడం, బట్టలు వేసుకోవడం మొదలైన పనులు చేసుకోలేరు. కనుక వారి శిక్షణలో ముఖ్యంగా స్వయం సహాయ పద్ధతులు మరియు సాంఘిక పనులలో నైపుణ్యం, యింకా అవసరమైతే బడిలో చేర్చబోయేముందు యింట్లో కొన్ని పనులను చేసుకోవడం కూడా నేర్చుకోవాలి.

*175. మానసిక వికలాంగత గల వ్యక్తులు విద్యాబుద్ధులు ఎంతవరకు నేర్చుకోగలరు?*

మానసిక వికలాంగతగల చాలా మంది పిల్లలు ప్రాథమిక విద్యాశాలలందు పొందిన బోధనలచే ప్రయోజనము పొందుతారు. నేర్చుకొనే పద్ధతులలో గల వ్యత్యాసంవల్ల మానసిక వైకల్యంగలవారిలో వివిధ తరగతులుగా విద్యను పొందడం చూస్తాము. సరైన విధంగా యిచ్చు శిక్షణలో అల్పంగా కలిగిన మానసిక వికలాంగత గల వ్యక్తులు, 5-6 తరగతుల వరకు పాసవతారు. ఏమైనా మానసిక వైకల్యం గల పిల్లలు చదువులో గల నైపుణ్యంలోగాని, తెలిసికొనుటలోగాని చాలా తక్కువ పరిధిలో అభివృద్ధి పొందుతారు. కొంతమేర నుండి తీవ్రమైన మానసిక వికలాంగత గల వారు సాధారణ పరిస్థితులలో ఉపయోగించే కొన్ని పదాలైన 'అపాయం' 'ఆగు' వంటి వాటిని చదవటానికి నేర్పిస్తారు.

*176. మానసిక వికలాంగత గల వ్యక్తులు చదవటానికి ఎక్కువ ప్రయత్నాలు చేయ్యరు - కనుక విద్యా బుద్ధులు ఎక్కువ నేర్చుకోలేరు - ఇది ఎంతవరకు నిజం?*

మానసిక వికలాంగత గల పిల్లల యొక్క బుద్ధి సంబంధమైన సామర్థ్యాన్ని మామూలు పిల్లలతో పోల్చిచూస్తే తక్కువగా ఉంటుంది. వైకల్యం ఎక్కువైనపుడు తెలివితేటలలో లోపము కూడా ఎక్కువగానే ఉంటుంది. కనుక నేర్చుకొనేందుకు సమస్యలు కూడా ఎక్కువే. ఈ పిల్లలలో నేర్చుకోవడం, జ్ఞాపకశక్తిని కలిగి ఉండడం అనేవి చాలా

విషయాలను తెలియచేస్తున్నాయి. అవేవనగా:

- నేర్చుకొనే విషయం మీద కేంద్రీకరించే శక్తి తక్కువగా ఉండడం,
- నేర్చుకొనే ఒక విషయం నుండి మరొక విషయానికి మారేందుకు సరియైనంత శక్తి లేకపోవడం,
- నేర్చుకున్న విషయం నుండి తక్కువ ప్రయోజనాన్ని పొందడం,
- సరిగా అభివృద్ధి చెందని ప్రధాన నాడీకేంద్రం.

*177. మానసిక వికలాంగత గలవారు మామూలు వ్యక్తుల వలెనే చదువుతారా?*

మనో వైకల్యం గల వారికి నేర్చుకొనే ఒక విషయం నుండి మరొక విషయానికి మారేందుకు లేక మనుషులను, స్థలాలను దాటడానికి కష్టపడుతుంటారు. కనుక ప్రత్యేకమైన శిక్షణాపద్ధతులను ఉపయోగించాలి, వారు నేర్చుకునేందుకు ఎన్నో అభివృద్ధి చెందుతున్న కార్యక్రమాలు, కష్టంగా ఉన్న ప్రతిదిన బ్రతుకు, వీలైనంత వరకుసహజమైన పర్యావరణంలో స్వతంత్రంగా జీవించేందుకు అవసరమైన నైపుణ్యం వారి బోధనా కార్యక్రమంలో యిమిడి ఉంటుంది.

*178. వృత్తి పరమైన విద్యాబుద్ధి అంటే ఏమిటి?*

చదవడం, వ్రాయడం, లెక్కలు చేయడం యింకా ప్రతి దిన కార్యక్రమాలలో ఉపయోగపడే చదువుకు సంబంధించిన పనులన్నీ వృత్తిపరమైన విద్యాబుద్ధుల క్రిందికి వస్తాయి. పనులు చేయడంలో గల ఈ సామర్థ్యాన్ని "బ్రతికేందుకు కావలసిన సామర్థ్యం" అని కూడ అంటారు. ఎక్కువ మందిలో చూస్తే ఈ నేర్పు ఏదైన వస్తువు కొన్నపుడు డబ్బును లెక్క పెట్టడం లేక టాయిలెట్ విషయంలో సంజ్ఞలను నేర్చుకోవడం మొదలైన పరిచయం లేని పరిస్థితులు వివిధ రకాలుగా ఉంటుంది. చెక్‌పుస్తకంలో బాలన్స్ చూసుకోవడం లేక బజారు పనులలో వారింకా కష్టపడ్తారు. మనోవైకల్యం

గల పిల్లలు తమ ప్రతిదిన పనులలో, క్లాసురూములలో చదవడంలోని మార్పులను సరిగా అన్వయించుకోలేరు. కనుక పనులు చేసేందుకు శిక్షణ వారికి చాల అవసరము. సమాజంలో జీవించడానికి అవసరమైనటువంటి నేర్పును ఈ శిక్షణ యిస్తుంది.

*179. మానసిక వికలాంగత గల విద్యార్థులు చదవటానికి నేర్చుకోగలరా?*

తాను చదివిన దానిని అర్థం చేసుకోగలగడమే అర్థవంతమైన చదువు, మనోవైకల్యంగల వారికి వారి వైకల్యం యొక్క తీవ్రతను బట్టి ఎలా చదవాల అనేది నేర్పించబడ్తుంది. క్రమబద్ధమైన శిక్షణతో అల్పంగా నున్న మనోవైకల్యం గల వారు 4 నుండి 6 తరగతుల వరకు కావలసిన పుస్తకాలను చదువుటకు శక్తిగల వారిగా చేయవచ్చును. చదువుటకు ఎక్కువ లోపాలవల్ల వీలుకాకున్న అల్పం లేక వైకల్యం తీవ్రంగాఉన్న వారు కనీసం "ప్రమాదం", "ఆపు" మొదలైన రక్షణకు సంబంధించిన పేర్లు, వారి నిత్య జీవితంలో ఎదురుపడే సాధారణ పదాలు చదవడానికి నేర్పిస్తారు.

*180. మానసిక వికలాంగత ఉన్న విద్యార్థులకు చదువుకోడానికి ప్రారంభించే ముందు ఏదైన శిక్షణ యివ్వడం ముఖ్యమా?*

మనోవైకల్యం గల బిడ్డకు చదువుకొనేందుకు శిక్షణ యిచ్చేముందుగా యివ్వాల్సిన ముఖ్యమైన మెళుకువలు:-

- బిడ్డ మాట్లాడే పదాలు పటమునందు చూపడం మొ॥వి బోధనలో తెలియచేయడం,
- బిడ్డ,విషయాలను పటాల ద్వారా జతచేయడంలాంటి దృష్టి సంబంధంగా వేరుచేసే బోధనలు,
- బిడ్డ చెప్పే 2 పదాలలోని శబ్దాలు ఒకటిగా ఉన్నాయా, వేరుగా ఉన్నాయా? అనేది వేరు వేరు శబ్దాలను తెలుసుకొనే బోధనా పద్ధతులు,
- దృష్టి మరియు ఇతర ఇంద్రియములు అదుపులో ఉంచడం మొదలైనవి.

### *181. చదవడానికి అవసరమైన నేర్పు అంటే ఏమిటి?*

చదువుకొనే కార్యక్రమము యొక్క ఉద్దేశము యితర విద్యాలయాలవలెనే ప్రతిదిన చర్యలను, విశ్రాంతి సమయాలలోను, పనులు చేయడం మొదలైన విషయాలను సూటిగా తెలియచేయడం మొదలైనవన్నియూ వృత్తిపరమైన విద్యాబుద్ధలు క్రింద కేంద్రీకరిస్తుంది. రక్షణకు సంబంధించిన చదువు కార్యక్రమము విద్యార్థినిని బంగళాలకు, వీధులకు సంబంధించిన సంజ్ఞలను మరియు యితర సాధారణ పర్యావరణానికి సంబంధించిన మంచి పదాలను నేర్చుకొనేందుకు వీలును కలిగిస్తుంది. చదువు కార్యక్రమము, మనోవికలాంగుల పనులకు సంబంధించిన మెళుకువలను అంటే అర్జీని పూరించడానికి, వివిధ రకములైన ఉద్యోగ వార్తలను చదవడము మొదలైన విషయాలలో నైపుణ్యాలను నేర్పిస్తుంది.

మానసిక వైకల్యం గల ఏ యిద్దరు వ్యక్తులు ఒకేవిధంగా ఉండరు. కనుక ఒక్కొక్క వ్యక్తియొక్క సామర్థ్యాన్ని అవసరాన్ని ఆధారం చేసుకొని చదువు కార్యక్రమంలో శ్రద్ధ తీసుకొనవలెను.

### *182. మనోవైకల్యం గల వారికి గణిత బోధన మొదలుపెట్టేముందు ప్రాథమిక శిక్షణ అవసరమా?*

మనోవైకల్యం గల వ్యక్తికి లెక్కలు నేర్చుకొనేందుకు ముందు ప్రాథమిక శిక్షణను యివ్వడం అవసరము. ఈ క్రింది విషయాలలో గణిత బోధనలోని నేర్పును సూచించవచ్చును.

- బిడ్డ ఎక్కువ, తక్కువ, పెద్ద, చిన్న మొదలైన ముఖ్యమైన పరిమాణ సహితమైన విషయాలు తాను అర్థం చేసుకొన్నవి తెలియచెప్పడం,
- అక్షరజ్ఞానము లేకుండా వల్లెవేయడం, లేబ్లింగ్ చేయడం (ఎక్కాలు వేయడం) లాంటివి బిడ్డ అర్థం చేసుకొని తెలియచెయ్యడం,
- ముఖ్యమైన బరువుల (ఎక్కువ, తక్కువ) కొలతల విషయం బిడ్డ అర్థం చేసుకొని తెలియచేయ్యడం,

- 1,2,3 మొదలైన పరిమాణమునకు సంబంధించిన ముఖ్యమైన గుర్తులు బిడ్డ అర్థం చేసుకొని తెలియచెయ్యడం.

*183. గణిత బోధనా నైపుణ్యంలో ఏమేముంటాయి?*

మానసిక వికలాంగత గల వారికి గణిత విద్యాశిక్షణలోని ఉద్దేశములో 2 ముఖ్యమైన విధానాలున్నాయి. మొదటి విధంలో విద్యార్థులకు గణితంలో ముఖ్యమైన కూడుట, తీసివేయుట, భాగహారించుట, హెచ్చించుట, మొదలైనవి చేసే శిక్షణనివ్వడం. రెండవదిగా లెక్కలలోని మెళకువలను అనుదిన సమస్యలలో మరియు పని విషయాలలో వాడి, చిక్కులు పరిష్కరించుటకును, మరియు అనుదిన కార్యక్రమాలలో ఉండేట్లు అవసరమైన శిక్షణ నివ్వవలెను. భాగహారించడం, కూడడం, తీసివేయడం, హెచ్చించడం, డబ్బు ఖర్చుచేయడం, సమయాన్ని గుర్తించడం, కొలతలను చెప్పడం, మొదలైనవన్ని గణిత శిక్షణా కార్యక్రమములోని ముఖ్యమైన విషయాలు.

***184. నాబిడ్డ 1 నుండి 100 వరకు లెక్క పెట్టగలడు, అయితే రూములో కూర్చుని ఉన్న ఐదుమందిని లెక్క పెట్టలేడు. ఎందుకని యిలా అవుతుంది?***

మానసిక వైకల్యముగల పిల్లల్లో యిది చాలా సాధారణమైన సమస్య, వీరు తమ తెలివి తేటలను యితర కొత్తపనులకు మార్చుకోలేరు. కనుక బిడ్డ 1 నుండి 100 వరకు అక్షర జ్ఞానము లేకుండా వల్లెవేయడం మాత్రం నేర్చుకున్నపుడు అర్థవంతంగా 5 వరకు లెక్క పెట్టలేడు. బిడ్డ అర్థవంతమైన చదువును నేర్చుకోవడం అవసరము, శిక్షణపొందిన ప్రత్యేక ఉపాధ్యాయుని సంప్రదించవలెను.

***185. నా బిడ్డ దుకాణం నుండి సరుకులు తేగలడు,కాని సరిగా చిల్లర డబ్బులు తీసుకొని రాలేక పోతున్నాడు. దీనికి అవసరమైన శిక్షణను యివ్వవచ్చా?***

సరైనశిక్షణ, అవకాశాలు మరియు బడిలోను, ఇంటిలోను పొందిన అనుభవాలు చూసి నేర్చుకొని మానసిక వికలాంగత గల బిడ్డ సరిగా నడచుకొంటాడు. ఐనా కూడ

కొందరు పిల్లలు వారికున్న బుద్ధిమాంధ్యత యొక్క తీవ్రతనుబట్టి కొంత మేరకే డబ్బు ఉపయోగించాల్సిందిగా నియమం ఉండాలి. ఏమైనప్పటికీ మనోవైకల్యం గల వారిని వారి అభివృద్ధికై మార్గాలు చూపి వాటి ద్వారా వారు స్వతంత్రంగా ఉండటానికి ప్రోత్సాహపరచడం చాల అవసరము. ఐనా మానసిక వికలాంగులకు డబ్బు ఉపమోగించేందుకు యిచ్చే శిక్షణ ఎంతమేరకంటే లెక్కించడము, నాణాలు గుర్తుపట్టడము మరియు కూడడం, తీసివేయడంలాంటి ముఖ్య విషయాలను నేర్పించవచ్చు, వీటిని తర్వాత విద్యాలయాల్లో నేర్పించేది కాకుండా ముందుగానే నేర్పించవచ్చును.

ఉదా॥ ఒక క్యాలికులేటర్‌ని ఉపయోగించడం ద్వారా విద్యార్థి కూడికలు, తీసివేతలకు సంబంధించిన, బస్‌లో చార్జి యివ్వడం, దుకాణానికి వెళ్ళి అవసరమైన నాణాలివ్వడం, సరుకులు కొనితేవడంలాంటి విషయాలన్నింటిలోను ఉపయోగపడును. దీనికి అవసరమైన సలహాలకోసం ప్రత్యేక శిక్షకుని సంప్రదించవలెను.

***186. నా బిడ్డ సమయాన్ని గుర్తించి చెప్పలేకున్నాడు, ఈ విషయంలో శిక్షణను యివ్వవచ్చా?***

మనోవైకల్యం గల బిడ్డ సమయాన్ని చెప్పగలిగేది అతనికున్న వైకల్యం యొక్క తీవ్రతను స్వభావాన్ని, శిక్షణా విధానాన్ని మరియు నేర్చుకొనేందుకు అతనికున్న అవకాశం మొదలైన విషయాలన్నిటి మీదా ఆధారపడి ఉంది. దీనికి తోడుగా కొన్ని విషయాలు సమయాన్ని చెప్పడానికి ఈ క్రింద చూపబడినట్లు సహాయపడ్తాయి.

- 1 నుండి 60 వరకు అర్థవంతంగా లెక్కబెట్టడం, (డిజిటల్ వాచ్‌ని ఉపయోగించడంతో సహా),
- 1 నుండి 60 వరకు అంకెలు చదవడం,
- 5 నుండి 55 వరకు అర్థవంతంగా లెక్కబెట్టడం, శిక్షణ పొందిన ప్రత్యేక ఉపాధ్యాయుని సలహాల కోసం సంప్రదించవలెను.

*187. మానసిక వికలాంగత గలవారు వ్రాయడం నేర్పించేముందుగా ప్రాథమిక శిక్షణ అవసరమా?*

మనోవైకల్యం గల బిడ్డకు వ్రాయడం నేర్పించేముందుగా వ్రాయడానికి అవసరమయ్యే ప్రాథమిక శిక్షణను యివ్వడం చాలా అవసరము. చదువుటకు ముందుగా ముఖ్యంగా యివ్వాలిసిన మెళుకువలు :

- పనికి అవసరమైన చూపు మరియు చేయికదలికలతో సమన్వయం,
- కదలికలలో సమన్వయము (నడవడానికి మరియు పట్టుకోవడానికి),
- పైన క్రింద, ఎడమ - కుడి మొదలైన సామాన్యమైన తెలివితేటలు.

*188. వ్రాత మెళుకువ క్రింద ఏమేమి నేర్పిస్తారు?*

వ్రాయడంలో నైపుణ్యాన్ని సంపాయించడం అనేది బుద్ధి సంబంధమైన సామర్థ్యము మీద ఆధారపడి ఉంటుంది. మానసిక వైకల్యం కలవారు వ్రాయడానికి యిచ్చే శిక్షణా నైపుణ్యం సంపాదించినందున అది వారి ప్రతిదిన జీవితములోని పనులలో సహాయం చేయడానికి గట్టిగా దోహదం చేస్తుంది. పేరు, అడ్రసు వ్రాయడం, చెక్కులు భర్తీ చేయడం, ఉద్యోగము కోసం అర్జీ, స్నేహితులకు ఉత్తరం మరియు సెలవు చీటి వ్రాయడం మొదలైనవి దీని క్రిందకు వస్తాయి.

*189. సామాన్య విషయానికి సంబంధించిన ఊహ యిచ్చే శిక్షణలో ఏమేమి ఉంటాయి?*

భావము విషయంలో యిచ్చే శిక్షణలో జతకలపడం, వేరు చేయడం, రంగు, పరిమాణం, లింగ వివక్షత, ఆకారం మొదలైనవన్నీ వస్తాయి. కాన్వెంట్‌లో శిక్షణ యొక్క ముఖ్యోద్దేశం రోజువారి కార్యక్రమాలలో ఉపయోగపడడం, అంటే మానసిక వికలాంగత గల బిడ్డ తన ప్రతిదిన జీవితంలో ఉపయోగించుకునేట్లు ఉండాలి.



ఫంక్షన్‌లో విద్యాబుద్ధులు రోజువారి కార్యక్రమములలో ఉపయోగ పడాలి.

***190.** నా బిడ్డ టి.విలో చూసిన సినిమా కథను జ్ఞాపకముంచు కోగలడు, కాని ఎక్కాలు చెప్పడానికి కష్టపడ్తాడు. ఎ ందుకిలా జరుగుతుంది?*

పైన చెప్పిన నేర్చుకొనే పరిస్థితులలో 2 రకాలైన భావనలు యిమిడి ఉన్నాయి. టి.విలో సినిమా చూడడము వాస్తవము, అర్థవంతమైన భావన, మరి ఎక్కాలు నేర్చుకోవడం అనేది ఒక ప్రత్యేకమైన భావన, మనోవైకల్యంగల పిల్లలు వాస్తవము, అర్థవంతమైన భావనను, ఏదైతే వారు సూటిగా చూచి అనుభవించగలరో వాటిని గ్రహించగలరు. వీరు ఏ విషయాలైన తమ అనుభవపూర్వకంగా తెలుసుకుంటారో ఆ విషయాలకన్న ఊహించి అర్థం చేసుకోవాల్సిన విషయాలను నేర్చుకోవడం కష్టమౌతుంది.

***191.** మా బిడ్డకు చదవను, వ్రాయను నేర్పించేందుకు ఎప్పుడు కూర్చున్నా, వాడు ఏడ్వడం, పుస్తకాలు చించడం మొదలెడ్తాడు. వాడి సహకారము పొందదం చాలా కష్టంగా ఉంది. ఈ విషయంలో ఏమైన చెయ్యడానికి వీలుందా?*

మీరు చదవమని, వ్రాయమని అడిగిన వేంటనే ఏడ్వడం లేక పుస్తకాలు చించడంలాంటి పనులు ఎందుకు చేస్తున్నాడనే దానికి చాల కారణాలున్నాయి. ఇద్దరి పిల్లలలో ఏడ్వడం, పుస్తకాలు చించడంలాంటి సమస్యఒకటే అయినప్పటికీ కారణాలు వేరుగా ఉండవచ్చు, సమగ్రమైన రోజు వారి కార్యక్రమము లేక ప్రవర్తన యొక్క విశ్లేషణ ముందుగా తెలుసుకోవడం చాలా అవసరము. ఈ క్రింద యిచ్చినటువంటి విషయాలలో ఒకటో, రెండో వచ్చే అవకాశాలు ఉన్నాయి.

- మీరు మీ బిడ్డ ఏం చదవాలని కోరుకుంటారో దానిపై తనకి శ్రద్ధ లేకపోవడం,
- చెప్పినపని చేయడానికి చాలా కష్టంగా గాని, చాలా సులభంగా గాని ఉండడం,
- ఎక్కడైతే మీరు శిక్షణ యిస్తున్నారో ఆ స్థలము తగినట్లుగా లేకపోవచ్చు, అంటే ఎక్కువ శబ్దంగా గాని లేక ఎక్కువ మంది మనుషులతో కాని ఉండడం,

- సాధారణముగా ఏడ్వడం, చించడం చేయగానే, ఆపమని పీరు చెప్పడం వల్ల ఏడ్వడం, చించడం ఎక్కువ చేయడానికి నేర్చుకుంటారు,
- ఏడ్వడం, పుస్తకాలు చించడం మొదలుపెట్టగానే పని ఆపేసి ఆ సమయంలో ఆడుకోడానికి లేక తన కిష్టమైన పనులను చేయడానికి యిష్టపడుతుంటారు,

  బిడ్డకు ఎక్కువ శ్రమ యివ్వడం, గద్దించడం, సరైన సలహా యివ్వలేకపోవడం, శిక్షణా సమయంలో ప్రోత్సాహకరమైన బహుమతులను యివ్వలేక పోవడం మొదలైన శిక్షణావిధానాలు సరియైనవి కాకపోవడం.

ముందు ముందు రాబోయే సమస్యలను పరిశీలించి సరిదిద్దుటకు మనస్తత్వవేత్తనుగాని ప్రవర్తనా లోపాలను సరిదిద్ద గలిగిన ప్రత్యేక శిక్షకునిగాని సంప్రదించవలెను.

## NOTES

# 9

## తీరిక సమయము

మానసిక వికలాంగత గల వారికి వారి యొక్క తీరిక సమయాలను వినియోగపర్చు కొనుటకు అవసరమైన చాకచక్యము పలుమార్లు లేకుండా ఉంటుంది. రోజులో శిక్షణా కార్యక్రమము కొద్ది సేపే కనుక మిగిలిన సమయమంతా వారికి చేయడానికి ఏమీ ఉండదు. కాబట్టి మానసిక వికలాంగుల జీవితంలో పనిలేని సమయం అనేది ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించుకొన్నది. తీరిక వేళలలో వీరికి వారు చేయలేని, కష్టమైన పని జాగ్రత్తగా చేయుటకు ప్రోత్సాహపర్చాలి. మానసిక వికలాంగత గల వ్యక్తులకు ఉపయోగకరమైన కార్యక్రమాలను చేయుటకు, వారి తీరిక వేళల్ని ఎలా వినియోగపర్చుకోవాలో నేర్పుటకై వారికి శిక్షణ యివ్వాల్సిన అవసరము ఎంతైనా ఉంది.

ఈ అధ్యాయంలో మానసిక వికలాంగత గల వారికి వారి తీరిక వేళల్ని ఎలా ఉపయోగపర్చుకోవాలి? అనే విషయాలపై తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు జవాబులుంటాయి.


నేను మరేదైనా చానల్ చూడవచ్చా?
మీరు రోజంతా టి.వి చూడడం నాకు చాల విసుగ్గా ఉంది. ఇంకేమైనా చేయ కూడదా?
అమ్మా గోపాల్ నన్ను క్రికెట్ మాచ్ చూడనివ్వడం లేదు. కార్టూన్ బొమ్మలనే చూడాలని పట్టుపడుతున్నాడు.
నేనేం చేసేది? గోపాల్! నీతో విసిగిపోతున్నాను. అక్కడి నుండి లేచి వెళ్లు.
గోపాల్‌నెందుకు నిందిస్తావు. యిది వాడి తప్పు కాదు. చేసేందుకు వేరేమి పనిలేదు. అలా ఇతర పనులు చేసేందుకు నీవు శిక్షణను యిచ్చినట్లైతే ఆ పనులు చేస్తాడు.

*192. తీరిక సమయం అంటే ఏమిటి? మానసిక వికలాంగత గల వారికి తీరిక సమయం అవసరముందా?*

పని లేకుండా ఉండటాన్ని తీరిక సమయం అని అనవచ్చు. ఈ సమయంలో తమకు యిష్టపడే పనులను ఎవరైనా చేసుకొంటారు. తీరిక వేళల్లో చేసే పనులను ఒంటరిగా గాని యితరులతో గాని కలిసి చేసుకోవచ్చు. తీరిక సమయం, మనో ఉల్లాసం అనేవి యితరులకు ఎంత అవసరమో, మనోవైకల్యం గలవారికీ అంతే అవసరము.

తీరిక సమయం ఒక వ్యక్తి యొక్క మానసిక అభివృద్ధికి, పరిణీతికి సహాయం చేయడంలో ఎంతో సృజనాత్మకమైన పాత్రను పోషిస్తుంది. ఈ తీరిక సమయాలలో కొన్ని అవసరమైన నేర్పరితనాలు సాంప్రదాయకంగా బడి సమయం తర్వాత స్నేహితులతోను, కుటుంబ సభ్యులతోను కలిసి సంతోషకరంగా గడుపుతారు.

*193. మామూలు వ్యక్తులు వారి తీరికవేళల్లో ఏంచేయాలనేది ఆలోచించుకొంటారు. మనోవైకల్యం కలవారు కూడా ఈ విధంగా చేయగలుగుతారా?*

తీరిక సమయాల్లో చేసే పనులలో, క్రమబద్ధమైన తర్ఫీదు లేకుండా శిక్షణ ఎంతవరకు యివ్వాలనేది వైకల్యం యొక్క తీవ్రతపై ఆధారపడి ఉంటుంది. అంటే వైకల్యం తక్కువగా ఉండేవారి కంటే ఎక్కువగా ఉండేవారికి ఎక్కువ శిక్షణ యివ్వాల్సిన అవసరం ఉంటుంది.

*194. "పనిలేని మెదడు దెయ్యాల కర్మాగారము " మానసిక వికలాంగత గల వ్యక్తులను ఎప్పుడూ శిక్షణాకార్యక్రమాల ఒత్తిడిలోనే ఉంచడం అవసరమా?*

మనో వైకల్యం గలవారికి వారి తీరిక సమయాలలో ఏ విధంగా సంతోషంగా ఉండాలో నేర్పించి సహాయం చెయ్యాల్సిన అవసరం చాలా ఉంది. వీరు ఎప్పుడు ఎదో ఒక పనిలో నిమగ్నమై ఉండడం మంచిది. అయితే ఏదో ఒక పని ఒత్తిడిలో వారిని ఉంచాలని కాదు. తీరిక వేళల్లో చేసే పని ఆ వ్యక్తికి సంబంధించినదిగా ఉండాలి.

తీరికవేళల్లో చేయాల్సిన ప్రతి పని ఆ బిడ్డ యొక్క యిష్టప్రకారము మరియు అవసరాలను బట్టి కార్యక్రమాన్ని ఒక దాని తర్వాత ఒకటిగా అంటే అంచెలంచెలుగా నేర్పించాలి.

***195. మానసిక వికలాంగత గల వారందరూ తీరిక వేళల్లో చేసే కార్యక్రమాలలో గడపవచ్చునా?***

మానసిక వికలాంగత గల వారు చాలమంది తీరిక సమయాలలో చేసే పనులలో పాల్గొనవచ్చు. అయితే తీరిక వేళల్లో చేసే పనులలో వారు పాల్గొనడం అనేది వైకల్యం యొక్క తీవ్రతపై ఆధారపడి ఉంటుంది. బడిలోను, ఇంటిలోను, వారికిచ్చే సరైన శిక్షణ, పొందే అనుభవాలు మరియు వారికున్న అవకాశాలతో ఆ వ్యక్తి సంతోషంగా ఉండటానికి మరియు తనకు తృప్తిని, ఆనందాన్నిచ్చే పనులను చేయడానికి నేర్చుకొంటారు.

***196. మానసిక వికలాంగత గల వారికి తీరికవేళల్లో చేసే పనులను బోధించుటలోని ఉద్దేశమేమి?***

మనో వైకల్యం గల వారికి తీరిక వేళల్లో చేసే పనులపై బోధన చాలా ముఖ్యమైనది. ఎదుకంటే వారికి తీరిక సమయం చాలా ఎక్కువగా ఉంటుంది. రోజులో కొద్దిసేపు మాత్రమే విద్యాబోధనలో పాల్గొంటారు. మిగిలిన సమయమంతా చేయడానికింకేమి పని ఉండదు. ఈసమయాన్ని పూరించడానికి ఉత్పాదకమైన పనులు మొదలెట్టాలి. తీరిక సమయాల్లో చేసే పనులు ముఖ్యం కనుక ఆటలు, వేరే కార్యక్రమాలను ప్రోత్సాహపర్చాలి. దీని ఉద్దేశమేమంటే మనో వైకల్యం గలవారు స్వతంత్రంగా ఆడుకొనుటకు గాని, తనలాగే సమయం దొరికినపుడల్లా వారి కిష్టమైన పనులను చేసుకొనుటకు తయారుగా ఉన్న వేరొకరితో గాని కలిసి పనిచేయుటకు బోధించాలి. యింకా తీరిక సమయాన్ని సద్వినియోగపర్చుకోవడం వలన శారీరకంగాను, సామాజికంగాను, భాషను నేర్చుకొనే విషయంలోను అభివృద్ధిని చూడవచ్చు.

**197. మానసిక వికలాంగత గలవారు సాధారణంగా యిష్టపడే యితర కార్యక్రమాలేవి?**

మానసిక వికలాంగత గలవారు తీరిక సమయాల్లో క్రొత్తరకమైన పనులను చేసి ఆనందిస్తారు. ఏమైనప్పటికి తీరిక వేళల్లో చేసే కార్యక్రమాలందు వారు పాల్గొనడం అనేది ఆ వ్యక్తికున్న వైకల్యము యొక్క తీవ్రత, తీసుకొన్న శిక్షణ, అవకాశాలు మరియు అతను పొందిన అనుభవాలపై ఆధారపడి ఉంటుంది.

తీరిక సమయంలో గడపడం అంటే యితరుల ఆట, పాట, నాట్యము మొదలైనవి చూస్తూ తాను కూడ ఆ పనులలో పాల్గొనడం, మామూలుగా కథ చదవడం కోసం మాగజైనులోని పేజీలు తిప్పడం లేక మాట్లాడడం, మనమే విధముగా మన తీరిక సమయాన్ని వినియోగపరచుకొంటామనేది కూడ మనం నేర్చుకొన్న అనుభవాల ఫలితమే అని అర్థం చేసుకోవడం చాల అవసరము, చాలమంది మానసిక వికలాంగులు తేలిగ్గా టి.వి. / రేడియోలకు దగ్గరవుతారు. కనుక వారు వాటికి అంటుకుపోతారు. యింకా వీరు సరైన శిక్షణతో ఈత, గుఱ్ఱపు స్వారి, వివిధములైన సంగీత సాధనాలు ఉపయోగించడం, పెయింటింగ్, డ్రాయింగ్,ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్ ఆడడం, వంటచేయడం, మరియు అన్ని రకాలైన కార్యక్రమాలలో పాల్గొనడాన్ని నేర్చుకుంటారు.

**198. తీరిక వేళల్లో చేసే పనుల ద్వారా కూడ విషయాల్ని నేర్చుకొనే విధంగా చేయాలా?**

తీరిక వేళల్లో చేసే పనుల ద్వారా కూడ మనోవైకల్యం గల వారికి భాష, శారీరక, సామాజిక మరియు ఇంటి పరికరాల విషయంలో అభివృద్ధి పొందుటకై క్రొత్త విషయాలను నేర్చుకొని, ఆచరణలో పెట్టుటకు తీరిక సమయాలలో మరియు మానసిక ఉల్లాసం కలిగించే పనులలో పాల్గొనడం అనేది మంచి పద్ధతులలో ఒకటి. ఏమైనప్పటికి, చాలముఖ్యంగా వివరించేదేమంటే వారున్న బలమైన స్థితిని, పొందిన ఫలితాల నుండి వారు ఆచరించిన పనులను బట్టి చెప్పవచ్చును. యింకను తీరిక

సమయమంటే విశ్రాంతి సమయమనే విషయాన్ని మరచిపోకుడదు. నేర్చుకోవాల్సిందిగా బలవంతం చేయకుండా వారికి యిష్టమైన పనిలో పాల్గొనేటట్లుగా ఉండాలి.

*199. మానసిక వైకల్యం గలవారికి తీరిక వేళలలో కలుగు కొన్ని వ్యతిరేకమైన ప్రవర్తన లేవి?*

మానసిక వికలాంగులైన వారికి వారి తీరిక సమయాలలో చేయుటకు తగిన పనులు లేనందువలన వారికిష్టమైన అంగీకరించదగిన పనులలో పాల్గొంటారు. సాధారణంగా చెప్పే ప్రవర్తనలోని సమస్యలు ఏవంటే శరీరాన్ని త్రిప్పడం, చేతులు నలుపుకోవడం మొదలైన స్వయం హాని కలిగించే పనులు. యింకా గమనించాల్సిందేమంటే మనోవికలాంగత గల వారికి సరైనటువంటి తీరికవేళల్లో చేసే పనులు నేర్పించినట్లైతే వారికున్న అంగీకరించలేని పై ప్రవర్తన కూడ క్రమేణ తగ్గుతుంది.

*200. మానసిక వైకల్యం కలవారికి వివిధరకములైన కార్యక్రమాలను నేర్పి సంతోషపెట్టడంలో తల్లిదండ్రుల పాత్ర ఏమిటి?*

మానసిక వికలాంగులైన వారిని తీరిక వేళలందు చేసే కార్యక్రమములలో వారి నైపుణ్యాన్ని పెంచి అభివృద్ధి పరచుటకు తల్లిదండ్రులు / కుటుంబము పాల్గొనుట చాల ముఖ్యము. తల్లిదండ్రులు, తోడబుట్టినవారు, అవ్వ తాతలు, బిడ్డ తీరికవేళలందు చేయుపనులలో పాల్గొనడం అనేది ఇంట్లో చాలా సాధారణంగా జరుగుతుంది. తల్లిదండ్రులు, తోడబుట్టిన వారు యింకా యితర కుటుంబ సభ్యులు మనోవైకల్యం కలవారు ఏ పనులను యిష్టంగా చేస్తారో, ఆ పనులను చేయుటకు సహాయపడ్తారు.

***201. తల్లిదండ్రులు మనోవికలాంగులైన వారిపిల్లల తీరిక వేళలలో చేయుపనులను గురించి ఏ విషయాలపై ఆలోచించాల్సిన అవసరముంది?***

తల్లిదండ్రులు తమ మానసిక వికలాంగత గల పిల్లల శారీరక, మానసిక పెరుగుదల




సరైన శిక్షణ ద్వారా మానసిక వికలాంగులైనవారు తీరిక సమయాలలో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు.

యిక ఉండదనీ, వారికి శారీరకంగాను, సామాజికంగాను రక్షణ అవసరమని భావిస్తారు. ఈ నమ్మకాల ఫలితం మానసిక వికలాంగులైన వారు తాము చేయదగిన సమాజానికి అంగీకారమైనటువంటి తీరిక వేళలలో చేసే పనులు నేర్చుకొనే అవకాశాన్ని పోగొట్టుతుంది. కనుక ముఖ్యంగా తెలుసుకోవలసిందేమంటే తల్లిదండ్రులు విశాల హృదయంతో మానసిక దుర్భలురైన తమ పిల్లలు ఎక్కడైతే తీరికవేళలో నేర్చుకొనేందుకు అవకాశాలున్నాయని తెలిస్తే వారికి ఆ విధంగా అభివృద్ధి చేందుటకై ప్రోత్సాహించాలి.

***202. తల్లి దండ్రులు మానసిక వికలాంగులను మామూలు వ్యక్తులతో స్నేహం చేయడానికి ప్రోత్సహించాలా?***

వీలైనంత వరకు మానసిక వికలాంగులను మామూలు వ్యక్తులతో స్నేహంగా ఉండుటకు ప్రోత్సాహించవలెను. ఆ విధంగా కలిసి ఉండటం వలన వారి వ్యక్తిత్వ వికాసం పెరగడం తద్వారా సంఘంలో వారి ఉనికికి తోడ్పడుతుంది.

***203. మానసిక వికలాంగత గల బిడ్డ తల్లిదండ్రులుగా మాకు, పాఠశాల వదిలిన తర్వాత మరియు సెలవు దినాలలో మా పిల్లల్ని సంభాళించడం కష్టంగా ఉంది. ఏం చేయాలి?***

ఈ విషయమై మీకు సూచించేదేమంటే బిడ్డ యొక్క టీచరును కలిసి తీరికవేళలలో చేయుపనుల శిక్షణను విద్యాబోధనా పద్ధతులతో కలిపి చేయు విషయమూ చర్చించాలి. తీరిక వేళలలో చేయు క్రొత్తపనులు, స్కూలులోనేర్పించే కార్యక్రమాలవలె ఇది బిడ్డ నేర్చుకొనుటకు సహాయపడుతుంది. యింకా బిడ్డకు ఉపయుక్తంగా కూడ ఉంటుంది.

***204. మానసిక వికలాంగులైన వారికి ప్రత్యేక పాఠశాలలు తీరిక వేళలందు చేయు కార్యక్రమాలను ఏమైనా ఏర్పటు చేసిందా?***

దేశములో ఉన్న ఎక్కువ ప్రత్యేక పాఠశాలలందు తీరిక వేళలందు చేసే కార్యక్రమాలను

కేటాయిస్తారు. ఎక్కువ పాఠశాలలు ప్రత్యేక ఒలింపిక్స్‌లలో పాల్గొంటాయి, యింకా కొన్ని ప్రత్యేక పాఠశాలలో సంగీతం, డాన్సు, డ్రామా మరియు చిత్రలేఖనము మొదలైన వాటిని కూడ యిస్తుంది.

*205. స్పెషల్ ఒలింపిక్స్ అంటే ఏమిటి?*

స్పెషల్ ఒలింపిక్స్ అనే సంస్థను శ్రీమతి యూనిస్ కెన్నడీ శ్రీవర్ 1968 సం.లో జోసఫ్. పి. కెనడీ జూనియర్ ఫౌండేషన్ ఆధ్వర్యములో స్థాపించారు. ఈ సంస్థ ముఖ్యపని యేమిటంటే మానసిక వికలాంగత గల వ్యక్తులకు అంతర్జాతీయ ఆటల పోటీలను ప్రతి 4 సంవత్సరములకు ఒకసారి నిర్వహించడం, భారతదేశంలో ఈసంస్థ యొక్క పనులను స్పెషల్ ఒలింపిక్స్ ఇండియా అనే ఒక ట్రస్ట్ బెంగుళూర్ నుండి చూస్తుంది.

*206. స్పెషల్ ఒలింపిక్స్ యొక్క ఉద్దేశమేమిటి?*

మానసిక వికలాంగత గల వారికి స్పెషల్ ఒలింపిక్స్ ఒకే స్థలమందు ఒకరితో ఒకరు కలిసి ఆడుటకు, పోటీపడుటకు, వారియొక్క నేర్పును ప్రదర్శించుటకు, పరీక్షించుకొనుటకు అవకాశాన్ని కలిగిస్తుంది. స్పెషల్ ఒలింపిక్స్ మానసిక వికలాంగత కలవారు పోటీ పడి గెలవడంలోని సంతోషాన్ని పొందే అవకాశాన్ని కలిగిస్తుంది. ఇది మానసిక వికలాంగుల గ్రూపులను కలుపుగోలు తనంతోను, పోటీపడే తత్వంతోను కలుసుకొనుటకు కూడ అవకాశాన్ని కలిగిస్తుంది.

*207 స్పెషల్ ఒలింపిక్స్ లో ఎవరు పాల్గొనవచ్చు?*

ఈనాటికి మొత్తము 16 గుర్తింపు పొందిన మరియు 6 గుర్తింపు పొందని డెమాన్‌స్ట్రేషన్ ఆటలలో పోటీలు నిర్వహించుచున్నవి. మానసిక వికలాంగత గల ఏఆటగాడైన పోటీలలో పాల్గొనవచ్చును.

- ఆటలకు సంబంధించిన ప్రత్యేక నియమ నిబంధనలను పాటించ గలగాలి.
- ఆటలకు సంబంధించిన ప్రత్యేక శారీరక కదలికలను చూపించగలగాలి.

- మానసికంగా తను వేరే ఆటగాడితో పోటీపడ్తున్నాడనేది తెలిసి ఉండాలి.

అయితే ఎక్కువ శారీరక వైకల్యం కలిగి ఉండి ఈ స్పెషల్ ఒలింపిక్స్‌లో పాల్గొనలేని వాళ్లకొరకు స్పెషల్ ఒలింపిక్స్ శరీర కదలికలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనవచ్చు. ఈ విషయమై మీకు దగ్గరలో ఉన్న స్పెషల్ ఒలింపిక్స్ లో ఉన్న ఆఫీసర్స్‌ను సంప్రదించాలి.

***208. మానసిక వికలాంగత గల 18 సంవత్సరముల నా బిడ్డ హిందీ సినిమాలు చూచుటకు చాల యిష్టపడతాడు.అతని కొరకు మేము వీడియో కాసెట్స్‌క్రమం తప్పకుండా తెస్తుంటాము. నేను చేస్తున్నది మంచిపనే అంటారా?***

ఏ విషయంలోను అతి అనేది మంచిదికారు. దీనివలన మీకుమారుడు వీడియోలు చూచి సముచితం కాని ప్రవర్తన నేర్చుకొని ఆ విధంగా నడచుకోవడం జరగవచ్చు. అప్పుడు దాన్ని నిభాయించడం చాల కష్టం అవుతుంది. అంతేకాకుండ అది మీ బిడ్డ దృష్టిపై కూడ దెబ్బతీస్తుంది. మీ కుమారుడికి వివిధమైన తీరిక వేళల్లో చేయుపనులను చూపడం మంచిది. ఈ విషయంలో శిక్షణపొందిన ఉపాధ్యాయుడు మీకు సహాయము చేయగలడు.

***209. మానసిక వికలాంగత గల వారు తీరికవేళలలో చేయు కార్యక్రమాలలో మామూలు వ్యక్తులతో పాటు కాలక్షేపము చేయాలంటే ఎక్కువ సహాయం అవసరమా?***

శారీరక, మానసిక వికలాంగత వలన మానసిక వికలాంగత గలవారు తప్పనిసరిగా మామూలు వ్యక్తులతో కాలక్షేపం చేయుటలో సహాయము అవసరము. మానసిక వికలాంగులు వారి అవసరాలకు అనుగుణంగా మార్చుకున్న పరికరాలను ఉపయోగించి వారు కాలక్షేపం చేయడానికి తోడ్పడాలి. అలా అని వారిని మిగతా వారితో దూరంగా ఉంచడం మంచిది కాదు.

***210. మానసిక వికలాంగులైన వారిని ఒక్క రోజులో తీరిక సమయాలలో కాలక్షేపం***

*చేయుటకు ఎంత సమయం కేటాయించాలి?*

"ఎక్కువ పని, తక్కువ ఆటలు రోహిత్‌ని మొద్దబ్బాయిగా మారుస్తుంది."

ఆటలు లేకుండా వట్టి పని మాత్రమే చేయడం మామూలు పిల్లలకు ఏ విధంగా మంచిది కాదో మానసిక వికలాంగత గలవారికి కూడ మంచిదికాదు. వీరి కాలక్షేపం కోసం కొంత సమయాన్ని కేటాయించాలి. అయితే ఆ కేటాయించే సమయాలు ఒకపని చేసిన తర్వాత యివ్వడం వలన కాలక్షేపం యొక్క విలువను, ఎప్పుడు పనిచేయాలనేది అర్థం చేసుకోడానికి సహాయము చేస్తుంది.

*211. మానసిక వికలాంగత గల వారికి తీరికవేళలలో చేయాల్సిన కార్యక్రమాలను రూపొందించి నిర్వహించుటకు స్వచ్ఛంధ సంస్థలేమైనా ఉన్నాయా?*

మానసిక వికలాంగుల కొరకు తీరిక సమయాలలో కార్యక్రమములను నిర్వహించునటువంటి ప్రత్యేకమైన సంస్థలు ఏమీ లేవు. ఏమైనప్పటికి, చాల తల్లిదండ్రుల సంఘాలు, ప్రభుత్వేతర సంస్థలు, ప్రభుత్వ కార్యక్రమములు ప్రత్యేకంగా సెలవు రోజులలో నిర్వహిస్తున్నవి. వారు సాధారణంగా తీరిక సమయాలలో పెయింటింగ్ చేయడం, పాటలు పాడడం, డాన్సు చేయడం, బండిలాగడం మరియు వేసవి కాంపులు మొదలైన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాలు మానసిక వికలాంగత గల వారి కొరకు గాని, వారితోడబుట్టిన వారితోను మరియు ఇతర మామూలు పిల్లలతో కలిసి గాని నిర్వహిస్తారు. ఏది ఏమైనప్పటికి అలాంటి కార్యక్రమాలను వీలైనంతవరకు ప్రోత్సహించాల్సిన అవసరము ఎంతైనా ఉంది.

## NOTES

# 10

# జీవనోపాధి

భారతదేశం లాంటి పేద దేశాలలో ప్రజాసంక్షేమ పథకాలు మామూలుగానే తక్కువగా ఉంటాయి. అటువంటప్పుడు ఏ వ్యక్తైనా తన రోజు వారి పనులపై ఆధారపడ్తున్నపుడు అతని తల్లిదండ్రులకు చింత సహజంగానే ఎక్కువగా ఉంటుంది. మానసిక వికలాంగులకు శిక్షణా సదుపాయాలు పెరుగుతున్న ఈ తరుణంలో మానసిక వికలాంగ వ్యక్తుల శక్తి, సామర్థ్యాలను సంఘంలోకూడ ఒప్పుకుంటూ వస్తున్నారు. మానసిక వికలాంగత గల వ్యక్తుల వృత్తి విద్యలలో ఎదుర్కొనవలసిన సమస్యలు చాలా ఉన్నప్పటికి ఈ విషయంలో ముందంజ వేయడం చాల అవసరము. వృత్తి వలన మానసిక వికలాంగులకు పోషణ యివ్వడం మాత్రమే కాకుండా యితరులతో కలిసి మెలిసి జీవించుటకు ఆస్కారముంటుంది. దీని వలన తన స్వశక్తి మీద నమ్మకం ఏర్పడడం తద్వార సంఘానికి మేలును కలుగచేస్తుంది. ఈ అధ్యాయంలో వృత్తి విద్యా శిక్షణ, పని, మరియు ఉద్యోగము వంటి విషయాలకు జవాబులు ఉంటాయి.


నాకీ రోజు పనికి వెళ్ళాలని లేదు.
నీకు అక్కడికెళ్ళడం యిష్టమనుకుంటాను, పేకింగ్ పని చాల బాగా చేస్తావు.
వాళ్ళు నాకు డబ్బు యివ్వడం లేదు, నేను ఏమీ కొనుక్కోలేక పోతున్నాను. చేసిన పనే చేసి అలసి పోతున్నాను.
ఇంట్లో నుండి డబ్బులు తీసికెళ్ళొచ్చు కదా!
నాకు స్వంతంగా డబ్బు సంపాదించి, ఆ డబ్బుతో నీకు చీర కొనాలని ఉంది.
నీవు చెప్పింది నేను విన్నాను. ఏం చేయ్యాలో చూస్తాను. మనం రమేష్ టీచర్‌తో ఈ విషయం చర్చిద్దాము.
రమేష్ యజమానిని అతను చేసే పనికి డబ్బు చెల్లించమని అడగడం మంచిదని నా ఉద్దేశము.

*212. మానసిక వికలాంగ వ్యక్తులు తప్పని సరిగా పనిచేయాలా?*

ఒక వ్యక్తి యొక్క విలువ చాలాసార్లు సమాజానికి అతను / ఆమే యిచ్చే తమవంతు సహకారం మీద ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో మానసిక వికలాంగ వ్యక్తులకు ఒక పనిద్వారా సంఘానికి తోడ్పడటానికి సహాయం చేస్తే అది అతని విలువను పెంచుతుంది. ఒకపని ద్వారా నైపుణ్యం పెంచుకోవడమే కాకుండా మిగతా వ్యక్తులతో సంబంధాల ద్వారా స్వశక్తిమీద నమ్మకము, తృప్తి ఏర్పడతాయి. తల్లిదండ్రులు, తోటి పనివారు మరియు యితరులు ఒకపనిని సంపూర్ణముగా పూర్తిచేయడం చూసినపుడే గౌరవము యినుమడిస్తాయి. అందువలన మానసిక వికలాంగ వ్యక్తులు తప్పనిసరిగా పనిచేయాలి. పని ద్వారా ఉద్యోగము, తద్వారా సంపాదన కూడ ఉంటుంది.

*213. మానసిక వికలాంగత గలవారు పనిచేయగలరా?*

మానసిక వికలాంగ వ్యక్తులు అర్థవంతమైన పని చేయుటకు కావలసిన సామర్థ్యం ఉంటుంది. మానసిక వికలాంగత అంటే నేర్చుకోలేకపోవడం, నైపుణ్యత చూపించక పోవడం, పనిచేయలేక పోవడం కాదు. తగిన శిక్షణ యిచ్చినట్లైతే మానసిక వికలాంగత ఎక్కువగా ఉన్నవారు కూడ పనిచేయడం నేర్చుకొని వస్తువులను తయారుచేసి తద్వారా తగిన పారితోషికాన్ని పొందగలిగిన వృత్తిని సంపాదించుకోగలరు.

*214. పని చేయడం ద్వారా మానసిక వికలాంగ వ్యక్తులు స్వంతంగా జీవించగలరా?*

సంఘంలో మానసిక వికలాంగ వ్యక్తులశక్తి సామర్థ్యముల మీద సదభిప్రాయము లేదు. ఎందుకంటే పనిచేసే చోట్లలో పనిచేయడానికవసరమైన కొన్ని అలవాట్లు మరియు నైపుణ్యతను వారు చూపించలేక పోవడం వలన కూడ మానసిక వికలాంగులకు వృత్తి శిక్షణాకార్యక్రమాలు లేకుండా ఉండవచ్చు. దీనివలన

ఎక్కువమంది మానసిక వికలాంగత కలవారు పెద్దగా పారితోషికం లేని పనులలో కనిపిస్తుంటారు. ఐతే యిప్పటికే మానసిక వికలాంగులు పనిచేయగలిగిన నైపుణ్యాన్ని చూపించి ఆ సంపాదన ద్వారా జీవిస్తున్నారు. తల్లిదండ్రులు ఒకేషనల్ రిహాబిలిటేషన్ కౌన్సిలర్ (వి. ఆర్.సి.) లేక ఎంప్లాయిమెంట్ స్పెషలిస్టును (ఉపాధి నిపుణులు) గాని కలిసి సలహా తీసుకోవడం ద్వారా మానసిక వికలాంగులు తమ నైపుణ్యాన్ని ఒక పనిలో ఉపయోగపడే విధంగా చేయగలరు.

*215. మానసిక వికలాంగ వ్యక్తులలో ఎవరికైనా వృత్తి విద్యా శిక్షణ యిచ్చుట మంచిది కాదా?*

వీలైనంతవరకు మానసిక వికలాంగులైన వారికందరికి వృత్తికి సంబంధించిన శిక్షణ యివ్వాలి. కొంతమంది మానసిక వికలాంగులైన వారికి మూర్ఛ, వినికిడిలో లోపము మరియు చూపుకు సంబంధించిన వికలాంగత ఉండటము వలన మానసిక వికలాంగులైన వ్యక్తులు శిక్షణ పొందలేక పోవచ్చును. ఒకేషనల్ రిహాబిలిటేషన్ కౌన్సిలర్ (వి.ఆర్.సి.) ని తల్లిదండ్రులు కలవడం ద్వారా ఈ శిక్షణలకు అవసరమైన అర్హతలకు సంబంధించి సలహాయివ్వగలరు.

*216. తల్లిదండ్రులు మానసిక వికలాంగుడైన తమ బిడ్డకు వృత్తి విద్యను ఎప్పుడు యివ్వాలని అనుకుంటారు?*

మామూలుగా బిడ్డకు 16 సంవత్సరములు వచ్చినపుడు వృత్తి విద్య విషయమై యోచిస్తారు. తల్లిదండ్రులు యింటిలోనే పనులు చేయుటకు చిన్న వయస్సు నుండే అవకాశాన్ని కల్పించాలి. దీని వలన మానసిక వికలాంగుడైన తమ బిడ్డ ఏమాత్రము శక్తి సామర్థ్యం, మరియు బలహీనతలు ఉన్నాయని తెలుసుకొని వృత్తి విద్యా విషయమై యోచించడానికి సహాయము చేస్తుంది. ఒకేషనల్ రిహాబిలిటేషన్ కౌన్సిలర్ ఈ విషయంలో సహాయము చేయగలడు.

*217. మానసిక వికలాంగులైన వారికిచ్చు వృత్తి శిక్షణల గురించి విచారించేటప్పుడు ఏ ఏ విషయాలు ఆలోచించాలి?*

వృత్తి శిక్షణా కార్యక్రమాలు మానసిక వికలాంగులైన వ్యక్తులను ఒక పనికి సంబంధించిన నిపుణత కోసంగాని, సంఘంలో ఉన్న రకరకాలకు సంబంధించిన అనుభవాలను జోడించిగాని తయారుచేస్తారు. వయస్సు ఒక ముఖ్యమైన విషయంగా పరిగణించాలి. ఇది మాత్రమే కాక యింకా కొన్ని విషయాలను పరిశీలించాల్సిన అవసరముంది. అవి ఏమంటే:-

- వ్యక్తి యొక్క శారీరక సామర్థ్యాలు,
- వ్యక్తి యొక్క ఇంద్రియ సామర్థ్యాలు,
- అంతకుమునుపు చేసిన ఏదైన పని విషయం,
- అర్హత మరియు శ్రద్ధ (యిష్టము),
- కుటుంబ చరిత్ర.

*218. వృత్తి విద్యా పునరావాసంలో ప్రత్యేక పాఠశాల నిర్వహించే పాత్ర ఏమిటి?*

మానసిక వికలాంగులైన పిల్లలు ఒక విధమైన పట్టుదలతోను, అవసరముతోను ప్రత్యేక పాఠశాలలో చేర్తారు.వారిలో ఉన్న శక్తి సామర్థ్యాన్ని అభివృద్ధి చేయుటకు ఉపాధ్యాయులు అనుసరించు పద్ధతులు మరియు వారి పనులను స్వయంగా వారేచేసు కొనుటకు శిక్షణ నివ్వడం మొదలైనవి పాఠశాలలో చెప్పే విధానాలు, పాఠశాల వృత్తి విద్యా శిక్షణ ముందుగా కూడ ప్రాథమిక శిక్షణనిచ్చి తద్వారా బిడ్డను వృత్తి విద్యాశిక్షణలో ప్రవేశానికి సిద్ధపరుస్తుంది. ఒక వ్యక్తి ప్రాథమిక శిక్షణనుంచి వృత్తి విద్యా శిక్షణను తీసుకొను వరకు పాఠశాల ముఖ్యపాత్ర వహిస్తుంది.

**219. మానసిక వికలాంగత గలవారు పనిచేయుటకు ముందుగా వారేదైనా**

*విశేషమైన పనిలో ప్రవీణులై ఉండాలా?*

మానసిక వికలాంగత గలవారు ఒక పనిలో చేరేముందు యిచ్చిన సమయాన్ని సద్వినియోగ పర్చుకోవడం (టైముకు రావడం, పని మొదలు పెట్టడం లాంటివి) బోధనను అనుసరించే సామర్థ్యాన్ని కలిగి ఉండడం, పనిలో ఉన్నపుడు తగినంత శుభ్రతను పాటించడం, తనతో పనిచేసే వారితో సరిగా ఉండడం వంటి కొన్ని పనులలో నేర్పు కలిగి ఉండాల్సిన అవసరముంది. ఏమైనప్పటికి ఇది మరీ అంత అత్యావసరము కాదు. ఈ వ్యక్తులలో లోపాలు సరిదిద్దాటానికి ఎన్నో సృజనాత్మకమైన పరిష్కారాలు దొరుకుతాయి. అంతేగాని ఆ లోపాలు వారికివ్వాల్సిన అవకాశాలకు అడ్డంకులు కాకుండా మానసిక వికలాంగులైన వ్యక్తులకు కలిగే అనుభవాలకు దూరం చేయకూడదు. శిక్షణా సమయములో పనిలోని నైపుణ్యాన్ని నేర్చుకొనుటకు గాను వృత్తి విద్యా పునరావాసములో ఉన్న ఉద్యోగుల సహాయము తీసుకొనుట చాల మంచిది.

*220. మానసిక వికలాంగత గల వారు పనిచేయుటకు ప్రవేశించేముందు వారికేమైన ప్రాథమిక శిక్షణ పొందడం అవసరమా? అలాంటి శిక్షణ వారికెక్కడ దొరుకుతుంది?*

పనికి కావలసిన శిక్షణ, ఉండాల్సిన ప్రవర్తన, ఉద్యోగానికి కావల్సిన నేర్పు, మానసిక వికలాంగ వ్యక్తికి త్వరగా నేర్చుకొనుటకు, ఉద్యోగాన్ని నిలుపుకొనుటకు ముందుగా శిక్షణ అవసరము. ఏమైన్నప్పటికీ అ వ్యక్తికి ముందుగా శిక్షణ లేకుంటే, శిక్షణ యిచ్చిన తర్వాతే పనిలోపెట్టడం మంచిది. పనిచేస్తున్నపుడు మంచి ఫలితాలనివ్వడానికి శిక్షణ నివ్వడము మాత్రము అత్యంత అవసరము. ప్రత్యేక పాఠశాలలందు ముందుగా యిచ్చే వృత్తి విద్యావిభాగంలోను, ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలలోను అటు వంటి శిక్షణ దొరుకుతుంది.

***221. అంగవైకల్యం గల ఒక వ్యక్తి పనికిగాని వృత్తి విద్యాశిక్షణా కేంద్రానికి గాని వెళ్ళుటకు అతను ఒక ప్రదేశము నుండి మరొకచోటుకు వెళ్లాల్సిన అవసరముంటుంది.***

*ఏ విధంగా రవాణాను ఏర్పరుస్తారు?*

విద్యా సంస్థలు వారినితీసుకొని పోవుటకు వాహనములను ఏర్పాటుచేస్తారు. తల్లిదండ్రులు నెలకింతని సంస్థకు చార్జీలు చెల్లించాలి. విద్యార్థులు / పనివారు వివిధ ప్రాంతాలలో నివసిస్తుంటారు. కనుక అన్ని వృత్తి విద్యాసంస్థలకు, పనిచేసే చోట్లకు మూలమూలలకు వాహనాల్ని నడపడం సాధ్యం కాక పోవచ్చు. తల్లిదండ్రులు తమ పిల్లలను స్వయంగా సంస్థకు లేక పనిచేసే చోట్లకు తీసుకొని రావడం గాని లేక బస్ ఆగే ఒక ప్రత్యేకమైన స్థలానికి తీసుకొని వచ్చి బస్ ఎక్కించడము గాని చేయాలి. తక్కువగా మానసిక వికలాంగత ఉన్నవారికి ఇంటి నుండి వృత్తి విద్యాకేంద్రాలకు గాని పని జరిగే చోట్లకు గాని స్వంతంగా బస్‌లో వెళ్ళి తిరిగి వచ్చేందుకు శిక్షణ యివ్వవచ్చు.

*222. మానసిక వికలాంగుడైన వ్యక్తి యింటినుండి పనిచేసే స్థలానికి ఒక్కడే వెళ్ళిరావడం క్షేమమేనా?*

మానసిక వికలాంగుడైన వ్యక్తి సిటీ బస్సుల్లో ప్రయాణించినట్లైతే ప్రజలందరితో కలిసి ఉంటాడు. కాబట్టి యితరుల నుండి ఎదుర్కొనే అవహేళనలకు గురిఅయ్యే అవకాశాలు తక్కువ. కాని పూర్తిగా క్షేమమేనన్న విషయం చెప్పలేము, ప్రయాణములో తమను తాము రక్షించుకొనే విధానాలను నేర్పించడం అవసరము.

*223. మానసిక వికలాంగత గల బిడ్డ యొక్క తల్లిదండ్రులు వారి పేరును ప్రత్యేక ఉపాధి కల్పనా కేంద్రంలో నమోదు చేయడానికి వీలుందా? దానివలన వీరికేమైన ప్రత్యేకమైన సదుపాయం ఉంటుందా?*

ప్రస్తుతం మానసిక వికలాంగత గల వారికి ఈ ప్రత్యేక ఉపాధి కల్పనాకేంద్రం లాంటి సదుపాయాలు లేవు. వారి సహాయాలను అంధులు, బధిరులు, మరియు శారీరక వికలాంగులు మొదలగు వారికి మాత్రమే అందించుచున్నారు.

### *224. మానసిక వికలాంగులైన వ్యక్తులు ఏఏ విధములైన ఉద్యోగాలు చేయగలరు?*

మిగత వ్యక్తులలాగానే మానసిక వికలాంగత గల వారికి కూడా పనిచేయాలనే ఆశ ఉంటుంది. అయితే వారికున్న మానసిక వికలాంగత వలన వారి ఆశలకు తగినట్లు ఉద్యోగాలను పొందడంచాల కష్టం అవుతుంది. మానసిక వికలాంగతకు సంబంధించిన హద్దులే కాకుండా కొన్ని పనులకు అవసరమైన సృజనాత్మక శక్తి లేనందు వలనను, వారికున్న సమర్ధతపై ఉద్యోగస్తులలో అపనమ్మకము ఉండటము కూడ కారణము అవుతుంది. ఈనాడు 2 రకాలైన పనులలో మానసిక వికలాంగత గల వారికి పనులు కల్పించవచ్చును.

అవి:-

- షల్టర్‌డ్ సెట్టింగ్స్: మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులందరికి ఒక సముదాయంగా ఏర్పరిచి వారికి పనులు కల్పించడము.
- ఓపన్ సెట్టింగ్:- ఇక్కడ మామూలు వ్యక్తులతో మానసిక వికలాంగులను కలిపి పని చేయించడము.

### *225. షల్ట్‌ర్‌డ్ పని అంటే ఏమిటి?*

షల్ట్‌ర్‌డ్ పని అంటే మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులకు ఒక పద్ధతి ద్వారా పనికి అవసరమైన నైపుణ్యతను కలుగచేసి పూర్తిగా గాని కొంచెం సంరక్షణలోగాని ఉద్యోగాన్ని కల్పించడం. ఈ పద్ధతి ద్వారా మానసిక వికలాంగులను బైట వృత్తులకు సిద్ధం చేసి పని జరిగే చోట్ల వారిని సంరక్షించడం. షల్ట్‌ర్‌డ్ పనిలో 3 విధాలున్నవి.

- వృత్తి విద్యకు సిద్ధంచేసే సంస్థ :- ఈ కేంద్రములో వృత్తికి సంబంధించిన నైపుణ్యాన్ని నేర్పించడం. ఈనాడు మనకున్న ప్రత్యేక పాఠశాలలో ఇటువంటి కేంద్రాలు కలిగి ఉన్నవి. ఈ సంస్థలలో శిక్షణ ద్వారా మానసిక వికలాంగులైన వారికి కాండిల్స్ తయారు చేయడం, వస్తువులను వేరు చేయడం, కలపడం,

పోల్చిచూడడం లాంటి విషయాలను నేర్పిస్తారు. ఈ శిక్షణలలో మామూలుగా ఎటువంటి పారితోషికము యివ్వబడదు. ఒక వేళ యిస్తే చాల తక్కువగా ఉంటుంది.

- షల్టర్‌డ్ వర్క్‌షాప్:- ఈ పద్ధతి ద్వారా బైట అందరితో కలిసి పనిచేయలేని మానసిక వికలాంగవ్యక్తులకు పనికల్పించడం. దీని వలన ఉద్యోగస్తుల సంరక్షణలో వారి శక్తికి తగ్గట్టుగా మానసిక వికలాంగులు మాత్రమే పని చేస్తారు. ఈ కేంద్రాన్ని మామూలుగా ఏ వికలాంగత లేని వ్యక్తులు పర్యవేక్షిస్తారు. మానసిక వికలాంగులకు పారితోషికాన్ని స్టైఫండ్ రూపంలో గాని లేక పనికి తగ్గట్టుగా జీతం రూపంలోగాని యిస్తారు.
- పని కేంద్రము:- షల్టర్డ్ వర్క్ షాపులో జరిగే పనికి మరియు సంఘంలో వికలాంగులైన వ్యక్తులు పనిచేయడానికి వంతెన లాంటివే ఈ కేంద్రాలు. ఈ పద్ధతిలో ఉద్యోగస్తుల పర్యవేక్షణ యందు మానసిక వికలాంగులైన వారు పనులు చేయ్యడం జరుగుతుంది.

***226. మానసిక వికలాంగత గల వ్యక్తులకు షెల్టర్డ్ వర్క్ షాప్ ఏ విధంగా మొదలు పెట్టారు?***

కొంతమంది ప్లానింగ్ గ్రూపులుగా చేరి వర్క్‌షాపును మొదలు పెడ్తారు. ప్లాన్ ఎలా చేసి మొదలు పెట్టాలనే ఆలోచనను మానసిక వికలాంగతగల వారిని అభివృద్ధి పరచాలనే దృక్పధంతో ఉన్న ఒకరు గాని లేక కొందరు వ్యక్తులు కలిసి గాని వారికి సాధ్యమైన విధంగా మొదలు పెట్టారు. ఈ పద్ధతికి 3 విషయాలు అవసరము.

(i) విషయాలు సేకరించి నిర్ణయాలు తీసుకొని ప్లాన్ చేసే గ్రూపును ఎన్నుకోవడం,

(ii) పని యొక్క అవసరాలను, తయారు చేసిన వస్తువులను కొనేవారు,

మరియు అమ్మే అవకాశాలు మొదలగు విషయాలను గుర్తించి సేకరించడం.

(iii) కార్యక్రమం యొక్క ప్రపోజల్‌ను తయారు చెయ్యడం.

ప్రోగ్రాం ప్రపోజల్ తయారు చేసేపుడు ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు ఆలోచించాల్సిన అవసరం చాలా ఉంది.

- ఏ రకమైన పనిని అందచేస్తున్నాము?
- పని ఏ విధంగా సాధించాలి?
- ఏ విధంగా ఏర్పాటు చేయ్యాలి?
- ఏ విధంగా నేర్పించాలి?

షల్టర్డ్ వర్క్‌షాపును మొదలు పెట్టాలని ప్రయత్నం చేసేవారు మిగతా ఎవరైతే వర్క్ షాపులు మొదలు పెట్టి నడుపుతూ వాటి వలన కలుగు సమస్యలను ఎలా నిర్వర్తించాలనే విషయం అనుభవంమీద తెలుసుకున్నారో ఆ కార్యకర్తలను కలిసి విచారించాలి. ప్లానింగ్ కమిటీగా ఉన్నవారు సాంఘిక సంక్షేమ శాఖాధి కారులను కలిసి ఈ విధంగా వర్క్‌షాపులు మొదలు పెట్టుటకు ప్రభుత్వం ఏమైన ఆర్థిక సహాయం అందిస్తుందేమోనన్న విషయం విచారిస్తూ ఉండాలి.

*227. షెల్టర్డ్ వర్క్‌షాపులో మానసిక వికలాంగత గల వ్యక్తులు ఏ విధమైన పనులు చేస్తారు?*

మానసిక వికలాంగత గల వారు చేసే పనుల యొక్క స్వభావము ఒక దానికి మరొకటి వేరుగా ఉన్నప్పటికి కొన్ని సాధారణ గుణాలు ఒకటిగానే ఉంటాయి. మంచిగా నడిచే వర్క్‌షాప్‌లు వస్తువులను తయారు చేయడం కంటే ఒక చోట చేర్చడం, పేక్ చెయ్యడం వాటిని ఓడల మీద పంపడం మొదలగు విషయాల మీద శ్రద్ధ చూపుతాయి.

*228. షెల్టర్డ్ వర్క్‌షాపుల్లో మానసిక వికలాంగులైన వ్యక్తులకు పారితోషికము ఏ విధంగా యిస్తారు?*

షెల్టర్డ్ వర్క్‌షాపుల్లో మానసిక వికలాంగులు తయారు చేసిన వస్తువులను బట్టి వస్తువు కింత అని గాని, ఉత్పత్తైన వస్తువుల ననుసరించి నెలకింత స్టైఫండ్ అని గాని వారికి చెల్లిస్తారు. యిప్పటివరకు మనదేశంలో ఈ విషయం మీద ఎటువంటి పరిశోధన జరుగులేదు. అయినప్పటికి 30 నుండి 300 రుపాయల వరకు వారికి పారితోషికము ఉంటుంది.

*229. షెల్టర్డ్ వర్క్‌షాపులో కలిసి పనిచేసే వారందరూ మానసిక వికలాంగులే ఉంటారు. ఇది మానసిక వికలాంగుల అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది కదా?*

మానసిక వికలాంగత ఉన్న వ్యక్తిని షెల్టర్డ్ వర్క్‌షాపుకు పంపడం వలన మామూలు వ్యక్తుల నుంచి అతన్ని దూరం చేసినట్లు అవుతుంది. అది ఆవ్యక్తి యొక్క అభివృద్ధికి తప్పని సరిగా ఆటంకము కలుగ చేస్తుంది. మరియు మామూలు వ్యక్తులు తమ పనిలో ఏ విధమైన ప్రవర్తనను, నిపుణతను చూపుతారు అనే విషయాలను మానసిక వికలాంగత గలవారు చూడలేరు. ఇంకొక ముఖ్యమైన నష్టమేమిటంటే చాలా సహజమైన విమర్శలను, వెక్కిరింతలను ఎదుర్కొనే అవకాశాలను కోల్పోతారు. దీని వలన సహజమైన పనిని మంచి అలవాట్లను నేర్చుకోలేరు.

*230. మానసిక వికలాంగత గలవారు పనిచేసేటప్పుడు ఎప్పుడూ పర్యవేక్షణలో ఉండడం అవసరమా?*

మానసిక వికలాంగత గల వ్యక్తులను గురించి ఉద్యోగులు ఎక్కువగా చేప్పే ఫిర్యాదులలో ముఖ్యమైన దేమిటంటే వారికి ఎక్కువ భారంగా అనిపించే పనులను స్వంతంగా చేసుకోలేరు. క్రమబద్ధమైన శిక్షణా పద్ధతులలో మానసిక వికలాంగత గలవారు స్వంతంగా పనులు చేసుకొనుటకు శిక్షణను పొందగలరు. శిక్షణలో ఎంత పర్యవేక్షణ అవసరమనేది మానసిక శక్తి సామర్థ్యంపైన ఆధారపడి ఉంటుంది.

***231. మానసిక వికలాంగత గల వారు సాధారణ వ్యక్తులతో మామూలు ప్రదేశాలలో కలిసి పని చేయగలరా? ఈ విధంగా పని చేసే పద్ధతులు మనదేశంలో ఉన్నాయా?***

మానసిక వికలాంగత గలవారు మామూలు వ్యక్తులతో కలసి సాధారణ ప్రదేశాలలో పని చెయ్యగలరు. ఎక్కువ పనులు వారికి అనుగుణంగా మార్చినందువలన సరైన శిక్షణా సమయాలతో ఆ వ్యక్తి ఉత్పత్తికి దోహదం చేయగల్గిన మంచి ఉద్యోగిగా తయారవగలడు. ఈ పద్ధతి మన దేశంలో ప్రారంభదశలోనే ఉంది.

*232. ఇంటిగ్రేటెడ్ (సమగ్రీకరణ) పని కేంద్రం అంటే ఏమిటి?*

ఇంటిగ్రేటెడ్ వర్క్ షాపులో ఎక్కువగా వికలాంగులు కాని వారే పనిచేసే సందర్భాలలో మానసిక వికలాంగులను పనిచేయుటకు నియమిస్తారు. మానసిక వికలాంగత గలవారు హెచ్చుతక్కువగా ఫుడ్‌సర్వీస్ వృత్తి విద్యా శిక్షణా కేంద్రముల నుండి సహాయాన్ని పొందుతారు. అయితే వారు ఎక్కడైతే పని చేస్తారో ఆ వ్యాపార సంస్థలలో ఉద్యోగులు గానే ఉంటారు. ఇంటిగ్రేటెడ్ పని కేంద్రాల్లో 2 ముఖ్య విధాలున్నవి.

- సపోర్టెడ్ ఎంప్లాయిమెంట్ (ఉపాధి కల్పించే ఉద్యోగము) : సమాజంలో నిలదొక్కు కొనుటకు శిక్షణ మరియు వృత్తి విద్యాకేంద్రాల నుంచి సహాయం రూపములో యివ్వడం మొదలైనవన్నీ ఈవిధానములో వస్తాయి. దీని యొక్క ఉద్దేశమేమిటంటే వికలాంగ ఉద్యోగి కోరే సహాయ స్వభావాన్ని గుర్తించి ఎంతకాలము అవసరమో అంత వరకు సహాయాన్ని అందచేస్తూ అతని అభివృద్ధిని గమనిస్తూ ఆ పర్యవేక్షణకు అనుగుణంగా తగ్గిస్తూ వెళ్ళడాన్ని ఉపాధి కల్పించే ఉద్యోగము అని అంటారు.

- కాంపిటేటివ్ ఎంప్లాయిమెంట్ (అర్హత ద్వారా లభించే ఉద్యోగం) ఒక వ్యక్తి అర్హతను బట్టి మాత్రమే మిగతా వ్యక్తులతో పోటి బడి ఉద్యోగాన్ని సంపాదించడం, ఈ పద్ధతిలో వ్యక్తి బైట సహాయము లేకుండానే తన వృత్తి కొనసాగిస్తాడు.

*233. మానసిక వికలాంగత గల వ్యక్తులు ఇంటిగ్రేటెడ్ పనికేంద్రంలో ఏ విధమైన పనిని చేస్తారు?*

మనదేశములో ఇంటిగ్రేటెడ్ ఉద్యోగాలు ఎక్కువ లేవు. పాశ్చాత్యదేశాలలో మాత్రమే ఉత్పత్తి చేయడం, ఫుడ్ సర్వీస్ ఆవరణను పర్యవేక్షించడం, అమ్మడం, పిల్లల-సంరక్షణ చూడడం వంటి విషయాలలో మానసిక వికలాంగులైన వారు నైపుణ్యతను కనబరచారని చెప్తారు. దాంతో పాటు పై విషయాల్ని వికలాంగత గల వారి కుటుంబాలకు, వారి సంస్థలకు మాత్రమే పరిమితమై యున్నది. ఈ పనులలో ఉన్న ఎక్కువ మంది వ్యక్తులకు మానసిక వికలాంగత తక్కువ పాళ్లలో ఉంటుంది. అయినాకూడా అనుగుణమైన శిక్షణ మరియు ఎక్కువకాలమిచ్చే సదుపాయం ద్వారా వికలాంగత ఎక్కవగా ఉన్న వ్యక్తులను కూడ ఈ పద్ధతి ద్వారా ఉద్యోగస్థులను చేయవచ్చు.

*234. మానసిక వికలాంగత గల వ్యక్తులకు షెల్టర్డ్ వర్క్‌షాపులో పని చేసినందు వలన ఇంటి గ్రేటెడ్ పని కేంద్రంలో పని చేయుటకు దోహదం చేస్తుందన్న మాట నిజమేనా?*

ఇంటిగ్రేటెడ్ పని కేంద్రంలో పని చేయుటకు ముందు మానసిక వికలాంగులకు ఇతర పరిసరాలలో పనిచేయడం చాలా అవసరమనే నమ్మకము ఉంది. ఉదా: మానసిక వికలాంగత గల వ్యక్తులు వృత్తి విద్యాశిక్షణా కేంద్రములో పని నేర్చుకొని అక్కడ న్నుండి షెల్టర్డ్‌వర్క్ షాపులో చేరి అక్కడా కొంత నైపుణ్యతను సంపాదించుకొన్న తర్వాతనే ఇంటిగ్రేటెడ్ పని కేంద్రంలో వారిని చేర్చవచ్చు. పై విషయాలు చూచుటకు బాగానే ఉన్నప్పటికి మన అనుభవాలు మరియు పరిశోధనలు దీనికి ఇంటిగ్రేటెడ్ సపోర్ట్ చేయడం లేదు. అంతే కాకుండా వొకేషనల్ కౌన్సిలర్ సంఘంలో ఉన్న కొన్ని పనులు మానసిక వికలాంగుల అర్హతలకు అనువుగా ఉన్నట్లైతే ఆ వృత్తులను గురించి దానికి తగ్గట్టుగా శిక్షణ యివ్వడం మంచిదని మనకు తెలుస్తుంది.









అవకాశమిస్తే మానసిక వికలాంగత కలిగిన వారు కూడ మామూలు వ్యక్తులతో పాటు పనిచేయగలరు.

దీనివలన మనకు అర్థమయ్యేదేమిటంటే మామూలు వృత్తి శిక్షణ ద్వారా ఎంతో కాలము శిక్షణ యివ్వడం కన్నా మానసిక వికలాంగులకున్న అర్హతలను బట్టి, సంఘంలో ఉన్న వృత్తులను గుర్తించి శిక్షణ యివ్వడం చాలా మంచిది.

***235. మానసిక వికలాంగత ఉన్న వ్యక్తిని ఒక పనిలో చేర్పించిన తర్వాత సహాయమవసరమా? ఈ సహాయాన్ని ఎవరు యిస్తారు?***

తగుమోతాదులోను మరియు ఎక్కువ మానసిక వికలాంగత గల వ్యక్తులకు అనుగుణమైన సహాయం లేనిదే ఎక్కువ మంది ఆ పనులలో చాలా కాలము ఉండలేదు. వీరికి వృత్తికి సంబంధించి ఎక్కువ సహాయము ఉంటుంది. వాటిలో స్వంత పనులు చేసుకోవడం, పని జరిగే చోటుకు రావడం తిరిగి ఇళ్ళకు వెళ్లడం లాంటి విషయాలలో సహాయము అవసరమౌతుంది. మామూలుగా వీరికి వృత్తి విద్యా శిక్షణా కేంద్రాలు ఇతర కుటుంబ సభ్యులు మరియు యజమానులు సహాయాన్ని అందిస్తూ ఉంటారు. ఈ విషయంలో ప్రతి ఒక వ్యక్తి యొక్క అవసరాలు వేరుగా ఉంటాయి. కనుక పైన చెప్పిన ముగ్గురూ కలిసి అవసరాలకు అనుగుణంగా సహాయాన్నందిస్తే మంచి ఫలితాలు ఉంటాయి.

***236. మానసిక వికలాంగత ఉన్న వ్యక్తి మామూలు వ్యక్తులతో కలిసి పనిచేస్తున్నప్పుడు అతని జీతము వారితో సమానంగా యిస్తారా?***

తప్పనిసరిగా యివ్వవలసినదే. అయితే ఉద్యోగి ప్రకటించిన విధంగా పనిగంటలను పూర్తి చేయాల్సిఉంటుంది. లేకపోతే పనిచేసిన గంటలను బట్టి చేసిన ఉత్పత్తిని బట్టి జీతము యివ్వవచ్చు.

***237. తోటి పనివారితో సర్దుకు పోవడం చాల అవసరము ఈ విషయంపై మానసిక వికలాంగులైన వ్యక్తులకు ప్రత్యేకమైన శిక్షణ అవసరమా?***

తోటి పనివారితో సర్దుకుపోవడం అనేది పనిచేసేచోట్ల అతిముఖ్యమైన విషయము.

ఈ విషయంలో మానసిక వికలాంగత గలవారికే కాకుండా మామూలుగా కూడ తోటి పనివారితో సంబంధాలు, ప్రవర్తించే విధానంలోను ప్రత్యేక శిక్షణ అవసరము. మరి ముఖ్యంగా మామూలు వ్యక్తులకు, వికలాంగత గల వారిని అర్థం చేసుకొని, వారితో ఎలా కలిసి మెలిసి ఉండాలి అనే విషయం మీద ప్రత్యేక శిక్షణ అవసరము. అంతేకాక మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులకు పని జరిగే చోట్లలో వచ్చే విమర్శలు తీసుకోవడం, తోటి పనివారితో కలిసి పోవడం స్నేహితులుగా చేసుకొని వారితో కలిసి పోవడం లాంటి విషయాల మీద ప్రత్యేక శిక్షణ యివ్వాల్సి ఉంటుంది.

***238. మానసిక వికలాంగత గల స్త్రీలు మామూలు స్త్రీ పురుషుల మధ్య పనిచేయడం మంచిదేనా?***

మానసిక వికలాంగులైన స్త్రీలు ఈ విషయములో మిగతా స్త్రీల లాగానే అన్ని రకాల వేధింపులకు, మరి కొంత ఎక్కువగా హాని పొందడానికి ఆస్కారముంది. మానసిక వికలాంగులు మిగతా వారితో కలిసి పనిచేయడం వలన పనికి సంబంధించిన అవసరమైన పనిని నేర్చుకోవడం జరుగుతుంది. షెల్టర్డ్ షాపులో కూడ స్త్రీలకు హాని జరుగవచ్చు. అందువలన మానసిక వికలాంగత ఉన్న స్త్రీ, పురుషులకు వారిని సంరక్షించుకొనుటకు అవసరమైన శిక్షణ పొందడం అవసరము.

***239. మానసిక వికలాంగత ఉన్నవారు ఎందువలన ఎక్కువ కాలం చేస్తున్న ఉద్యోగాలను నిలుపుకోలేరు?***

మానసిక వికలాంగత గల వ్యక్తులు ఎన్నో కారణాల వలన ఉద్యోగాలను నిలుపుకోలేరు. తెలివి తేటలు తక్కువ ఉండడం మాత్రమే కాదు. సామాజికంగా అవసరమైన ప్రవర్తనను అలవరచుకొలేకపోవడం అన్న చాల పెద్ద కారణంగా చెప్పుకోవచ్చు. దీనితో పాటు శారీరక లోపాలు, ఉద్యోగులనైఖరి, సంభాషణాశక్తి తక్కువగా ఉండటం, నడవడికలోని లోపాలు కూడ కారణాలే.

***240. మానసిక వికలాంగత గలవారికి ఉద్యోగం యిచ్చేందుకు యజమానులు ఎందుకు వెనుకాడుతారు?***

మానసిక వికలాంగత ఉన్న వ్యక్తి యొక్క శక్తిని ఎన్నోసార్లు తక్కువగా అంచనా వేస్తాము. దీనికి ముఖ్యమైన కారణము యజమానులకు మానసిక వికలాంగత ఉన్నవారి సామర్థ్యము తెలియక పోవడం, మరియు వారికి వృత్తి, శిక్షణ లేక పోవడం,వారిలో ఉన్న ప్రవర్తనా లోపాలను సరిచేయుటకు వీరు ప్రయత్నించక పోవడం, మరియు వారితో కలిసి పనిచేయువారు వీరిని కలవనీయకుండా ఉండడం మొదలైన కారణాల వలన యజమానులు వీరికి ఉద్యోగం యివ్వడానికి వెనుకంజ వేస్తారు.

***241. స్వయం ఉపాధి అంటే ఏమిటి? మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులు ఎటువంటి స్వంత ఉపాధి పనులు చేయగలరు?***

తక్కువ పెట్టుబడితో కొద్ది మంది పనివారితో ఏదైన పనిని చేయడాన్ని స్వయం ఉపాధి అని అంటారు. ఈ పథకం మానసిక వికలాంగులకు ఆర్థికంగా నిలబడడానికి దోహదం చేయగలదు. అయితే ఈ పద్ధతి అందరికి సరిపోతుందని అనుకోరాదు. తక్కువ మానసిక వికలాంగత ఉన్న వారికి మాత్రమే ఈ పద్ధతి ఉపయోగ పడవచ్చు. శారీరక వికలాంగతపై కుటుంబ సభ్యులు మరియు సమాజం చూపుతున్న వైఖరి వలన వీరికి తమ సామర్థ్యముమీద అపనమ్మకము ఏర్పడవచ్చు.

ఎన్నోరకాల స్వయం ఉపాధి పథకాలు భారతదేశంలో మొదలు పెట్టారు. తల్లిదండ్రులు సహాయం ద్వారా ఎక్కువ పథకాలు నిలదొక్కుకున్నాయి. ఈ క్రింద యివ్వబడిన స్వయం ఉపాధి పథకాలు తల్లిదండ్రులు మరియు ప్రొఫెషనల్స్ సహాయం ద్వారా మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులు నడపవచ్చు.

- లాటరీ టికెట్ అమ్మకం
- పుస్తకాలను బైండింగ్ చేయడం
- గొడుగుల రిపేరు చేయడం
- ఇటుకలు తయారు చేయడం

- బూట్లు పాలిష్ చేయడం
- పెట్రోలు అమ్మడం
- టెలిఫోన్ బూత్
- బట్టల అమ్మకం
- కోళ్ల పెంపకం
- పిక్చర్ ఫ్రేమింగ్
- పాత సామాను అమ్మడం
- ఇస్త్రీ చెయ్యడం
- పోస్టల్ స్టాంపులు అమ్మకం
- బొమ్మలు తయారు చేయడం
- బాక్స్
- కుండలను తయారు చేయడం
- వ్యవసాయం
- స్క్రీన్ ప్రింటింగ్
- కిళ్లీ దుకాణం
- బొమ్మల దుకాణం
- చెట్లు పెంచడం

***242. స్వయం ఉపాధి పథకాన్ని మానసిక వికలాంగత గల వ్యక్తి ద్వారా ఎలా మొదలు పెట్టాలి?***

వృత్తి కేంద్రాలు మరియు వృత్తి విద్యా శిక్షణా కేంద్రాలు ఎన్నో రకాలైన పనులలో శిక్షణను యిస్తున్నాయి. తనకు నచ్చిన పనిలో మానసిక వికలాంగుడైన వ్యక్తి శిక్షణ పొందవచ్చు. ఒకసారి శిక్షణ పొంది కొంత డబ్బును పొదుపుచేసిన తర్వాత ఆ డబ్బుతో వ్యాపారాన్ని మొదలుపెట్టవచ్చు. అయితే తను శిక్షణ పొందుచున్న పనికి మార్కెట్ విలువ ఉండేదిగా చూసుకోవాలి. యిప్పటి వరకైతే ప్రభుత్వం ద్వారామానసిక వికలాంగత ఉన్న వారికి ఆర్థిక సహాయాన్ని అందించే పథకాలంటూ ఏమీ లేవు. మనో వైకల్యం గల వారి కొరకు బ్యాంకులో తల్లిదండ్రులు / సంరక్షకుడుగాని లోన్ తీసుకొవచ్చు. మానసిక వికలాంగత ఉన్నవారు ఏదేని కాంట్రాక్టులో ఉండడం అనేది సాధ్యంకాదు కాబట్టి ఈ సదుపాయం చేశారు.

***243. వొకేషనల్ రిహాబిలిటేషన్ సెంటర్ (వి.ఆర్.సి) (వృత్తి విద్యా శిక్షణాకేంద్రం)***

*అంటే ఏమిటి? వి.ఆర్.సి. ద్వారా లభించే సదుపాయాలు, సేవలు ఏమిటి?*

వొకేషనల్ రిహాబిలిటేషన్ సెంటర్స్ (వి.ఆర్.సి) లను భారతదేశ ప్రభుత్వం స్థాపించింది. అన్ని రకాల వికలాంగత ఉన్న వ్యక్తులకు ఉద్యోగాలు కల్పించి వాటి ద్వారా వారికి స్వయం గుర్తింపు మరియు సమజానికి మేలు చేస్తుంది. యిప్పటి వరకు మనదేశంలో 13 (పదమూడు) వి.ఆర్.సి. లు అన్ని రకాల వికలాంగతలు ఉన్న వ్యక్తులకు సేవలందించుటకు నెలకొల్పబడ్డాయి. ఈ క్రింది సదుపాయాలు వి.ఆర్.సిలు యిస్తున్నాయి.

- ప్రతి వ్యక్తిని పరీక్షించి అతని అర్హతలను నిర్ణయించడం,
- వ్యక్తిగత సలహా, సహాయాలు కౌన్సిలర్‌చే యివ్వబడడమూ,
- వృత్తి శిక్షణా కార్యక్రమాలను యివ్వడం,
- అవసరమైన సాంకేతిక పరికరాలను తెప్పించడం,
- అనుగుణమైన ఉద్యోగాలలో ఉంచడం,
- ఉద్యోగాలు సక్రమంగా చేస్తున్నారా లేదా అని గమనించి సహకరించడం.

వి.ఆర్.సిల ఉద్దేశం అన్ని రకాల వికలాంగతలు ఉన్న వ్యక్తులకు సేవలందించాల్సినప్పటికి వారు మనోవైకల్యం తక్కువగా ఉన్న వ్యక్తులకు మాత్రమే వారి సేవలను, సదుపాయాలను అందిస్తున్నారు. ఈ గ్రూపు వారికి బైట ఉద్యోగాలు దొరకడం పెద్ద కష్టం కాదు. వి.ఆర్.సిల మిగతా ప్రోగ్రాములు, అర్హత, మరియు యితర విషయాలను తెలుసుకొనుటకు మీ యొక్క లోకల్ బ్రాంచిలో సంప్రదించవలెను. (వి.ఆర్.సిల లిస్టు ఈ పుస్తకము చివరిలో యిచ్చి యున్నది.)

*244. తల్లిదండ్రులు మానసిక వికలాంగత ఉన్న తమ పిల్లలకు వృత్తి పునరావాసానికి*

*ఏ విధంగా సహాయ పడగలరు?*

"తల్లిదండ్రుల విలువ పదివేల మంది గురువులతో సమానం (చైనీయుల సామెత) వృత్తి పునరావాసానికి తోడ్పడేది ఆ కుటుంబము యొక్క సహకారము మరియు వైఖరి. సహకారాన్ని అందించే ఒక కుటుంబము ఆ వ్యక్తి యొక్క లోపాలన్నింటిని గుర్తించి సహాయపడ్తుంది. ఆ వ్యక్తి యొక్క పనితనం మరియు లోపాలు. ఆ ప్రాంతము యొక్క ఆర్థికస్థితి కలిసి ఉండడం వలన సహాయాన్నందించగలరు. తల్లిదండ్రులు, తోబుట్టువులు, అవ్వతాతలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు మొదలైనవారి సహకారము ద్వారా ఆ ప్రాంతములోని వృత్తులను గుర్తించి దానికి తగ్గట్టుగా మనోవికలాంగత ఉన్న వ్యక్తి యొక్క సామర్థ్యం మరియు అతని అలవాట్లను అనుగుణంగా మలచుటకు ఉపయోగపడ్తారు. పని జరిగేచోటుకు రాకపోకలకు సౌకర్యము కల్పించుటకు, పనిసమయాలను అనుగుణంగా మార్చడానికి ప్రొఫెషనల్స్ మానసిక వికలాంగత ఉన్నవ్యక్తికి శిక్షణ యిచ్చే సమయంలో సహకారాన్ని అందించడం వంటివి కొద్ది మాత్రమే మనదేశంలో తల్లిదండ్రులు సంఘాల ద్వారా వృత్తి శిక్షణా కేంద్రాలను స్థాపించి ఉన్నారు.

***245. మానసిక వికలాంగత గల వ్యక్తికి ఉద్యోగము దొరకనట్లైతే ఏం జరుగుతుంది?***

మానసిక వికలాంగత ఉన్న వ్యక్తి పనిచేయడం అనేది ముఖ్యమైన విషయం అయినప్పటికీ అదొక్కటి మాత్రమే జీవితంకాదు. ఒకవేళ ఉద్యోగం దొరకనప్పుడు వీలైనంత వరకు అతని జీవితాన్ని సంతృప్తిగా గడుపుటకు కూడ మనం సహాయం చేయాలి. తీరిక వేళలలో గడపటానికి అవసరమైన రిక్రియేషనల్ ప్రోగ్రామ్స్ (వినోదాన్ని కలిగించే కార్యక్రమాలు) మామూలు వ్యక్తులతో కలిసి పాలు పంచుకొనేట్లుగా చూడాలి. దీని వలన ఆ వ్యక్తిని ప్రత్యేకంగా కాకుండా సమాజంలో ఒకరిగా అనుకోడానికి వీలుంటుంది. అంతేకాకుండా స్వచ్ఛందంగా పనిచేయడానికి ఏమైన అస్కారమున్నదేమోననే విషయాన్ని చూడాలి.

## NOTES

## NOTES

# 11

# లైంగిక జీవితం

మానసిక వికలాంగతగల వ్యక్తులు కూడా మిగతావారిలాగానే జీవితములో కల అన్ని దశలను దాటి వెళతారు. అవి శైశవం, బాల్యం, కౌమారము, యౌవ్వనము, మధ్యవయస్సు మరియు వృద్ధాప్యము. లైంగిక భావాలకు మరియు ప్రవర్తనకు వికలాంగతకు సంబంధము కూడ్గా మామూలుగా కౌమారదశను మూలంగా చెప్పవచ్చును. మానసికంగా మామూలుగా ఉన్న వ్యక్తులు, సహజమైన లైంగిక ప్రవర్తన సమాజం వాంఛనీయమైన విధంగా వెలిబుచ్చుతారు. అయితే, మానసిక వికలాంగత వ్యక్తులకు నేర్చుకోవడానికి లేని అవకాశాలవల్ల ఆ విషయాల్ని వెలిబుచ్చడానికి అవసరమైన శిక్షణ లేనందువల్ల కూడ తమ లైంగిక ప్రవర్తన ఎటువంటి విషయాలకు దారి తీస్తుందో నన్న విషయం కూడా తెలియదు.

ఫలితంగా కొంతమంది మానసిక వికలాంగ వ్యక్తులు లైంగికంగా వేదించబడడం లేక వారి యొక్క లైంగిక ప్రవర్తన కూడా కొన్నిసార్లు హద్దులు మీరటం వల్ల కుటుంబం మరియు ఆవ్యక్తి కూడా కలవరపడే అవకాశముంది.

ఈ అధ్యాయంలో మానసిక వ్యక్తుల లైంగిక ప్రవర్తన మరియు తల్లిదండ్రులు ఎప్పుడూ కలవరపడే ఎన్నో విషయాల గురించి తెలిసికొంటాము.


ఈరోజు పేపర్లో చదివాము, కొంతమంది మానసిక వికలాంగులైన అమ్మాయిళ్ళకు హిస్టరెక్టమీ ఆపరేషన్ చేస్తున్నారట.
కానీ ఆ పిల్లల మీద హిస్టరెక్టమీ ఆపరేషన్ ఎందుకు చేస్తున్నారు.
వారు స్వంతంగా వారి ఋతుస్రావానికి సంబంధించిన పరిశుభ్రతను పాటించరు కనుక. గర్భాశయాన్ని తొలగించి సమస్యను ఎప్పుడూ లేకుండా చేయాల అన్నారు.
మానసిక వికలాంగత తీవ్రంగా ఉన్న మా అమ్మాయి ఋతుస్రావానికి తగిన శుభ్రతను చూసుకోడానికి టీచరు ఒకరు శిక్షణను ఇచ్చారు.
తద్వారా తను పరిశుభ్రంగానే ఉండగలుతుంది.
అది నిజమైతే, ఇటువంటి నిర్ణయాలు తీసుకోకముందు వారి హక్కులును గుర్తించు కోవాలని నాకు అనిపిస్తుంది.

***246. మానసిక వికలాంగ వ్యక్తులకు లైంగిక భావాలుంటాయా?***

మానసిక వికలాంగ వ్యక్తులకు బాల్యదశ నుంచి యౌవ్వనదశకి చేరుకొనేప్పుడు మిగతావారిలాగానే అన్ని భావాలతో, శారీరక అవసరాలతో పెరుగుతారు. వారు కూడా లైంగిక భావాల్ని, లైంగిక ఆపేక్షతను పెంచుకొంటారు. అయితే లైంగిక భావాల తీవ్రత వికలాంగత తీవ్రత ఎక్కువయ్యే కొద్దీ తగ్గుతుంది.

***247. మానసిక వికలాంగ వ్యక్తులు మిగతావారిలాగా, లైంగిక పరిణితిని అదే వయస్సులోనే పొందుతారా?***

సాధారణంగా, శారీరక పెరుగుదల మరియు లైంగిక ప్రవృత్తికి వికలాంగత వ్యక్తుల్లో మిగతావారిలాగే ఉంటుంది. అయితే లైంగిక ప్రవృత్తికి శారీరక మార్పు అయినటువంటి వెంట్రుకలు పెరుగుదల ఆడవారిలో వక్షాల పెరుగుదల వంటి మార్పులు మానసిక వికలాంగత యొక్క లక్షణాలని బట్టి ఆలస్యమవచ్చు.

***248. మానసిక వికలాంగ వ్యక్తులు లైంగిక పరమైన కోరికలను ఏవిధంగా వ్యక్తపరుస్తారు?***

ముట్టుకోవడం ద్వారా, మాట్లాడడంద్వారా, కౌగిలించుకోవడంద్వారా, ముద్దుపెట్టుకోవడం ద్వారా, బుజ్జగించడం ద్వారా, రుద్దడం ద్వారా, హస్తప్రయోగంద్వారా, సంభోగం వంటి ఎన్నోరకాలుగా మానసిక వికలాంగత వ్యక్తులు వారి లైంగిక కోర్కెలను వెలిబుచ్చుతారు.

***249. లైంగిక సమస్యలవల్ల మానసిక వికలాంగ వ్యక్తులకు ఎక్కువ హాని కలిగే అవకాశముందా?***

మానసిక వికలాంగ వ్యక్తులు లైంగిక సమస్యలవల్ల ఎక్కువ హాని కలిగే అవకాశం ఈ క్రింది కారణాలవల్ల ఉంది.

- వారియొక్క లైంగిక భావాలను, కోరికలను వెలిబుచ్చే పద్ధతులను నేర్చుకోలేక పోవడంద్వారా, మరియు సమాజం ఒప్పుకొనే పద్ధతులు తెలియనందువల్ల.
- హేతుబద్ధంగా నచ్చచెప్ప గలిగిన శక్తి తక్కువ ఉండడం వల్ల.
- ఆ విధంగా ప్రవర్తిస్తే ఏమి జరుగవచ్చు అనేది తెలియనందువల్ల.

  లైంగిక కోరికల్ని వెలిబుచ్చినప్పుడు కూడా అనుచితంగా బహుమానాలివ్వడం అప్పుడప్పుడు జరగడంవల్ల.

*250. మానసిక వికలాంగ వ్యక్తుల్లో సామాన్యంగా ఎటువంటి లైంగిక సమస్యలను వెలిబుచ్చుతారు?*

ఈ క్రిందివి మానసిక వికలాంగ వ్యక్తుల్లో సామాన్యంగా చెప్పే లైంగిక సమస్యలు

- బహిర్గతంగా హస్తప్రయోగం చేసుకోవడం,
- బహిర్గతంగా బట్టలిప్పడం,
- ఎక్కువ ప్రేమను చూపించడం మరియు అతిగా కలహాలు తెచ్చుకొడం,
- ఎక్కువగా కౌగిలించుకొవడం ముద్దు పెట్టుకొనుట,
- ఎక్కువగా ముట్టుకొవడంలోను ప్రక్కవారిపై వాలిపోవడం,
- గర్భధారణ,
- స్వలింగ లైంగిక ప్రవర్తన.

*251. మానసిక వికలాంగ వ్యక్తుల లైంగిక కోరికల్ని హద్దుల్లో ఉంచి తీర్చుకోవడాన్కి శిక్షణ ఇవ్వవచ్చునా?*

చిన్నప్పటినుంచి కౌమరదశవరకు వారికి లైంగిక విద్యనుబోధించడం ద్వారా మానసిక వికలాంగ వ్యక్తుల లైంగిక కోరికల్ని హద్దుల్లో తీర్చుకోవడానికి వీలుంది.

అయితే మానసిక వికలాంగ వ్యక్తులు తమకు కలిగిన వికలాంగతయొక్క తీవ్రతనుబట్టి వారి యొక్క లైంగిక అవసరాలు వ్యక్తపరచే విధానాలు మారుతాయి.

***253. మానసిక వికలాంగతగల వ్యక్తులకు సంభోగంలో పాల్గొనడానికి హక్కు ఉందా?***

వికలాంగతతో సంబంధం లేకుండా ప్రతియొక్క వ్యక్తికి సమాన హక్కులుండాలి. అయితే హక్కులతోపాటు సమాన బాధ్యతలు కూడా ఉన్నాయి. ప్రతియొక్క మానసిక వికలాంగత వ్యక్తి కూడా సంతోషంగా మంచిగా ఉండాలన్నది ఆదర్శమైనప్పటికి వ్యక్తియొక్క కోరిక ఇంకొకరితో సంబంధించింది కనుక ఈ విషయంలో హక్కు విషయమే కాక బాధ్యత మరియు జవాబ్దారి అవడం కూడా.

***253. మానసిక వికలాంగ వ్యక్తులు సహజమైన సంభోగంలో పాల్గొనగలరా?***

మానసిక వికలాంగత స్వల్పంగా ఉన్న వ్యక్తులు ఏ ఇతర సమస్యలు లేనట్లయితే సంభోగంలో పాలుపంచుకోవచ్చు. అయితే మానసిక వికలాంగత యొక్క తీవ్రత ఎక్కువయ్యే కొద్దీ సహజసంభోగంలో పాలుపంచుకోవడం కష్టంగావచ్చు.

***254. మానసిక వికలాంగతగల వ్యక్తులకు లైంగికంగాను హాని కలిగే అవకాశం ఎక్కువా?***

లైంగిక కోరికలు, ప్రవర్తన మీద మానసిక వికలాంగత వ్యక్తులకు తక్కువ అదుపు ఉన్నందువల్ల వీరికి బయటవారి నుంచి హానికలుగవచ్చు. హాని కలగడానికి వికలాంగత ఉండడం కూడా ఒక ముఖ్యమైన కారణంగా పరిశోధనలు చెపుతున్నాయి. మానసిక వికలాంగతగల వ్యక్తులు లైంగికపరంగా హానికలగడానికి కొన్ని ముఖ్య కారణాలు.

- లైంగిక విద్యమీద, సంబంధాల మీద వ్యక్తిగత మరియు బహిరంగ ప్రదేశాలల్లో ప్రవర్తన వంటి విషయాల మీద పరిజ్ఞానం లేకపోవడం.
- సామాన్యంగా మానసిక వికలాంగతగల వ్యక్తులు సామాజికంగా ఎవర్నీ కలవనీయకపోవడంవల్ల, ఒక్కర్నిగా చేయడంవల్ల, స్నేహితులను చేసుకోవడానికి

అవకాశాలు లేనందువల్ల మరియు ప్రేమ, ఆప్యాయతలు కరువై ఉండడం కూడా వారికి బయట హాని కలగడానికి కారణమవుతుంది.

- బయట వారు దగ్గరవచ్చినపుడు ఖచ్చితంగా కాదనగలిగే శక్తి లేకపోవడం, వ్యక్తిగతంగా తక్కువ అంచనా వేసుకోవడం.

పాశ్చాత్య దేశాలలో జరిగిన పరిశోధన ప్రకారము మానసిక వికలాంగతగల వ్యక్తులను లైంగికంగా హానికల్గించినవారు ఎక్కువగా వ్యక్తిగతంగా తెలిసినవారే.

*255. మానసిక వికలాంగ వ్యక్తులు లైంగికంగా హాని జరిగితే బయటకు చెప్పు కోలేరు. ఏదైన వారి ప్రవర్తన లక్షణాలను బట్టి హానికలిగిందని తెలుసుకోవచ్చా?*

కొన్ని విషయాలలో ప్రవర్తన మరియు శరీర లక్షణాలనుబట్టి లైంగికంగా హాని జరిగిందని తెలుసుకోవచ్చు.

- కూర్చోవడం లేక నడవడం,
- చిరిగిన, మచ్చలేర్పడిన లేక రక్తదాయకమయిన లోబట్టలు,
- మర్మాంగాల ప్రదేశంలో దురద లేక నొప్పి ఉండడం,
- మార్మావయాల దగ్గర, జననాంగం దగ్గర గాయాలేర్పడం, రక్తంకారడం,
- గర్భధారణ,
- సుఖరోగాలు కలగడం,
- నిద్ర లేకపోవడం, చెడుకలలు కనడం,
- బాగా ఇష్టపడిన, నమ్మిన వ్యక్తిని కలవడానికి ఇష్టపడకపోవడం,
- కారణం చెప్పలేని కడుపులో నొప్పి మరియు తిండి అలవాట్లలో మార్పు రావడం,
- ఒక్కరే ఉంటే భయమేర్పడడం, ఒక్కర్నే ఉంచేస్తారనే భయం,
- పడకలో ఒంటికిపోయడం,

- తీరిక వేళల్లో ముందున్న అలవాట్లలో మార్పు, ఆటపాటల్లో ఆసక్తి తగ్గిపోవడం,
- పారిపోవడం, లేక ఇతర అలవాట్లు ఏర్పడడం,
- బట్టలు మార్చుకోకపోవడం, స్నానం చేయడానికి ఇష్టపడకపోవడం,
- చిన్న బిడ్డల అలవాట్లు / ప్రవర్తన రావడం మొ॥.

***256. మానసిక వికలాంగతగల వ్యక్తులకు సంతాన నిరోధ శస్త్ర చికిత్స చేయించాలా?***

'చేయాలి' లేదా 'చేయకూడదు' అన్న జవాబులు ఇవ్వలేము. ఎందుకంటే మామూలు వ్యక్తుల విషయంలో కూడ ఈ సందర్భాలు ఉంటాయి కాబట్టి ప్రతి వ్యక్తి యొక్క ప్రత్యేక పరిణామాలను నిర్ణయాలు తీసుకోవాలి. సాధారణంగా ఈ విషయంపై నిర్ణయం తీసుకోవల్సిన బాధ్యత తల్లిదండ్రులు లేక సంరక్షకుల చేతుల్లో ఉంటుంది. అయితే ఒక మంచి నిర్ణయానికి రావాలంటే తల్లిదండ్రులు ఒక డాక్టరుని కాని, పునరావాస నిపుణుడిని కానీ వీలయితే సంబంధించిన మానసిక వికలాంగత వ్యక్తిని కూడా సంప్రదించాలి.

***257. మానసిక వికలాంగతగల వ్యక్తుల్లో లైంగికంగా కలిగే కోరికల్ని ప్రేరణలను అణిచే ప్రయత్నం చేయాలా?***

ఏ వ్యక్తి యొక్క లైంగిక ప్రవృత్తి అణిచి వేయడం, అవకాశాల్ని అందుకోకుండా చేయడం మానవ హక్కుల్ని కాలరాచే మానవత్వం, లేక చేసే పనులు లైంగిక ప్రవర్తనలో కోరికల్ని సమాజం అంగీకరించే విధంగా శిక్షణ ఇవ్వడంవల్ల మానసిక వికలాంగ వ్యక్తులు వారి జీవితాల్లో ఇతరులతో సంతోషకరమైన సంబంధాలతో చిగురించిన జీవితం గడపడానికి వీలుంటుంది.

***258. హస్తప్రయోగం కంటి చూపుపోవడానికి మరియు బలహీనులవడానికి కారణం అవుతుందా?***

హస్తప్రయోగంవల్ల అంధులవడం, బలహీనులవడంగాని జరగదు. హస్తప్రయోగం

ఏ హానిచేయని లైంగిక తృప్తి పొందడానికి మరియు ఉద్రిక్తతను తక్కువచేసే ప్రక్రియ. దీనివల్ల తమ శరీరాల గురించి కూడా తెలుసుకోవడానికి వీలుంటుంది. పాశ్చాత్య దేశాల్లో జరిపిన పరిశోధనల్లో 90 శాతం మొగవారు 60 శాతము ఆడవారు కూడా హస్తప్రయోగం చేసుకొంటారని తేలింది.

***259. మానసిక వికలాంగ వ్యక్తులు బహిర్గతంగా అందరిఎదుట హస్తప్రయోగం చేసుకోవడం వలన ఎంతో సిగ్గుగా ఉంది? ఈ ప్రవర్తనని మార్చడం సాధ్యం అవుతుందా?***

మానసిక వికలాంగత వ్యక్తుల లైంగిక కోరికల్ని, ప్రవృత్తిని వెలిబుచ్ఛడం వీరికి ఉన్న పెద్ద సమస్యల్లోఒకటి మానసిక వికలాంగతగల వ్యక్తులకి ఏ సమయాన, ఏ విధంగా ప్రవర్తించాలో తెలియదు. ఈ విషయంపై శిక్షణ పొందిన క్లినికల్ సైకాలజిస్ట్‌కాని, శిక్షణ పొందిన ప్రత్యేక ఉపాధ్యాయుని కాని సంప్రదించవచ్చు.

***260. ఒక్కొక్కసారి మానసిక వికలాంగ వ్యక్తులు తెరమీదచూపే శృంగారచేష్టల్ని అనుకరించడానికి ప్రయత్నం చేస్తారు. ఈ ప్రవర్తనని మార్చడానికి వీలుంటుందా?***

మానసిక వికలాంగతగల వ్యక్తులు ప్రక్కవ్యక్తుల ప్రవర్తనని మంచి కాని చెడుని కాని అనుకరించడానికి వీలుంటుంది. అలా అందరిముందు అనుకరించడం వల్ల ఏం జరుగుతుందో నన్న విషయాల్ని అర్థం చేసుకోలేక పోవచ్చు. ఇది సమస్య కావచ్చు. ఒకవేళ మానసిక వికలాంగతగల వ్యక్తులకు ఎన్నోరకాలయిన ఆటపాటల్లో మరియు ఇతర విషయాల్లో పాలుపంచుకోనేటట్టు అవకాశాల్ని కల్పించడం ద్వారా, ప్రోత్సహించడం ద్వారా మంచి మోడల్స్‌ని వారి ముందు పెట్టిన వారమౌతాము.

***261. మానసిక వికలాంగతగల వ్యక్తులు యౌవ్వనానికి వచ్చాక కూడా వారి తల్లిదండ్రులతోనే కలిసి నిద్రపోతామని పోరు పెడతారు. దీన్ని అనుమతించాలా?***

మానసిక వికలాంగత వ్యక్తులకు ఎదైనా నేర్చుకోవాడానికి ఎంతో కష్టమౌతుంది. అలవాటయిన వాటిని మర్చిపోవడానికి కూడా అంతకష్టం. ఏ అలవాట్లు ఏ



Wombs of 25 retarded women to be removed

City docs support hysterectomy

Hysterectomy operations flayed

Hysterectomy on retarded women sparks controversy

Whose child is she anyway?

'This is the only answer science has'

Dr Shirish Sheth, who performed the controversial hysterectomies, defends the practice as one that ensures the hygiene of these women and gives them a semblance of dignity. Sudha Menon talked to him

'Medical intervention will not solve the problem'

Doctor and social activist Anant Phadke believes that hysterectomies on mentally retarded women can never be a substitute for their proper care. In this article, he argues against the increasing use of technology to solve social problems

హక్కులనేవి సామాన్య వ్యక్తులకున్నట్లుగానే మానసిక వికలాంగులైన వారికీ ఉంటాయి

ప్రవర్తనలు సమాజపు హద్దుల్లో, ఒప్పుకోవడాల పరిమితులు అర్థంచేసుకోవడం కష్టం అవుతుంది. వీటిలో తల్లిదండ్రులతో కలిసి నిద్రపోవడమనేది అందరూ మామూలు పిల్లలు వయస్సు వచ్చేకొద్దీ మార్చుకొనేది. అయితే మానసిక వికలాంగతగల పిల్లల్లో కష్టపడి ఆ అలవాటుని మార్చకపోతే ఈ పిల్లలు ఈ అలవాటు నుంచి బయటపడ్డం కష్టము. పిల్లల్లో వేరేగా నిద్రపోవడమనేది అతి చిన్నవయస్సు నుంచే అంటే 3 నుంచి 5 సం.ల నుంచి వీలుంటే అంతకన్నా ముందే అలవడేట్లుగా నేర్పించాలి. ఒకవేళ బిడ్డ తీవ్రమయిన భయం కనపర్చితే, వేరు చేస్తామని భయపడితే, తల్లదండ్రులు క్లినికల్ సైకాలజిస్ట్‌ని సంప్రదించి ప్రవర్తనలో మార్పు తేవడానికి ప్రయత్నించాలి.

***262. నాకు 16 సంవత్సరములు కలిగిన ఒక బాబు ఉన్నాడు. అతనికి స్నానం చేయించడం కష్టంగా ఉంది? ఇలా ఇంకా చేయడం సరియేనా?***

మీ కుటుంబాల్లో ఉండే మగవారు మీబాబుకి స్నానం చేయించడంలో సహాయం అందిస్తే సరిగా ఉంటుంది. మానసిక వికలాంగత వ్యక్తుల్ని శిక్షణ ద్వారా వారి అవసరాలను వారే చూసుకొనేట్టు చేయవచ్చు. శిక్షణ పొందిన ఉపాధ్యాయుని సంప్రదిస్తే మీ బాబుకి స్నానం చేసుకోవడంలో శిక్షణ ఇప్పించడంలో సహాయపడతారు.

***263. 20 సంవత్సరములున్న మా అమ్మాయి స్నానం చేసాక బట్టలు వేసుకోకుండానే అలాగే బాత్రూం నుంచి బయటికి వస్తుంది. ఈ అలవాటును మాన్పించవచ్చా?***

మామూలు వ్యక్తులు పెరుగుదలలోలాగా మానసిక వికలాంగతగల వ్యక్తులు చిన్నవయస్సులో పెరిగేకొద్దీ సిగ్గుపడడం అనేది తెలుసుకొని అవసరానికి అనుగుణంగా నేర్చుకొంటారు. అయితే మానసిక వికలాంగ వ్యక్తులు ఏది ఒక్కరే ఉన్నపుడు చేయగలరో, ఏ ప్రవర్తన అందరిముందు చేయవచ్చో అన్న విషయం అర్థం చేసుకోవడం కష్టం. పిల్లల్లో ఏది వ్యక్తిగతంగా చేయవచ్చో ఏది చేయకూడదో చిన్నప్పటినుంచి నేర్పించాల్సిన అవసరం ఉంది. అయితే మానసిక వికలాంగత గల వ్యక్తులకి ఇటువంటి విషయాలలో శిక్షణ ఇచ్చి, సరియైన పద్ధతుల్ని వాడాలి. ప్రత్యేక

ఉపాధ్యాయుడు లేక సైకాలజిస్టుని సంప్రదిస్తే ఈ విషయాల్లో సహాయం పొందవచ్చు.

*264. మానసిక వికలాంగతగల వ్యక్తులకి కొన్నిసార్లు ప్రక్కవారి శరీరాన్ని ఎక్కడపడితే అక్కడ ముట్టుకొనే అలవాటు ఉంటుంది. ఈ విషయమై ఏం చేయాలి?*

చాలా మొహమాటం కలిగే ఇటువంటి అలవాట్లని మానసిక వికలాంగత వ్యక్తులు నేర్చుకోనేందుకు సాధ్యం ఉంది. ఇలాంటి అలవాట్లు రావడానికి కారణం: ఎదుటి వారి ఆసక్తిని, శ్రద్ధను వారిపై నుంచడానికి, ఎదుటి వారితో మాట్లాడి, సంబంధాలు ఎక్కువ చేసుకోవడానికి తమ లైంగిక భావాల్ని వెలిబుచ్చడానికి ఈ ప్రవర్తనా కారణాలు ఒకరినుంచి ఒకరికి మారుతూ ఉంటాయి. అందువల్ల ఏవ్యక్తి ఏ కారణం వల్ల ఇలా చేస్తున్నాడు? అన్న విషయం గుర్తించడం ముఖ్యం అవుతుంది. సైకాలజిస్టునికాని, ప్రత్యేక ఉపాధ్యాయుని కాని సంప్రదించి సలహా తీసుకోవడం మంచిది.

*265. మానసిక వికలాంగతగల వ్యక్తులలో లైంగిక సమస్యని తొలగించడానికి తల్లిదండ్రుల మరియు ఇతర కుటుంబ సభ్యుల పాత్ర ఏమిటి?*

పిల్లల్లో లైంగిక ప్రవృత్తి మరియు ఇతర విషయాలకు తల్లిదండ్రులే మొదటి గురువులు-తల్లిదండ్రుల లైంగిక ప్రవృత్తి, భావాలు, విలువలు, నమ్మకాలు మరియువారియొక్క ప్రవర్తన అన్ని వారి పిల్లలకు ఏ విధంగా ప్రభావితం చేసే విధంగా నేర్పుతారో ఆధారపడుతుంది. కొన్నిసార్లు లైంగిక ప్రవృత్తికి సంబంధించిన విషయాలు వారి మానసిక వికలాంగతగల పిల్లల్తో మాట్లాడడానికి కష్టమవుతుంది. ప్రొఫెషనల్స్‌తో అంటే, క్లినికల్ సైకాలజిస్ట్‌ని, శిక్షణ పొందిన సోషల్ వర్కర్‌ని, సైకియాట్రిస్ట్‌ని మరియు డాక్టర్‌తో కలిసి పని చేయడం ద్వారా వారి మానసిక వికలాంగత పిల్లల్లో సామాజికంగా హద్దులో ఉండే లైంగికభావాల్ని, కోరికల్ని సరిగా వెలిబుచ్చడానికి మరియు లైంగిక సమస్యల్ని తీర్చడానికి వీలవుతుంది.

# NOTES

# 12

# పెళ్ళి

ఒక వ్యక్తి జీవితంలో పెళ్లి అనేది అతి ముఖ్యమైన ఘట్టంగా భావించవచ్చు. అతని జీవితానికి కాకుండా అతని తల్లిదండ్రులకు కూడా ఇది ముఖ్యంగా పరిగణించవలసి వస్తుంది. సమాజంలో పెళ్ళి అనేది ఒక క్రమపద్ధతి మాత్రమే కాకుండా వ్యక్తి యొక్క పురోగతికి, పెద్దరికానికి, స్వతంత్రమైన జీవితానికి, సంరక్షణకు ముడి పెట్టబడి ఉంటుంది. మానసిక వికలాంగత ఉన్న వ్యక్తి యౌవ్వన దశకు చేరుకుంటూనే తల్లిదండ్రులు అతని యొక్క భావిజీవితం గురించి చింతించడం ఎక్కువౌతుంది. తల్లిదండ్రులు చనిపోయ్యాక వారిని ఎవరు చూస్తారు? మానసిక వికలాంగత ఉన్నవారికి పెళ్లి చేయ్యడం వలన అతని / ఆమెకు భద్రత కలుగుతుందా? వారి పెళ్లి జరిపించాలా? దానివలన కలుగు సమస్యలేమిటి? మానసిక వికలాంగులైన వారికి పెళ్లికి సంబంధించి ఇతరులకు లాగానే సమాన హక్కులున్నాయా? లాంటి ప్రశ్నలు తల్లిదండ్రుల మనస్సులో చెలరేగుతుంటాయి.

పై ప్రశ్నలకు మరియు దీనికి సంబంధించిన ఎన్నో యితరక్లిష్టమైన సమస్యలకు పరిమితమైన జవాబులు యివ్వడం చాల కష్టం. ఎందుకంటే యివన్నీ కూడ ప్రతి వ్యక్తికి సమస్యలు, న్యాయపరమైన హోదాకు మరియుఆ ప్రాంతంలో పరిమితమైన అలవాట్లకు సంభందించి ఉంటాయి. అయినప్పటికి ఈ అధ్యాయం ద్వారా తల్లిదండ్రులు అడిగిన కొన్ని సాధారణ ప్రశ్నలకు జవాబులు యివ్వడానికి ప్రయత్నం చేశాము.


అనితకి పెళ్లి సంబంధం చూడాలని అనుకుంటున్నాను.
అయితే ఈ సంగతులన్ని ఎందుకని చెప్తున్నారు.
మనయింటికి దగ్గరలో ఉన్న కిరాణాషాప్ యజమానిని గురించి ఆలోచిస్తున్నాను. అతనికి తలిదండ్రులుగాని, బాధ్యతలు గాని లేవు.
అనితకి మానసిక వికలాంగత ఉంది. స్వంత పనులే చేసుకోలేనపుడు ఈ బాధ్యతలను ఎలా నిర్వర్తించగలదు? తనకు మానసిక వికలాంగత గల బిడ్డ పుడ్తే ఎలాగ?
అనిత ఎప్పటికి పెళ్లి చేసుకోకుండా ఉండాలని నీవు అనుకుంటున్నావా? మనం మానసిక శాస్త్రవేత్తను కలిసి అతనితో చర్చించి ఒక పరిష్కారానికి రావడం మంచిది.
పాఠశాల
మానసిక వైద్యుడు

### 266. మానసిక వికలాంగత గల వ్యక్తులు పెళ్లి చేసుకోవచ్చా?

పెళ్లి అనేది ఇద్దరి వ్యక్తుల సమ్మతిపై ఒకటిగా జీవించాలనుకొనుట, దీంట్లో భార్యా భర్తలు ఒకరితో ఒకరు సర్దుకు పోవడం, వివాహ జీవితంలో రోజువారి బాధ్యతలను నెరవేర్చుకోవడంలో సామర్థ్యాన్ని కలిగి ఉండడం, పిల్లల్ని కనిపెంచడం, భవిష్యత్తు గురించి ప్లాన్ చేసుకోవడం, కుటుంబం జరగడానికి కావలసిన ఆర్థిక సదుపాయాల్ని కలిగి ఉండడం లాంటి అనేక విషయాలన్నీ కలిసి ఉంటాయి. మానసిక వికలాంగులు ఎంతవరకు దాంపత్యజీవితానికి సంబంధించిన పనులను చేయగలుగుతారో అనే విషయాలను పెళ్లికి ముందు ఆలోచించుకోవలసి ఉంటుంది.

అయితే మనదేశం చట్టం ప్రకారం మానసిక వికలాంగులను మైనర్లుగానే గుర్తిస్తుంది. వారు ఎటువంటి ఒప్పందాలలోను పాలు పంచుకోలేరు. అందువలన మానసిక వికలాంగత గలవారి మధ్యన జరిగిన పెళ్లి చట్టసమ్మతము కానిదై పెళ్లిగా గుర్తించబడదు.

### 267. పెళ్లి మానసిక వికలాంగతను బాగు చేస్తుందా?

కొందరు తల్లిదండ్రులు వాళ్ల మానసిక వికలాంగతగల పిల్లలకు వైవాహిక జీవితం ద్వారా మరియు దీని వలన గలగే బరువు బాధ్యతల ద్వారా మానసిక వికలాంగతను బాగు చేయవచ్చునని అనుకుంటారు. కాని యిది నిజం కాదు.

### 268. మానసిక వికాలంగత గల వ్యక్తికి పెళ్లి చేయాలని నిర్ణయించేముందు ఏఏ విషయాలను గమనించుకోవాలి?

ఈ క్రింది విషయాలను మానసిక వికలాంగత గల వ్యక్తికి పెళ్లిచేయాలని నిర్ణయించినపుడు ముఖ్యంగా గమనించాలి.

- మానసిక వికలాంగత గల వ్యక్తి యొక్క స్థాయి,
- ఆర్థిక స్థోమత, వృత్తి మరియు పిల్లలను పెంచగలిగే శక్తి,

- యిరువురు వ్యక్తుల మధ్య మానసిక వికలాంగతకు సంబంధించిన పూర్తి అవగాహన కలిగి ఉండడం.

***269. మానసిక వికలాంగత కలిగిన వ్యక్తికి జీవితాంతము సహాయము అవసరము అందువలన కొందరు తల్లిదండ్రులు మామూలు వ్యక్తులతో లేక యితర వికలాంగత కలిగిన వారితో తమ కూతురు/కొడుకును యిచ్చి పెళ్లి చేయాలను కొంటారు. ఇది మంచిదేనా?***

పెళ్లి అంటేనే కలిసి జీవించగలగడం, మానసిక వికలాంగత గల వ్యక్తి ఎంతకాలం అవతల వ్యక్తి యొక్క అవసరాలను సంతృప్తి పరచగలడో చూడాలి. లేకపోతే మామూలు తెలివితేటలు గలిగిన భార్య/భర్త గాని బైట సంబంధాలు పెట్టుకొనేందుకు గాని తిరిగి పెళ్లి చేసుకొనేందుకుగాని దారి తీయవచ్చు. అందువలన మానసిక సంఘర్షణలకు గురైన మానసిక వికలాంగత గల వ్యక్తి తీవ్రమైన పరిస్థితులకు గురికావడం జరుగుతుంది. ఈ విషయంలో మానసిక వికలాంగత గలిగిన వ్యక్తికి జీవితాంతము సహాయము చేయడానికి, కుటుంబానికి సంరక్షణ యివ్వడానికి ఉపయోగపడే వేరే దార్లున్నవి. ఈ విషయంలో సలహా పొందడం కోసం క్లినికల్ సైకాలజిస్టును గానిశిక్షణ పొందిన సోషల్ వర్కర్స్‌ను గాని కలవడం మంచిది.

***270. మానసిక వికలాంగులైన తల్లిదండ్రులకు మామూలు బిడ్డ పుట్టే అవకాశాలేమైన ఉన్నాయా?***

తల్లిదండ్రులలో ఒకరికి మానసిక వికలాంగత ఉన్నట్లైతే మామూలు బిడ్డ పుట్టే అవకాశాలు, పరిసరాలు లేక జన్యుసంబంధమైన కారణాల వలన గాని అధారపడి ఉంటాయి. యిప్పటి వరకు ఈ విషయాలపై ఎటువంటి పరిశోధనలు జరుగలేదు. ఉన్న సమాచారాన్ని బట్టి ఎక్కువ మంది పిల్లలు మామూలు తెలివితేటలతో పుట్టారు. అయితే మానసిక వికలాంగత కల్గిన తల్లి/తండ్రి గాని ఉన్నట్లైతే మానసిక

వికలాంగత కల్గిన పిల్లల శాతం ఎక్కువని మాత్రము చెప్పవచ్చు. ఈ విషయం మీద జనటిక్ కౌన్సిలర్‌ను సంప్రదించవచ్చును.

*271. మానసిక వికలాంగత కలిగిన వ్యక్తితో జరిగే పెళ్లి ఎంతవరకు మంచి ఫలితాన్ని యిస్తుంది?*

ఆర్థిక వనరులు, ఉద్యోగము సంపాదించుకొని నిలబెట్టుకోగలిగేశక్తి ఉండి, వైవాహిక సంబంధాలను అర్థం చేసుకోగలగడం మొదలైన విషయాలు పెళ్లిలో మంచి పలితాల్ని ఇవ్వడానికి దోహదపడతాయి. అక్కడక్కడ దొరికే సమాచారాన్ని బట్టి ఉద్యోగం, ఆర్థికస్థోమత గల మానసిక వికలాంగులు మామూలు వ్యక్తులకన్నా ఎక్కువగా సమస్యలలో పడ్డారు. మరికొన్ని సమాచారాల్ని బట్టి మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులలో పెళ్లైన వారు సామాజికంగా ఒంటరితనానికి లోనవుతారు. వారికి ఎక్కువ మంది స్నేహితులు ఉండరు. వారికి వారి కుటుంబం నుండి అవసరమైన సహాయం కూడ లభించదు.

*272. మానసిక వికలాంగత గల వ్యక్తి సంపాదించలేక పోయినా తల్లిదండ్రులు పూర్తి సహకారాన్ని ఇచ్చినట్లైతే అతనికి పెళ్లి చేయడం మంచిదేనా?*

ముందు చెప్పినట్లుగా పెళ్లి అనేది ఒకరితో ఒకరు కలిసి ఉండడం. తమ బిడ్డకు పెళ్లి చేయాలని నిర్ణయం తీసుకొనేముందు ఈ క్రింది విషయాలను తల్లిదండ్రులు/ సంరక్షకులు గమనించాలి.

- మానసిక వికలాంగత గల వ్యక్తి యొక్క పరిస్థితిని అతని/ఆమెను చేసుకోబోయే వ్యక్తి పూర్తిగా అర్థం చేసుకొని ఒప్పుకొని ఉండాలి.
- తరచు అవసరమైన ఆర్థిక సహాయం మరియు ఇతర వనరులు, ఉద్యోగస్తోమత, పిల్లల్ని కని పెంచగలిగిన శక్తి ఉండాలి.

- చివరగా నిర్ణయాన్ని తీసుకొనేపుడు క్లినికల్ సైకాలజిస్టును గాని, శిక్షణ పొందిన సోషల్ వర్కర్‌నుగాని సంప్రదించి సలహా తీసుకోవలెను.

***273. మానసిక వికలాంగతగల వ్యక్తులను వారు ఎదుర్కొనే అవహేళనలనుండి కాపాడ్డం కోసం అదే కుటుంబంలోని వ్యక్తికిచ్చి పెళ్లి చేయడం మంచిదేనా?***

మానసిక వికలాంగత గల్గిన వ్యక్తులకు జీవితాంతము ఉండే సమస్యలకు పెళ్ళి పరిష్కారము కాదు. మానసిక వికలాంగత కలగడానికి ఒక కారణము రక్త సంబంధం కలవారిని పెళ్లి చేసుకోవడం. ఒకే కుటుంబంలోని వ్యక్తిని పెళ్లి చేసుకోవడం వలన మానసిక వికలాంగత ఉన్న వ్యక్తికి జీవితాంతము కలిగే సమస్యలకు పరిష్కారము కనుకొనుటకు సోషల్ వర్కర్ ద్వారా గాని లేక క్లినికల్ సైకాలజిస్టును గాని ప్రత్యేక శిక్షకునిగాని సంప్రదించవచ్చును.

***274. మానసిక వికలాంగత ఉన్నమా బిడ్డ పెళ్లి దానికి సంబంధించిన మిగతా విషయాలలో మాకు సహాయమిచ్చే వాళ్లు ఎవరైనా ఉన్నారా?***

క్లినికల్ సైకాలజిస్టుగాని, శిక్షణ పొందిన సోషల్ వర్కర్‌నిగాని, జెనిటిక్ కౌన్సిలర్‌గాని, సైక్రియాట్రిస్టుగాని పై విషయాలలో మీకు సహాయపడగలరు.

***275. మానసిక వికలాంగత ఉన్న వ్యక్తిని వివాహము చేసుకొని మామూలు తెలివి తేటలు ఉన్న వ్యక్తి ఎటువంటి సమస్యలు ఎదుర్కొంటాడు?***

అందుబాటులో ఉన్న నివేదికలు అనుభవం ద్వారా తెలుసుకొన్నవే. వాటిలో ఎక్కువగా

- లైంగిక అసంతృప్తి,
- పెళ్లికి సంబంధించిన సమస్యలు
- పిల్లలకు జన్మనివ్వడం మరియు పిల్లల్ని పెంచడానికి సంబంధించిన సమస్య.



వివాహము మానసిక వికలాంగులను సరిచేయలేదు

***276. శిక్షణ యివ్వడం ద్వారా మానసిక వైకల్యం కలిగిన వ్యక్తి పెళ్లి వలన కలిగే కుటుంబ బాధ్యతల్ని నిర్వహించగలరా?***

మానసిక వికలాంగత యొక్క తీవ్రతను బట్టి ఆయా వ్యక్తులకు కుటుంబ బాధ్యతలకు సంబంధించిన శిక్షణనివ్వవచ్చును. ఎక్కువమంది మానసిక వికలాంగత గల తల్లిదండ్రులకు ఆర్థికంగా సహాయము, ఆరోగ్యము మరియు పిల్లల సంరక్షణ అవసరముంటుంది. ఇంటిని నడపడంలో కలిగే రోజువారి సమస్యలను పరిష్కరించుకొనుటకు సహాయం కావాలి. పైన వివరించిన విషయాలన్నింటికి ప్రొఫెషనల్స్ కాని, తల్లిదండ్రుల సహాయముకాని పొందవచ్చును.

***277. మానసిక వికలాంగతగల వ్యక్తులతో జరిగే వివాహాలు ఎంతవరకు నిలబడగలుగుతున్నవి?***

మానసిక వికలాంగత గలిగిన వ్యక్తులతో వివాహముల నిలకడ గురించి మన దేశంలో యిప్పటి వరకు ఎటువంటి పరిశోధనలు చేయలేదు. అనుభవ పూర్వకంగా దొరికే సమాచారాన్ని బట్టి సంఘసేవ సంస్థల ప్రాముఖ్యతను ఒత్తి చెప్తున్నవి. ముఖ్యంగా క్లినికల్ సైకాలజిస్ట్‌గాని, సోషల్‌వర్కర్ గాని ఈ విషయంలో సహాయం అందించ గలుగుతున్నారు.

***278. మానసిక వికలాంగత గల వ్యక్తులకు పెళ్లి చేయదలిస్తే వారి తల్లిదండ్రులు ఎటువంటి నష్టాన్ని, బాధ్యతలను ఎదుర్కొనుటకు సిద్ధపడాలి?***

తలిదండ్రులు మానసిక వికలాంగత గల పిల్లల పెళ్లి ద్వారా గలిగే నష్టాన్ని గాని, బాధ్యతలను గాని వారి భుజస్కంధాల మీద వేసుకొనుటకు సిద్ధపడాలి.
అవి:-

- మానసిక వికలాంగత గలిగిన వ్యక్తికి మానసిక వికలాంగత గల బిడ్డ పుట్టే అవకాశం ఉండడం.

- పుట్టే బిడ్డ యొక్క సంరక్షణాభారాన్ని తీసుకొనుటకు సిద్ధపడాలి.
- అవసరమైనపుడల్లా ఆర్థిక సహాయాన్ని అందించాలి.
- మానసిక వికలాంగతగల వ్యక్తిని బైటనుండి కలిగే వత్తిడులు మరియు అసమానతల నుండి రక్షించాలి.
- మానసిక వికలాంగత యొక్క తీవ్రతనుబట్టి ఆ వ్యక్తి యొక్క కుటుంబ భారములో వ్యక్తిగతంగా సహాయం అందించుటకు సిద్ధపడాలి.
- మానసిక వికలాంగత గల వ్యక్తిని వివాహనంతరము భార్య/భర్త వదిలిపోవుట గాని విడాకులు తీసుకొనుట గాని జరిగే ఆస్కారం ఉంటుంది.

***279. మానసిక వికలాంగత గలిగిన మా కుమార్తెను వికలాంగత లేని వ్యక్తితో వివాహము జరిగి 8 సంవత్సరముల మానసిక వికలాంగత కలిగిన కూతురు కూడా ఉంది. వాళ్లంతా మాతోనే ఉంటున్నారు. కొంత కాలమునుండి నా కుమార్తె తన భర్త, బిడ్డలతో వేరుగా ఉండాలని మొండికేస్తున్నది. నేనేం చేయ్యాలి?***

ప్రతి ఒక్కరికి తమ యిష్టప్రకారము ఎక్కడ ఉండాలో నిర్ణయించుకొనే హక్కు ఉంటుంది. ఒకవేళ మానసిక వికలాంగత గల మీ కుమార్తె తన కుటుంబాభారాన్ని పూర్తిగా మోయగలను అని అనుకంటే తప్పని సరిగా తన కాళ్లపై తను నిలబడి బాధ్యతను సక్రమంగా నెరవేర్చటానికి తల్లిదండ్రులు ప్రోత్సహమివ్వాలి. ఏమైన్పటికి క్లినికల్ సైకాలజిస్టు గాని, శిక్షణపొందిన సోషల్ వర్కర్ సలహా పొందడంగాని మంచిది.

## NOTES

# 13

# తల్లి దండ్రుల సహకారము

మానసిక వికలాంగత గలిగిన వ్యక్తులకు, వారి కుటుంబాలకు అవసరమైన సహకారాలు అందించడంలో తలిదండ్రులు అతి ముఖ్యమైన పాత్రను పోషిస్తారు. గత శతాబ్దంగా చాలామంది తల్లిదండ్రులు వారి మానసిక వికలాంగత కల్గిన పిల్లల సంక్షేమం కోసం ఎన్నో సంఘాలుగా ఏర్పడుతున్నారు. ఇది ఎక్కువ మానసిక వికలాంగత గల్గిన వ్యక్తుల కోసం పునరావాస కార్యక్రమములో ముఖ్యమైన ఘట్టంగా చెప్పుకోవచ్చు. అంతే కాకుండా తల్లిదండ్రుల సహకారం ఎక్కువైన కొద్దీ మానసిక వికలాంగుల సేవలలో కూడ గుణాత్మకంగా ఎంతో మార్పు కనిపిస్తుంది.

తల్లిదండ్రుల సంఘాలు, వారి పిల్లల అవసరాలను బట్టి సేవా కేంద్రాలను, ప్రత్యేక పాఠశాలలను, శిక్షణ మరియు, ఉత్పత్తి కేంద్రాలను నడుపుతున్నారు. అంతే కాకుండా ఎంతో మంది యితర తల్లిదండ్రులకు అవసరమైన సమాచారాన్ని, మానసిక స్థైర్యాన్ని, అవేర్‌నెస్ (చైతన్య) కార్యక్రమాలను ఏర్పాటు చేయ్యడం వంటి ఎన్నో విషయాలలో వారు భాగం పంచుకొంటారు. ఈ అధ్యాయంలో తల్లిదండ్రుల సహకారం మరియు వారి సంఘాల గురించి తెలుసుకుంటారు.


ప్రతివారము బిడ్డను శిక్షణ కోసం మీ దగ్గరకు తీసుకు రావడం మాకు చాల కష్టంగా ఉంది.
ఆ సంగతి నాకు తెలుసు. మీ టౌన్‌లో మానసిక వికలాంగత గల పిల్లలకు సేవా కేంద్రాలు లేవు. తలిదండ్రులు కొందరు కలసి మీ టౌన్‌లోనే యిలాంటి సేవా కేంద్రాలు మొదలుపెట్టే బాగుంటుందని అనుకుంటాను.
అయితే మానసిక వికలాంగత గల పిల్లలకు శిక్షణను ఎవరు యిస్తారు?
శిక్షణ పొందిన ఉపాధ్యాయుని ఎంపిక చేయడంలోను, అవసరమైనపుడు సాంకేతిక పరమైన సహాయాన్ని కూడ అందచేస్తాము.
అలాగైతే బాగుంది. నేను మిగత తల్లిదండ్రులతో ఈ విషయమై చర్చిస్తాను.

***280. మానసిక వికలాంగత కలిగిన పిల్లల శిక్షణ మరియు వారి పునరావాసములో తలిదండ్రుల పాత్ర ఏమైనా ఉందా?***

తలిదండ్రులు మానసిక వికలాంగత గలిగిన పిల్లలకు శాశ్వతమైన ఉపాధ్యాయులుగాను, సంఘంలోను కలిసి మెలిసి ఉండేటట్లు చూసే మార్గదర్శకులు గాను, ప్రథమ సంరక్షకులు గాను ఉంటారు. వారి పిల్లల గురించి తలిదండ్రులకే అందరి కంటే కూడ బాగా తెలుస్తుంది. కనుక పిల్లల శిక్షణా కార్యక్రమాలలో తలిదండ్రులను, ఉపాధ్యాయులను మరియు ఇతర ప్రొఫెషనల్స్‌ను జత చేయాలి.

***281. మానసిక వికలాంగత గల పిల్లల కుటుంబ సేవా కార్యక్రమములలో తలిదండ్రులు ఏ విధంగా సహాయ పడగలరు?***

కుటుంబ పరిస్థితులు, తల్లిదండ్రుల వైఖరి, మరియు వారి పిల్లల కోసం ఎంత సమయాన్ని కేటాయించగలరు, యింకా వారి ఆర్థిక స్థోమత లాంటి విషయాలన్ని కూడ తల్లిదండ్రుల పాత్రను నిర్ణయిస్తున్నాయి. యిప్పటివరకు మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులకు సేవలందించుటకు నేరుగా గాని, ఇతోధికంగా గాని వారి పాత్రలను 4 విధాలుగా చూడవచ్చును.

- మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులకు సేవలందించుటకు ప్రత్యేక పాఠశాలలను, వృత్తి విద్యా శిక్షణా కేంద్రాలను, ఉత్పత్తి కేంద్రాలను, తీరిక వేళలందు చేయుకార్యక్రమాలను, క్యాంపులను, తల్లిదండ్రులకు అవసరమైన సమాచారములను అందించడము మరియు ఇతర ప్రొఫెషనల్స్‌తో కలిసి వారి పిల్లలకు సేవలందించడము వంటి ఎన్నో కార్యక్రమాలలో వారి పాత్రను పోషిస్తున్నారు.
- మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులకు మరియు వారి కుటుంబాలకు సేవలందించడంలో ప్రొఫెషనల్స్‌కు ఈ క్రింది విధంగా సహకారము

అందించడము, వారి పూర్తి సమాచారిన్ని మరియు యితర కుటుంబ సభ్యుల అవసరాల్ని తీర్చడం ద్వారా,

- మానసిక వికలాంగతకు సంబంధించిన వివరాలను సంఘంలో అవేర్‌నెస్ కార్యక్రమాల ద్వార (చైతన్య) తెలియచెప్పడం, పై విషయాలపై శ్రద్ధ చూపే వ్యక్తులతో కలిపి ఎన్నో రకాల సమాచార ఉపకరణముల ద్వారా (మీడియా) సంఘంలో గట్టి సంబంధాలను ఏర్పరుచుకోవచ్చును.
- మానసిక వికలాంగత ఉన్న వ్యక్తుల పునరావాస కార్యక్రమాలు సంపూర్ణంగా ఉపయోగ పడే విధంగా ఉండటానికి పోరాడడం, వాటికి సంబంధించిన ఒక ప్రాంత, రాష్ట్ర, కేంద్ర మరియు అంతర్జాతీయ విధానాలను ఏర్పాటు చేయడంలో ముఖ్యమైన పాత్రను పోషించడము.

### *282. తల్లిదండ్రులు ఉపాద్యాయుని పాత్రను పోషించే అవసరముందా?*

తల్లిదండ్రులు తల్లిదండ్రులే. ఉపాధ్యాయులు ఉపాధ్యాయులే.కరాఖండిగా చెప్పాలంటే ఒకరి స్థానాన్ని మరొకరు పొందలేరు. అయితే తల్లిదండ్రులు వారి పిల్లలకు తెలిసో తెలియకో నేర్పిస్తూ ఉండడం వలన సహజంగానే ఉపాధ్యాయుల పాత్రను పోషిస్తూఉంటారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయుల సలహాలద్వారా వారి పిల్లలు శిక్షణా కార్యక్రమాలలో సహాయ మందించుటకు ఎంతో వీలుంటుంది. మానసిక వికలాంగత ఉన్న పిల్లలకు నేర్పించడం చాలా కష్టమైన పని. ఒకవేళ తల్లిదండ్రులెవరైనా మానసిక వికలాంగత కలిగిన పిల్లలకు శిక్షణనిచ్చుటకు నిర్ణయించుకుంటే మనదేశంలో ఉన్న ఎన్నో సంస్థలలో యిచ్చే ప్రత్యేక ఉపాధ్యాముల శిక్షణను పొందవచ్చును.

### *283. తల్లిదండ్రులు మానసిక వికలాంగత గల బిడ్డ ఉన్న మరొక తలిదండ్రులకు సహాయ మందించగలరా?*

తలిదండ్రులు తప్పని సరిగా మరొక మానసిక వికలాంగత ఉన్న బిడ్డల యొక్క తల్లి

దండ్రులకు ఎంతగానో ఉపయోగ పడగలరు. మానసింగానూ, అనుభవపూర్వకంగానూ తమలాగే బాధపడిన మరొక దంపతుల బిడ్డకు సంబంధించిన సమాచారాన్నే కాక అటువంటి బిడ్డ ఉండికూడ తల్లిదండ్రులుగా వాళ్ళ బాధ్యతలను నెరవేర్చగలరనే మంచి ఉదాహరణను చూపించగలరు.

ఆ దంపతుల యొక్క ఎన్నో అనుమానాలను తీర్చి తమ అనుభవాలను వారితో పంచుకొని సలహాలు, సమాచారాన్ని అందించడం లాంటి ఎన్నో సహాయ సహకారాల్ని అందించగలరు.

మరికొన్ని సంఘాలు పైన వర్ణించిన విధంగానే తలిదండ్రులనుంచి తలిదండ్రులకు సహకారాన్ని ఇచ్చే పద్ధతులను అవలంబించడం ఎన్నో మంచి ఫలితాల్నిస్తున్నాయి.

***284. బిడ్డ యొక్క అవసరాల్ని తలిదండ్రులు ఉపాధ్యాయులకు ఏవిధంగాన సహాయపడగలరు?***

మానసిక వికలాంగత ఉన్న వ్యక్తి ఎక్కువ సమయము వారి తలిదండ్రుల దగ్గరే గడుపుతాడు. అందువలన తలిదండ్రులు ఆ బిడ్డయొక్క పెరుగుదలలో అవసరమైన పద్ధతులను తయారుచేయడం ద్వారా వారి పిల్లల ప్రత్యేకమైన సమస్యలను గుర్తించి ఆ సమస్యలను కార్యక్రమములోనికి చేర్చడం లాంటి విషయాలలో సహాయపడగలరు.

పిల్లల ప్రవర్తనలకు సంబంధించిన కొత్త అలవాట్లు నేర్పించడానికి వారి పిల్లలకు ప్రోత్సాహాన్ని యివ్వగలరు. ఈ విషయం మీద ఉపాధ్యాయులు కూడ తల్లిదండ్రుల సహకారాన్ని తీసుకొని అవసరమైన పిల్లల శిక్షణా కార్యక్రమాల్ని సహజమైన పరిసరాల్లో (ఇంట్లో.... వీధులలోను) నేర్చుకొనేట్లు చూడాలి.

***285. తల్లిదండ్రుల అవసరాలు తీర్చుకొనుటకు అందరూ కలవాల్సిన అవసరముందా?***

తల్లిదండ్రుల సహకారాన్ని పెంపొందించుకోడానికి మరియు వారికై వాళ్ళు వారి పిల్లల విషయంలో సహాయమిచ్చుకోడానికి, వారి పిల్లల మరియు యితర కుటుంబ

సభ్యుల అవసరాలు తీర్చడానికి తప్పని సరిగా తలిదండ్రులు కలిసి సంఘాలుగా ఏర్పడడం చాలా అవసరము.

***286. మనదేశంలో తలిదండ్రుల సంఘాలు యిప్పటి వరకు ఏమైనా ఉన్నాయా?***

మనదేశంలో మొదటి తలిదండ్రుల సంఘం 1960లో బి.ఎమ్ ఇన్స్టిట్యూట్, అహమ్మదాబాద్‌లో ఏర్పడింది. దాని తర్వాత 70 మరియు 80 దశాబ్దాలుగా ఎన్నో తలిదండ్రుల సంఘాలు దేశం నలువైపుల నుండి పెరగడం మొదలైనాయి. యిప్పటి వరకు 40 (నలభై) రిజిస్టరైన తలిదండ్రుల సంఘాలు ఎన్నో రకాలైన కార్యక్రమాల ద్వారా మానసిక వికలాంగత గల వ్యక్తులకు వారి కుటుంబాలకు సహాయము చేస్తున్నాయి.

ప్రతి సంవత్సరము నాలుగు, ఐదు తల్లిదండ్రుల సంఘాలు ఏర్పడుతున్నవి. ఈ సంఘాల గురించి మరియు వాటి కార్యక్రమాలు ఎన్.ఐ.ఎమ్.హెచ్. సికింద్రాబాద్ వారు వెలువరించిన డైరెక్టరీలో చూడవచ్చు.

***287. తల్లిదండ్రుల సంఘాలు ఏవిధంగా ఏర్పాటు చేయవచ్చు?***

వారి పిల్లల మీద శ్రద్ధ ఉన్న తల్లిదండ్రులు ఒక సంఘంగా ఏర్పడవచ్చును. ఈ క్రింద యిచ్చిన కొన్ని అంశాలను గమనించడం ముఖ్యము.

- సంఘం యొక్క లక్ష్యాలు మరియు ఉద్దేశాలను, యిప్పటి వరకు వారి అవసరములను మరియు భవిష్యత్ ప్రణాళికలను తయారు చేయాలి.
- సంఘం ఏర్పాటు, అది నడవడానికి అవసరమైన నిబంధనలు మరియు చట్టాల్ని ఏర్పాటు చేసుకోవాలి.
- సంఘసభ్యుల వివరాలు, వారు ఏ విధంగా ఎన్నికౌతారు లాంటి విషయాలు, వీరిలో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కోశాధికారి, మరియు యితర సభ్యులు ఉండాలి.

- ఎనిమిది (8) మంది సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చు. తల్లులు, తండ్రులు వేర్వేరు సభ్యులుగా పరిగిణించబడతారు.

### *288. తల్లిదండ్రుల సంఘానికి ఎటువంటి లక్ష్యాలను పెట్టుకోవాలి?*

మానసిక వికలాంగత గల పిల్లల తలిదండ్రులు ఎన్నో ఉద్దేశాలతో సంఘాలుగా ఏర్పడుతాయి. కొన్ని సంఘాలు వారి అవసరాలను బట్టి పాఠశాలను గాని, వృత్తి విద్యా శిక్షణా కేంద్రాలను గాని, యితర తలిదండ్రుల సమాచార సలహా సహాయాలు యివ్వడం వంటి కార్యక్రమాలను చేస్తున్నారు. వీటన్నిటితో సహా ప్రతిసంఘము యొక్క లక్ష్యము ఈ క్రింది విధముగా ఉండవచ్చు.

- సరియైన సహకారము మానసిక వికలాంగత గల వారి కుటుంబాలకు అందించడము, వారి వ్యక్తిగత జీవితము గౌరవంగా యితర సంఘ సభ్యులలాగానే జీవించుటకు సహకరించడము.
- మానసిక వికలాంగత గల వ్యక్తికి, కుటుంబ సభ్యులకు మరియు వారి శ్రేయోభిలాషుల మధ్య సంబంధాలను పటిష్టపరచడం.
- మానసిక వికలాంగత గల వ్యక్తి వ్యక్తిగతంగా సంఘంలో అభివృద్ధి పొందడానికి దోహదమయ్యే పరిసరాలను కలిగిఉండడము.

### *289. తల్లిదండ్రుల సంఘాన్ని ఏర్పాటు చేయడంలో ప్రొఫెషనల్స్ పాత్ర ఏమిటి?*

తల్లిదండ్రులు ఎక్కువ మంది ప్రొఫెషనల్స్‌కి వ్యక్తిగతంగా తెలియడం వలన ఆ తలిదండ్రులు ఒకరినొకరు కలవడానికి అవకాశాన్ని కల్గించడం. వారి వారి అవసరాలను బట్టి సమావేశాలను ఏర్పాటు చేయ్యడం, తల్లిదండ్రుల మధ్య నమ్మకాన్ని కలిగించడం, ఒకరి అవసరాలను మరొకరు తీర్చేటట్లు చూడడం, అవసరమైన విధానాలను, కార్యక్రమాలను పెంపొందించి అమలుపరచడం, అవసరమైన సలహాలనివ్వడం, సంఘంలో యితర వనరులను సమీకరించుటకు అవసరమైన ప్రోత్సాహాన్నివ్వడం,

మరియేయితర విషయములలోగాని తల్లిదండ్రులు ఒకరినొకరు సహాయాన్నందించుకోవడం.

*290. సభ్యులందరి అవసరాలన్ని తల్లిదండ్రుల సంఘం తీర్చవలెనా?*

సభ్యులైన తల్లిదండ్రులు ఒక సంఘంగా ఏర్పడ్డానికి కారణం వారి అవసరాల్ని తీర్చుకొనుటకు, వారి పిల్లల పునరావాస కార్యక్రమము ధృడపరచుటకు తల్లిదండ్రులంతా ఒక సంఘంగా ఏర్పడినపుడు కొన్ని అవసరాలు వారందరికి సమానంగా ఉండవచ్చు. అందువలన ప్రతి ఒక సభ్యుల అవసరాల్ని తీర్చడం సంఘానికి వీలుకాకపోవచ్చు. అయితే ఆ అవసరాల్ని తీర్చడానికి సంఘంపాటుపడాలి. ఈ విధంగా వారి అవసరాలను ప్రాముఖ్యతను బట్టి పరిష్కరించుకోవాలి. వారి యొక్క అవసరాలను తీర్చుకోవడంలోనే సంఘం యొక్క ప్రాముఖ్యత పెరిగి సంఘం మరి కాస్త స్థిరపడుతుంది.

*291. దేశంలో ఉన్న తల్లిదండ్రుల సంఘాలు ఎటువంటి కార్యక్రమాలను తీసుకున్నవి?*

సంఘాలు వారి పిల్లల మరియు కుటుంబ అవసరాలను బట్టి పునరావాస కార్యక్రమాలను గట్టిపరచడం కోసం ఎన్నో విధాలుగా పాటుపడుచున్నవి. అవి ఏవంటే:-

- మానసిక వికలాంగులైన వ్యక్తులకు సేవా మరియు శిక్షణా కార్యక్రమాలు, ప్రత్యేక పాఠశాలలు, వృత్తి శిక్షణా కేంద్రాలు, మరియు ఉత్పత్తి కేంద్రాలు,
- తల్లిదండ్రుల సంఘ సమావేశాలలో క్రొత్త క్రొత్త సమాచారాలను నిపుణుల ద్వారా మాట్లాడించడం, సమాచార లేఖలు, పత్రికలు మరియు చర్యలు,
- సంఘ సభ్యులందరు పిక్నిక్‌ల ద్వారాను, ఆటపాటల ద్వారాను వారి మానసిక వికలాంగత ఉన్న పిల్లలకు మరియు యితర కుటుంబసభ్యులకు తీరిక వేళల



తలిదండ్రులు పాల్గొనడం వలన అర్థవంతమైన కార్యక్రమాలుండడానికి వీలవుతుంది

కార్యక్రమాలనందించడం,

- తల్లిదండ్రుల నుండి తల్లిదండ్రులకు సమాచారాన్నందించే పద్ధతి ద్వారా ఇతర కుటుంబ సభ్యుల అవసరాలను తీర్చడం,
- ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయ్యడం,
- తల్లిదండ్రులకు మధ్యవర్తి పాత్రను పోషించడం,
- మానసిక వికలాంగత గల పిల్లల వారి కుటుంబాల అవసరాలు మరియు హక్కుల గురించి పోరాడడం, ప్రాంతీయ, రాష్ట్ర, కేంద్ర మరియు అంతర్జాతీయ విధానాలకు అవసరాలకు తగినట్లుగా ఉండేటట్లు పోరాడడం.

### *292. తల్లిదండ్రుల సంఘాలలో సభ్యులుగా ఎవరుండాలి?*

మానసిక వికలాంగ పిల్లలయొక్క తల్లిదండ్రులనిద్దరిని తప్పకుండా తల్లిదండ్రుల సంఘాలలో మొదటి మెంబర్లుగా చేసి పనులను సమానంగా కలిసి చేసేట్లు ప్రయత్నించాలి. తల్లిదండ్రుల సంఘాలలో ముఖ్యంగా తల్లిదండ్రులుండడం వలన సంఘలక్ష్యాలను కేంద్రీకరించడానికి వీలవుతుంది. అంతే కాకుండా సంఘశ్రేయోభిలాషులు సంఘలక్ష్యాలను త్వరగా చేర్చుకొనేదానికి వ్యక్తిగతంగా ప్రాముఖ్యాన్ని జోడించి మానసిక వికలాంగులకు సహాయపడేవారు, సాంకేతిక నిపుణులు యింకా యితర హుషారు, శ్రద్ధ గలవారు మరియు వీరికి సంబంధించినవారు మెంబర్లుగా ఉండవచ్చును.

### *293. తల్లిదండ్రుల సంఘాలలో తోడబుట్టిన వారి పాత్ర ఏమిటి?*

**తో**డబుట్టిన వారు మానసిక వికలాంగ వ్యక్తులకు మరియు వారి తల్లిదండ్రులకు మద్యనున్న సహజమైన వాతావరణాన్ని పటిష్టపరచే కీలకమైన పాత్ర వహిస్తారు.

మానసిక వికలాంగుల భవిష్యత్ జీవతంలో తోడబుట్టిన వారి పాత్ర మరింతగా ఉండాలంటే చిన్నప్పటి నుండి వారికి మానసిక వికలాంగత మీద అవగాహన, అందుకు తగ్గట్లుగా శిక్షణ అనేది నిర్ణయాత్మకమౌతుంది. తల్లిదండ్రుల సంఘాలలో తోడబుట్టిన వారు ప్రత్యేకంగా ప్రాముఖ్యం గలిగిన చిన్న గ్రూపుగా మెలగవచ్చు. తద్వారా మానసిక వికలాంగులైన వ్యక్తులకు మనోరంజన కార్యక్రమాలు, తీరిక వేళలో ఆటపాటల ద్వారా బైటవారికి మరియు మానసిక వికలాంగత కలిగిన వారి తోడబుట్టిన వారి మధ్య ఆరోగ్యకరమైన సంబంధాలు ఏర్పడడానికి వీలవుతుంది. నిపుణులైన వారితో చర్చలు ఏర్పాటుచేసి తోడబుట్టిన వారి యొక్క ప్రత్యేకమైన అవసరాలను తెలుసుకొనేట్టుచేసి వాటిని ఏ విధంగా తీర్చగలరో వారి వారి అనుభవాలను చర్చలలో పంచుకొని తద్వారా వారి సంబంధాలను పెంపొందించుకోవడం వలన వారికి మరింత సహాయం దొరుకుతుంది.

*294 తల్లిదండ్రుల సంఘంలో సమాజము యొక్క పాత్ర ఏమిటి?*

తల్లిదండ్రుల సంఘాన్ని పటిష్టపరచడానికి డబ్బు మరియు యితర వనరులను సమకూర్చడము ద్వారా, ప్రజల్లో మానసిక వికలాంగ వ్యక్తుల గురించి మరియు వారి పునరావాసము గురించి సమాచారాన్నందించి వారిని చైతన్యపరచడం ద్వారా తల్లిదండ్రుల సంఘాన్ని మరింత పటిష్టంగా ఎక్కువ కాలం ఉండటానికి సాధ్యమౌతుంది.

*295. దేశంలోని తల్లిదండ్రుల సంఘాలతో, ఇతర సంస్థల మధ్య సంభందాల్ని ఏ విధంగా ఏర్పాటు చేయవచ్చు?*

జాతీయ, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల సమావేశాలలో పాల్గొంటూ, వార్తా పత్రికలలో వారి కార్యక్రమాల యొక్క ఉద్దేశాలు, లక్ష్యాలను వివరించడం ద్వారా మరియు ఇతర సంస్థలతో కలిసి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా తల్లిదండ్రుల సంఘాలు మిగతా సంస్థలతో కలిసి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా మిగతా

సంస్థలతో సంబంధాలను పెంపొందించవచ్చు. ఈ లక్ష్యాన్ని చేరడానికి మొదటిసారిగా దేశంలో ఉన్న తల్లిదండ్రుల సంఘాలన్నీ కలిసి ఎన్.ఐ.ఎమ్.హెచ్. సికింద్రాబాదు వారు 30-11-1990లో ఏర్పాటు చేసిన మొదటి జాతీయ సమావేశంలో పాల్గొన్నారు. రెండవ సమావేశం 11, 12 జూలై 94 సంవత్సరములో ఎన్.ఐ.ఎమ్.హెచ్. సికింద్రాబాదు వారు ఏర్పాటుచేశారు.

# 14

# సమాజము యొక్క సహకారము

మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులను, వారి వికలాంగతను పూర్తిగా అర్థం చేసుకొని వారిని సమాజములో ఒకరిగా ఒప్పుకున్నపుడే ఆ వ్యక్తుల పూర్తి పునరావాసం జరిగినట్లుగా చెప్పవచ్చును. శిక్షణ పొందిన మానసిక వికలాంగత గలవారు ఈ మధ్యకాలంలో మెల్లమెల్లగా సమాజాభివృద్ధికి దోహదం చేస్తున్నారు. ఈ ప్రక్రియలో సమాజ్ఞం కూడా మానసిక వికలాంగులకు మూసిన ద్వారాలను తెరచి వారి శక్తికి అనుగుణంగా అవకాశాలు కల్పించాలి. వారిని ప్రత్యేకంగా చూసి దూరంగా ఉంచడం మానుకోవాలి. కొద్ది కాలంగా ఈ విషయంలో కోరుకున్న మార్పు కనిపిస్తుంది. అయితే ఈ మార్పు యింకా ముందుకు సాగాలి. మానసిక వికలాంగతగల వారికి తోడ్పటానికి వారి ఉద్యోగస్తులు, స్నేహితులు, బంధువులు, ఆ వీధిలో నివసించేవారు, తోటి పనివారు, యిలా ప్రతివారూ కూడ ఈ కార్యక్రమానికి వారికి, వారి కుటుంబానికి తమ చేయూత నివ్వాలి. తద్వారా వారి హక్కులను వారికిచ్చి వారి పౌరత్వాన్ని సద్వినియోగపరచుకొనేట్లుగా చూడాలి. కొన్నిసార్లు తల్లిదండ్రులు, మిగితా కుటుంబసభ్యులు వారి మానసిక వికలాంగత గల వ్యక్తిని సమాజంలో చిన్నచూపు చూడ్డం, వ్యక్తిగా గౌరవాన్నివ్వకుండా వారిని తృణీకరించడంమనం ఎన్నోసార్లు చూస్తుంటాము.

పై విధంగా పేర్కొనబడిన సమాజంలోని ఈ వైఖరిని ఏ విధంగా మార్చగలం? తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు ఏమి చేయగలరు? సమాజం ఏ విధంగా మానసిక వికలాంగత గల వారితో భాగం పంచుకోగలదు? ఈ విషయాలేకాక మరెన్నో అనుమానాలకు ఈ సంచికలో జవాబులను తెలుసుకొందాము.


మీరు వేన్ చార్జీ నెలకు రూ. 200 అడుగుచున్నారు. నేనెలా యివ్వగలను. మాకు సహాయపడేందుకు వాళ్ల నాన్న కూడా బ్రతికి లేరు.
మీరే స్కూలుకు తీసుకొచ్చి తిరిగి వెంట తీసుకెళ్లవచ్చు గదా?
ప్రిన్సిపాల్
అదెలా చెయ్యగలను. 10 సం॥ల వికలాంగుడైన నా బిడ్డను ఎత్తుకొని 3 బస్‌లు మారి రావడం, తిరిగి వెళ్లడం నాకు చాలా కష్టమైనపని.
నేనేం చేయగలనో ఆలోచిస్తాను వచ్చే వారం వచ్చి కలవండి.
ప్రిన్సిపాల్
మరుసటి వారం
నేను టాక్-మాక్ కంపెనీ యజమానితో మాట్లాడాను. వాళ్లు మీబిడ్డకు వేన్‌చార్జీలు చెల్లించేందుకు ఒప్పుకున్నారు.
ప్రిన్సిపాల్
వారు దయతో చేసిన సహాయానికి వారిని వారి కుటుంబాన్ని దేవుడు దీవిస్తాడు. నేను చాలా దిగులుపడ్డాను. వారు నా సమస్యను పరిష్కరించారు.

*296. మానసిక వికలాంగత అనేది సామాజిక సమస్యా?*

మానసిక వికలాంగత ఉన్న వ్యక్తిని సంఘంలో భాగంగా చూడడం అనేది సమాజం ఆ వ్యక్తులను ఏ విధంగా చూస్తుంది, అన్న విషయం మీద ఆధారపడి ఉంది. సమాజాభివృద్ధిలో మానసిక వికలాంగత గల వ్యక్తి యొక్క పాత్ర ఎంత ఉపయోగకరంగానూ మరియు ఉత్పత్తి దాయకంగాను ఉండేదాన్ని బట్టి ఆ వ్యక్తి యొక్క విలువ ఉంటుంది. మానసిక వికలాంగులైన వ్యక్తులను బైట సమాజంలో కలవకుండా దాచిపెట్టడం వల్ల అతను నిరుపయోగకరమని మరియు విలువలేనివాడని వెలకట్టారు. మానసిక వికలాంగులైన వ్యక్తులను వారి కాళ్లపై వారిని నిలబడేట్టు చేసి వారికి సమయోచితమైన స్థానం కల్పించడమే వారికిచ్చే శిక్షణ యొక్క ముఖ్యోద్దేశము.

*297. మానసిక వికలాంగులైన పిల్లలు గల కుటుంబాలు తాము ఒంటరి వాళ్లమనే భావనను పెంపొందించుకుంటారు. దీని వలన కుటుంబాలపై దుష్ప్రభావం కలుగుతుందా?*

సామాజికంగా ఒంటరిగా ఉంచబడడం అనేది 2 విధాలుగా జరుగుతుంది. సమాజం వారికి స్థానం యివ్వకపోవడం ఒకటి. మానసిక వికలాంగత గల వ్యక్తి కుటుంబం సంఘంలో ఎటువంటి కార్యక్రమములలోను పాలుపంచుకోకుండా అవహేళనలకు గురవుతుంది అది తప్పని సరిగా మానసిక వికలాంగత గల బిడ్డయొక్క పెరుగుదలలో దుష్ప్రభావాన్ని చూపించవచ్చు. అంతేకాకుండా సంఘంలో స్నేహితుల నుండి తోటి పనివారి నుండి, దూరబంధువుల నుండి, చుట్టుప్రక్కల నివసించే వారి నుంచి మానసికంగాను, మరింకేవిధంగానైనా సహకారము లభించదు. కుటుంబము మానసిక వికలాంగత గల బిడ్డ వలన కలుగు సంఘర్షణను మరియు ఆ ఒత్తిడి నుండి తట్టుకొనుటకు సంఘంలో లభించే సహకారము ఎంతో తోడ్పడుతుంది.

*298. సంఘం నుంచి లభించే సహకారం పెంపొందించడంలో తల్లిదండ్రుల యొక్క పాత్ర ఏమిటి?*

మానసిక వికలాంగత గల వ్యక్తుల అవసరాలు తీర్చడానికి సంఘం నుండి లభించే సహకారము చాలా ముఖ్యము. సమాజములో మిగతా వ్యక్తులందరికి మానసిక

వికలాంగత గురించి పూర్తిగా తెలియాలి. వారి ప్రత్యేక అవసరాలుగాని, తాము వారికివ్వవలసిన సహకారము, సరైన స్థానాన్ని యివ్వడం వలన మానసిక వికలాంగులైన వ్యక్తులు తమకు తాము సహాయము చేసుకొని తిరిగి సమాజాభివృద్ధిలో ఎక్కువపాలుపంచుకొనుటకు వీలవుతుంది. సంఘం నుండి సహకారం పెంపొందించడానికి తల్లిదండ్రులు ఈ క్రింది విధంగా చెయ్యాలి.

- వారి మానసిక వికలాంగత గల పిల్లల్ని మిగతా పిల్లలతోగాని, చుట్టుప్రక్కల నివసించే వారితో గాని కలవనివ్వాలి.
- వీలున్నపుడల్లా మానసిక వికలాంగత గల వ్యక్తుల గురించి, వారి అవసరాలు వారికి గల సామర్థ్యం గురించి చుట్టుప్రక్కల వారితో చెప్పాలి.
- మానసిక వికలాంగత గలవారు ఉత్పత్తి చేసిన వస్తువులను ఎగ్జిబిషన్ల రూపేణా ప్రజానీకానికి ప్రదర్శన లిచ్చి చైతన్యవంతులను చెయ్యాలి.
- మానసిక వికలాంగులైన వారి సామర్థ్యం గురించి వీలైనపుడల్లా పత్రికలలో వ్రాస్తుండాలి.

***299. మానసిక వికలాంగులైన పిల్లలు గల తల్లిదండ్రులకు పిల్లల గురించి బైటవారితో చెప్పడం అతి పెద్ద సమస్యగా భావిస్తారు. వీరియొక్క విలువ గురించి బైటసమాజానికి తెలియచెయ్యడానికి మార్గదర్శక సూత్రాలేమైన ఉన్నాయా?***

కొంత మంది తల్లిదండ్రులు మానసిక వికలాంగులైన వారి పిల్లలను బైట ఫంక్షన్లకు, పార్టీలకు తీసుకెళ్లరు. ఎందుకంటే బైటవారు తమ బిడ్డను గురించి వేసే సవాలక్ష సందేహాలకు జవాబులు యివ్వడం కష్టమౌతుంది. అయితే సమాజంలో మానసిక వికలాంగత గల వ్యక్తుల విలువ, వారి సామర్థ్యం మీద ఒక అవగాహన ఏర్పడాలంటే తల్లిదండ్రులు తమ పిల్లల గురించి, వారి శారీరక పరిస్థితి గురించి ఎటువంటి సందేహాలకు తావివ్వకుండా అందరికి తెలియచేయ్యాలి. అయితే యిలా నిష్కల్మషంగా వారి పిల్లల గురించి బైటవారికి చెప్పగలగాలంటే వారికి ఎంతో మానసిక స్థైర్యం అవసరం. దాంతోపాటు ఇటువంటి బిడ్డకు జన్మనిచ్చినందుకు ఏదో నేరం చేసినట్లుగా

అనుకోవడంగాని, సిగ్గుపడ్డంగాని చేయకూడదు. దాంతోపాటు తమబిడ్డ విషయం బైటవారితోచెప్పేటప్పుడు బిడ్డ గురించిన నిజాలు దాచకుండా, సంకోచం లేకుండ చెప్పాలి. చెప్పే విషయాల్లో తమ బిడ్డ చెయ్యలేని పనులకన్నా సామర్థ్యంతో చెయ్యగల పనుల గురించి చెప్పడం మంచిది.

***300. మానసిక వికలాంగత గల మాబిడ్డ యొక్క ప్రవర్తన వల్ల మొహమాటంతో మేము మా స్నేహితుల యిళ్లకు వెళ్లడం మానేశాము వాళ్లు కూడా కొందరు రావడం లేదు ఇది మా బిడ్డ మీదేమైన ప్రభావాన్ని చూపుతుందా?***

సమాజంలో కలవకుండా ఉండడం వల్ల మానసిక వికలాంగత గల వ్యక్తియొక్క నైపుణ్యతలో పెరుగుదల లోపిస్తుంది. అంతేకాకుండా సమాజం ఒప్పుకోలేని కొన్ని ప్రవర్తనల వలన బిడ్డ సంఘంలో దూరంగా నెట్టి వేయబడడానికి ఆస్కారముంది. మానసిక వికలాంగత గల పిల్లలలో మానసిక లోపాలను సరిదిద్దుకోగలం. అయితే ఎంత త్వరలో లోపాలను సరిదిద్దితే అంత మంచిది. క్లినికల్ సైకాలజిస్టులను గాని,ప్రవర్తనా లోపాలను సరిదిద్ద గలిగిన ప్రత్యేక ఉపాధ్యాయుడిని గాని సంప్రదించవచ్చును.

***301. మా వీధిలోని పిల్లలు మానసిక వికలాంగుడైన మా బాబుతో కలవడానికి యిష్టపడరు. ఈ విషయంలో పిల్లల మధ్య సంబంధాలను పెంపొందించుటకు నేనేం చేయ్యాలి?***

మానసిక వికలాంగత గల పిల్లలు ఉన్న కుటుంబాలు ఎక్కువగా చుట్టుప్రక్క కుటుంబాలవారి అక్షేపణలకు గురవుతూ ఉంటాయి. వాటిలో ఒక్కొక్కసారి సహాయపడ్డం దగ్గర నుండి భయపడడం మరియు నిరసన చూపడం కూడ జరుగవచ్చు. ఈ విషయంలో ముఖ్యంగా తల్లిదండ్రులు చుట్టుప్రక్కల వారితో మంచి సంబంధాలు పెంపొందించుకోవాలి. వారి పిల్లలను పార్టీల రూపంలో

యిళ్లకు పిలవడం ద్వారా సంబంధాలను మొదలుపెట్టవచ్చు. దీనితో ఆ పిల్లలకు కూడ మానసిక వికలాంగుడైన తమ బిడ్డతో కలవడానికి అవకాశముంటుంది. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు జారవిడుచుకోకుండా తమ బిడ్డ వికలాంగత గురించి మరియు వారి పిల్లలు ఏ విధంగా తమ బిడ్డకు సహాయం చేయగలరో అనేది వివరించి చెప్పవచ్చును. కొందరు తల్లిదండ్రులు ఆటపాటలను ఏర్పాటు చేయడం ద్వారా కూడ ఆటపాటలలో చుట్టుప్రక్కల పిల్లలతో కలవడానికి అవసరమైన శిక్షణను యివ్వాల్సి ఉంటుంది. ఈ విషయానికి సైకాలజిస్టునుగాని, ప్రత్యేక శిక్షకునిగాని సంప్రదించవచ్చును.

***302.* మానసిక వికలాంగత కలిగిన పిల్లలు మరియు వారి కుటుంబాల యెడల సమాజం చూపుతున్న నిర్లక్షవైఖరిని మార్చేందుకు వీలవుతుందా?**

ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలు మానసిక వికలాంగుల విషయమై చేస్తున్న చైతన్య కార్యక్రమాలు ప్రజలకు అర్థం చేసుకొనేందుకు సహాయము చేస్తున్నవి. అనేక విధాలుగా ముఖ్యంగా టి.వి.ల ద్వారా మానసిక వికలాంగవ్యక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ప్రజలకు ఎక్కువగా తెలియచేయడానికి సహాయపడుతున్నాయి. తల్లిదండ్రుల సంఘాలు మరియు మానసిక వికలాంగతగల వారి కోసమై ఉన్న ఎన్.ఐ.ఎమ్.హెచ్. మరియు యింకా చాలా సంఘ సేవా సంస్థలు ప్రత్యేకంగా వీరి కోసమై ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేస్తూ తద్వారా సంఘం మానసిక వికలాంగులైన వ్యక్తులను ఒప్పుకొనేందుకు సహాయపడుతున్నాయి. సరైన పద్ధతులు ఉపయోగించడం ద్వారా సమాజంలో నెలకొనియున్న వ్యతిరేఖ వైఖరిని పోగొట్టి మానసికమైన మార్పును తీసుకొని వస్తాయి. మానసిక వికలాంగుల సామర్థ్యాన్ని ప్రజలకు చెప్పడం కోసం తల్లిదండ్రులు, ప్రొఫెషనల్స్ మరియు వారి శ్రేయోభిలాషులు తమ ప్రయత్నాలను ముమ్మరంగా చేస్తుండాలి.

*303. కొందరు మా బిడ్డ మీద అతి శ్రద్ధచూపుతూ బిడ్డ చికిత్స విషయమై అనేక రకాలైన సలహాలు చెప్తుంటారు. అవన్నీ సరైనవి కావని మాకు తెలుసు. అటువంటి వానిని తప్పించుకోవడం మాకు చాల కష్టంగా ఉంది. వారిని సంబాళించడానికి ఏదైన ప్రత్యేకమైన మార్గముందా?*

ఇది యితరుల విషయాలు తెలుసుకోవాలనే కుతుహలముతోగాని, లేక మీకు సహాయము చేయాలనే ఇచ్ఛతోగాని కొందరు మీకు అవసరము లేని ఎన్నో సలహాలను యిస్తుంటారు. సాధారణంగా అలాంటి వారికి మానసిక విలాంగులపై వచ్చే సమస్యలలో చాలా కొద్దిగా మాత్రమే తెలిసి ఉంటుంది. కనుక ఏమీ దాచిపెట్టకుండా మీరు మీ బిడ్డ యొక్క పరిస్థితి గురించి వారికి తెలియబరచినట్లైతే సహాయమౌతుంది. మరియు మీరిదివరకే ఈ విషయమై ప్రొఫెషనల్స్ సలహా తీసుకున్నారని వారికి చెప్పడం మంచిది. ఆ సమయంలో కొన్నిసార్లు కష్టమౌతుంది కాని అవసరమైతే చర్చావిషయాన్ని మార్చడం సాధ్యం కాని విషయం మాత్రం కాదు. ఈ విషయంలో చివరి నిర్ణయం తల్లిదండ్రులదే అవుతుందన్న విషయం వారు గమనించాలి.

*304. మానసిక వికలాంగత గల పిల్లలు కలిగిన కుటుంబాలకు సమాజం ఏ విధంగా సహకారాన్ని అందించగలదు?*

- సమాజం అతి ముఖ్యంగా ఈ క్రింది విధాలుగా సహకారాన్ని అందించగలదు. మానసిక వికలాంగత గల వారిని తమలో ఒకరిగా ఒప్పుకొని అందరికీ యిచ్చే అవకాశాలను వారికివ్వడం. ఉదా: చదువులోను, శిక్షణలోను, ఉద్యోగము కల్పించడంలోను మరియు ఆవ్యక్తి సహజమైన జీవితానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా.

- కొంత సమయాన్ని, నైపుణ్యతను మరియు డబ్బును మానసిక వికలాంగత గల వ్యక్తుల శ్రేయస్సుకోసం పాటుపడే కార్యక్రమాలకు వెచ్చించడం.




పునరావాస కార్యక్రమాలకు మంచి ప్రోత్సాహము లభించాలంటే సమాజం యొక్క సహకారం చాల అవసరము.

***305. స్వచ్ఛంద సంస్థలైనట్టి రోటరీ, లైయన్స్, రెడ్‌క్రాస్‌వంటి క్లబ్బులు ఏవిధంగా మానసిక వికలాంగత గల పిల్లల కుటుంబాలకు సహాయపడగలవు?***

పైన పేర్కొన్న సంస్థలు మానసిక వికలాంగత గల పిల్లలున్న కుటుంబాలకు క్రింద చూపినట్లు ఎన్నో విధాలుగా సహాయపడ్తున్నాయి.

- ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయడం,
- పేదకుటుంబం నుండి వచ్చిన పిల్లవాడి శిక్షణకు బాధ్యత వహించడం ద్వారా,
- టేబుల్‌ఫ్యాన్, టైపురైటర్ మరియు యితర వస్తువులను పాఠశాలలకు విరాళమివ్వడము ద్వారా,
- పిక్నిక్, పండుగలాంటివి ఏర్పాటు చేయ్యడం,
- వికలాంగత గల విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు మంజూరు చేయ్యడం,
- వికలాంగతను గుర్తించుటకు ఏర్పాటు చేసే కాంపులకు బాధ్యత వహించడము,
- ప్రజా చైతన్య కార్యాలయంను ఏర్పాటు చేయ్యడం ద్వారాను సహాయపడ్తున్నాయి.

మానసిక వికలాంగత గల వ్యక్తుల అవసరాలను అర్థం చేసుకొని వారి కుటుంబాలను స్వచ్ఛంద సేవా సంస్థలతో, ప్రొఫెషనల్స్‌తో కలుపుటకు ప్రయత్నించడం లాంటివి ఎంతో ఉపయోగకరమైన వికలాంగతగల వ్యక్తుల శ్రేయస్సు మరియు సంక్షేమానికి సమాజమిచ్చే పెద్ద సహకారము.

***306. మత సంబంధమైన సంస్థలు మానసిక వికలాంగ వ్యక్తులకు, వారి కుటుంబాలకు ఏవిధంగా సహకారమందించగలవు?***

మతపరమైన సంస్థలు మనోవైకల్యం గల పిల్లల తల్లిదండ్రులకు ఎంతో సహకారాన్ని ఇవ్వగలవు, అంతేకాకుండా కొన్ని సంస్థలు డబ్బురూపంగా కాని వస్తురూపంగా కాని

కుటుంబాలకు సహాయం చేస్తున్నాయి. ఇటువంటి సహాయాలు మానసికంగానూ వస్తురూపంగాను తల్లిదండ్రులకు తోడ్పడము వలన ఎన్నో కుటుంబాలకు అవసరమైన చేయూత నివ్వగలుగుతున్నాయి. అయితే యిక్కడ మనం ముఖ్యంగా గమనించాల్సిందేమంటే మానసిక వికలాంగత గల పిల్లలు వారి జీవితంలో పూర్తి స్వతంత్రుడవ్వడం అనేది చాలా అవసరము. ఇందుకు క్రమబద్ధమైన శిక్షణ చాలా ముఖ్యము. ఇందుకు ప్రొఫెషనల్స్ సహాయము తీసుకోవాల్సిన అవసరము ఎంతైనా ఉంది.

# 15

# వసతి గృహము

పాశ్చాత్య దేశాలలో లాగా కాకుండా మన దేశంలో ప్రభుత్వం నడిపే ఇతర వసతి గల శిక్షణా కేంద్రాలు చాలా తక్కువ. చారిత్రాత్మకంగా చూసినట్లైతే మానసిక వికలాంగత గల వ్యక్తులకు వసతి గృహ సదుపాయాలు ఉండడం అంటే వారిని సమాజం నుండి దూరంగా ఉంచడమే. దీనివలన వారి కుటుంబ జీవితాల్లో మరియు సమాజంలో ఆటంకాన్ని తొలగించామనే భావాన్ని కలిగి ఉండేవారు. ఈ నాటి పునరావాస కార్యక్రమాలలో మానసిక వికలాంగులైన వారిని వసతి గృహాలకు (హాస్టల్) పంపడంవలన వారిని సహజ జీవితాన్నివ్వడము లేదని ప్రోత్సహించడము లేదు. ఐనప్పటికి కూడా తాత్కాలికంగా గాని, ఎక్కువ కాలం గాని హాస్టల్ సదుపాయాలు తప్పనిసరి అవ వచ్చును.

ఉదా॥ ఒక కుటుంబం అత్యంత క్లిష్టమైన పరిస్థితులలో మానసిక వికలాంగులైన వారి పిల్లలను చూచుకోనేటపుడు ఈ సదుపాయము అత్యవసరము అనవచ్చును. ఈనాడు ఒకింట మూడు భాగాలు అన్ని ప్రత్యేక శిక్షణా పాఠశాలలకు హాస్టళ్లు ఉన్నవి. తల్లిదండ్రులు వారి మానసిక వికలాంగత కలిగిన పిల్లవాడిని హాస్టల్‌లో ఉంచడం వలన ఉపయోగం ఉంటుందా? అని ఎక్కువగా అడుగుతుంటారు. హాస్టల్‌లో ఎటువంటి సదుపాయాలుంటాయి. ఏఏ కార్యక్రమాలు పెడతారు? ఈ అధ్యాయంలో తల్లిదండ్రులు అడుగుతున్న యిలాంటి సాధారణ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకుంటాము.


మనం లేకపోతే మన బిడ్డ భవిష్యత్తు ఏమౌతుంది?
నేను అబ్బాయిని హాస్టల్లో ఉంచుదామని అనుకుంటున్నాను. అది సమస్యలను తీరుస్తుంది.
మనం జాగ్రత్తగా చూసినట్లు హాస్టల్లో ఉండేవాళ్ళుచూస్తారని అనుకుంటాన్నావా?
ఇంటికన్నా మిన్నఐంది ఉంటుందని నేను అనుకోను. అయినా దేవుడికే తెలియాలి. బాబును వాళ్ళక్క చూస్తుందో లేక అన్న చూస్తాడో.
ఈ విషయం గురించి నేరుగా మన పిల్లలతో మాట్లాడి వాళ్ళ అభిప్రాయం తెలుసుకోవడం మంచిది.
IG

***307. మానసిక వికలాంగులైన వ్యక్తుల జీవనానికి ఏ పద్ధతి బాగుంటుంది?***

కుటుంబంలో తల్లి దండ్రులతో, తోడబుట్టిన వారితో కలిసి జీవించడమే అన్నిటికన్నా మేలైన పద్ధతి. యింట్లో జీవించడం వల్ల ప్రకృతి సిద్ధమైన సంరక్షణ మరియు వాతావరణం కూడ శిక్షణకి సరిపోయేటట్లుగా ఉంటుంది. మానసిక వికలాంగత గల బిడ్డ ఉండడం వలన మానసికంగా మరియు ఇతర సంఘర్షణలకు అనేక విధములుగా లోనైన ఆ కుటుంబము వసతి కోసం వెతుకుతారు. అయితే సంఘర్షణకు లోనైన ఆ కుటుంబమునకు ప్రొఫెషనల్స్ ద్వారా కుటుంబము లోపల మరియు వెలుపల పూర్తి సహకారం లబించినట్లవుతుంది. మరొక రకంగా ఈ సంఘర్షణలు కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు మరింత గట్టిగా ఉండేట్టు ప్రభావితము చేస్తాయి. శ్రమనుండి బైటపడ్డ కుటుంబం తమ బిడ్డ యొక్క శిక్షణ మరియు శిక్షణకు సంబంధించిన నిర్ణయాలు కూడ పరిణితితో కూడి ఉంటాయి.

***308. మామూలు వ్యక్తులు యుక్త వయస్సు వచ్చేటప్పటికి తమ కుటుంబంతో కలిసి లేదా వేరేగా జీవించుటకు తమ యిష్టప్రకారం నిర్ణయించుకోవచ్చు. మానసిక వికలాంగత గల వ్యక్తికి ఈ విధంగా యిష్టపడి నిర్ణయించుకొనే అవకాశం వుందా?***

ఎక్కువ మంది మానసిక వికలాంగత కలిగిన వ్యక్తులు వారికున్న మందబుద్ధి వలన మామూలు వారిలాగా కాక తాము స్వతంత్రంగా జీవించుటకు నిర్ణయము తీసుకోలేరు. మానసిక వికలాంగత గల వ్యక్తి ఎంతవరకు స్వతంత్రంగా జీవించగలడు అన్న విషయం అతనికున్న వైకల్యం యొక్క తీవ్రతనుబట్టి ఉంటుంది. ఈనాడు మనదేశంలో మానసిక వికలాంగత గల వ్యక్తి ఎక్కడ జీవించాలి అనే విషయంపై రెండు అవకాశాల ద్వారా నిర్ణయించుకోవచ్చు. అవి కుటుంబ సభ్యులతోగాని, ఒకసంస్థలోగాని జీవించవచ్చు.

***309. హాస్టల్ అంటే ఏమిటి? మానసిక వికలాంగులైన వ్యక్తులకు ఎటువంటి సదుపాయాలు కల్పిస్తారు?***

ప్రజలకు ఉపయోగ పడే ప్రైవేటు లేక ప్రభుత్వం కల్పించే సదుపాయాన్ని లేక

భవనంలో ప్రత్యేకమైన సేవలు 24 గంటలు కల్పించడాన్ని హాస్టల్ అని అంటారు. కార్యక్రమాల్ని కూడ అందరికి తెలిసిన నియమిబంధనలు కలిగిన పద్ధతి ద్వారా కొంతమంది ఉద్యోగులు కలిసి నడుపుతారు.

మంచి పర్యవేక్షణలో ఉన్న హాస్టళ్ళలో మానసిక వికలాంగులైన వ్యక్తులకు అన్ని విధాల పునరావాస కార్యక్రమాలు యిస్తారు. సరిగా నడిపే హాస్టళ్ళలో సమతులాహారము, ఆరోగ్యకరమైన వాతావరణము ఆటపాటలకు కావలసిన సదుపాయం, సమాజంలో మెలగడానికి అవసరమైన నైపుణ్యాన్ని, శిక్షణకు అవసరమైన సదుపాయాలు ఉంటాయి.

*310. మానసిక వికలాంగత గల వారికోసం ఉండే హాస్టల్లన్నిటిలోను ఒకే రకమైన సదుపాయాలుంటాయా?*

మానసిక వికలాంగులైన వారికోసం ఏర్పాటు చేసిన హాస్టళ్ళలోని కార్యక్రమాలను పర్యవేక్షించడానికి ఒక సంస్థగాని, సాధారణ నిబంధనలు గాని లేవు. అంతేకాకుండా రాష్ట్రప్రభుత్వాల తరపున కూడ ఎటువంటి నియమ నిబంధనలు లేవు. ఒక హాస్టల్ నుండి మరియొక హాస్టల్‌లో జరిపే కార్యక్రమాలు, వాటిలోని లోపాలను, పంచుకొనే ఉద్యోగులు కూడ ఒకరకంగా ఉండరు. అందువలన ఒక హాస్టల్‌లో లభించే వనరులు, డబ్బురూపంగా, శిక్షణపొందిన ప్రొఫెషనల్స్ రూపంగా గాని లేక నైసర్గిక అవసరాలైన స్థలము, సంస్థయొక్క ఉద్యోగులు యిచ్చే సేవలపై మరియు అన్నిటికీ మించి ధృడచిత్తము పై కూడ ఆధారపడి ఉంటుంది.

***311. మానసిక వికలాంగత గల వారు హాస్టల్‌లో జీవించడం వలన కుటుంబంతో కలిసి యింట్లో ఉండడం కన్నా ఎక్కువ స్వతంత్రంగా పెరుగుతారు అనే మాట నిజమేనా?***

కుటుంబము నేర్చుకోడానికి సహజమైన వాతావరణాన్ని కల్పిస్తుంది. సరియైన చదువు, శిక్షణ ద్వారా మనోవైకల్యం గలవారు వాళ్ళ కుటుంబ సభ్యులు కలిసి

ఉండటము వలన స్వతంత్రులవుతారు. స్వతంత్రంగా జీవించడంగాని, ఆధారపడి జీవించగలగడం అనే విషయాలు ఒక కుటుంబంలో నుంచి శిక్షణ ద్వారా మరియు తీసుకొనే జాగ్రత్తల ద్వారా నేర్చుకొంటారు. ఈ విషయంలో వికలాంగత అనేది ఏ విధంగాను ప్రభావం చూపదు. మానసిక వైకల్యం గల వారిని అతి జాగ్రత్తగా చూడడంగాని, వారికి నేర్చుకొనుటకు అవకాశాలు లేకపోవడంగాని ముఖ్యంగా తల్లిదండ్రుల వైఖరి వలన తమ కాళ్ళ మీద తాము నిలబడగలిగే స్వతంత్రానికి చేరువగా వెళ్లలేక ఆధారపడి జీవించే విధంగా ఉంటారు. అందువలన బిడ్డను కుటుంబం నుంచి దూరంగా చేసినంత మాత్రాన స్వతంత్రంగా జీవించడాన్ని నేర్చుకోవడం అని, అనుకోనవసరం లేదు. అతి జాగ్రత్తగా ఉండే తల్లి దండ్రుల వైఖరిని మానుకొని స్వతంత్రంగా జీవించాల్సిన అవసరాన్ని పదే పదే చెప్పడం వలన ఉపయోగముంటుంది.

*312. మనోవైకల్యం గల వారిని హాస్టల్లో చేర్చడం మంచిదేనా? తల్లిదండ్రులు ఏ విషయాలను గమనించాలి?*

మానసిక వికలాంగత గలవ్యక్తిని హాస్టల్లో చేర్పించేటప్పుడు ఏ హాస్టల్ వాతావరణం నేర్చుకోడానికి సరిగా ఉందో అనేందుకు ప్రమాణాలంటూ ఏమీ లేవు. అయినప్పటికీ మనం చూచినట్లైతే హాస్టల్లో ఉంచడం వలన ఆ నిర్బంధ వాతావరణంలో మానసికంగానూ, శారీరకంగాను విరుద్ధమైన ఫలితాలు కనిపించవచ్చు.

ఈ క్రింద యిచ్చిన కొన్ని విషయాలు బిడ్డను హాస్టల్లో చేర్చేముందు ఆలోచించాలి.

- కుటుంబం నివసించే పరిసరాల్లో ఎలాంటి రోజువారి సేవలు అందుబాటులో లేనట్లయితే,
- కుటుంబ సభ్యుల్లో తీవ్రమైన మానసిక, శారీరక అనారోగ్య ముండి బిడ్డకెటువంటి సహాయము దొరకనపుడు,
- పిల్లవాడి ప్రవర్తనలో తీవ్రమైన సమస్యలుండి తప్పనిసరిగా తాత్కాలికంగా

ఏదైనా హాస్టల్లో చేర్చాల్సి వచ్చినపుడు,

- తల్లిదండ్రులిద్దరు చనిపోయి తోడబుట్టిన వారు లేకపోయినపుడు, బంధువులు మానసిక వికలాంగుడైన బిడ్డ బాధ్యత తీసుకోనపుడు,

మరికొన్ని సలహాలకు తల్లిదండ్రులు క్లినికల్ సైకాలజిస్టునుగాని, సోషల్ వర్కర్నుగాని స్పెషల్ ఎడ్యుకేటర్నుగాని కలిసి తీసుకోవచ్చును.

***313. మనోవైకల్యం గల వ్యక్తిని హాస్టల్లో చేర్పించే నిర్ణయంలో ఎవరెవరు పాలుపంచుకోవాలి?***

ఈ నిర్ణయంలో కుటుంబంలోని మానసిక వికలాంగత గల వ్యక్తిని కలిసి నిర్ణయించడం ఆదర్శమైనది. వీరేకాకుండా మనోవైకల్యం గల పిల్లలున్న యితర తల్లిదండ్రులు, శిక్షణపొందిన సోషల్ వర్కర్లను, ప్రత్యేక శిక్షకుడిని మరియు క్లినికల్ సైకాలజిస్టును సంప్రదించి వారి సలహా తీసుకోవడం మంచిది.

***314. అమ్మాయిలకు, అబ్బాయిలకు ప్రత్యేకమైన హాస్టళ్లు ఉన్నాయా?***

మానసిక వికలాంగులైన ఆడపిల్లలకు, మొగపిల్లలకు ప్రత్యేకమైన అవసరాలుంటాయి కనుక మనదేశములోని ఎక్కువ హాస్టళ్ళలో యిద్దరినీ కలిపి ఉంచే సదుపాయాలు తక్కువ. పర్యవేక్షణ కష్టమవడం కూడ ఒక కారణం. కాబట్టి వీరిని ప్రత్యేక హాస్టళ్లలో పెట్టడం కష్టమని చెప్తారు.

***315. మానసిక వికలాంగత గల వ్యక్తిని హాస్టల్లో చేర్పించాలంటే షుమారుగా ఎంత ఖర్చవుతుంది?***

మనోవైకల్యం గల వారందరికిఒకే విధంగా ఫీజుకట్టే పద్ధతి ఉండదు. ఒక్కొక్క చోట్లలో ఆ హాస్టల్ యిచ్చే సేవలను బట్టి నెలకు రూ. 400 నుండి 1500 రూపాయల వరకు, కొన్నిసార్లు యింకా ఎక్కువగా కూడ ఉంటుంది. ఉన్న హాస్టళ్లలో ఎక్కువ ప్రభుత్వేతర సంస్థలు కనుక తల్లిదండ్రులు పరికరాల కొనుగోలుకు, తగిన పరిసరాల

అభివృద్ధికి ఎక్కువ డబ్బు కట్టాల్సి ఉంటుంది.

*316. హాస్టళ్లలో ఎటువంటి కార్యక్రమాల్ని జరుపుతున్నారు?*

హాస్టళ్ళలో మానసిక వికలాంగులైన వ్యక్తులకు సమగ్రమైన పునరావాస సేవలు అందిస్తున్నారు. కార్యక్రమాలు ఒక సంస్థ నుండి మరొక సంస్థకు వేరుగా ఉంటాయి. సాధారణంగా కార్యక్రమాలలో స్వంతపనులు చేసుకోవడం, మాట్లాడే విధానం, తీరిక వేళలను సద్వినియోగపర్చుకోవడం మొదలైన పనులలో యితరులతో కలిసి మెలసి ఉండడంలో శిక్షణను యిస్తారు.

*317. హాస్టళ్లలో అడ్మిషన్లు కొన్ని రకాలైన మానసిక వికలాంగులకు మాత్రమే ఉంటాయా?*

ప్రతి హాస్టల్‌కి చేర్చుకోవటానికి సంబంధించిన నిబంధనలు ఉంటాయి. అయితే సాధారణంగా చూసినట్లైతే మనోవైకల్యం తక్కువగాను, మద్యరకంగాను ఉన్నవారికి అడ్మిషన్లు యిస్తారు. వైకల్యం తీవ్రంగా ఉండి ఫిట్స్, శారీరక రుగ్మతలు ఉన్నట్లైతే అడ్మిషన్లు దొరకడం కష్టం.

*318. మానసిక వైకల్యం ఉన్న బిడ్డను హాస్టల్లో చేర్చేముందు తల్లిదండ్రులు ఏ ఏ విషయాలు ముందుగా గమనించాలి?*

తల్లిదండ్రులు బిడ్డను హాస్టల్లో చేర్పించే ముందు ఈ క్రింది విషయాలు గమనించాలి.

- ప్రత్యేక శిక్షకులు, క్లినికల్ సైకాలజిస్టులు, శిక్షణపొందిన సోషల్‌వర్కర్లు, వైద్యులు, ఫిజియోథెరపిస్టు మరియు వొకేషనల్ కౌన్సిలర్లు ఉండేదిగా చూడాలి.
- ఇటువంటి పిల్లల శిక్షణా కార్యక్రమాలలో పేరు గలదై ఉండాలి,
- హాస్టల్ ఏ ప్రదేశంలో ఉందో గమనించాలి,




గృహము అన్నిటికన్నా విలువైనది.

- కార్యక్రమం యొక్క ఖరీదును చూసుకోవాలి, (వేరువేరుగా ట్యూషన్, గది, పరికరాలు లాంటివి)
- ప్రవేశం యొక్క విధానం,
- కార్యక్రమం బిడ్డకు ఏ విధంగా ఉపయోగపడ్తుంది,
- ఎంత మంది పిల్లలకు పర్యవేక్షకులు ఉండాలో చూచుకోవాలి.

తల్లిదండ్రులు యితర పిల్లల తల్లిదండ్రులను, శిక్షణపొందిన సోషల్‌వర్కర్లను క్లినికల్ సైకాలజిస్టులను ప్రత్యేక ఉపాధ్యాయులను సలహాలడగడం మంచిది.

***319. మానసిక వికలాంగత ఉన్న బిడ్డను ఏ వయస్సులో హాస్టల్లో చేర్పించాలి?***

మానసిక వికలాంగత ఉన్న ఎవరినైనా కూడ ఒక వయస్సులో హాస్టల్లో చేర్పించాలనే నియమమేది లేదు. అయితే ఈదేశంలోని ఎక్కువ హాస్టళ్లలో 6 నుండి 15 సంవత్సరాల వయస్సు గల వారిని చేర్చుకుంటారు.

***320. మనోవైకల్యం గల బిడ్డను చిన్నవయస్సులోనే హాస్టల్లో చేర్పిస్తే మంచిదా?***

ముందుగా చెప్పినట్టుగా మానసిక వికలాంగులైన వ్యక్తులు కుటుంబ వాతావరణంలో నేర్చుకున్నట్లుగా ఎక్కడా నేర్చుకోలేరు. చిన్న వయస్సు నుండి మానసిక వికలాంగత గల బిడ్డ తల్లిదండ్రులతో మానసికంగా దగ్గరై వయస్సు పెరిగేకొద్ది తోడబుట్టినవారితో సత్సంబంధాలు గట్టి పడ్తాయి. తల్లిదండ్రులు చనిపోయాక బిడ్డ బాధ్యత తీసుకోవాల్సింది వారే కనుక ఈ విషయం చాలా ముఖ్యం. అందువలన చిన్నవయస్సులోనే బిడ్డను హాస్టల్లో చేర్చడము అంతమంచిది కాదు.

***321. హాస్టల్లో ఉండే మిగతా పిల్లలందరూ మనోవైకల్యం గలవారే కనుక బిడ్డకు దీనివలన దుష్ప్రభావమేమైనా కలుగుతుందా?***

మానసిక వికలాంగత గల వ్యక్తికి హాస్టల్లో ఉండడం అతిముఖ్యమైన ప్రభావాన్ని

చూపుతుంది. దీనివలన మామూలు వ్యక్తులతో కలవలేక పోవడము జరుగుతుంది. చుట్టూ గమనించి నేర్చుకొనే అవకాశాలను పోగొట్టుకుంటాడు. సంఘంలో నలుగురితో కలిసి ఉండటానికి అవసరమైన ప్రవర్తనను కూడ నేర్చుకోలేడు. పరిమితమైన నిబంధన వాతావరణములో ఉండడం వలన మామూలుగా ఉండే పరస్పర బంధాలను కూడ పెట్టుకోలేడు.

***322. మనో వైకల్యం గల వ్యక్తి ఎంతకాలము హాస్టల్లో ఉండవలసి వస్తుంది?***

మనదేశంలో ఎక్కువ హాస్టళ్లలో మానసిక వికలాంగుడైన వ్యక్తి ఎంత కాలముండాలి అన్న విషయమై ప్రత్యేకమైన నిబంధనలున్నాయి. సాధారణంగా 16 నుండి 21 సంవత్సరములలోపునే ఉండాలి. అయితే కొన్ని సంస్థలలో యిటువంటి నియమాలు లేకుండా తల్లిదండ్రులు డబ్బు యివ్వగలిగే అర్హతలను బట్టి ఆ వ్యక్తిని ఎంతకాలము దూరంగా ఉంచాలనే వారి నిర్ణయాన్ని బట్టి ఉండవచ్చు.

***323. మనోవైకల్యం గల వ్యక్తికి హాస్టల్లో అవహేళనల నుండి రక్షణ లేదా?***

ఎన్నో హాస్టళ్లు తమ దగ్గర చెడు జరగని వాతావరణముందని చెప్పుకున్నా దురదృష్టవశాత్తు ఈ విషయాలపై హాస్టళ్లేమీ హామీ యివ్వలేదు. హాస్టళ్లలో ఉద్యోగులచేతగానీ, బైటవ్యక్తులచేతగాని, తోటిమానసిక వికలాంగులైన వారితోగాని చెడగొట్టే అవకాశముంది. అదేకాకుండా మనదేశంలోని హాస్టళ్లలో సమగ్రమైన సెక్స్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ హాస్టల్లో ఉండేవారికి యిచ్చే కార్యక్రమాలు అసలు లేవు.

***324. తల్లిదండ్రులు తాత్కాలికంగా మానసిక వికలాంగులైన వారి పిల్లలను చేర్పించాలంటే ఏమైనా హాస్టళ్లు ఉన్నాయా?***

మనదేశంలో తాత్కాలిక వసతిని కల్పించలేక అందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చే హాస్టళ్లు చాలా కొద్దిగా ఉన్నాయి. అయితే యిటువంటి పద్ధతి యింకా ఎక్కువ ఉండడం

వలన తల్లిదండ్రులు అత్యవసర సమయాలలో అంటే వారు అనారోగ్యములో ఉన్నపుడు ఉపయోగపడుతుంది. మానసిక వికలాంగులైన పిల్లల యొక్క తల్లిదండ్రుల మధ్యనే అవసరమైనటు వంటి సమయాలలో ఈ పద్ధతిని ఏర్పాటు చేసుకోవచ్చును.

***325. తల్లి దండ్రులు చనిపోయి మానసిక వికలాంగుడైన వ్యక్తిని చూడడానికి ఎవరూలేనపుడు ఆ బాధ్యతను స్వీకరించుటకు ఏవైనా హాస్టళ్లున్నాయా?***

అలాంటి పరిస్థితులలో మానసిక వికలాంగుడైన వ్యక్తిని చూసుకోవడానికి సంరక్షకుడు గాని, అతను లేనపుడు జిల్లా మేజిస్ట్రేటు వద్దకు అతన్ని హాజరు పర్చాలి. అక్కడ నుంచి మేజిస్ట్రేటు జువెనైల్ హోమ్‌కు గాని లేక మానసిక వికలాంగుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యాన నడిచే వసతి గృహాలకు గాని పంపుతారు. అలాంటి కేంద్రాలలో ఉన్నవారి సంరక్షణా బాధ్యత ప్రభుత్వానిదే అవుతుంది.

***326. హాస్టళ్లు గాకుండా ఇంటి నుండి వేరుగా ఉండాలంటే వేరే పద్దతులేమైనా ఉన్నాయా?***

ఈనాడు మానసిక వికలాంగులైన వ్యక్తులకు దేశంలో చాలా తక్కువ పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. కొంతకాలము నుండి కొన్ని సంస్థలు గ్రూప్‌హోమ్స్ అనే పద్ధతిని ప్రయోగాత్మకంగా నడుపుతున్నారు. గ్రూప్ హోమ్ అంటే స్వంత యిళ్లలో కాకుండా కొంతమంది మానసిక వికలాంగులైన వ్యక్తులు కలిసి ప్రత్యేకంగా ఒక యింట్లో జీవించడం, పర్యవేక్షణలో మానసిక వికలాంగులైన ముగ్గురు లేక నలుగురు వ్యక్తులు ఈ పద్ధతిలో కలిసిఉండగలుగుతారు. ఈ ప్రయోగాత్మకమైన పద్ధతులు ఎంతకాలం పనిచేస్తాయో, తల్లిదండ్రులు మిగతా సమాజం యిటువంటి పద్ధతులు ఒప్పుకుంటారో లేదో అనే విషయాలు యింతవరకు తెలియదు. మనదేశంలో యిప్పటి వరకు ముఖ్యంగా వికలాంగత ఉన్నా లేకపోయినా వారు కుటుంబంతో కలిసి ఉంటారు. క్లినికల్ సైకాలజిస్టు, శిక్షణపొందిన సోషల్ వర్కర్ మరియు ప్రత్యేక శిక్షకుడు వంటి ప్రొఫెషనల్స్‌ను తల్లిదండ్రులు మంచి నిర్ణయాలు తీసుకొనేందుకు సంప్రదించవచ్చు.

## NOTES

# 16

## ఆర్థిక ప్రణాళిక (ఫైనాన్షియల్ ప్లానింగ్)

మానసిక వికలాంగత అనే పరిస్థితి వలన ఆ కుటుంబం జీవితకాలంతోపాటు సమయాన్ని, వనరులను, శక్తిని సమకూర్చి ఆ బిడ్డకు యివ్వాల్సి వస్తుంది. యిటువంటి సంకల్పంనెరవేరాలంటే ఆ బిడ్డ అవసరాలను అర్థం చేసుకొని ముందుగానే కుటుంబం వైపు నుంచి సిద్ధపడాల్సి ఉంటుంది. ఇందువలన ఎంతో పొదుపుచేసి సరైన వాటిల్లో పెట్టుబడి పెట్టడం వలన కుటుంబానికి అత్యవసర పరిస్థితిలో సహాయపడుతుంది. ఈ రోజుల్లో మానసిక వికలాంగుడైన బిడ్డ ఉన్న కుటుంబాల అవసరాలు తీర్చడానికి ప్రత్యేకంగా ఎటువంటి స్కీములు లాంటివి లేవు. అయితే తల్లిదండ్రుల సంఘాలు, కొంతమంది తల్లిదండ్రులు ప్రయోగాత్మకంగా పెట్టిన కొన్ని ఆలోచనలు భవిష్యత్‌లో బాగా ఉపయోగపడే సూచనలు కన్పిస్తున్నాయి. అదే విధంగా తల్లిదండ్రుల సంఘాలు కొన్ని ఎల్.ఐ.సి. వారిని మానసిక వికలాంగత కల్గిన బిడ్డ యొక్క తల్లిదండ్రుల కోసం ఏదైనా కొత్త పాలసీ ప్రవేశపెట్టమని ఎన్నోరోజులుగా ఉద్యమాన్ని లేవదీశారు. గ్రూపు ఇన్సూరెన్స్‌కు గల అవకాశాలు కన్పిస్తున్నాయి.

ఈ అధ్యాయంలో ఆర్థిక ప్రణాళికకు సంబంధించిన విషయాల్ని తెలుసుకొందాము.


గీతా! రేపు నాకేమైన అయితే మీ అందరి భవిష్యత్ ఏమౌతుందో.
మీరెప్పుడూ అలా మాట్లాడవద్దు.
మన పిల్లలు చాలా చిన్నవాళ్లు - నీవు వాళ్లను పెద్ద వాళ్లను చేసి పెళ్లిళ్లు చేసి మనుమలతో ఆడుకోవడం చూడాలి.
రాజు సంరక్షణ విషయమై నాకు దిగులుగా ఉంటుంది. రాజుకిప్పుడు 10 సం.లు అసలు మనం లేకపోతే ఏం అవుతుందో.
ఏదైనా మార్గం చూడాలి.
కొంత డబ్బును రాజు పేరుతో యిప్పటినుండే వెయ్యాలి మనం లేకుండా పోయినపుడు ఆ డబ్బు రాజుకు ఆర్థికంగా సహాయపడుతుంది.

*327. మనోవైకల్యం గల బిడ్డ ఉన్న తల్లిదండ్రులు ఎంత ముందుగా ఆర్థిక ప్రణాళికను గురించి ఆలోచించాలి?*

మానసిక వికలాంగత జీవితాంతము ఉంటుంది అనేది మనకు తెలిసిన విషయమే. అలాగే మానసిక వికలాంగుడైన వ్యక్తి ఆర్థిక స్వతంత్రుడవడం కూడ అసాధ్యమే, ఒకవేళ కుటుంబంలో వనరులు ఉన్నట్లైతే తల్లిదండ్రులు పిల్లవాడు చిన్నవాడుగా ఉన్నపుడు ఆర్థిక ప్రణాళికలు సిద్ధంచేసుకొని పొదుపు కార్యక్రమాలలో పాల్గొనాలి. దీనివలన బిడ్డ భవిష్యత్తులో శిక్షణకు మరియు పునరావాసానికి కావలసిన ఖర్చులకు ఉపయోగపడ్తాయి.

*328. మానసిక వికలాంగత గల వ్యక్తులకు ఆర్థిక ప్రణాళికలను సిద్ధంచేసేటపుడు ఏఏ విషయాలను గమనించుకోవాలి?*

కుటుంబసభ్యుల సంఖ్య మరియు వనరులు మనోవైకల్యం గల బిడ్డ యొక్క ఆర్థిక ప్రణాళికను తయారుచేసేటపుడు గుర్తుంచుకోవలసిన రెండు ముఖ్యవిషయాలు. ఒకవేళ సంపాదన తక్కువైనప్పటికీ భవిష్యత్తులో బిడ్డ అవసరాల కొరకు కొంతడబ్బు ప్రక్కన పెట్టడం వాంఛనీయం. 20, 25 సంవత్సరాలలో చేసిన చిన్న పెట్టుబడులైనా చెప్పుకోదగ్గ పెద్ద మొత్తమవుతుంది. మానసిక వికలాంగుడైన వ్యక్తి జీవితావసరాల కోసం ఆ మొత్తం మీద వచ్చే వడ్డీ తల్లి దండ్రులు చనిపోయాక కూడ అతనికి ఆధారమౌతుంది.

*329. మానసిక వికలాంగత గల వ్యక్తి బాంక్‌లోగాని యితర ఆర్థిక సంస్థలోగాని ఖాతాదారుడు కావచ్చునా?*

ఏ వయస్సులోవారైనా మానసిక వికలాంగులైన వారు ఎవరితోనైనా కలిసి జాయింట్ ఖాతాదారులు అవవచ్చును. అయితే ఒక సంరక్షకుడు మాత్రమే నిర్వహించడానికి వీలవుతుంది.

***330. మానసిక వికలాంగుడైన వ్యక్తి లోన్ కొరకు ఏదైనా బాంకుకు లేదా యితర ఆర్థిక సంస్థలకు అర్జీ పెట్టుకోవచ్చా?***

శారీరక వికలాంగత గల వ్యక్తులకు తక్కువ వడ్డీతో లోన్ తీసుకొనే సదుపాయాలున్నప్పటికీ మానసిక వికలాంగులైన వారికి ఈ సదుపాయాలు లేవు. ఎందుకంటే మానసిక వికలాంగులను చట్టపరంగా మైనర్లుగానే చూడడం వలన లోన్ కొరకు అర్జీపెట్టుకొనేందుకు వీలులేదు.

***331. మనోవైకల్యం గల మా బిడ్డకు తల్లిదండ్రులుగా మేము జీవిత భీమాపాలసీని మొదలు పెట్టవచ్చా?***

భారతీయ జీవిత భీమా సంస్థకు మానసిక వికలాంగులైన వారికి ప్రత్యేకంగా ఎటువంటి జీవిత భీమాపాలసీ లేదు. అయితే తల్లిదండ్రులు వారి పేరు మీద పాలసీ తీసుకొని మానసిక వికలాంగులైన వారి పిల్లల పేరు మీ ద నామినేట్ చేసి ఆ పాలసీ మీద వచ్చే డబ్బు బిడ్డకు వచ్చేట్టు చేయవచ్చును.

***332. తల్లిదండ్రుల సహకార సంఘం / ట్రస్టు (ధర్మసంస్థ నిధి) అంటే ఏమిటి? మనో వికలాంగులు ఆర్థిక ప్రణాళికలు తయారు చేసేపుడు తల్లిదండ్రుల సహకార సంఘాలు ఏ విధంగా సహాయపడ్తాయి?***

కొందరు తల్లిదండ్రులు కలిసి ఒక గుంపుగా ఏర్పడి జీవిత భీమా పాలసీని తీసుకొని మానసిక వికలాంగులైన వారి పిల్లల పేరును నామినేట్ చేయ్యడం వలన వారి తదనంతరం వారి పిల్లలకు ఆ డబ్బు వస్తుంది.

ఒక వేళ తల్లిదండ్రులు గుంపుగా ఏర్పడి ఒక ట్రస్టును ఏర్పాటు చేసిన జీవితభీమా పాలసీ నుండి వచ్చే డబ్బును ఆ ట్రస్టుకు అందివ్వవచ్చును. ట్రస్టులో సభ్యులైన తల్లిదండ్రులు తమ యొక్క ఆస్థులను తమ తదనంతరము ఆ ట్రస్టుకు చెందేట్లు వీలునామాలో వ్రాయవచ్చు. దాంతోపాటు మానసిక వికలాంగులైన పిల్లల సంరక్షణా బాధ్యతను కూడ ట్రస్టుకు బదిలీ చేయవచ్చును.


రూ.10,000/-
ఆర్థిక ప్రణాళిక 1990-2002
రూ.5000/-
ఆర్థిక ప్రణాళిక అనేది మొదటి నుంచి ప్రారంభించాలి

***333. మానసిక వికలాంగుడైన వ్యక్తియొక్క క్షేమం కొరకు ఆ కుటుంబం ట్రస్టును ఏర్పాటు చేయవచ్చా?***

కుటుంబానికి ఆస్థులున్నట్లైతే ఆ ఆస్థి మీద వచ్చే లాభాలతో మానసిక వికలాంగుడైన వ్యక్తి యొక్క జీవితావసరములకు ఉపయోగించుకొనుటకు వీలవుతుంది. వ్యక్తిగతమైన కుటుంబట్రస్టును ఒక ఒప్పంద పత్రం ద్వారా ఏర్పాటుచేయవచ్చు.

కుటుంబములోని సభ్యులు ఆస్థులను చూసుకొనుటకు ట్రస్టుగా నామినేట్ చేయవచ్చు. అందులో ఒక సభ్యుడు మేనేజరుగాను, మిగతా సభ్యులు ట్రస్టుయొక్క పనిని పర్యవేక్షించవచ్చు. గుర్తుంచుకోవాల్సిందేమిటంటే కుటుంబ ట్రస్టు అనేది వ్యక్తి గతమైనదే గాని చట్టప్రకారము నమోదైన సంఘ సేవా సంస్థ మాత్రం కాదు.

***334. మనదేశంలో ట్రస్టు షిప్ (ధర్మకర్తృత్వము) సంబంధించి ఏవేని స్కీములున్నాయి?***

ఇది యింకా ఆరంభం మాత్రమే. తల్లిదండ్రుల సంఘాలు మరియు ఈ విషయాన్ని అర్థం చేసుకున్న శ్రేయోభిలాషులు కొందరు యిటువంటి స్కీములు రావడానికి తోడ్పడుతున్నారు. వాటిని సంఘ సేవా సంస్థలుగా ట్రస్టు ఆక్టు (చట్టం) క్రింద నమోదు చేశారు. సంరక్షణా బాధ్యతను ట్రస్టుకు బదిలీ చేయడం చట్టప్రకారం చెల్లుబడి కాక పోయినా తమ ఆస్థులను ఆ ట్రస్టు ప్రకారము చేశారు. ట్రస్టీగా ఉన్నవారు ఆస్థులను సరిగా పర్యవేక్షించేదే కాకుండా ఆ ట్రస్టు ఎవరి సంరక్షణ కొరకు ఏర్పాటు చేయబడిందో వారిని అంటే మానసిక వికలాంగుల అవసరాలను గుర్తించుకోవాలి.

***335. తల్లిదండ్రులు ఆస్థికి సంబంధించి ఎటువంటి వీలునామా వ్రాయకుండా చనిపోయినట్లైతే మానసిక వికలాంగులైన బిడ్డ ఏమౌతాడు?***

ఒకవేళ తల్లిదండ్రులు వీలునామ వ్రాయకుండానే చనిపోతే మానసిక వికలాంగులైన

వారి యొక్క సంరక్షణా బాధ్యత సహజంగానే తర్వాత కుటుంబ పెద్ద యొక్క బాధ్యత అవుతుంది. అనాథలైన మానసిక వికలాంగుల విషయంలో దగ్గర సంబంధీకులు లేనట్లైతే లేదా వీధుల్లో తిరుగుతూ కనిపించినపుడు ప్రభుత్వం యొక్క ఆధీనంలో సంరక్షణా బాధ్యతను తీసుకుంటారు. అనాథలైన మానసిక వికలాంగత గల వారికోసం ప్రభుత్వం వసతి గృహాలు ఏర్పాటు చేశారు.

*336. తల్లిదండ్రులు తమ ఆస్థిని వారి తర్వాత బిడ్డకు వదిలినట్లైతే ఆ ఆస్థిని ఏవిధంగా సంరక్షించవచ్చు?*

ఒకవ్యక్తిగత కుటుంబ ట్రస్టును ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులలో ఒకరిని తల్లిదండ్రుల కోరిక మేరకు మేనేజరుగా పెట్టవచ్చును. ఆ ఆస్థి మీద వచ్చే డబ్బును మానసిక వికలాంగత గల వ్యక్తి చికిత్సకూ మరియు జీవితావసరాలకు నిర్వహించుటకు తల్లిదండ్రుల దృష్టిలో ఎవరూలేనట్లైతే కోర్టుద్వారా ఒక ట్రస్టీని (ధర్మకర్త) ఏర్పాటు చేయవచ్చును. దీని ద్వారా ఆస్థి మీద వచ్చేడబ్బుతో మానసిక వికలాంగుడైన వ్యక్తి చికిత్సకూ మరియు జీవితావసరాలకు ఉపయోగించడానికి వీలవుతుంది.

## NOTES

# 17

## లీగల్ (న్యాయ చట్ట సూత్రాలు)

భారతీయ లూనసీ (పిచ్చితనం) చట్టం 1912లో పిచ్చివారు మరియు మందబుద్ధిగలవారికి సంరక్షణా విధానం పొందుపరచారు. ఈనాడు చట్టం బదులుగా మెంటల్ హెల్త్ ఆక్టు 1987 ప్రకారము మానసిక వికలాంగత గలిగిన వ్యక్తులను చట్టం నుంచి వెలుపలకు తెచ్చారు. ఫలితంగా యిప్పటి వరకు మానసిక వికలాంగత ఉన్న వ్యక్తులకు సంబంధించిన ఎన్నో విషయాలపై చట్టబద్ధత లోపించింది. ముఖ్యంగా ఒప్పందాలు, శిక్షాస్మృతివంటి ఎన్నో విషయాలపై అవసరమైన సమాచారం లేక చట్టాలు గాని మనకు లేవు. చదువు, శిక్షణ మరియు పునరావాస కార్యక్రమాలు మానసిక వికలాంగులైన వ్యక్తులు స్వతంత్రంగా పని చేయడానికి, ఉద్యోగాల్లో చేరటానికి వీలవుతుంది. యిప్పుడు ఎంతోమంది కొద్దిగా మానసిక వికలాంగత ఉన్నవారు అమ్మడం, కొనడం, మరెన్నో రకాలైన ఉద్యోగాలకు సంబంధించిన క్రొత్త విషయాలు నేర్చుకోగలుగుతున్నారు.

భారతీయ ప్రభుత్వం బహ్రుల్ - ఇస్లామ్ కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ సంక్షేమ మంత్రిత్వశాఖ జాతీయ ట్రస్టును ఏర్పాటు చేయడానికి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు యింకను పార్లమెంటు ఆమోదం పొందలేదు. ఈ అధ్యాయంలో చట్టాలకు సంబంధించిన కొన్ని ప్రశ్నలకు జవాబులు పొందుపరచబడ్డాయి.


మనం పెద్దవాళ్ళం అయిపోతున్నాము. ఆస్థిపాస్థులను అందరి పేర్లకు బదిలీ చేయాలి.
రమేష్ కు వచ్చే ఆదాయం తనకే ఉపయోగిస్తారని మనమెట్లా నిశ్చయంగా చెప్పగలం.
మన పిల్లలకు రమేష్ భాగాన్ని అప్పగించి జాగ్రత్తగా చూడమని చెప్దాము. ఏమంటావు?
మన తర్వాత ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు, మనిష్, మనీషాలతో ఈ విషయం మాట్లాడ్దాము.
నాన్నా మా విషయమై ఆలోచించవద్దు, మొత్తం ఆస్థిని రమేష్ పేరుతో వీలునామా ఎందకు వ్రాయవు?
మనీష్ చెప్పింది బాగుంది మనము ఒక కుటుంబట్రస్టును మొదలు పెట్టే అది నిశ్చయంగా వచ్చిన ఆదాయం రమేష్‌కి వాడడానికి సహాయపడ్తుంది.

*337. మానసిక వికలాంగత గల వ్యక్తులు చట్టప్రకారము ఆస్థులను పొందగలరా?*

మానసిక వికలాంగులు పూర్వీకులు, తల్లిదండ్రులు మరియు సంబంధికుల ఆస్థులను వీలునామాలో పొందుపరచినట్లయితే వారసత్వంగా పొందగలరు. అయితే చట్టప్రకారము మానసిక వికలాంగులైన వారు మైనర్లు కాబట్టి (వారు 18 సం॥లు నిండినా కూడ) ఆస్థులను నిర్వహించలేరు. అందువలన ఆ ఆస్థులన్నింటిని సహజంగా ఉండే సంరక్షకుడుకు గాని లేదా కోర్టు ఏర్పాటు చేసే సంరక్షకుడు గాని నిర్వహించాల్సి వస్తుంది.

*338. మానసిక వికలాంగులైన వ్యక్తుల పెళ్లికి చట్టం అంగీకరిస్తుందా?*

హిందూమేరేజ్ అక్టు ప్రకారం మానసిక వికలాంగతగల వ్యక్తియొక్క పెళ్లి చెల్లదు మరియు రద్దు అవుతుంది. ఎందువలన అనగా చట్టప్రకారము వీరిని "మైనర్లు"గా చూస్తారు. మరియు కాంట్రాక్టు చట్ట ప్రకారము వారు ఎటువంటి ఒప్పందాలలోను పాలుపంచుకోలేరు.

భారతీయ విడాకుల చట్టప్రకారము క్రైస్తవులకు సంబంధించినంత వరకు మానసిక వికలాంగుడైన వ్యక్తి పెళ్లిని రద్దుఅయినట్లుగా భావిస్తారు. ముస్లిమ్ చట్టప్రకారం చెల్లుబాటవుతుంది.

*339. మానసిక వికలాంగత గల వ్యక్తి చట్టప్రకారము ఒప్పందాలలో పాలుపంచుకోవచ్చా?*

మానసిక వికలాంగుడైన వ్యక్తి చట్టప్రకారము మైనరు అయినందున అతను పాలుపంచుకొన్న ఎటువంటి ఒప్పందాలు చెల్లవు. వీటిలో పెళ్లి, ఉద్యోగంలో నియమ నిబంధనలు అంగీకరించడం, దస్తావేజులు లేక వేరే ఎవరితోనైన ఎటువంటి ఒప్పందాలు చేసుకొన్నా చెల్లవు మరియు అవి రద్దవుతాయి.




మానసిక వికలాంగత గల వ్యక్తుల యొక్క ఆస్థికి సంబంధించిన హక్కులు కాపాడడానికి వివిధ పద్ధతులున్నాయి.

*340. మానసిక వికలాంగుడైన వ్యక్తి నేరముచేసినట్లైతే చట్టం దాన్ని ఏవిధంగా ఆపాదిస్తుంది?*

మానసిక వికలాంగుడైన వ్యక్తి ఏదైననేరంలో పాల్పంచుకోవడం అనేది చాలా తక్కువ సార్లు జరుగుతుంది. అది కూడ పాక్షికంగాను, లేక నేరం చేశాడని అపవాదుతో ముద్దాయిగాను నిలబడడం జరుగుతుంది. మనచట్ట ప్రకారం మానసిక వికలాంగుడైన వ్యక్తిని ఏ విషయంలోను సమర్థుడైన సాక్షిగా చూడరు. చూసినా కోర్టు ఏర్పాటు చేసిన వైద్యుని యొక్క ధృవపత్రములో మానసిక వికలాంగుడైన వ్యక్తి జరిగిన నేరము యొక్క లక్షణాన్ని, బాధ్యతను, మరియు నేరాన్ని చేయడంలో యిమిడియున్న స్వభావాన్ని పూర్తిగా అర్థం చేసుకొన్నాడని ధృవీకరించాలి. అప్పుడు మానసిక వికలాంగుడైన వ్యక్తిని విచారణలో నిలబెట్టి అతన్ని మైనరుగా చూసి శిక్షను కూడ దాని ప్రకారము వేస్తారు.

*341. మానసిక వికలాంగులైన వారికి ఓటు వేసే హక్కు ఉందా?*

మానసిక వికలాంగులైన వారిని చట్ట ప్రకారము మైనర్లుగా చూస్తారు. కాబట్టివారికి ఓటువేసే హక్కు లేదు.

*342. మానసిక వికలాంగులకు చట్టప్రకారము సంతాన నిరోధశస్త్ర చికిత్సను (స్టెరిలైజేషన్) చేయవచ్చునా?*

మానసిక వికలాంగులైన వారిని మైనర్లుగా చూస్తారు కాబట్టి తల్లిదండ్రులు, ఆ విషయాలలో నిర్ణయాలు తీసుకోవచ్చు. అయితే ఈ విషయంలో డాక్టర్ని శిక్షణ పొందిన సోషల్‌వర్కర్‌ని మరియు సైకాలజిస్టును సంప్రదించిన తరువాత మాత్రమే నిర్ణయాన్ని తీసుకోవాలి. వీలుంటే మానసిక వికలాంగుడైన వ్యక్తిని గూడ సంప్రదించి. అతని ఒప్పికను కూడ తీసుకోవడం వలన మానవ హక్కుల్ని గౌరవించినట్లవుతుంది.

*343. మానసిక వికలాంగత ఉన్న వ్యక్తుల ఉద్యోగానికి సంబంధించి ఏమైనా చట్టాలున్నాయా?*

ఉద్యోగము అనేది ఉద్యోగి మరియు యజమాని మద్య ఒప్పందముగా చూస్తాము. అందువలన కంట్రాక్టు చట్టప్రకారము మానసిక వికలాంగుడైన వ్యక్తి మైనరు అయినందు వలన అతడు ఎటువంటి ఒప్పందాలలోను, ఎవరితోను పాల్పంచుకోలేడు. మానసిక వికలాంగులైన వ్యక్తుల ఆర్థిక స్వాతంత్ర్యంకోసం ఉద్యోగాన్నిచ్చి ప్రోత్సహించడానికి మనకున్న చట్టాలలో మార్పు తీసుకొని రావాలి. ముఖ్యంగా స్వతంత్రంగా జీవించగలిగిన ఒప్పందాలను, నియమ నిబంధలను అర్థం చేసుకోగలిగితే మానసిక వికలాంగుల కొరకై ఈ మార్పులు రావాలి.

*344. మానసిక వికలాంగ వ్యక్తులను లైంగిక దురుపయోగం బారినుండి రక్షించడానికి ఏవేని చట్టాలున్నాయా?*

యిప్పటివరకు మానసిక వికలాంగులైన వ్యక్తులకు ప్రత్యేకంగా లైంగిక లేక యితరత్రా దురుపయోగపర్చడాల నుండి రక్షించేందుకు ఎటువంటి ప్రత్యేక చట్టాలు లేవు. దేశంలో యితర పౌరులకు లాగానే వీరు కూడ భారతీయ శిక్షాస్మృతి మరియు పీనల్ కోర్టు ప్రకారము వారికి రక్షణ లబిస్తుంది.

*345. మానసిక వికలాంగత గల వ్యక్తుల కొరకు ప్రత్యేకమైన చర్యలు అవసరమా?*

మానసిక వికలాంగత గల్గిన వ్యక్తులకు సమానమైన అవకాశాలు కల్పించటానికి మరియు వారికి విద్య, శిక్షణ ఉద్యోగుల హక్కులు కాపాడ్డంకోసం సమగ్రమైన శాసనాలు కావాలి. యిప్పుడు మనకున్న చట్టాలు మానసిక వికలాంగుల ముఖ్యమైన అవసరాలను కూడ తీర్చలేవు.

*346. ఇప్పుడున్న చట్టాలు మానసిక వికలాంగత గల వారిని కాపాడడం కోసమా*

*లేక సమాజాన్ని మానసిక వికలాంగుల బారి నుండి కాపాడడం కోసం చేయబడ్డాయా?*

భారతీయ లూనసీ చట్టం 1912 ప్రకారం మానసిక వికలాంగ వ్యక్తులు మరియు మానసికంగా అనారోగ్యం పాలైన వారిని సమాజం నుండి దూరంగా ప్రత్యేకంగా వసతి కేంద్రాలలో పెట్టడానికి అవకాశాన్ని కల్పించారు. యిలా సమాజానికి వీరికి మద్య ఏర్పడిన దూరాన్ని తగ్గించేందుకు దేశంలో ఎన్నో క్రొత్త చట్టాల్ని పై చట్టానికి బదులుగా తీసుకొచ్చారు. అయితే మానసిక వికలాంగత గలవారి హక్కులు కాపాడేందుకు సమగ్రమైన శాసనాల్ని అత్యవసరంగా తీసుకురావాలి.

## NOTES

# 18

# గార్డియన్‌షిప్ (సంరక్షకత్వం)

తల్లిదండ్రులు మానసిక వికలాంగత గల తమ బిడ్డ యొక్క సాంఘిక భద్రత గురించి ఎప్పుడూ ఆలోచిస్తూ ఉంటారు. పాశ్చాత్య దేశాలలో మనదేశంలో ప్రభుత్వం నిర్వహించే వసతి కేంద్రాలు గాని లేక మానసిక వికలాంగులకు పెన్షన్ (ఫించను) లభించే స్కీములు గాని లేవు. ఈనాడు పాశ్చాత్య దేశాలలో వసతి కేంద్రాలను పడగొట్టి మానసిక వికలాంగులు సంఘంలోనే నివసించే విధంగా కార్యక్రమాల్ని పెంచుతున్నారు. కాని ఇటువంటి కార్యక్రమాలు మనదేశంలో అనుకూలమైన పద్ధతి కాదు. అంతేకాకుండా మన ప్రభుత్వాలు మానసిక వికలాంగులైన ఎంతోమందికి పెన్షన్‌లాంటిది యివ్వటానికి కూడ కుదరదు. మానసిక వికలాంగులైన పిల్లల తల్లిదండ్రులకు వారు చనిపోయిన తర్వాత వారి పిల్లలను ఎవరు చూసుకుంటారని నిజమైన భయం వారిని వెంటాడుతూ ఉంటుంది.

పూర్వకాలంలో కుటుంబంలోని సంబంధాలు ఎంతో గట్టిగా ఉండేవి. ఈ మధ్యకాలంలో అభివృద్ధి చెందిన ఆసియా ఖండంలోని కొన్ని దేశాలైన జపాన్, ఇండోనేషియా, సింగపూర్ మరియు మలేషియాలో కుటుంబ వ్యవస్థ సామాజిక, ఆర్థిక మార్పులను తట్టుకొని నిలబడగలిగినది. ఈ విషయాలలో యిప్పటికీ తమ సభ్యులందరికీ సాంఘిక భద్రతలను యివ్వగలుతుంది. అందువల్ల యిప్పుడు అవశ్యంగా మన కుటుంబ వ్యవస్థను గట్టిపరచుటకు కొత్త పద్ధతులను కనిపెట్టాల్సిన అవసరముంది. దీని వలన వ్యవస్థలోపలనే సాంఘిక భద్రతలను పెంచే అవకాశ ముంది.సాధారణంగా తల్లిదండ్రులకు కలిగే ఎన్నో ప్రశ్నలకు కుటుంబ ట్రస్టు గురించి, జాతీయ ట్రస్టు సంరక్షణా బాధ్యతలను బదిలీ చేయడం, ఆస్థులను జప్తుచేయడం, వారసత్వంగా సంక్రమించే ఆస్థులను గురించి, అలా సంక్రమించిన ఆస్థుల నిర్వహణ గురించి ఈ అధ్యాయంలో చెప్పబడ్డాయి.


నాకు రిటైర్ అయ్యేదానికి 20 సం॥లు మాత్రమే ఉంది. నా తర్వాత నాబిడ్డ సంరక్షణను ఎవరు తీసుకుంటారా అని దిగులుపడుతూ ఉంటాను.
AFTER US WHO?
మానసిక వికలాంగత గల పిల్లలను చేర్చుకొనే హాస్టల్ ఒకటి నాకు తెలుసు. అక్కడ చేర్చాలని ఎందుకు అనుకోవు?
AFTER US WHO?
తోడబుట్టిన వాళ్లు చూసుకోగలిగితే మన కుటుంబాలలోని వారి మీద ఆధారపడడం మంచిది కాదంటావా?
కాని వారి కుటుంబాలను చూసుకొనే బాధ్యత వారికున్నపుడు వీరికోసం త్యాగం చేయడం కుదురుతుందా?
మనం ఇంతవరకు మన పిల్లల తరపున మాట్లాడుతూ ఉన్నాము. వారితోనే మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం అవసరమనుకోవా.
ఇది చాల బాగుంది. స్వంత కుటుంబ సభ్యులే సహాయపడేందుకు ముందుకు రాకుంటే మరెవరు చేస్తారు.

*347. గార్డియన్‌షిప్ (సంరక్షకత్వం) అంటే ఏమిటి? సంరక్షకులుగా ఎవరుండ గలరు?*

మానసిక వికలాంగుడైన బిడ్డ యొక్క అవసరాలను, రక్షణను, మరియు ఇతర బాధ్యతలను తీసుకొనడాన్ని సంరక్షకత్వం అంటారు.

మానసిక వికలాంగులైన పిల్లలకు సహజంగానే వారితల్లిదండ్రులే సంరక్షకులు. తల్లిదండ్రులు లేనట్లయితే తోడబుట్టిన వారు మరియు దగ్గర కుటుంబ సభ్యులు సహజ సంరక్షకులుగా ఉంటారు. ఒకవేళ తల్లిదండ్రులు శారీరకంగానూ, మానసికంగాను అనారోగ్యులైనపుడు సంరక్షణా బాధ్యతలను స్వీకరించలేనపుడు తరువాత కుటుంబ పెద్ద సహజమైన సంరక్షకుడుగా బిడ్డ బాధ్యతలను తీసుకుంటాడు. ఒకవేళ ఎవరూలేకపోయినపుడు ప్రభుత్వం సంరక్షణా బాధ్యతను తీసుకొంటుంది.

*348. సంరక్షకత్వం ఎప్పుడు అవసరమౌతుంది?*

తల్లిదండ్రులు లేనపుడు తోడబుట్టినవారు మరియు యితర కుటంబీకులు సహజ సంరక్షకులుగా ఆ పాత్రను నిర్వహిస్తారు. ఒకవేళ ఆ యింట్లో సంరక్షణా బాధ్యతను తీసుకొనే వారు ఎవరూ లేనపుడు కోర్టు చట్టప్రకారం ఒక సంరక్షకుని ఏర్పాటుచేయవచ్చును. అతను ఆస్తులను నిర్వహించుటకు మరియు మానసిక వికలాంగుడైన వ్యక్తి తరపున యితర నిర్ణయాలు తీసుకుంటాడు.

*349. మానసిక వికలాంగుడైన వ్యక్తికి సంరక్షకత్వం గురించి నిర్ణయించేపుడు ఏ విషయాలను గురించి ఆలోచించాలి?*

తల్లిదండ్రులు వయస్సు మీద పడ్డపుడు, మిగత పిల్లల దగ్గరనుండి ఎటువంటి సహకారము దొరకనపుడు, మానసిక వికలాంగత గల వారి బిడ్డ యొక్క బాధ్యత కష్టమవవచ్చు. అటువంటపుడు తల్లిదండ్రులు బంధువుతోగాని, స్నేహితుడితోగాని, లేక ఎవరైన శ్రేయోభిలాషితోగాని, మానసిక వికలాంగుడైన బిడ్డను చూచుకొనుటకు సంరక్షణా బాధ్యతను కొంతగాని, పూర్తిగా గాని బదిలీచేస్తూ ఒప్పందము చేసుకోవచ్చు.

ఎక్కువ సార్లు యిటువంటి ఒప్పందాలు యిరువురి నమ్మకాల మీద, నోటిమాటపైననూ ఆధారపడి ఉన్నవి. సంరక్షణా బాధ్యతను బదిలీ చేసేపుడు తల్లిదండ్రులు ఈ క్రింది విషయాలను ఆలోచించుకోవాలి.

- బంధువులకు లేక స్నేహితులకు సమయం దొరకడం, సామర్థ్యం ఉండడం మరియు వారి అంగీకారము పూర్తిగా తీసుకోవాలి.
- సంరక్షణా బాధ్యతను స్వీకరించేవారి ఆరోగ్య విషయాలు, మరియు వారెంతకాలము జీవించగలరనే విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి.
- కుటుంబము యొక్క ఆర్థిక స్థోమత లేక వనరులను చూసుకోవాలి. ఇటువంటి సంరక్షణా బాధ్యతను బదిలీ చేసేపుడు ఆర్థికపరమైన విషయాలు ఆస్థిని బదిలీ చేయడంగానీ,కొంత డబ్బును వారిచేతుల్లో ముట్టచెప్పడం వంటి విషయాలు పరిగణలోనికి రావచ్చును. రాకపోవచ్చును. అలాగే వ్రాతపూర్వకమైన ఒప్పందం ఉండవచ్చును. లేకపోవచ్చును.

***350. మానసిక విలాంగుడైన బిడ్డ యొక్క సంరక్షకుడికి ఎటువంటి బాధ్యతలను నెరవేర్చాల్సిన అవసరముంది?***

కోర్టు నియమించిన సంరక్షకుడు మానసిక వికలాంగుడైన బిడ్డ యొక్క ఆస్థులను కోర్టు పర్యవేక్షణలో నిర్వహిస్తాడు. బిడ్డ నిత్యావసరాలైనటువంటి తిండి, బట్ట మరియు నివాసం ఏర్పరచాల్సిన బాధ్యత ఉంటుంది. మానసిక వికలాంగుడైన బిడ్డ చికిత్స నిర్వహణకు మరియు యితర ఖర్చులకు ఆస్థి నుండి వచ్చిన లాభాల నుండి చెల్లించబడుతుంది.

***351. సంరక్షణా బాధ్యత ఎంతకాలము వరకు సాగుతుంది?***

మానసిక వికలాంగుడైన వ్యక్తి తన పనులు స్వంతగా తానే చేసుకోలేడని చట్ట ప్రకారము పేర్కొంటే సంరక్షణా బాధ్యతను కోర్టు ఎంతకాలము అవసరమని ధృవీకరిస్తే అంతకాలము తీసుకోవాలి.

*352. మానసిక వికలాంగులైన వ్యక్తులను చూసుకోను ఎవరూ లేకుంటే ఏమౌతుంది?*

మానసిక వికలాంగుడైన వ్యక్తిని ఎవరూ పట్టించుకోక వీధుల్లో అనాధలా తిరుగుతున్నపుడు అతన్ని జిల్లా మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తారు. మేజిస్ట్రేటు ఆదేశం ప్రకారం పిచ్చాసుపత్రికి పంపుతారు. (భారతీయ లూనసీ చట్టం 1912 ప్రకారము)

కుటుంబములో మానసిక వికలాంగత గల వ్యక్తిని చూసుకొనేందుకు ఎవరూ లేనపుడు ఇరుగు పొరుగు వారుగాని, స్నేహితులుగాని ప్రభుత్వం నిర్వహించే వసతి గృహాలలో ఉంచడానికి జిల్లా మేజిస్ట్రేట్‌ని కలవవచ్చు. కొన్ని రాష్ట్రములలో భారతీయ లూనసీ చట్టం 1912 స్థానంలోనే మెంటల్ హెల్త్ చట్టం 1987 అమలు చేశారు. ఈ చట్టం ప్రకారం మానసిక వికలాంగులైన వ్యక్తులను, మానసిక రోగులను వేరు చేశారు. ఫలితంగా వీరిని పిచ్చాసుపత్రులకు పంపడం లేదు. యిటువంటి పరిస్థితులలో మానసిక వికలాంగత గల వ్యక్తి ఎవరి సంరక్షణ లేకుండా వీధుల్లో తిరుగుతుంటే జిల్లా మేజిస్ట్రేటు ఆదేశాల ప్రకారం బాల నేరస్థుల గృహాలకు గాని ప్రభుత్వం నిర్వహించే మానసిక వికలాంగులైన వ్యక్తులుండు గృహాలకు గాని పంపుతారు. ఒక్కసారి ప్రభుత్వం నిర్వహించే వసతి గృహాలలో చేరిన తర్వాత మానసిక వికలాంగుల సంరక్షణా బాధ్యత ప్రభుత్వానికే ఉంటుంది.

*353. మానసిక వికలాంగులైన వారి తల్లిదండ్రులు చనిపోయిన తర్వాత వారి సంక్షేమానికి భారత ప్రభుత్వం ఒక ట్రస్టు ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తుందా?*

భారత ప్రభుత్వం నియమించిన బహ్రుల్ ఇస్లామ్ కమిటీ సిఫారసు చేసిన విదంగా మానసిక వికలాంగులైన వారు మరియు సెరిబ్రల్ పాల్సీ ఉన్న వ్యక్తుల సంక్షేమానికి శాసనాలు తయారుచేయటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ట్రస్టుయొక్క ముఖ్యమైన లక్ష్యము మానసిక వికలాంగత మరియు సెరిబ్రల్ పాల్సీ ఉన్న వ్యక్తులను సంరక్షణమరియు పునరావాస కార్యక్రమాలు అందించడము. ఈచట్టం ద్వారా



మానసిక వికలాంగ వ్యక్తులకు వారి తల్లిదండ్రుల తదనంతరం సహోదరులు, దగ్గర బంధువులే సహజ సంరక్షకులు

తల్లిదండ్రులు చనిపోయిన తర్వాత వారి ఆస్థులను ట్రస్టుకి జప్తు చేయడానికి మరియు వారి పిల్లల సంరక్షణా బాధ్యతలను ట్రస్టుకు బదిలీ చేయడానికి వీలుంటుంది.

ప్రభుత్వం జాతీయట్రస్టు విషయంపై ఇంకా ఆలోచిస్తూ ఉంది. పార్లమెంటు ఈ బిల్లును అంగీకరించినపుడు మరియు రాష్ట్ర శాసనసభలు వాటిని ఆమోదించినపుడు మాత్రమే జాతీయట్రస్టు వస్తుంది.

*354. మానసిక వికలాంగులైన వారి సంరక్షణా బాధ్యతకు వేరే పద్ధతులు ఏమైన ఉన్నాయా?*

వికలాంగ పిల్లల తల్లిదండ్రులు కొందరు గుంపులుగా ఏర్పడి తల్లిదండ్రుల సంఘాలుగాను, ట్రస్టులుగాని రిజిస్టరు చేయించారు. అందరి అంగీకారముతో వీలునామా ద్వారా వారి ఆస్థులను ట్రస్టుకి చెందేట్టుగా నామినేట్ చేయవచ్చు. ఫలితంగా వారి మరణం తర్వాత మానసిక వికలాంగతగల వ్యక్తియొక్క సంరక్షణా బాధ్యత ట్రస్టు స్వీకరిస్తుంది. ఇటువంటి సంఘాలుగాని, ట్రస్టులుగాని యిష్టపడినపుడే స్థిరపడుతున్నాయి. కొన్ని ట్రస్టులు హాస్టళ్ళను ఏర్పాటు చేసి వారి సంఘ సభ్యుల పిల్లలకు వసతి కేంద్రాలలో సేవలందిస్తున్నారు.

*355. సంరక్షణా బాధ్యతను క్రమబద్ధం చేసే చట్టాలు ఏమేమున్నాయి?*

కుటుంబ చట్టం, ఆస్తుల బదిలీచట్టం మరియు సంరక్షణ చట్టంలాంటివి సంరక్షకులు నియమించే విధానములో వారి బాధ్యతల విషయమై మరియు కోర్టువారు నియమించిన సంరక్షకుల గురించి కొన్ని మార్గ సూత్రాలు యిచ్చి ఉన్నవి. ప్రతికుటుంబం యొక్క అవసరాలు వేరు కాబట్టి సంరక్షణా బాధ్యత విషయమై న్యాయశాఖల సలహాదారులను సంప్రదించవలెను.

## NOTES

# 19

# రాయితీలు మరియు యితర సదుపాయాలు

ఎవరూ లేనివారు, వికలాంగత గల వారు, అన్ని రకాల వ్యక్తులు మొదలైన అనేక రకాలైన యితర బాధితులకోసం పాటుపడెదే సంక్షేమ రాజ్యం. మనదేశంలో ప్రజల సంక్షేమానికి ప్రత్యేకంగా మంత్రిత్వశాఖ ఏర్పటు చేసిన దగ్గర నుండి ఎన్నోరకాలైన రాయితీలు మరియు లాభాలను అన్నిశాఖల ద్వారా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు యిస్తున్నాయి. ఆదాయపు పనుల్లో రాయితీలివ్వడం, వికలాంగత కలిగిన వారికి అన్ని రకాలైన పరికరాలను ఉచితంగా పంచడం, రైలు చార్జీలలో రాయితీలు కల్పించడం, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించడము, పాఠశాల మరియు కాలేజి విద్యలకు స్కాలర్‌షిప్‌లను యివ్వడం, తక్కువ వడ్డీ మీద స్వయం ఉపాధి కల్పించడము మరియు స్థలాలను రాయితీలలో యివ్వడము, మొదలైన విధంగా లాభాలను వికలాంగత గల వ్యక్తులకు అందచేస్తున్నారు. అయితే మానసిక వికలాంగులైన వ్యక్తులకు కూడ యిటువంటి రాయితీలు, లాభాలు అవసరమని గ్రహించడం ఈ మధ్యకాలంలోవచ్చిన మార్పు ఫలితంగా వీరికి కూడ ఉచిత రవాణా, ఆదాయపు పన్నుల్లో రాయితీలు, ప్రత్యేక శిక్షణ కొరకు స్కాలర్‌షిప్పులు లాంటివి యిస్తున్నారు.

ఈ అధ్యాయంలో మానసిక వికలాంగులైన పిల్లల కుటుంబాలకు అవసరమైన కొన్ని రాయితీలను గురించిన విషయాలున్నవి. వీలైన చోట్లలో మిగతా వికలాంగుల కిచ్చే రాయితీలను మానసిక వికలాంగుల కిచ్చే రాయితీలతో పోల్చి చూడడం జరిగింది. దీనివలన మానసిక వికలాంగులకు భవిష్యత్తులో మరిన్ని రాయితీలు కల్పిస్తారనే ఆశతో ఈ విధంగా చేయడం జరిగింది.


మనం రాజును స్కూలుకు పంపాలి.
రాజును స్కూలుకు పంపాలని నాకు ఉంది. అయితే ఫీజులు చాల ఎక్కువ.
శ్రీమతి గోష్ కొడుకు ప్రత్యేక స్కూలు కెళ్తున్నాడు. వాళ్ల నాన్నకు ఉద్యోగము కూడా లేదు. ఈ పరిస్థితిలో వాళ్లెలా మేనేజ్ చేస్తున్నారో చూడాలి.
అశోక్‌ను ప్రత్యేక పాఠశాలకు పంపడానికి ఎంత ఫీజు చెల్లిస్తున్నారు?
నెలకు 60 రుపాయల ఫీజు ఉంటుంది. కాని రాష్ట్ర ప్రభుత్వము దాన్ని తిరిగి యిస్తుంది.
నిజమేనా? అయితే అది నిజంగా మా సమస్యను తీర్చింది. వెంటనే మా రాజును ప్రత్యేక పాఠశాలలో చేర్చాలి.

*356. మానసిక వికలాంగులైన పిల్లలు గల కుటుంబాలకు ఆర్థికంగా సహాయము చేయడానికి భారత ప్రభుత్వం ఎటువంటి రాయితీలను, లాభాలను కల్పించింది?*

జాతీయ ప్రభుత్వం వీరి విషయంలో రెండు మౌలికమైన రాయితీలు కల్పించింది మొదటిది ఆదాయపు పన్నులో రాయితీ, రెండవది రైలు చార్జీలలో రాయితీ.

*357. మానసిక వికలాంగులైన పిల్లల తల్లిదండ్రులకు వారి పిల్లల చికిత్స మరియు పునరావాసాలకు అయ్యే ఖర్చులో భరించడానికి ఎటువంటి ఆదాయం పన్ను రాయితీలు కల్పించారు?*

80 డిడి ఆదాయపు పన్ను చట్టము 1961 ప్రకారము 15,000 రుపాయల ప్రామాణిక తగ్గింపు ఉంటుంది. ఇది 1994 - 95 నిర్ధారణ సంవత్సరం గాను, గమనించి ఆదాయపు పన్నులో తల్లిదండ్రులకు రాయితీని కల్పిస్తారు. పిల్లల్లో అతితీవ్రంగా మానసిక వికలాంగత ఉండి ఐక్యూపరీక్షలో 50 కన్నా తక్కువ ఉన్న పిల్లల తల్లిదండ్రులకు మాత్రమే ఈ రాయితీ లభిస్తుంది. ప్రభుత్వం నుండి ఈ రాయితీ మరియు లాభాన్ని పొందడానికి మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ మరియు కార్మికశాఖ వారు 5-6-1992 తేదిన విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వు 109 ప్రకారము మానసిక వికలాంగులైన వ్యక్తిని క్లినికల్ సైకాలజిస్టుగాని, సైకియాట్రిస్టుగాని యిచ్చిన సర్టిఫికేట్‌ను మెడికల్ సూపరిండెంటెంటు, జిల్లా మెడికల్ బోర్డు వారు తిరిగి ధృవీకరించాల్సి వస్తుంది.

*358. మానసిక వికలాంగత తీవ్రంగా ఉండిగాని, శాశ్వతమైన శారీరక వికలాంగత ఉండిగాని, పూర్తి అంధత్వం కలిగి ఈ వికలాంగత వలన ఉద్యోగం చేసుకొను శక్తి లేనపుడు కేంద్రప్రభుత్వం ఏవిధంగా వీరికి అదాయపు పన్నులు రాయితీలు*

కల్పిస్తుంది?

ఆదాయపు పన్ను చట్టం 1961 సెక్షన్ 80 యు ప్రకారము ఎవరికైనా శారీరకమైన వికలాంగత కలిగి ఉండి ఏ విధమైన ఉద్యోగమూ చేసికోలేకపోయినపుడు ఆవ్యక్తి యొక్క సంవత్సరాదాయములో 1992 , 93 నిర్ధారణా సంవత్సరము నుండి 20 వేల రూపాయల తగ్గింపు లభిస్తుంది.

*359. మానసిక వికలాంగులైన పిల్లలు లేక శారీరక వికలాంగత కలిగిన మైనరు పిల్లలు కలిగియున్న తల్లిదండ్రులకు ఎటువంటి ఆదాయపు పన్ను రాయితీలు ఉన్నాయి?*

ఆదాయపు పన్నుచట్టం 1961 సెక్షన్ 80 వి ప్రకారము మానసిక వికలాంగుడైన వ్యక్తి శారీరక వికలాంగత గల మైనర్ పిల్లలు కలిగిన తల్లిదండ్రుల ఆదాయంలో సెక్షన్ 80 యు లో యిచ్చిన రాయితీలు వీరికి కూడ లభిస్తాయి. ఒకవేళ సెక్షన్ 80 యు ప్రకారము మైనర్ బిడ్డ ఆదాయానికి లభిస్తున్న రాయితీగాని, ఆ బిడ్డ తల్లిదండ్రుల అదాయాన్ని తిరిగి లెక్కవేస్తే ఆదాయపు పన్ను ఇద్దరి ఆదాయాల (తల్లిదండ్రుల మరియు బిడ్డ ఆదాయము) నుండి గాని లేక 20 వేల రూపాయలు గాని రాయితీ లభిస్తుంది. ఈ రెండు ఆదాయాలు లేక 20 వేల రూపాయలలో ఏది తక్కువైతే దానికి అంత రాయితీ లభిస్తుంది.

*360. మానసిక వికలాంగులైన వ్యక్తులకు కేంద్రప్రభుత్వం యిస్తున్న రైలు ప్రయాణ రాయితీలు ఏమిటి?*

రైలు చార్జీల్లో రాయితీని అన్ని రకాల వికలాంగత ఉన్న వారికి లభిస్తుంది. వారిలో అంధత్వం కలవారు, టి.బి., క్యాన్సర్ రోగులు, శారీరక వికలాంగత కలవారు, అంటువ్యాధి లేని లెప్రసీ, బధిరులు, మానసిక వైకల్యం గలవారు మరియు థలసేమియా రోగులు.

రైల్వే ప్రయాణంలో మనోవైకల్యం గల వ్యక్తులకు రెండు రకాలైన రాయితీలున్నవి.

- గ్రూప్‌తో ప్రయాణించే మానసిక వైకల్యం గల వ్యక్తికి,
- ఎస్‌కార్ట్ (అనురక్షకుడి) తో కలిసి ప్రయాణించే మానసిక వికలాంగ వ్యక్తికి

***361. కేంద్రప్రభుత్వ గ్రూప్‌లో ప్రయాణించే మానసిక వైకల్యం గల వ్యక్తికి రైలు ప్రయాణంలో ఎటువంటి రాయితీలు యిస్తున్నారు?***

మొదటి, రెండవ తరగతులలో ప్రయాణించే మానసిక వికలాంగత గల విద్యార్థులకు గ్రూప్‌లో నలుగురికి తక్కువ కాకుండా ఉన్నట్లైతే 70 శాతం రాయితీ లభిస్తుంది. ప్రతి ఇద్దరు విద్యార్థులు అదే తరగతిలో ప్రయాణిస్తే ఒక అనురక్షకుడు ఉచితంగా ప్రయాణించవచ్చును.

టుటైర్, ఎ.సి. లోగాని, ఫస్ట్‌క్లాస్‌లోగాని ప్రయాణిస్తే రాయితీలు లభిస్తాయి. రైలు ప్రయాణాలు చేసే మానసిక వైకల్యం గల వారికి ఈ క్రింది కారణాలకు రాయితీలు లభిస్తాయి.

- వారి యింటి నుండి శిక్షణ పొందే సంస్థకు,
- పని చేయుచోటికి,
- మనదేశంలోనే పరీక్షా కేంద్రానికి.

రైలు ప్రయాణంలో రాయితీలు గుర్తింపు పొందిన సంస్థలకు మాత్రమే లభిస్తుంది. రాయితీ కోరాలంటే ఆ స్టేషన్ యొక్క రైల్వే స్టేషన్ మాష్టర్‌ను సంప్రదించి అర్జీని, రాయితీ సర్టిఫికేట్‌ను అందచేయ్యాలి.

***362. రైలు ప్రయాణాల్లో మానసిక వైకల్యం కలవారు అనురక్షకుడితో ప్రయాణిస్తే ప్రభుత్వం వారిచ్చే రాయితీలేమిటి?***

మానసిక వికలాంగులైన వ్యక్తికి అనురక్షకుడితోపాటు ప్రయాణించేపుడు రెండు

రకాలైన రాయితీలు లభిస్తాయి.

- మామూలుగా ఒక చార్జి మీద రాయితీ,
- నెలవారి సీజన్ టికెట్టు,
- త్రైమాసిక సీజన్ టికెట్టు.

***363. మానసిక వికలాంగ వ్యక్తులు ఒకసారి ప్రయాణానికి లభించే రాయితీలేమిటి?***

మానసిక వైకల్యం గల 5 సంవత్సరాల కన్నా తక్కువ ఉన్న బిడ్డతోపాటు అనురక్షకుడు కలిసి ప్రయాణిస్తే 70 శాతము మరియు మొదటి, రెండవ తరగతులలో మౌలికమైన ఖరీదుల మీద రాయితీ లభిస్తుంది. అనురక్షకుడు ఒక్కడు మాత్రమే ప్రయాణించాలి. టికెట్ ఖరీదుచేసేటప్పుడు మానసిక వికలాంగ వ్యక్తి ఉండాల్సిన అవసరము లేదు. మొదటి తరగతిలో రిజర్వేషన్ అవసరమైనపుడు బర్త్‌ల (సీటు) కేటాయింపులో కూడ ఆ వ్యక్తులకు ప్రాధాన్యమివ్వాలి. రాయితీ ఉన్న తిరుగు ప్రయాణానికి కూడ టికెట్ యిచ్చే సదుపాయముంది. బైలుదేరే తారీఖు నుండి ఒకనెల వరకు తిరుగుప్రయాణానికి టిక్కెట్ యిచ్చే సదుపాయం ఉంది. రాయితీ ద్వారా తీసుకున్న మొదటి తరగతి టిక్కెట్‌తోనే టూటైర్, ఎ.సి.లలో కూడ ప్రయాణించవచ్చు. అయితే కొంత అదనపు చార్జీ కట్టాల్సి ఉంటుంది. మానసిక వైకల్యాన్ని ధృవీకరించే పత్రము యొక్క కాపీని స్టేషన్ మాస్టరుకు యివ్వడం ద్వారా మానసిక వికలాంగత గల వ్యక్తికి మరియు అనురక్షకుడికి కలిపి రాయితీలో టిక్కెట్ యిస్తారు. 25 శాతము మౌలిక ఖరీదును మానసిక వైకల్యం కల వ్యక్తి తన అనురక్షకుడు చెల్లించాల్సి ఉంటుంది.

***364. నెలవారి సీజన్ టికెట్లలోను, మరియు త్రైమాసిక సీజన్ టిక్కెట్ల పైనను మానసిక వైకల్యంగల వ్యక్తులకు లభించే రాయితీలేమి ఉన్నాయి?***

మానసిక వికలాంగుడైన వ్యక్తికి, అతని అనురక్షకుడికి సబర్బన్ మరియు నాన్

సబర్బన్ ప్రాంతాలలో ప్రయాణానికి నెలవారి సీజన్ టికెట్ల మీద మొదటి, రెండవ తరగతులకు 50 శాతం రాయితీ లభిస్తుంది.

మానసిక వైకల్యం గల వ్యక్తికి అతని అనురక్షకుడికి కలిపి నెలవారి మరియు త్రైమాసిక సీజన్ టికెట్లకు రాయితీ లభిస్తుంది. యితర నిబంధనలు సాధారణ ప్రజలకు లాగానే ఉంటాయి.

***365. రైలు ప్రయాణంలో రాయితీకి అర్జితో సహా పెట్టిన ధృవీకరణ పత్రానికి ఎంతకాలం చెల్లుబడి అవుతుంది?***

క్లినికల్ సైకాలజిస్టు మరియు సైకియాట్రిస్టు యిచ్చిన ధృవీకరణ పత్రానికి ఆతారీఖు నుంచి మూడు సంవత్సరాల చెల్లుబడి ఉంటుంది. ఈ ధృవీకరణ పత్రంలో మానసిక వైకల్యం గల వ్యక్తియొక్క వయస్సు, లింగ, వ్యక్తిగత గుర్తింపు చిహ్నాలు, సంతకము మరియు ఆ వ్యక్తి యొక్క ఐక్యూ వంటి విషయాలు యిచ్చి ఉంటారు.

***366. మానసిక వైకల్యం గల వారికి లభించే యితర ప్రయాణపు సదుపాయము లేమిటి?***

ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే రోడ్డు రావాణా సంస్థలలో పట్టణాల లోపల మరియు గ్రామీణ ప్రాంతాల మానసిక వికలాంగత గల వ్యక్తికి, అతని అనురక్షకునికి రాయితీలుగాని, ఉచిత ప్రయాణాలుగాని కల్పిస్తున్నాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ పట్టణాల్లో మానసిక వికలాంగులైన పిల్లలు బస్‌లలో టికెట్ లేకుండా ప్రయాణించవచ్చు. మరియు అనురక్షకుడు మూడునెలలకు ఇరువది రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. జిల్లా రూట్లలో మానసిక వికలాంగత గల వ్యక్తి మరియు అనురక్షకుడు 50 (ఏబది) శాతము మాత్రమే ఖరీదు చెల్లించాల్సి ఉంటుంది.

***367. మానసిక వైకల్యం గల వ్యక్తుల అవసరాల కోసం పరికరాలు కొనడానికి***

***కేంద్ర ప్రభుత్వము ఎటువంటి సాయం చేస్తుంది?***

వీల్‌కుర్చీలు, నడవడానికి ఉపయోగించే క్రచ్చెస్, వినికిడి యంత్రాల వంటి మానసిక వికలాంగులు ఉపయోగించే పరికరాలు లేనిదే వారు స్వతంత్రంగా ఉండుటకు కష్టంగా ఉండవచ్చు. భారత దేశ పౌరులకు ఈ పై విషయాలలో సహాయం కొరకు ప్రభుత్వ స్కీములు పరికరాలు కొనడం వరకే పరిమితమై ఉన్నవి. ఈ పరికరాలు 25 రూపాయల నుంచి 3,000 రూ. (మూడు వేల రుపాయలు) ల ఖరీదు లోపల ఉండాలి. ఒకవేళ ఒక పరికరం కన్నా ఎక్కువ అవసరమైతే ప్రతి పరికరానికి పరిమితి వేరేగా ఉంటుంది. అయితే ఈ వ్యక్తులు ఉద్యోగులు లేక స్వయం ఉపాధి కల్పించుకొని గాని నెలసరి ఆదాయము రెండువేల అయిదువందల రూపాయలు (2,500 రూ.) ఉండి వారి తల్లిదండ్రుల లేక సంరక్షకుల ఆదాయము 2,500 రూపాయలు లోపల ఉంటే మాత్రమే ఈ పై సహాయాలకి అర్హులౌతారు. సహాయం ఈ క్రింది విధంగా ఉంటుంది.

| <u>మొత్తము ఆదాయము</u> | <u>లభించే సహాయము</u> |
|---|---|
| నెలసరి ఆదాయము | పరికరము పూర్తి ఖరీదు |
| రూ. 1,200 ల వరకు | 50 శాతము ఖరీదు |
| రూ. 1,201 ల నుండి 2,500 ల వరకు | |

పై సహాయానికి అర్హులవ్వాలంటే సమర్ధుడైన ప్రభుత్వ అధికారి ధృవీకరణపత్రము మరియు పరికరము అవసరమని వ్రాసిన నిర్ణీత పత్రాన్ని తీసుకోవాలి. ఈ స్కీమును నిర్వహించుటకు ఎక్కువ పునరావాస కేంద్రాలు పరికరాలన్ని తయారుచేసి పంపిణి చేస్తున్నాయి.

***368. మానసిక వైకల్యం గల పిల్లల్ని కలిగిన ఉద్యోగులకు ప్రభుత్వం కల్పించే యితర సదుపాయాలేమిటి?***

ప్రభుత్వం నుండి స్థూలంగా నాలుగురకాలైన సహాయాలు ప్రభుత్వోద్యోగులకు




మానసిక వికలాంగ వ్యక్తులకు, వారి తలిదండ్రులకు ప్రభుత్వం వివిధ రకాలైన రాయితీలు మరియు ఇతర సదుపాయాలు కల్పిస్తుంది.

మానసిక వికలాంగులైన వారి పిల్లల విద్య, శిక్షణ మరియు పునరావాసము కోసం యిస్తున్నాయి. అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- చికిత్సకైన ఖర్చును వెనక్కి చెల్లించడం,
- కుటుంబ ఫించను,
- ట్యూషన్‌కైన ఖర్చులు వెనక్కి చెల్లించడము,
- పునరావాస కేంద్రాలున్న చోట్లకు బదిలీలకై ఆర్జీలు పెట్టుకొంటే వారికి ప్రాధాన్యతను యివ్వడము.

***369. మనోవైకల్యము గలవారి చికిత్సకోసము అయ్యేఖర్చును తిరిగి రాబట్టవచ్చా?***

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు చికిత్స కోసమై ప్రత్యేకంగా నియుక్తులైన వైద్యాధికారి దగ్గరకు మాత్రమే వెళ్ళాలి. కొన్ని ప్రదేశాలలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులు లేవు. అందువలన చికిత్సకయ్యే ఖర్చును ప్రభుత్వం నుండి నిబంధనల ప్రకారము తిరిగి రాబట్టుకొనుటకు అవకాశముంది.

ప్రభుత్వ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు కూడ ప్రత్యేకంగా నియుక్తులైన వైద్యాధికారి దగ్గరికి మాత్రమే చికిత్సకు వెళ్లాల్సి వస్తుంది. ఫ్యాక్టరీలలో పనిచేసే ఉద్యోగులు ఇ.ఎస్.ఐ. స్కీము క్రింద ఇ.ఎస్.ఐ. ఆసుపత్రి మరియు డిస్‌పెన్సరీల సదుపాయాలు పొందవచ్చును. ఒకవేళ ఈ కేంద్రాలలో చికిత్స లభించనట్లైతే బైటచికిత్సకయ్యే ఖర్చును సంస్థ నుండి వెనక్కి రాబట్టుకోవచ్చును.

***370. మానసిక వికలాంగుడైన బిడ్డగల ప్రభుత్వోద్యోగి తన కిష్టమైన ప్రదేశానికి బదిలీ చేసుకొనేందుకు వీలుంటుందా?***

సిబ్బంది మరియు శిక్షణ శాఖ యొక్క ఉత్తర్వు 1991 ఫిబ్రవరి 15 ఉత్తర్వు నంబరు ఎబి - 14017/41/90 - ఇ.ఎస్.టి.టి. (ఆర్. ఆర్.) ద్వారా అన్ని మంత్రిత్వ శాఖలను

బదిలీకైవచ్చిన అర్జీలను పరీక్షించి నిజంగా అవసరమైన వ్యక్తులకు బదిలీ చేయమని కోరింది. మనోవైకల్యం గల బిడ్డ ఉన్న తల్లిదండ్రులు పునరావాసకేంద్రాలు ఉన్నటువంటి ప్రదేశాలకు బదిలీకోరితే ఆ విధంగా బదిలీ చేస్తారు.

**371. తల్లిదండ్రులు చనిపోయ్యాక మానసిక వికలాంగుడైన వారి బిడ్డకు ఫించను సదుపాయముంటుందా?**

ఉద్యోగి మరణించిన తరువాత కుటుంబ ఫించను కుటుంబానికి నెలవారీగా చెల్లించబడ్తుంది. ఇక్కడ కుటుంబమంటే ఉద్యోగి భార్యగాని, భర్తగాని 25 సంవత్సరములు దాటని, అవివాహితులైన కుమారుడికిగాని, కుమార్తెకుగాని చెల్లించబడ్తుంది. భార్యకు గాని భర్తకు గాని వారు చనిపోయేంతవరకు, లేదా తిరిగి పెళ్లి చేసుకొనేంతవరకు, ఏది ముందు జరిగితే అప్పటివరకు ఫించను యివ్వబడుతుంది. వారి తర్వాత వారి పిల్లలకు ఒకరి తర్వాత ఒకరికి యివ్వబడుతుంది.

ఒకవేళ కుటుంబములో ఎవరికైనా మానసిక వైకల్యం ఉన్నట్లయితే ఆ వ్యక్తియొక్క మరణం వరకు లేక అతను సంపాదన మొదలు పెట్టేంతవరకు ఫించను యివ్వబడుతుంది. ఒకవేళ కుమార్తె అయినట్లైతే ఆమె పెళ్లైనంత వరకు యివ్వబడుతుంది.

***372. కేంద్రప్రభుత్వం యొక్క ఏదేని స్కీము ద్వారా మానసిక వికలాంగత గల పిల్లల పాఠశాల యొక్క ఫీజును వెనక్కు రాబట్టుకోవచ్చా?***

జీతభత్యాలతో సంబంధం లేకుండా కేంద్రప్రభుత్వ ఉద్యోగులకందరికి వారి మానసిక వైకల్యం గల పిల్లల పాఠశాల ఫీజులను వెనక్కి రాబట్టు కోవచ్చును. ఒక వేళ బిడ్డ చదివే సంస్థ కేంద్రప్రభుత్వంగాని, రాష్ట్రప్రభుత్వంగాని, కేంద్రపాలిత ప్రభుత్వాలుగాని గుర్తించినట్లయితే ఏబదిరూపాయలు (50 రూ) వెనక్కు చెల్లిస్తారు. అయితే వేరే సంస్థల్లో చెల్లించే ఫీజుని కేంద్ర, రాష్ట్ర మరియు కేంద్ర పాలిత ప్రభుత్వాలు

అమోదించినట్లైతే ఆ ఫీజును కూడ వెనక్కి చెల్లిస్తారు.

***373. మనోవైకల్యం గల పిల్లలు పాఠశాలలకు వెళ్లటానికి రాష్ట్ర ప్రభుత్వాలు కూడ ఏదైనా రాయితీలుగాని, స్కాలర్‌షిప్పులుగాని యిస్తున్నారా?***

మానసిక వికలాంగత గల పిల్లలు పాఠశాలకు వెళ్తున్నట్లైతే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు స్కాలర్‌షిప్పులు ప్రవేశపెట్టాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మానసిక వికలాంగుడైన బిడ్డ ప్రత్యేక పాఠశాలకు వెళ్తున్నట్లైతే ఆ సంస్థకు నూరురూపాయలు (100 రూ) యిస్తున్నారు. అయితే ఆ బిడ్డ తల్లిదండ్రుల నెలసరి ఆదాయం పన్నెండు వందల రూపాయల (1200 రూ) లోపల ఉండాలి. ఇటువంటి ఇతర సదుపాయాల గురించిన సమాచారం రాష్ట్ర సంక్షేమశాఖలలో లభిస్తుంది. స్కాలర్‌షిప్ సదుపాయం ఉండాలంటే ప్రత్యేక పాఠశాల రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొంది ఉండాలి. అయితే తల్లిదండ్రులు బిడ్డకి స్కాలర్‌షిప్పు మరియు పాఠశాలలకు చెల్లించే ఫీజు వెనక్కి తీసుకోవడం అనే ఈ రెండు సదుపాయాల్ని పొందలేదు.

***374. మానసిక వైకల్యం గల పిల్లలు కలిగిన కుటుంబాలకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు యిచ్చే సదుపాయాలు ఏమైన ఉన్నాయా?***

ప్రతి రాష్ట్ర ప్రభుత్వం మానసిక వికలాంగులైన వారికి మరియు వారి కుటుంబ సంక్షేమం, పునరావాసం కోసం ఎన్నో కార్యక్రమాలను ఎవరికి వారే ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్యత ప్రకారము సదుపాయాలు మరియు రాయితీలు ఒకరాష్ట్రానికి మరొక రాష్ట్రానికి వేరువేరుగా ఉంటాయి. యింకా సమాచారము పొందాలంటే మీ రాష్ట్రప్రభుత్వములోని వికలాంగుల సంక్షేమ శాఖను సంప్రదించండి.

***375. విమాన ప్రయాణానికి రాయితీలేమైన ఉన్నాయా?***

ఇండియన్ ఏర్‌లైన్స్ వారు అంధులైన వారికి ఏబదిశాతం (50శాతం) ప్రయాణపు

చార్జీలు రాయితీ ఉంది. ఈ రాయితీ దేశము లోపల మాత్రమే (సి.ఐ.ఎమ్/17) అయితే అనురక్షకుడు పూర్తి చార్జీని చెల్లించాలి. మానసిక వైకల్యం గలవారికి విమానపు చార్జీలలో రాయితీలు లేవు.

సెలక్టడ్ రీడింగ్ లిస్ట్

ఈ క్రింద యివ్వబడిన పుస్తకాలు తల్లిదండ్రులకు వీలైతే చదవగలరు. అయితే ఈ పుస్తకాలే కాకుండా వారి యిష్టప్రకారము దొరికే వీలును, శక్తిని, సంబంధాలను బట్టివారి విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు.

## NOTES

## సెలక్టెడ్ రీడింగ్ లిస్ట్ అనుబంధం - 1

*జనరల్ ఇన్‌ఫర్‌మేషన్ (సాధారణ సమాచారము)*

1. ఆర్. స్మిత (1983). చిల్డ్రన్ విత్ మెంటల్ రిటార్డేషన్: ఎ పేరంట్స్ గైడ్ ఎక్సెప్షనల్ పేరెంట్ లైబ్రరీ 1170, కామన్ వెల్త్ అవెన్యూ, యు.ఎస్.ఎ., 14.95 డాలర్లు.
